# యేసు క్రీస్తు
# దేవుని కుమారుడు

## JESUS CHRIST, THE SON OF GOD

Louis Rushmore

Preaching the Whole Counsel of God to the Whole World

# యేసు క్రీస్తు దేవుని కుమారుడు

## Jesus Christ, the Son of God

Louis Rushmore

Preaching the Whole Counsel of God
to the Whole World

**CHURCH OF CHRIST - SATYA VANI**
P.O. Box. No. 80, Kakinada
A.P. 533001
Ph: 0884-2363722

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | దైవత్వము | 5 |
| 2. | యేసు నరావతారుడు కాకముందే దేవుడు | 8 |
| 3. | యేసు క్రీస్తు యొక్క దైవత్వము | 16 |
| 4. | యేసు నరావతారమెత్తిన దేవుడు | 23 |
| 5. | యేసుక్రీస్తు జననము | 30 |
| 6. | యేసుక్రీస్తు యొక్క బాల్యము | 36 |
| 7. | ఈలోకములో యేసుక్రీస్తు జీవితము, పరిచర్య | 45 |
| 8. | బోధకులకు బోధకుడైన యేసుక్రీస్తు | 55 |
| 9. | యేసుక్రీస్తు సిలువ ప్రాముఖ్యత | 60 |
| 10. | మూడు సిలువలు | 67 |
| 11. | మనకు బదులుగా క్రీస్తు పొందిన శ్రమలు | 72 |
| 12. | యేసుక్రీస్తు యొక్క బలియాగము | 76 |
| 13. | మన యతిక్రమముల నిమిత్తము గాయపరచబడెను | 79 |
| 14. | యేసుక్రీస్తు చరిత్రాత్మక పురుషుడా? | 86 |
| 15. | రక్షకునిగా యేసుక్రీస్తు | 91 |
| 16. | మెస్సీయ రాజు అయిన యేసు | 95 |
| 17. | ప్రధాన యాజకుడుగా యేసు | 101 |
| 18. | మధ్యవర్తి, విజ్ఞాపనకారుడు, ఉత్తరవాదిగా యేసుక్రీస్తు | 105 |
| 19. | చట్ట ప్రదాత మరియు ప్రవక్తయైన యేసు | 110 |
| 20. | తన సంఘముకు, శరీరముకు, యింటికి, శిరస్సయిన యేసుక్రీస్తు | 115 |
| 21. | తీర్పరిగా యేసుక్రీస్తు | 120 |
| 22. | అన్నిటిలో ప్రాముఖ్యము కలిగి యున్న యేసుక్రీస్తు | 124 |
| 23. | అన్నిటిలో ప్రాముఖ్యుడై యున్న క్రీస్తు | 129 |
| 24. | యేసుక్రీస్తు యొక్క అధికారము | 132 |
| 25. | యేసుక్రీస్తు పునరుత్థానము | 136 |

26. యేసు పైనే దృష్టి 141
27. క్రీస్తు యొక్క సాత్వికము 144
28. యేసుక్రీస్తు : వినయమును గూర్చిన మాదిరి 150
29. మన మాదిరియైన యేసుక్రీస్తు 155
30. నా సమస్తము యేసుక్రీస్తే! 159
31. యెహోవా నాప్రాణ దుర్గము 162
32. దేవా నాపక్షమున నుండుము 169
33. ఖాళీ సమాధి యొక్క సువార్త 172
34. మరియొక యేసు, మరియొక ఆత్మ మరియు మరియొక సువార్త 182
35. అభ్యంతరము కలిగించు రాయి 186
36. యేసుక్రీస్తు ఎందుకు ద్వేషింపబడ్డారు? 192
37. దేవుని అనుగ్రహము, ఆగ్రహము 194
38. దేవుడున్నాడు ! 198
39. దేవుని ఉనికిని గూర్చిన రుజువు 203
40. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చిన వాగ్దానము 208
41. పరిశుద్ధాత్మ బాప్తిస్మము 216
42. ప్రఖ్యాత ఉపమానములు 222
43. అన్యాయస్థుడైన తీర్పరి ఉపమానము 228
44. గొర్రెల దొడ్డిని గూర్చిన ఉపమానము 233
45. పదిమంది కన్యకలను గూర్చిన ఉపమానము 238
46. ద్రాక్షతోటలో పనివారు 243
47. గురుగులను గూర్చిన ఉపమానము 248
48. విత్తువాని ఉపమానము 251
49. తలాంతులను గూర్చిన ఉపమానము 256
50. పెండ్లి విందును గూర్చిన ఉపమానము 260
51. ద్రాక్షవల్లి, దానితీగెలు 266

# 1. దైవత్వము

## సృష్టికర్తగా యేసు

## (Jesus as the Creator)

## యోహాను 1:1-3

**పరిచయము :**

1. కలిగియున్న ప్రతి దానికి యేసుక్రీస్తు సృష్టికర్తయై యున్నారు.
2. అంతేగాకుండా ప్రతిదాని యొక్క ఉనికి కొనసాగింపుకు యేసు క్రీస్తు కర్తయై యున్నారు.
3. యేసు క్రీస్తు సృష్టికర్తయై యున్నారను చెప్పు లేఖనములు అనేకములున్నాయి.

**ప్రధానాంశములు :**

I. **దైవత్వములోని ముగ్గురు మూర్తులు ససమస్తమును సృజించారు.**

A. దైవత్వములో ముగ్గురు మూర్తులున్నారు.

1. అది బైబిలులో త్రిత్వమని, త్రియేక దేవుడని తెలియనగును.

   త్రియేక దేవుని గూర్చి విపులముగా తెలిసికొనుటకు ఇక్కడ వీలుపడదు గాని అది పరిచయం చేయబడును.

2. ఒకే దేవునిలో యున్న ముగ్గురు మూర్తులను గూర్చి క్రొత్త నిబంధనలో అనేక లేఖన భాగములున్నాయి.

   మత్తయి 3:16-17, 28:19; మార్కు 1:10-11; లూకా 1:30-35; లూకా 3:21-22; 24:29; యోహాను 14:16-17; 25-26; అపొ.కా 2:32-33; I కొరింధీ 12 : 4-6; 2 కొరింధీ 13:14; ఎఫెసీ 4:4-6, 5:18-20 ; I థెస్స 1:2-5; 2 థెస్స 2:13-14; తీతు 3:4-6; 2 తిమో 1:3, 13-14; హెబ్రీ 2:3-4 ; 6:4-6; 10:29-31 ; I పేతురు 2:1 ; I యోహాను 5:4-6; యూదా : 20-21.

3. పాతనిబంధన లేఖనములలో కూడ దైవత్వములోని ముగ్గురు

వ్యక్తులను గూర్చి చెప్పబడినది (యెషయా 42:1; 61:1–2; కీర్త 102 : 25 –29).

4. దైవత్వములో యున్న ముగ్గురు మూర్తులు దేవుడని చెప్పబడియున్నది.
5. దీనిని అర్థము చేసికొనుట కష్టముగాని, తండ్రి కుమారులు ఆ దైవత్వములో భాగమై యున్నారు (అపొ.కా. 17:29; రోమా 1:20; కొల 2:9).

B. దైవత్వములోని ముగ్గురు మూర్తుల యొక్క సహకారము వలన సమస్తము సృజింపబడెను.

1. లేఖనములలో బహువచన నామవాచకములు దైవత్వములోని బహుళ మూర్తులు సృష్టి అంతటికి కారకులైయున్నారు. (ఆదికా. 1:26 ; 3:22; 11:7).
2. దేవుని గూర్చివాడబడిన బహువచన నామకార్థము 'ఎలోహిమ్' (Elohim) దైవత్వములో యున్న బహుళమూర్తులను గూర్చితెలియజేయుచున్నది. (ఆది కా 1:26). దేవుడు మానవుని సృజింపగా సృష్టి శిఖరమునకు చేరుకొనబడెను. దేవుడు మిగతా యిద్దరు మూర్తులను ఆప్రక్రియలో సంబోధించుచున్నట్లగుపడును. మానవుని సృష్టి దైవత్వములోని ముగ్గురు మూర్తులు కలసిచేసినట్లున్నది. "దేవుడు మన స్వరూపమందు మనపోలికె చొప్పున నరులను చేయుదము" అని చెప్పెను.

## II. సృష్టిలో యేసుయొక్క పాత్రను లేఖనములు వక్కాణించుచున్నవి :

A. క్రొత్తనిబంధనలో అనేక లేఖనములు సృష్టిక్రియను యేసుకు ఆపాదించుచున్నవి.

1. యేసుక్రీస్తు తండ్రితో కలసి నిత్యత్వము కలిగియున్నారు. మరియు సృజింపబడిన ప్రతిదియు యేసుక్రీస్తు సృజించెను (యోహాను 1:1–3).
2. తండ్రియైన దేవుని ప్రతినిధిగా యేసుక్రీస్తుసమస్తాన్ని సృజించారు

(I కొరింథీ 8:6; ఎఫెసీ 3:6).

3. ఈ లోక సృష్టికర్తయైన యేసు లోకములోనికి వచ్చెను (యోహాను 1:10).

B. సమస్తసృష్టిని యేసుక్రీస్తు నిర్వహించుచున్నట్లు లేఖనములు చెప్పుచున్నవి.

1. సృష్టి జరిగించడానికి యేసు వినియోగించిన శక్తిని, దానిని నిర్వహించడానికి కూడ వినియోగించుచున్నారు (కొలస్స 1:16-17; హెబ్రీ 1:2-3).

2. గనుక యేసుక్రీస్తు సృష్టియంతటికి అధిపతియైయున్నారు. (ప్రకటన 8:14).

"లవొదికయలో ఉన్న సంఘపు దూతకు ఈ లాగు వ్రాయుము. ఆమేన్ అనువాడును నమ్మకమైన సత్యసాక్షియు దేవుని సృష్టికి ఆదియైనవాడును చెప్పుసంగతులేవనగా...." (ప్రకటన 3:14). దేవుడు సృజించిన వారిలో మొదటివాడుగాక యేసుక్రీస్తు సృష్టి క్రియను ఆరంభించినవాడు. ఆయన ద్వారా దేవుడాపని చేయించెను. "ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడైయున్నాడు" (కొలస్స 1:15). యిది లవొదికయ లోయున్న సంఘము బాగుగాఎరుగును. యోహాను 1:3, హెబ్రీ 1:2; లు ప్రకటన 1:18; 2:8, 3:21, 5:13 లలో వివరించ బడినది. ఆయన సృష్టి ప్రారంభించినవాడు. దానికి కర్త.

**ముగింపు :**

యేసుక్రీస్తు అనేక పాత్రలకు ముఖ్యసూత్రధారి, శరీరధారియైన దేవుడు, గొప్పబోధకుడు, బలి, రక్షకుడు, రాజు, న్యాయాధిపతి. యేసుక్రీస్తు సృష్టికర్త, దాని కొనసాగించువాడు. నిర్వహించుచున్నవాడు.

సర్వసృష్టికర్తయైన యేసు ద్వారానే మానవులు రక్షణపొందగలరు (మార్కు 16:16; యోహాను 14:6). పాపములోబడిన క్రైస్తవులు శుద్ధిచేయబడుటకు ఆయన యొద్దకు రావచ్చును (యెషయా 44:22) యిర్మియా 24:7; హెబ్రీ 8:10-12).

# 2. యేసు నరావతారుడు కాకముందే దేవుడు

## (Jesus as Pre - Incarnate God)

**(ఫిలిప్పీ 2:5-11)**

**పరిచయము :**

1. యేసు ఈ లోకమున కరుదెంచకముందు నుండే ఉండియుండెను. ఆయన మానవావతారిగ రాకముందు నుండే దేవుడైయుండెను, అట్లెరుగబడి యుండెను. కన్య మరియ గర్భమున ఉద్భవించక ముందు నుండే ఆయన యుండెను.

2. దైవత్వములోని రెండవమూర్తి ఈ లోకమున కవతరించకముందు యేసు క్రీస్తు పాత్రను కలిగియుండలేదు.

    కైసరు ఔగుస్తుకుముందు మెస్సీయ, క్రీస్తు, దేవుని కుమారుడు, అద్వితీయ కుమారుడు అను పదములు లేవు. క్రైస్తవ యుగమునకు ముందు తండ్రి, కుమారుల సంబంధము పెద్దగా నిర్వచింపబడలేదు గాని యోహాను 1:1లో యోహాను దానిని నిర్వచించాడు. అక్కడదేవుడు, దేవుని వాక్యము అనే సంబంధము ఉచ్చరింపబడినది. ఈ సంబంధము తండ్రి కుమారుల అత్యంత సన్నిహిత సంబంధమును వ్యక్తపరచుచున్నది. ఇద్దరు సర్వసమానులే. సన్నిహితులే, మహిమాన్వితులే (Alexander Campbell).

3. తండ్రితోను, పరిశుద్ధాత్మునితోను కలసిచేసిన సృష్టివలన క్రీస్తుయొక్క పూర్వపు ఉనికి ప్రశ్నింపతగని సత్యము (ఆదికా 1:26-27, కొలస్స 1:15-17).

4. యేసుక్రీస్తుయొక్క పూర్వపు ఉనికి లేఖనములలో కూడ బోధింపబడినది.

    "యేసుక్రీస్తును గూర్చిన పఠనము ఏదైనా ఆయన 33 సంవత్సరముల భూనివాసమే గాక, ఆయన నిత్యఉనికిని

గూర్చికూడ యుండవలెను. మన రక్షకుడు ఈ లోకమున కవతరించకముందు నిత్య ఉనికి కలిగియున్నారని బైబిలు విపులముగా బోధించుచున్నది" (Jackson).

5. గనుక పూర్వము నుండియున్న దేవుడైన యేసును కనుగొనాలని ఈ పాఠము మిమ్మును ఆహ్వానించుచున్నది.

ప్రధానాంశము :

**I. యేసుక్రీస్తు మొదటినుండి ఉనికి కలిగి యున్నవాడని పాతనిబంధన బోధించుచున్నది.**

A. సృష్టి జరిగించుటలో తండ్రితోను, పరిశుద్ధాత్మునితోను కలసి దైవత్వములోని రెండవ వ్యక్తి పాలుపొందెను గనుక ఆయన పూర్వము నుండి యున్నవాడు.

1. దేవుడీ లోకమును సృజించెను (ఆదికా 1:26-27; రోమా 1:20).

2. ఈ లోకమును సృజించుటలో యేసుక్రీస్తు ముఖ్యపాత్రను వహించెను (I కొరింధీ 8:16 ; ఎఫెసీ 3:9; కొలస్స 1:15-17; యోహాను 1:1-3).

B. పాతనిబంధన ప్రవచనములు యేసుక్రీస్తుయొక్క పూర్వపు ఉనికిని చాటుచున్నవి. మీకా 5:2లో "ఇశ్రాయేలును ఏలబోవువాడు నీలో నుండి వచ్చును; పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగు చుండెను" అని చెప్పబడెను.

1. బేత్లెహేములో యేసు జన్మించునని ప్రవచించినప్పుడు ఆయన పురాతన కాలము నుండి శాశ్వతకాలము ప్రత్యక్షమగుచుండెనని చెప్పుటలో జాగ్రత్త వహించెను. ఆయన శాశ్వతకాలము ప్రత్యక్షమగుటయేగాక యూదయ బేత్లెహేములో ఒక శిశువుగా జన్మించునని చెప్పబడెను. ఆయన నిత్యత్వమును గూర్చి తెలియజెప్పుటకు ఈ మాటలు వినియోగింపబడెను.

2. పాత క్రొత్తనిబంధన ప్రవచనములను తరచిచూచిన దానియేలు 7:13-14 వచనములలో దేవుడు భూమిమీద నివాసముండుటకు

ఏతెంచిన విదానము గ్రహింపగును. కన్యగర్భము ద్వారా ఆయన ఈ లోకమునకుద్భవించెను (యెషయా 7:14; యోహాను 1:1-3,14; గలతీ 4:4)

3. యేసుక్రీస్తుయొక్క పూర్వపు ఉనికిని గూర్చిన ప్రవచనములను అపొ. పేతురు ఎత్తిచూపించెను (1పేతురు 1:10-11) ప్రవక్తలలో క్రీస్తు యొక్క ఆత్మ ఉండినందున, వారికాలములో క్రీస్తు ఉండి యుండెను. అదిక్రీస్తుయొక్క దైవత్వమును రూఢిపరచుచున్నది.

II. **క్రొత్త నిబంధన లేఖనములు యేసుక్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని గూర్చి తెలియజేయుచున్నవి :**

1. క్రీస్తుతానే తన పూర్వపు ఉనికిని గూర్చి వక్కాణించారు. ఆయన భూసంబంధమైన ఆరంభము, తత్వము కంటె ఉన్నతుడు. "మీరు క్రిందివారు" అని తరచు యూదులకు ఆయన ఉద్బోధించారు (యోహాను 8:23). "నేనుపైనుండువాడను; మీరు ఈ లోకసంబంధులు నేను ఈలోక సంబంధుడనుకాను" (యోహాను 17:16 పోల్చిచూడుము). అందువలన మనుష్యకుమారుడైన ఆయన "పరలోకము నుండి దిగివచ్చినవాడు" (యోహాను 3:13). అది ఆయన నివాసము. ఇందును బట్టి ఆయన ఈ లోకమునకు రాకముందు నుండే యున్నవాడు. ఆయన ఈ పూర్వపు ఉనికి వివరముగా వక్కాణించబడినది. "అలాగైతే మనుష్య కుమారుడు మునుపున్న చోటునకు ఎక్కుటమీరు చూచిన యెడల ఏమందురు?" (యోహాను 6:62). ఆయన పూర్వము నుండి మాత్రమే గాక నిత్యత్వము నుండి ఉనికి కలిగియుండెను. గనుక ఆయన ఇట్లు ప్రార్థించారు. "తండ్రీ లోకము పుట్టకమునుపు నీ యొద్ద నాకు ఏ మహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీ యొద్ద మహి పరచుము" (యోహాను 17:5,24). అందుకే " "అబ్రహాము పుట్టకమునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" (యోహాను 8:57).

2. ఆయన పరలోక సంబంధినని చెప్పుచు యేసు తాను పై నుండి

వచ్చిన వానినని తరుచు ఉద్ఘాటించారు. మరియు ఆయన చనిపోవకముందు తండ్రియొద్ద లోకము పుట్టకమునుపు తనకున్న మహిమను గూర్చి ప్రార్థించారు. "తండ్రీ, లోకము పుట్టకమునుపు నీ యొద్ద నాకు ఏమహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీ యొద్ద మహిమ పరచుము" (యోహాను 17:5).

3. ఈ లోకమును విడిచి తండ్రియొద్దకు తిరిగి వెళ్లుటలో ఆయన తండ్రి యొద్దకు వెళ్లక మునుపు ఈ లోకములో యున్నారు. అది వాస్తవము. గనుక తండ్రి యొద్ద నుండి ఈ లోకమునకు వచ్చుటలో ఆయన తండ్రితో కూడ పరలోక మందుండెను. యిది క్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని నిర్ధారించుచున్నది. ఆయన కన్యమరియకు బెత్లేహేములో జన్మించకముందు నుండే ఉండియుండెను. ఆయన ఎల్లప్పుడు ఉండెను. (Roy H. Lanier).

B. అపొస్తలుడైన యోహాను యేసుక్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని గూర్చియు, నరావతారమెత్తకముందు నుండే ఆయన ఉనికి కలిగియున్నారని బోధించెను.

1. క్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని గూర్చి చెప్పునది యోహాను సువార్త ఒక్కటి మాత్రమేయని అనేకులు తలంతురు. "యేసుక్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని గూర్చి తెలియజేయునది యోహాను సువార్తమాత్రమే " యని Winkler అనువాడు చెప్పాడు.

   ''యోహాను సువార్త క్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని బోధించుచున్నది. (Christology)

2. యోహాను Logos అను గ్రీకు పదమును ప్రత్యేకముగా ఉపయోగించాడు. అది క్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని చెప్పుచున్నది (యోహాను 1:1–3; 14).

3. అపొ. యోహాను యేసు ప్రభువు బాప్తిస్మము పొందిన సందర్భములో బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పిన మాటలను

రికార్డు చేసెను. అవి యేసు యొక్క పూర్వపు ఉనికిని సూచించుచున్నవి: “ నా వెనుక వచ్చువాడు నాకంటె ప్రముఖుడు గనుక ఆయన నాకంటె ముందటివాడాయెననియు, నేను చెప్పిన వాడు ఈయనే అనియు ఎలుగెత్తి చెప్పెను” (యోహాను 1:15).

బాప్తిస్మమిచ్చు యోహాను యేసుకంటె ఆరునెలలు ముందుగా జన్మించెను గాని యేసు యోహాను కంటె ముందు నుండే యుండెను. ఆయన నిత్యవాక్యమై యుండెను. గనుక యేసుయొక్క నిత్యతత్వమును గూర్చి యోహాను ఇక్కడ వర్ణించెను. (Mc Garvey)

4. I యోహాను 1:2 లో యోహాను యేసు యొక్క పూర్వపు ఉనికిని ఆయన తదుపరి అవతారమును వక్కాణించాడు. ఆయన నరావతారమెత్తక ముందు తండ్రియొద్ద ఉండెను. నిత్యము ఉండియుండెను.

యేసు ప్రభువు దేవుడు అని చెప్పు ప్రతి లేఖనభాగము దైవత్వములోని మిగతా యిద్దరుమూర్తుల వలెనిత్యుడని తెలియజేయుచున్నది. యేసు శరీరాకారమును ధరించెననగా అయన పూర్వపు ఉనికిని, నిత్య తత్వమును ఉద్ఘాటించుచున్నది (యోహాను 20:28; అపొ. కా. 20:28).

C. అపొ. పౌలు క్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని, పూర్వావతారమును గూర్చి తరుచుబోధించెను.

1. క్రీస్తు శరీరాకారముతో ఈ లోకమునకు రాకముందు భూసంబంధ ప్రక్రియలో పాల్గొనెనని పౌలు బోధించెను (I కొరింథీ 10:4,9). క్రీస్తు ఇశ్రాయేలీయులను ఆత్మీయముగా బండవలె వెంబడించెనని I కొరింథీ 10:9లో చెప్పబడినది. ఇశ్రాయేలీయులను నిజానికి వెంబడించినది బండకాదు గాని క్రీస్తే. అది వారి అరణ్యయాత్రలో వెంబడించిన దేవునిదూత. మన పితరులు ఆయనకు లోబడనొల్లిరి (అపొ.కా. 7:38, 39).

పౌలు చెప్పిన బండ యేసుక్రీస్తే. బండలోనుండి అరణ్యములో మోషే నీళ్లు రప్పించగా ఇశ్రాయేలీయులు ఆ బండలోని నీళ్ళను నిజముగా త్రాగిరి (నిర్గమ 17:5). అయితే ఇక్కడ అంతకన్నా ఎక్కువ దృశ్యమగుచున్నది. ఆబండ క్రీస్తే. ఆ బండక్రీస్తు యొక్క సారూప్యము కాదు, ఆబండ క్రీస్తే. యిది క్రీస్తు యొక్క పూర్వపు ఉనికి యొక్క రుజువై యున్నది.

2. II కొరింధి 8:9 ని ఆలోచించుము :

   "మన ప్రభువైన యేసు క్రీస్తు కృపను ఎరుగుదురు గదా? ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను". యేసు ధనవంతునివలె పూర్వము ఉండియుండని యెడల ఆయన ఎప్పుడు అట్లుండెను? భూమిమీద యున్నప్పుడు మాత్రము కాదు. ఆయన పశువులపాకలో జన్మించెను, తనది కాని నావలో గలిలయ సముద్రములో సంచరించెను. ఒకని యొద్ద అడిగి పుచ్చుకొనిన ఆహారముతో వేలకొలది జనసమూహములకు ఆహారము నిచ్చెను, ఎరువు తెచ్చుకొనిన గాడిదపై యెరుషలేములో ప్రవేశించెను, వేరొకని మేడగదిలో తన పస్కానాచరించెను. చివరిగా వేరొకని సమాధిలో పాతిపెట్టబడెను. "నక్కలకు బొరియలును, ఆకాశపక్షులకు నివాసములును కలవుగాని మనుష్య కుమారునికి తల వాల్చుట కొనుటకైనను స్థలము లేదు" (లూకా 9:58).

3. ఫిలిప్పీ 2:5-11 లేఖన భాగము యేసుయొక్క పూర్వపు ఉనికిని గూర్చి నరావతారమును గూర్చి ప్రత్యక్షముగా చెప్పుచున్నది. ఈ లేఖనభాగములో అపొ.పౌలు యేసు యొక్క పూర్వపు ఉనికిని, నరావతారమును, పట్టాభిషేకమును గూర్చి చెబుతాడు. ఆయన దేవునితో సమానుడు, మనుష్యరూపముదాల్చాడు, అందరికంటె ఉన్నతునిగా హెచ్చింపబడ్డారు. అదే రీతిగా హెబ్రీ లేఖకుడు ఆయన ద్వారా ప్రపంచములు నిర్మించబడెనని చెప్పెను. అనగా ఆయన పూర్వమునుండి యుండెను, పాపములకు శుద్ధీకరణము

తానే చేసారు (రోమా 8:3). అనగా నరావతార మెత్తారు మరియు దేవుని కుడి పార్శ్యమున ఆశీనుడై యున్నారు. (హెబ్రీ 1:2,3).

## III. యేసుక్రీస్తుకు ఆపాదించబడిన ఇతరక్రియలకు ఆయనపూర్వపు ఉనికికి గల సంబంధము యేమిటి?

A. యేసుక్రీస్తు ఈలోకమున కవతరించక ముందు ఎట్టి పాత్ర కలిగి యుండెను?

1. యేసుక్రీస్తు సృష్టిక్రియలో పాల్గొనెను (ఆదికా. 1:26-27; యోహాను 1:1-3; హెబ్రీ 1:2-3).
2. యేసుక్రీస్తు ఇశ్రాయేలీయులు అరణ్యములో ప్రయాణించు చుండగా వారితో సంచరించెను (I కొరింథీ 6:4,9).

   ఇశ్రాయేలీలయులందరు అరణ్యము గుండా ప్రయాణించు చున్నప్పుడు యేసుక్రీస్తు వారిని ఆత్మీయముగా తననోటిమాట ద్వారా సంరక్షించుచు వచ్చెను (Applebury 183).

B. నరావతారమెత్తిన తరువాత యేసుఎట్టి పాత్రకలిగియుండెను?

1. యేసు నశించిన దానిని వెదకి రక్షించుటకు వచ్చెను (లూకా 19:10)
2. దీనిని ఆయన పరిచర్య ద్వారా, సిలువమరణము, సమాధి, పునరుత్థానము, ఆరోహణము ద్వారా ఆయన సాధించెను. (I కొరింథీ 15:3-4; మార్కు 16:19).
3. యేసు ఈ లోక రక్షకుడాయెను (I యోహాను 4:14).

C. యేసు పరమున కారోహణమైన తరువాత ఆయన పాత్రయేమిటి?

1. యేసుక్రీస్తు మధ్యవర్తి, ఉత్తరవాది (I తిమో 2:5; హెబ్రీ 7:25)
2. యేసు మరల వచ్చి రక్షింపబడినవారిని కొనిపోవును (యోహా 14:3).
3. ఆయన మరల వచ్చినప్పుడు అవిధేయులను శిక్షించును (హెబ్రీ 10:29-30; 2 థెస్స 7:9).

4. అన్ని కాలములలో యున్న మానవజాతికంతటికిని యేసు క్రీస్తు తీర్పు తీర్చును (యోహాను 5:28-29).

**ముగింపు :**

యేసు ప్రభువు నిత్యత్వము నుండి దేవుడైయుండెను. శరీరావతారియైనను కూడ ఆయన దేవుని స్వరూపము గలవాడై దేవునితో యుండెను, దైవ సమానుడైయుండెను, దేవుడైయుండెను (ఫిలిప్పీ 2:6; యోహాను 1:1-3). తండ్రితో సమాన మహిమను కలిగియుండెను (యోహాను 17:5). రక్షకునిగా యుండుటకు వీటిని త్యజించెను.

1. క్రీస్తుతన తండ్రియొక్క వర్తమానికునిగా లేకదూతగా, తండ్రిచేత పంపబడెను, పితరులకు ఆయన దర్శనమిచ్చినప్పుడు యెహోవా దూతగా పలుకబడెను.
2. క్రీస్తు ఈ లోకమునకు వచ్చినప్పుడు దైవతత్వమును త్యజించి, తన పూర్వపు మహిమను కూడ విడిచి వచ్చెను (యోహాను 17:4-5; 2 కొరింధీ 8:9).
3. లేఖనముల యొక్క పరిరక్షకులును సొత్తుదారులైన యూదులు యేసుయొక్క పూర్వపు ఉనికిని వక్కాణించిరి.
4. గనుక మరియ కుమారుడైన యేసుయొక్క దైవత్వాన్ని నిరాకరించు ఏ దృక్పథమైనను లోపభూయిష్టమైనదే.

**ఆహ్వానము :**

1. యేసు మొదట ఈ లోకమునకు వచ్చినప్పుడు “దేవుడు తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పుతీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు” (యోహాను 3:17).
2. అయితే యేసురెండవసారి వచ్చినప్పుడు ఆయన రక్షింపబడిన వారిని తనతో చేర్చుకొని, నశించిన వారిని శిక్షించును (హెబ్రీ 5:8-9; I థెస్స 4:13-18; 2 థెస్స 1:7-9).
3. యేసు మరల వచ్చినప్పుడు నిన్నుయేమిచేయును? (మార్కు 16:16; I యోహాను 1:9).

# 3. యేసు క్రీస్తు యొక్క దైవత్వము

## (The Deity of Jesus Christ)

**(కొలస్స 2:8-10)**

**పరిచయము :**

యేసుక్రీస్తు దేవుడై యున్నారు; ఆయన దేవుని యొక్క తత్వమును లక్షణములను కలిగియున్నారు. గనుక ఆయన దేవుడు.

1. ప్రతివాడు నేడు బైబిలు ముఖ్యమని భావిస్తాడు. అది దేవుని సర్వసంపూర్ణ బయల్పాటు; దోషరహిత వాక్యము .

   అందువలన క్రైస్తవుడు మర్త్యతకును అమర్త్యతకును, దైవత్వముకును మానవత్వముకును గల వ్యత్యాసమును తెలిసికొనగలడు.

   యేసుక్రీస్తు యొక్క దైవత్వమును నిరూపించుటకు బైబిలు యొక్క సాక్ష్యము చాలును.

2. యేసు ప్రభువు యొక్క దైవత్వమును బహుశ అందరు ఒప్పుకొంటారు. గనుక ఈ అంశమును ధ్యానించుటవలన యేసు ప్రభువు నందు విశ్వాసముంచువారు బలపరచబడుదురు.

   కొన్ని మతములవారు క్రీస్తు యొక్క దైవత్వమును నిరాకరించుదురు.

   (యెహోవా సాక్షులు, ముస్లిములు, బౌద్ధులు మొ॥గువారు).

3. ఒక్కోసారి కొన్ని పదజాలముల వలన ప్రజలు గజిబిజియగుదురు.

   దేవుడు, దైవత్వము అనుపదములు సరిసమానములు

   దైవత్వములోని ముగ్గురుమూర్తులలో యేసుక్రీస్తు ఒకరు. అందువలన తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు పరిశుద్ధాత్మ దేవుడు అని సంబోధించబడ్డారు (మత్తయి 28:18-20; 3:16-17; ఎఫెసీ 4:4-6).

   గనుక బైబిలులో కనబడని త్రిత్వము అనుపదము బైబిలు వ్యతిరేకమైనది కాదు. అది దైవత్వము లోని ముగ్గురు వ్యక్తులను సూచించుటకు

సాధారణంగా వాడబడుచున్నపదము.

**I. మెస్సీయను గూర్చిన ప్రవచనములు వాటి నెరవేర్పు యేసు దేవుడని నిరూపించుచున్నవి :**

దావీదు సంతతిలో నుండి బలవంతుడగు దేవుడుద్భవించునని ప్రవచింపబడినది (యెషయా 9:6-7).

అవి నెరవేర్చబడినట్లు సువార్తలలోని రికార్డు మనకు ధృవీకరించుచున్నది. ఆ ప్రవచనము లన్నియు నజరేయుడైన యేసులో నెరవేరెను (మత్తయి 1:23; లూకా 1:31-33).

అది నెరవేరక 700 సంవత్సరముల ముందు యెషయా ప్రవచించెను.

**II. యేసు శరీరధారుడు కాకముందున్న జీవితం యేసు దేవుడని నిరూపించుచున్నది :**

అబ్రహాముకు ముందు నుండే ఆయన యున్నట్లు యేసు తన్ను గూర్చి చెప్పుకొనెను (యోహాను 8:58).

యేసు సృష్టి జరుగక ముందు నుండియుండెను. మరియు సృష్టినంతటిని తనమాటచేత నేటికిని నిర్వహించుచున్నారు. (కొలస్స 1:14-17; యోహాను 1: 1-3, 14; ఆది కా. 1:26).

దేవునిచే ఏర్పాటు చేయబడిన సమయమందు దేవునిలో రెండవ వ్యక్తియైన యేసు మానవావతారియై ఈ లోకమునకు వచ్చెను (గలతీ 4:4).

**III. తాను దేవుడనని యేసు చెప్పుకొనెను :**

తాను దేవుడనని యేసుక్రీస్తు పలు సందర్భాలలో చెప్పుకొన్నారు.

1. మొదటి శతాబ్దపు యూదామతనాయకులు ఆయన తన్నుదేవునితో సమానునిగా చేసికొను చున్నాడని భావించిరి (యోహాను 5:17-18).
2. తాను దేవుడనని యేసు సమరయస్త్రీతో విపులముగా చెప్పుకొనెను (యోహాను 4:24-26).
3. అదే రీతిగా యేసు యూదుల సమాజమందిరపు అధికారుల యెదుట

తాను దేవుని కుమారుడనని, గనుక దేవుడనని చెప్పుకొనెను (మార్కు 14 :61-62).

## IV. యేసు యొక్క మిత్రులు సయితము ఆయన దేవుడని ఒప్పుకొన్నారు

1. నజరేయుడైన యేసు దేవుడని బాప్తిస్మమిచ్చు యోహాను ఒప్పుకొనెను (యోహాను 1:29, 34).
2. అపో. యోహాను తానుదేవుడనని యేసు చెప్పుకొనిన మాటలను వ్రాసెను (ప్రక 1:8).
3. యేసేక్రీస్తని, దేవుడని అపో. పేతురు ఉద్ఘాటించెను (మత్తయి 16:16).
4. అపో.తోమా యేసును నాదేవా, నా ప్రభువా అని పిలిచెను (యోహాను 20:28).
5. దమస్సు మార్గములో అపో. పౌలు యేసుదేవుడని ఉద్ఘాటించెను. (అపో.కా 22:6-10). తరువాత కూడ ఆయన దేవుడని ప్రకటించెను (ఫిలిప్పీ 2:5-11).
6. యేసేక్రీస్తని గనుక దేవుడని దేవదూతలు ప్రకటించిరి (లూకా 2:10-11)
7. తండ్రియైన దేవుడు యేసుదేవుని కుమారుడని ప్రకటించెను. (మత్తయి 3:17; 17:5).
8. ప్రవక్తయైన సుమెయోను యేసు దేవుడని ఒప్పుకొనెను (లూకా 2:25-32).
9. ప్రవక్త్రియైన హన్నా యేసుదేవుడని ప్రకటించెను (లూకా 2:36-38).

## V. పాతనిబంధనలో యెహోవా దేవుడు అనుపదము దైవత్వములోని రెండవవ్యక్తికి కూడ వర్తించును. అది యేసుకును వర్తించును.

1. యెహోవా సృష్టికర్త. (యెషయా 40:28; యోహాను 1:3)
2. యెహోవా రక్షణకర్త. యెషయా 43:11; యోహాను 4:42
3. యెహోవా మృతులను లేపును . I సమూ 2:6; యోహాను 5:21
4. యెహోవా గొప్పన్యాయాధిపతి. యోవేలు 3:11-12; యోహాను 5:27;

మత్తయి 25: 31-33.

5. యెహోవా నిత్యవెలుగైయున్నారు. యెషయా 60:19-20; యోహాను 8:12
6. యెహోవా ఎల్లప్పుడు ఉన్నవాడైయున్నారు. నిర్గమ 3:14-15; యోహాను 8:58
7. యెహోవా గొప్పకాపరి. కీర్తన 23:1; యోహాను 10:11
8. యెహోవా దేవుని మహిమయైయున్నారు. యెషయా 42:8; యోహాను 17:1,5
9. యెహోవా ఆదియు అంతమునైయున్నారు. యెషయా 41:4; 44;6; ప్రకటన 1:17; 2:8.
10. యెహోవా విమోచకుడు. హోషేయ 13:4, 14; గలతీ 4:5; ఎఫెసీ 1:7; తీతు 2:14
11. యెహోవా పెండ్లికుమారుడు. యెషయా 62:3-5; హోషేయ 2:16-19; మత్తయి 25:1-13; ప్రక 21:2
12. యెహోవాశైలము (బండయై) యున్నారు. కీర్తన 18:2; I కొరింధీ 10:4
13. యెహోవా పాపములనుక్షమించును. యిర్మియా 31:34; మార్కు 2:7,10
14. యెహోవా దూతలచే ఆరాధింపబడెను. కీర్తన 148 : 1-2; హెబ్రీ 1:6
15. యెహోవా ఆకాశమందు నివసించును, మనుష్యులు ఆయనకు విజ్ఞాపన చేతురు. అపో.కా 7:59
16. యెహోవా దూతలను సృజించెను. కీర్తన 148:2,5; కొలస్స 1:16
17. యెహోవా ప్రభువని ఒప్పుకొనవలెను. యెషయా 45:21-23; ఫిలిప్పీ 2:11.

## VI. యేసుయొక్క పునరుత్థానము ఆయన దేవుడని నిరూపించుచున్నది.

A. మృతులలో నుండి లేచిన వారిలో యేసుక్రీస్తు ప్రథముడుగాని ఆఖరివాడుగాని కాదు.

1. సారెపతు విధవరాలి కుమారుడు చనిపోయినను మరల బ్రదికించబడెను. (I రాజులు 17:22)
2. షూనేమి రాలు యొక్క కుమారుడు చనిపోయెను గాని మరల బ్రదికింపబడెను (2 రాజులు 4:35.).
3. ఎలీషాయొక్క శల్యము తగులగానే చనిపోయినవాడు తిరిగి లేచెను (2 రాజులు 13:21).
4. యాయీరు కుమార్తె మృతులలోనుండి తిరిగిలేపబడెను (మత్తయి 9:18-25; మార్కు 5:22-43).
5. నాయీను విధవరాలి కుమారుడు చనిపోయినను తిరిగి బ్రదికింపబడెను (లూకా 7:11-15)
6. చనిపోయి, సమాధిలో యుంచబడిన లాజరు మరల బ్రతికింపబడెను (యోహాను 11:44).
7. చనిపోయిన దొర్కాను అపో. పేతురు తిరిగిలేపెను (అపో.కా 9:36-41).

   అయితే వీరందరు మరల చనిపోయి సమాధిని చేరుకొనిరి. యేసుక్రీస్తు మృతుల లోనుండి తిరిగిలేచినను మరల ఎన్నటికి చనిపోలేదు!

B. మరెన్నటికిని చనిపోవకయుండుటకు లేపబడిన వారిలో యేసుక్రీస్తు ప్రథముడు (I కొరింథీ 15:20, 23).

   తనస్వకీయమరణము గూర్చి యేసుక్రీస్తు ముందుగనే ప్రవచించారు (మత్తయి 16:21; మార్కు 9:9).

   యేసుయొక్క పునరుత్థానమును దూతలు ప్రకటంచిరి (మత్తయి 28:1-6; మార్కు 16:1-7; లూకా 24:1-9; యోహాను 20:12).

C. పునరుత్థానుడైన యేసును వందలాదిమంది చూచిరి (అపో.కా. 3:14-15)

   మగ్దలేనే మరియ. యోహాను 20 :1-18, మార్కు 16:9

మరియ అనే వేరొక శిష్యురాలు. మత్త 28:9-10

ఇద్దరు శిష్యులు. లూకా 24:13-31

అపో. పేతురు. లూకా 24:34

తోమా తప్ప మిగతాపదిమంది అపోస్తలులు (యోహాను 20:19-24).

తోమా మరియు కొందరు శిష్యులు. యోహాను 20:26-28

500 మంది కంటె ఎక్కువ సహోదరులు. I కొరింథీ 15:6

అపో.పౌలు. I కొరింథీ 15:8; అపో.కా. 9:38; 22:6-11

పునరుత్థానుడైన మనప్రభువైన యేసు పరమందు తండ్రియొక్క కుడిపార్శ్యమున ఆశీనుడైయున్నారు. ఎఫెసీ 1:20.

VII. **యేసు కన్యగర్భమున జన్మించుట ఆయన దేవుడని నిర్ధారించుచున్నది.**

A. కన్యక జననమిచ్చునని ప్రవచింపబడెను. యెషయా 7:14

B. కన్యగర్భమున జన్మించునని చెప్పబడిన ప్రవచనము నజరేయుడైన యేసులో నెరవేరెను. మత్తయి 1:23

C. దేవునికి అనుకూలమగు సమయమందు కన్యగర్భమున జన్మించుట సంకల్పించ బడెను. గలతీ 4:4

VIII. **యేసుయొక్క పరిపూర్ణపాపరహిత జీవితం ఆయన దేవుడని నిరూపించుచున్నది.**

A. యేసు ఏపాపము చేయలేదు. హెబ్రీ 4: 15; I పేతురు 2:22

B. ఆయన నిరపరాధియని ప్రభువు యొక్క శత్రువులు సయితము ఒప్పుకొన్నారు. లూకా 23:4.

IX. **తండ్రితో ఏకత్వము కలిగియుండుట ఆయన దైవత్వమును రూఢిపరచు చున్నది.**

A. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు దైవత్వములోని వ్యక్తులు. మత్తయి 28:18-20.

B. తండ్రి, కుమారులు ఏకమైయున్నారు. యోహాను 10 : 30; 14:9; 17:21,

## X. ప్రకృతి కతీతమైన క్రీస్తుజ్ఞానము ఆయన దైవత్వమును నిరూపించుచున్నది.

A. యేసు యొక్క జ్ఞానము ప్రకృతి కతీతమైనది. యోహాను 14:47-49; 2:24-25; 4:28-29

B. యితరులు కూడ దేవుడు వారికిచ్చుట వలన అట్టి జ్ఞానము కలిగియుండిరి. దానిని దేవుడేవారికిచ్చెను, అపొ.కా. 9:10-17; 21:10-11

C. ప్రకృతి కతీతమైన జ్ఞానము కలిగియుండి, తాను దేవుడనని వక్కాణించుట వలన క్రీస్తు యొక్క దైవత్వము రూఢిపరచబడియున్నది.

## XI. యేసుచేసిన అద్భుతములు ఆయన దేవుడని నిరూపించు చున్నవి.

A. యేసు అనేక అద్భుతములు చేసెను. యోహాను 3:2; 5:36

B. అద్భుతాలు చేసే శక్తి యితరులకు కూడ ఇయ్యబడెను. అపొ.కా. 2:4; 3:4-8

C. అద్భుతశక్తిని కలిగియుండి తానుదేవుడనని వక్కాణించు కొనుట వలన యేసుయొక్క దైవత్వము నిరూపణయగుచున్నది. యోహాను 20:30-31.

**ముగింపు :**

యేసు దేవుడని బైబిలు పదేపదే వక్కాణించుచున్నది.

మానవావతారియైన యేసుక్రీస్తు, దేవుడైయుండియు ఈ పుడమిపై సంచరించారు, మనకొరకు చనిపోయి సమాధిచేయబడి మృతులలో నుండి తిరిగిలేచారు.

ఆయన తనకు విధేయులైనవారందరికీ రక్షకుడు. హెబ్రీ 5:8-9
ఆయనను నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. మార్కు 16:16.

# 4. యేసు నరావతారమెత్తిన దేవుడు

## (Jesus as the Incarnate God)

**(I తిమోతి 3:16)**

**పరిచయము :**

దేవుడు శరీరధారియై ఈ లోకమునకు వచ్చెను.

క్రీస్తు శరీరధారియై వచ్చెననునది క్రైస్తవ్యము యొక్క ముఖ్య మూలపాఠము. యేసు శరీరధారియై వచ్చెననుట వక్కాణించబడినది.

కల్వరి సిలువలో శరీరధారియైన దేవుడు మనకు బదులుగా బలి అవ్వకపోతే మనకు పాపక్షమాపణ దొరుకదు.

శరీరధారియైన దేవుడు మృతులలో నుండి లేపబడియుండకపోతే మరణము నిరర్థకము చేయబడియుండదు. ఒకానొక దినమందు మనకు కూడ పునరుత్థానము కలుగకపోవును

యేసు యొక్క అవతారము క్రైస్తవ్యమునకు ఎంతప్రాముఖ్యమైనదంటే అది సహవాసము యొక్క ముఖ్య పరీక్ష అయ్యున్నది.

I. **యేసు యొక్క అవతారమంటే యేమిటో మొదట మనము తెలిసికొనవలెను.**

A. అవతారము అనుమాట బైబిలులో లేదు.
అవతారమనునది వేదాంత సబంధమైన పదము. దేవుని కుమారుడు మానవునిగా ఈ లోకమందు అవతరించుట యనునది దాని భావము. అవతారము అనుమాట బైబిలు నందు వాడబడకపోయినా యేసు శరీరము ధరించిన వ్యక్తిగా వచ్చెనను లేఖన భాగములపై ఆధారపడి యున్నది – (రోమా 8:3; ఎఫెసీ 2:15; కొలస్స 1:22).

B. బైబిలు నందు ప్రశ్నింపతగని బోధ క్రీస్తు యొక్క నరావతారము. ఆదియందు దేవునితో యుండి, దేవుడైయుండిన వ్యక్తి, కాలము పరిపూర్ణమైనప్పుడు, పరిశుద్ధాత్మ శక్తితో నరావతారమెత్తెను.
ఒక కన్య యొక్క గర్భము ద్వారా ఆయన ఈ లోకమందు ఉద్భవించెను (యోహాను 1:1).

కన్యగర్భము ద్వారా యేసు యొక్క అవతారము సంభవించెను. మత్తయి 1:18-25; లూకా 1:31-35; 2:11; గలతీ 4:4; ఆది. కా. 3:15).

యేసుక్రీస్తు శరీరమును బట్టి జన్మించెను (రోమా 1:4). "మరణము యొక్క బలము గలవానిని అనగా అపవాదిని మరణము ద్వారా నశింప జేయుటకు" ఆయన రక్తమాంసములు గలవానిగా అవతరించెను (హెబ్రీ 2:14). మరియు "దేవుని సంబంధమైన కార్యక్రమములలో కనికరమును నమ్మకమును గలప్రధాన యాజకుడగు నిమిత్తము అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను" (హెబ్రీ 2:17).

1. యోహాను 1:1,14 ఆ వాక్యము శరీరధారియై వచ్చెనని విపులీకరించు చున్నది. ఆయన బేత్లెహేములో కన్య మరియ గర్భము ద్వారా ఉదయించెను.

C. **యేసు యొక్క శరీరావతారము క్రైస్తవ్యమునకు ముఖ్యము.**

యేసు నరావతారియై వచ్చెనంటే, ఆయన అంతకు ముందు నుండే యున్నవాడని యర్థము. నరావతారమెత్తిన రక్షకుడు, శరీరధారియై ప్రత్యక్షమైన దేవుడు. బేత్లెహేములో యేసు తన జీవితము నారంభింపలేదు. బేత్లెహేము సృజింపకముందు నుండే ఆయన యున్నారు (యోహాను 1:1-14). ఆయన నిత్యుడైన దేవుడు, దేవునితోసమానుడు. "ఆయన శరీరధారియైయున్న దినములలో" యని భూమిపై ఆయన అవతార కాలము వర్ణించబడినది (హెబ్రీ 5:7-8).

ఆయన పూర్వపు ఉనికిలో వాక్యమై యున్నారు. శరీరధారియగువరకు ఆయన కుమారుడు కాదు (లూకా 1:35; యోహాను 1:1).

యేసుక్రీస్తు శరీరధారియైనను, సంపూర్ణ దైవత్వమును కలిగి యుండెను.

పునరుత్థానుడైన ప్రభువు యొక్క దైవత్వమును, మానవత్వమును తోమా అంగీకరించెను (యోహాను 20:27-28).
యేసుక్రీస్తు యొక్క - సమానాంతర మానవత్వము దైవత్వములను అపొ.పౌలు వక్కాణించాడు (రోమా 9:5; ఫిలిప్పీ 2:6-11; కొలస్స 2:9).

## II. యేసు క్రీస్తు యొక్క శరీరావతారము పాత క్రొత్త నిబంధనల అంశమై యున్నది.

A. యేసు యొక్క శరీరావతారాన్ని పాత నిబంధన ప్రవచించెను.

యేసు యొక్క శరీరావతారాన్ని గూర్చి పరిశుద్ధ లేఖనముల యందు దేవుడు తనప్రవక్తల ద్వారముందుగా తెలియజేసెను. యేసు శరీరమును బట్టి దావీదు సంతానముగా అవతరించెనని అపొ. పౌలు వక్కాణించాడు (రోమా 1:2-7).

ఆదికాండము 3:15లో యేసు యొక్క భవిష్యత్ అవతారమును గూర్చి మొట్టమొదటి సూచన ఇయ్యబడెను.

ఆదాముహవ్వలు పాపములేనివారుగా యున్న కాలములో గాక వారు పాపము చేసిన తరువాతనే దైవావతారమును గూర్చిన సూచన ఇయ్యబడెను.

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానము, అనగా అబ్రహాము సంతతి ద్వారా ఈ లోక జనాంగములన్నియు ఆశీర్వదించబడునను వాగ్దానములో దేవుని భవిష్యత్ నరావతారము సూచింపబడెను (ఆది కా 18:15, 18; అపొ.కా. 3:22-26).

పాతనిబంధనలో ముఖ్యమైన లేఖనములు " బలవంతుడైనదేవుడు" మొ॥గునవి యేసు యొక్క నరావతారమును సూచించుచున్నవి (యెషయా 7:14; 9:6).

మనప్రభువు కన్యగర్భమున జన్మించెననుట ఆయన శరీరావతారియై వచ్చెననుటయే (మీకా 5:2).

క్రీస్తును సూచించు పాతనిబంధన ప్రవచనములు ఆయన యొక్క మానవత్వమును, దైవత్వమును సూచించునప్పుడు ఆయన స్త్రీ సంతానము, అబ్రాహాము సంతానము, యూదా సంతతివాడు, దావీదు కుమారుడు, దుఃఖాక్రాంతుడైన మానవుడు అను మొదలగు రీతిగా వర్ణించబడెను. అంతేగాక ఆయన బలవంతుడైన దేవుడు, నిత్యుడగు

తండ్రి, దేవుని కుమారుడు, సమాధానకర్త యని మొదలగు పదములతో కూడ వర్ణించబడెను.

B. యేసుక్రీస్తు యొక్క అవతారమును గూర్చి బోధించు లేఖనములతో క్రొత్తనిబంధన నిండియున్నది. దిగువలేఖన భాగములను పరిశీలించుము.

యోహాను 1:1–14; 4:2–3; రోమా 1:2–5; ఫిలిప్పీ 2:6–11; I తిమో 3:16; హెబ్రీ 2:14.

1. యోహాను 1:1, 14 యేసుక్రీస్తు యొక్క శరీరావతారమును గూర్చి గొప్పగా చాటుచున్నవి. యోహాను మొదటి అధ్యాయము మొదటి వచనముకు, 14వ వచనముకు గల అత్యంత సన్నిహిత సంబంధమును గూర్చి చదువరి తప్పక ఆశ్చర్యచకితుడగును. వాక్యము దేవుని యొద్ద ఉండెను (ఎల్లప్పుడు వుండెను). ఆ వాక్యము శరీరధారియై మనమధ్య నివసించెను.

2. ఫిలిప్పీ 2:7–8 యేసు మనుష్యుల రూపము ధరించుకొనెనని చెప్పుచున్నది.

3. మనుష్యకుమారుని గూర్చి యున్నలేఖనములు యేసు యొక్క శరీరావతారమును వక్కాణించుచున్నవి. దానియేలు 7:13; మత్తయి 8:20, 9:6; 10:23; 11:19; 12:8, 40; 16:27–28; 17:9,12; 19:28; 20:18; 24:27, 30; 25:31–40, 64, మార్కు 10:45; 14: 61–62.

4. "యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యే ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది; యే ఆత్మ యేసును ఒప్పుకొనదో అదిదేవుని సంబంధమైనది కాదు". "అట్టిది క్రీస్తు విరోధి ఆత్మ" (I యోహాను 4:2–3). (II యోహాను: 7).

5. తాను శరీరాకారముతో యున్నవాడినని యేసుక్రీస్తు ప్రకటించెను. (లూకా 24:39).

6. మానవులు యేసుక్రీస్తును శరీర రీతిగా ఎరిగిన వారని అపొ.పౌలు

ప్రకటించాడు (2 కొరింథీ 5:16).

7. యేసుక్రీస్తును శరీరరీతిగా తాకితిమని, చూచితిమని అపొ. యోహాను వ్రాసాడు, దానినే అతడు ప్రకటించాడు ( I యోహాను 1:1-3).

III. **యేసు యొక్క నరావతారము ప్రశ్నింపతగని వాస్తవము :**

A యేసు శరీరావతారమెత్తుట నిస్సందేహమై, నిరాక్షేపమైన వాస్తవము అని అపొ. పౌలు చెప్పాడు (I తిమో 3:11). తాను చెప్పే సత్యమును గూర్చి ఆక్షేపము యేమీలేదని పౌలు చెప్పాడు. ఆ మర్మముగొప్పది. తాను చెప్పేది యిదివరకు గొప్పమర్మమైయుండెను. గాని యిప్పుడదికాదు.

B. మరియ కుమారుడైన యేసుకు ఇయ్యబడిన దైవికనామములు ఆయన నరావతారమును సూచించుచున్నవి. యేసు అనుపేరు రక్షణను వక్కాణించుచున్నది. ఆయన తన ప్రజలను వారి పాపముల నుండి తానే రక్షించును. ఇమ్మానుయేలు అనుపేరు ఆయన అవతారమును గూర్చి వక్కాణించుచున్నది. దేవుడు మనతోయున్నాడు.

C. యేసుయొక్క అవతారమును నిరాకరించుట మతభేదమే. యేసుయొక్క నరావతారమును గూర్చిన బోధ సహవాస సంబంధమైనది యని Ralph Gilmor అనునతడు చెప్పాడు. యేసుయొక్క దైవత్వము, మానవత్వము కూడ రక్షించే ఆయన పనికి ముఖ్యమని అపొస్తలుల వ్రాతలు సూచించుచున్నవి. అందువలన యేసు నిజంగా మానవుడు, నిజంగా దేవుడు అని నిరాకరించు దానిని మతభేదముగా పరిగణించాలి. అది సువార్తకు నాశనము కలుగజేయునట్టిది. హెబ్రీ 9:26, 28; I యోహాను 3:5.

IV. **క్రీస్తు శరీరరీతిగా అవతారమొందుట వలన ప్రయోజనములనేకములు :**

A. యేసు శరీరాకారముతో వచ్చినందున మానవులు ఎదుర్కొను శోధనలు ఆయన అనుభవించగలిగెను. హెబ్రీ 2:18; 4:15.

B. యేసు శరీరాకారముతో అవతరించినందున దేవునికి మానవులకు మధ్య ఒక పరిపూర్ణ ప్రధాన యాజకునిగా నుండెను (హెబ్రీ 2:17).

C. యేసు యొక్క నరావతారము ఈ లోకపాపముల నిమిత్తము పరిపూర్ణ బలిగా ప్రయోజకుడాయెను (హెబ్రీ 9:26; 10:12).

1. యేసుక్రీస్తు శరీరవిషయములో చంపబడెను, పాపముల విషయములో శ్రమపడెను (I పేతురు 3:18; 4:17).

2. యేసు యొక్క "మాంసయుక్తమైన దేహమందు మరణము వలన మిమ్మును సమాధానపరచెను" (కొలస్స 1:22; ఎఫెసీ 2:15-16).

D. యేసు యొక్క శరీరావతారము ద్వారా నశించిన వారిని దేవుడు వెదకి రక్షించుటకు గాను అది ఆయన ప్రత్యేక విధానమాయెను. మత్తయి 1:21; లూకా 19:10; I తిమో 1:15. లూకా 9:43-44; 19:10; యోహాను 1:51; 3:13-14; 6:27; 53; 12:23; అపొ.కా. 7:56; ప్రక 1:13; 14:14.

4. బైబిలు అంతయు యేసుయొక్క నరావతారమును గూర్చి నిండియున్నది. ఇంత గొప్ప బైబిలు సపోర్టు గలిగిన బోధ వేరొకటి యేదీలేదు.

E. యేసుక్రీస్తు యొక్క మరణ, సమాధి పునరుత్థానము వలన మానవులపై మరణము యొక్క బలము నశింప జేయబడెను. (2 తిమో 1:10; హెబ్రీ 2:14-15).

F. యేసుక్రీస్తు శరీరావతారము ద్వారా దేవుడు అపవాది క్రియలను లయపరచ వీలయ్యెను. (I యోహాను 3:8)

G. యేసుయొక్క అవతారము వలన మానవుడు సమృద్ధి జీవమునసుభవించగలడు (యోహాను 10:10).

**ముగింపు :**

యేసు యొక్క అవతారము వలన ఇహపరములు సంధిచేయబడెను, బంధింపబడెను.

యేసు యొక్క అవతారము దేవుని ప్రేమకు సాక్ష్యమిచ్చు చున్నది.

ఆయన తన ప్రజల నెరుగుటయేగాక, వారిలో ఒకడాయెను.

యేసుయొక్క అవతారము మానవ జాతికి సంభవించిన గొప్ప అద్భుతము. ఈలోక సృష్టి కర్తయైన సర్వశక్తి గల దేవుడు ఈ లోకమును, మానవుని సృజించిన దేవుడు తన్నుతాను తగ్గించు కొని మానవావతారియై, దాసుని స్వరూపము ధరించుకొని, మానవునివలె వారి మధ్య జీవించి, తన చట్టమునకు తానే బద్ధుడై జీవించి మరణించి మృత్యుంజయుడై లేచుట అద్భుతములకు అద్భుతము.

**ఆహ్వానము :**

దేవుడు క్రీస్తురక్తముద్వారా తన సంఘమును కొనెను (అపొ.కా 20:28). బాప్తిస్మము పొందుట ద్వారా మనము ఆయన రక్తముదరికి చేరుకొని రక్షింపబడగలము (తీతు 3:5; ప్రక 1:5). పాపముచేసిన క్రైస్తవుడు కూడ రక్షించు క్రీస్తు రక్తము చేత శుద్ధిచేయబడును (I యోహాను 1:7-10).

# 5. యేసుక్రీస్తు జననము

## (The Birth of Jesus Christ)

**లూకా 1: 26-35**

**పరిచయము :**

1. బైబిలు సాధారణ చరిత్రకూడ యేసుక్రీస్తు జననమును గూర్చిన సమాచారము మనకు తెలియజేయును.

2. యేసుక్రీస్తు చారిత్రాత్మక పురుషుడు గనుక మనము చరిత్ర నుంచి కొంత సమాచారము సేకరించవచ్చును.

ఎ. ఆయన నిజముగా యున్న మానవుడు (దేవుడుకూడాను)

బి. ఆయన ఒక ప్రదేశములో వాస్తవముగా జీవించెను.

సి. ఆయన ఒక కాలములో, గుర్తించదగిన సమయములో, ఖచ్చితముగా జీవించారు.

డి. యేసుక్రీస్తు అప్పుడు ఇప్పుడు మనుష్యుల జీవితములను ప్రభావితము చేయుచున్నారు.

3. బైబిలును, సాధారణ చరిత్రయును కూడ యేసుక్రీస్తు జననమును గూర్చి చాల పరిమితమైన సమాచారమునే అందించుచున్నవి.

ఎ. క్రైస్తవునికైతే, యేసుక్రీస్తును గూర్చి బైబిలు చెప్పునది నిస్సందేహమైనది.

బి. అయితే సామాన్య చరిత్ర విషయంలో వాస్తవికతను, అవాస్తవికతను వేరుచేయాలి. మరియు దృఢపరచబడని పారంపర్యమును కూడ మనము వేరుచేయగలగాలి.

I. **యేసు ప్రభువు జననము అసాధారణమైనది. ఆయన ఒక కన్యకు జన్మించెను (యెషయా 7:14)**

A. క్రీస్తు కన్యకు జన్మించెనని, పాతనిబంధన ప్రవచనములు నెరవేరెనని సువార్తల లేఖకులు నిర్ధారించుచున్నారు.

1. మత్తయి 1:18-25 యోసేపుకు దేవుని దూత ప్రత్యక్షమై యెషయా

7:14లో ప్రవచింపబడినట్లు తనకు ప్రదానము చేయబడిన కన్య మరియ గర్భము ద్వారా నెరవేర్చబడబోవుచున్నట్లు తెలిపెను.

2. లూకా 1:26–28 కన్యయైన మరియకు దేవుని దూత ప్రత్యక్షమై తన గర్భము ద్వారా యెషయా 7:14 నెరవేర్చబడబోవుచున్నట్లు తెలిపెను.

B. యేసుక్రీస్తు జననము అద్భుతము. అద్భుతములకంటె మహాద్భుతము

1. అద్భుతమనగా దేవునిచే జరిగింపబడిన ప్రకృతికతీతమై వివేచింపదగిన ఒక సంఘటన.
2. యేసుక్రీస్తు కన్యగర్భమున ఉద్భవించడం మిగతావారి జనన విశేషములకు మించిన అద్భుతము (ఉదా : ఇస్సాకు, బాప్తిస్మమిచ్చుయోహానుల జననము. ఆదికా 12:15,17; 21:1–7; లూకా 1:5–25, 36).

C. యేసుక్రీస్తు కన్యక గర్భమున పుట్టుట క్రైస్తవ్యము యొక్క ముఖ్య మూలసూత్రమైయున్నది.

1. యేసుక్రీస్తు కన్యగర్భమున జన్మించుట ఆయన దైవత్వమును గూర్చినట్టిది.
2. దేవుడు మానవుల మధ్య నివసించుటకు ఈ భూమిపై వచ్చుటకు కన్యగర్భమును ఒక సాధనముగా ఉపయోగించెను (యోహాను 1:1–3, 14; I తిమో 3:16; హెబ్రీ 2:16–17; ఫిలిప్పీ 2:6–8).

D. యేసుక్రీస్తు కన్యకకు జన్మించినందువలన పాపములో పడిపోయిన మానవులను విమోచించుట సాధ్యమాయెను.

1. మానవుల విమోచన చిరకాలమునుండి ప్రవచనముల అంశమై యుండెను (ఆది కా. 3:15; 49:10; యెషయా 7:14).
2. మానవులను పాపము నుండి రక్షించుటే యేసుక్రీస్తు రాకడ యొక్క ముఖ్యఉద్దేశ్యము (మత్తయి 1:21; లూకా 19:10).
3. యేసుక్రీస్తు ఈలోకరక్షకుడైయున్నారు. ఈ ముఖ్యాంశమును బైబిలునుండి తొలగిస్తే అది అర్ధరహితమైన గ్రంథమగును.

4. కన్యకకు జన్మించుటవలన పాపములు నిజముగా క్షమించబడుటకు ఒక పరిపూర్ణ బలిని సిద్ధపరచెను.
5. ఎవడైనా పాపముల నుండి రక్షింపబడవలెనంటే యేసుక్రీస్తు ఒక్కరే ఏకైక రక్షణ మార్గమైయున్నారు. (అపో.కా. 4:12; రోమా 10:13; అపో. కా. 2:38)

II. **క్రైస్తవ్యము యొక్క శత్రువులు కన్యకకు జన్మించిన సంఘటనను తక్కువ చేతురు. వ్యతిరేకిస్తారు.:**

A క్రీస్తువిరోధులైన నాస్తికులు దేవుడులేడందురు. లౌకికవాదులు ప్రకృతి కతీతమైన దేవుని కార్యములను కాదందురు.

1. క్రీస్తు విరోధులు బైబిలులోని ప్రతి అద్భుతము కల్పనా కథయని చెప్పుదురు.
2. క్రైస్తవ్య విరోధులు కన్యక జననమిచ్చుటను, యేసుక్రీస్తు పునరుత్థానమును నిరాకరింతురు.
3. క్రైస్తవ్యవిరోధులు బైబిలు ఒక పురాణమని చెప్పుదురు.

B. లౌకికవాదులు నిర్దేవులకంటే క్రైస్తవ్యమునకు ఎక్కువ సవాలుగా తయారయ్యారు.

1. ఫ్రాన్సిస్ వోల్టెయిర్, తోమస్ పెయిన్‌లాంటి నాస్తికులు క్రైస్తవ్య వ్యతిరేకులుగా పేరొందినవారు.
2. అయితే లౌకిక వాదులు క్రైస్తవులమనే పరిగణింపబడును. గాని దానిని కించపరచుదురు.
3. ఈ లౌకిక వాదులు బైబిలును పరోక్షముగా వ్యతిరేకించుట వలన ఎక్కువ ప్రమాదకారకులు. క్రైస్తవ్యమునకు మేము వ్యతిరేకులమనివారు బహిరంగముగా ఒప్పుకొనరు.

C. కన్యక జనన మిచ్చుట ప్రకృతి విరుద్ధము, అసంభవమని చెప్పుచు లౌకికవాదులు దానిని నిరాకరిస్తారు.

క్రైస్తవులు కన్యక జనన మిచ్చుటతో సహా బైబిలులోని అన్ని అద్భుతములను విశ్వసిస్తారు. ఏలయనగా దేవునికి అసాధ్యమైనదేదియు లేదు (లూకా

1:37).

D. యోహాను సువార్త యేసు యొక్క దైవత్వాన్ని గూర్చి చెబుతున్నా యేసు కన్యక గర్భమున బుట్టినట్లు యేమీ చెప్పుటలేదని లౌకికవాదులు వాదిస్తారు.

1. నిజానికి యేసు యొక్క నరావతారమును గూర్చి చెప్పు ప్రతి లేఖనము ఆయన కన్యక గర్భమున బుట్టినట్లు చెబుతాది (యోహాను 1:1-3, 10, 14-15,18)

2. యేసు శరీరావతారమును దైవత్వమును అపొ. యెహాను కలిపి చెబుతాడు.

3. యోహాను 1:14 కన్యక జననమిచ్చుట సమర్థించుచున్నది. అది మిగతా సువార్తల రికార్డుతో ఏకీభవించుచున్నది.

E. క్రీస్తుగాని అపొస్తలులు గాని కన్యక జననమిచ్చుటను గూర్చి ఎన్నడు బోధించలేదని లౌకిక వాదులు వాదిస్తారు.

1. రోమా 1: 3-4 లో దైవత్వములోని ఒక వ్యక్తి మానవావతారియై వచ్చెనని చెప్పుచున్నది. అందులో కన్యక జననమిచ్చుట ఇమిడి యున్నది.

2. అట్లే గలతీ 4:4 శరీరావతారమును గూర్చి చెప్పుచున్నది. దానిలో కన్యక జననమిచ్చుట ఇమిడియున్నది.

F. యోసేపు యేసుయొక్క తండ్రియని లౌకిక వాదులు చెప్పుదురు.

1. యోసేపుయేసు యొక్క తండ్రియని మరియ చెప్పినదికదా యని వారడుగుదురు (లూకా 2:48)

2. మరియు యోసేపు యేసు యొక్క తండ్రియని యూదులు కూడ భావించారని వారు చెబుదురు (లూకా 2:41; మత్తయి 13:55; లూకా 3:23; 4:22).

3. యోసేపు యేసు యొక్క పెంపుడు తండ్రి, నిజమే గాని యేసు తన పరిచర్య ప్రారంభించి అద్భుతములు చేయుట మొదలిడు వరకు లోకము ఆయన దైవత్వాన్ని గుర్తించలేదు.

G. **ప్రఖ్యాతిగాంచిన పురుషుల జననగాథల వలే యేసు యొక్క జనన సందర్భము కూడ కట్టుకథలతోకూడి యున్నదని లౌకిక వాదులు చెప్పుదురు.**

1. పురాణాల్లో యున్నవారి జనన గాథలవలె యేసు యొక్క జననము కూడ పుక్కిట పురాణమేయని వారందురు.
2. అయితే యేసు యొక్క జననము పాతనిబంధన ప్రవచనముల తోను, క్రొత్త నిబంధనలో వాటి నెరవేర్పుతోను దృఢపరచ బడుచున్నది. మరియు ఆయన జననమును గూర్చిన యూదుల ఆకాంక్షతోను, క్రొత్త నిబంధన క్రైస్తవులాయనను అంగీకరించుట తోను దృఢపరచబడుచున్నది.
3. కన్యక జనన మిచ్చుటను గూర్చి క్రైస్తవులు క్రొత్త నిబంధన ఆధారములపై విశ్వసించుదురు.

H **ఆదిమసంఘము యేసు కన్యకకు జన్మించినట్లు నమ్మలేదని ఆధునిక లౌకకి వాదులు చెప్పుటకుపూనుకొందురు.**

1. బైబిలులోగాని దానికి బయటగాని దీనిని ధృవీకరించుటకు ఆధారము యేమీలేదు.
2. 18వ శతాబ్దములో మాత్రమే కన్యక జననమిచ్చుటను శంకించు అబద్ధబోధకులు బయలుదేరారు.

III. **యేసు యొక్క జననము చారిత్రాత్మకమైనది.**

A. యేసు యొక్క జననమును బైబిలు ముందుగానే ప్రవచించినది.

1. మెస్సీయ లేక రక్షకుడు కన్యక గర్భమున ఉద్భవించునని పాత నిబంధన ప్రవచించినది (ఆది 3:15; 12:3; 49:10; యెషయా 7:14).
2. రక్షకుడు జన్మించే స్థలము ముందుగానే ప్రవచింపబడినది (మీకా 5:2)
3. ప్రవచనము ద్వారా రక్షకుడు జన్మించే కాలము కూడ ప్రవచింపబడినది. (దానియే 2:31-45).

B. **మెస్సీయ జననమును గూర్చిన ప్రవచనములు నెరవేరినట్లు బైబిలు**

**చరిత్ర ధృవీకరించుచున్నది.**

1. యేసు బేత్లెహేములో జన్మించెను (మత్తయి 2:1; లూకా 2:1–7)
2. యేసుకైసరు ఔగుస్తు పాలనకాలములో జన్మించెను. అప్పుడు కురేనియు సిరియదేశమునకు అధిపతిగాను రాజైన హేరోదు పాలస్తీనాను పాలించుండెను (లూకా 2:1–2 ; మత్త 2:1)

C. **సామాన్య చరిత్ర కూడ యేసు యొక్క జననమును నిర్ధారించుచున్నది.**

1. యేసు జనన రికార్డు ఈ చరిత్రగ్రంథములలో వ్రాయబడి యున్నది.

a. Italy by John C. Abbott (Page 301)

b. A History of Rome by Arthur E.R. Book (P. 334)

c. World Civilisation by Edward Burns and Philip Ralph (360-363).

2. సామాన్య చరిత్ర క్రైస్తవ్యమునకు అనుకూలముగాయున్నది. అంతేగాకుండా క్రైస్తవ్యవ్యతిరేక చరిత్రకారులు కూడ నజరేయుడైన యేసు చారిత్రాత్మక పురుషుడని కూడ అంగీకరించారు.

**ముగింపు :**

1. నజరేయుడైన యేసనబడిన వ్యక్తి పాలస్తీనాలో జన్మించెననునది గొప్ప వాస్తవము.

a. బైబిలు, సామాన్య చరిత్ర కూడ దీనిని ధృవీకరించుచున్నవి.

b. యేసు యొక్క జననము ప్రశ్నింపతగని వాస్తవము

2. యేసు ఒక కన్యకు జన్మించెనను నది గొప్పవాస్తవము.

**ఆహ్వానము :**

యేసుక్రీస్తు దేవుని కుమారుడు. కన్యమరియ గర్భము ద్వారా ఆయన ఈలోకమందు ఉద్భవించారు. ఈ లోకంలో జీవించారు, మరణించి సమాధిచేయబడి తిరిగిలేచారు. ఆయన సువార్త విని విశ్వసించి బాప్తిస్మము పొందిన వారిని ఆయన రక్షించును.

# 6. యేసుక్రీస్తు యొక్క బాల్యము

## The Childhood of Jesus Christ

**(లూకా 2:51–52)**

**పరిచయము :**

1. యేసు యొక్క బాల్య దశను గూర్చి చాల స్వల్ప సమాచారమే బైబిలు నందు మనకీయబడినది.
   - ఎ. ఆయన 30వ యేటవరకు ఆయనను గూర్చి పెద్దంత సమాచారము యేమీ ఇయ్యబడలేదు.
   - బి. ఇయ్యబడిన స్వల్ప సమాచారాన్ని మానవకల్పిత పండుగ దినములుగా మార్చి కలుషితము చేయబడినవి.
   - సి. యేసు యొక్క జీవితవాస్తవములు మానవ కల్పితపారంపర్యాముల వలన, అబద్ధ బోధల వలన మసకబారినవి.
2. నాలుగు సువార్తలలో యేసు యొక్క జీవితం వర్ణించబడినది.
   - ఎ. ఆ నలుగురిలో ఇద్దరు యేసుకు ప్రత్యక్షసాక్షులు.
   - బి. పరిశుద్ధాత్మావేశము, నడిపింపువలన సరియైన పదజాలము వినియోగింపబడినది.
   - సి. ఆ లేఖకులు యేసును గూర్చి ఎరిగినదేగాక, మిగతా విషయాలను పరిశుద్ధాత్మ వారికి సహాయము చేసెను.
   - డి. సుంకపు గుత్తదారుడైన మత్తయి ఒక అపొస్తలుడు. యేసు యొక్క జీవితమునకు ప్రత్యక్షసాక్షి, ఆయన మరణ పునరుత్థానములను వీక్షించినవాడు.
   - ఇ. సువార్తికుడైన మార్కు అపొస్తలుడైన పౌలుతో సహా పనిచేసాడు.
   - ఎఫ్. అన్యుడైన లూకా ఒక వైద్యుడు. అపొ.పౌలుతో కలసి పనిచేసినవాడు.
   - జి. యోహాను ఒక అపొస్తలుడు. యేసు యొక్క జీవితం, మరణం, సమాధి, పునరుత్థానములకు సాక్షి.

3. సామాన్యచరిత్ర కొన్నిసార్లు క్రైస్తవ్యమునకు వ్యతిరేకియైనా, యేసు యొక్క జీవితమును గూర్చి కొంతసమాచారము రికార్డు చేసియిచ్చినది.

   ఎ. ఫ్లేవియస్ జోసిఫస్ (క్రీ॥శ 57-93) క్రీస్తు తరువాత జన్మించిన వాడు, అపొస్తలుల సమకాలికుడు. అతడు యూదుల చరిత్ర కారుడు. యేసును వెంబడించిన వాడుకాదు. గాని క్రీస్తుచరిత్రను కొంతమట్టుకు రికార్డు చేసాడు.

   బి. కేరియస్ కొర్నేలియస్ టేసిటన్ అనునతడు రోమాచరిత్రకారుడు. అతడు క్రీ॥శ 100 సం॥లో వ్రాసాడు. అపొస్తలుల తరువాత తరమువారికి సమకాలికుడు. క్రైస్తవుడు కాదుగాని క్రీస్తు జీవితచరిత్రను కొంతవ్రాసాడు.

   సి. తదుపరి ఆధునిక చరిత్రలు కూడా యేసును అంగీకరిస్తూ ఆయన జీవితాన్ని గూర్చి కొంతకొంతగా వ్రాయబడింది.

4. సువార్తలలో మనకవుసరమైన మొత్తము సమాచారము క్రీస్తును గూర్చిమన కందించబడియున్నది.

   ఎ. యేసు యొక్క మొదటి ముప్పది సంవత్సరముల కాలమును గూర్చి పెద్దంత సమాచారము వ్రాయబడలేదు.

   బి. గాని క్రీస్తును గూర్చిమనము తెలిసికొనదగిన సమాచారమంతయు సువార్తలలో లిఖించబడియున్నది. (యోహాను 20:30-31).

5. యేసుక్రీస్తు జీవితచరిత్ర యదార్థమని సామాన్య చరిత్రకూడ ధృవీకరించుచున్నది.

   ఎ. అయితే సామాన్య చరిత్ర, బైబిలు చరిత్రలు ఏకీభవించని చోటక్రైస్తవులు బైబిలు చరిత్రయందే విశ్వాసమును ప్రకటింతురు.

   బి. సామాన్య చరిత్ర అన్ని విషయాల్లోను నమ్మతగినదికాదు. క్రైస్తవుని యొక్క సమాచార స్థావరము అదికాదు.

## I. **లూకా 2:1-7లో యేసు యొక్క జననమును రికార్డు చేయబడినది.**

A. యేసు కన్యకు జన్మించునని పాతనిబంధనలో ప్రవచింపబడి క్రొత్త నిబంధనలో నెరవేర్చబడినది (యెషయా 7:14; మత్తయి 1:18-25;

లూకా 1:26-38).

B. యేసు క్రీ॥పూ 4లో జన్మించెను.

C. ప్రజాసంఖ్యలో వ్రాయబడు నిమిత్తము యోసేపు మరియలు నజరేతు నుండి వారి స్వగ్రామమైన బేత్లెహేముకు వెళ్లిరి.

1. మరియ యోసేపుల స్వాధీనములో లేని పరిస్థితుల వలన పాత నిబంధనలో మీకా 5:2లో చెప్పబడిన ప్రవచనము యొక్క నెరవేర్పు సాధ్యమాయెను. రక్షకుడు బేత్లెహేములో జన్మించునని ప్రవక్తయైన మీకా తెలియజేసాడు.

2. పన్ను విధించుట కొరకు, దానిని సమీకరించి సవరించుట కొరకు రోమా చక్రవర్తి జనసంఖ్య వ్రాయబడవలె నని ప్రకటించాడు.

D. యోసేపు మరియలు బేత్లెహేముకురాగా వారికి ఎక్కడ స్థలము దొరుకక పోయినందున యేసు పశులపాకలో జన్మించవలసివచ్చినది.

1. గొప్ప వ్యక్తుల జనన సందర్భములను బట్టి చూచిన యెడల దేవుని కుమారుడు ఈ లోకములో తన్నుతాను తగ్గించుకొని ఉద్భవించిన సందర్భము ఆశ్చర్యము.
2. క్రీస్తు జన్మించిన ఒక గుహను గూర్చి బేత్లెహేములో సంప్రదాయ కంగా చెబుతారు.

## II. లూకా 2:8-20 లో దేవుని దూతలు, గొర్రెలకాపరులు కనబడ్డారు.

A. రాత్రి వేళ తమ గొర్రెలను కాయుచున్న గొల్లలకు దూతలు యేసు యొక్క జననమును గూర్చితెలియజేసారు.

1. డిశంబరు 25న యేసు జనన దినమని అనేకులు పండుగ చేసికొంటారు.
2. యేసు యొక్క జనన దినమును గూర్చి చరిత్రలో గొప్ప గందరగోళమున్నది. వేర్వేరు దినములు యేసు యొక్క జన్మదిన మని ప్రపంచ దేశాలలోని ప్రజలు పండుగచేసికొంటారు.
3. గొర్రెలకాపరులు తమ మందలను శీతాకాలములో దొడ్డిలో

యుంచుతారు. గనుక యేసుయొక్క జననము శీతాకాలములో జరుగలేదు. నవంబరు నుంచి మార్చి నెల వరకు రాత్రులందు మందలను వారు బయటఉంచరు.

4. బేత్లెహేము శీతాలకాలములో చలి, మంచుతోకప్పబడియుంటాది.

B. తత్ఫలితముగా గొర్రెలకాపరులు శిశువుగాయున్న యేసు ప్రభువును దర్శించుటకు బేత్లెహేముకు వెళ్లిరి.

1. ఆయన జన్మస్థల దృశ్యములో మరియ, యోసేపు, శిశువైన యేసు, గొల్లలు, కొన్ని జంతువులుయున్నట్లు చిత్రీకరిస్తారు. మరియు జ్ఞానులు, దూతలు, ఒక నక్షత్రము వగైరా ఆ చిత్రాలలో గీస్తారు.

2. నిజానికి గొల్లలు తమ పొలమును విడిచిపెట్టక ముందే దూతలు అదృశ్యమయ్యారు. అప్పటికింకా యేసును కనుగొనుటకు జ్ఞానులు అక్కడికి రానేలేదు.

III. **లూకా 2:21-38 యేసు సున్నతిచేయబడుట, దేవాలయమునకు కొనిపోబడుటకు గూర్చిచెప్పుచున్నది.**

A. యేసు జన్మించిన 8వ దినమున యేసుకు సున్నతిచేయబడి నామకరణము చేయబడినది.

1. యేసు యూదాగోత్రములో దావీదు వంశావళిలో జన్మించిన యూదుడు (హెబ్రీ 7:14; లూకా 2:4).

2. మన ప్రభువును ఆయన కుటుంబమును మోషే ధర్మశాస్త్రము అమలులోయున్న కాలమందు జన్మించిరి. వారుదానికి బద్ధులైయుండిరి.

3. లేవీకాండము 12:1-3 ప్రకారము యూదులలో ప్రతి మగ శిశువుకు 8వ దినమున సున్నతి చేయబడవలెను.

B. యేసుక్రీస్తు దేవుని సముఖమందు ప్రతిష్టచేయబడెను (లూకా 2:22-24).

1. తన తల్లి శుద్ధిచేయబడిన 41వ దినమున ఆయన ప్రతిష్ఠించ బడెను (లూకా 12:4-8).

2. ఆ సందర్భముగా ఒక గొర్రెపిల్ల బలిగా అర్పింపబడాలి. బీదవారైతే రెండు పావురపు పిల్లలను గాని, గువ్వల జతను గాని అర్పింపవచ్చును.
3. మనుష్యులలోగాని, పశువులలోగాని తొలిచూలు మగపిల్లను దేవునికి ప్రతిష్టించి విడిపించుకోవలెనని దేవుడాజ్ఞయిచ్చెను. (నిర్గమ 12:13–14; 34:19–20).
4. యేసు ప్రభువును విడిపించుకొనుటకు బీదవాని సామర్థ్యము చొప్పున జరిగించబడెను.

C. సుమెయోను అను ప్రవక్త, అన్నయను ప్రవక్త్రి కూడ ఇశ్రాయేలు ఎదురుచూచుచున్న మెస్సీయ యేసే అని ప్రవచించారు (లూకా 2:25–38).

1. సుమెయోను, అన్నకూడ దేవుని బయల్పాటును పొందిరి.
2. యేసు అన్యజనులను రక్షించునని సుమెయోను చెప్పెను.
3. ఇశ్రాయేలు విమోచన యేసు వలన సాధ్యమగునని యిద్దరు ప్రకటించిరి (మత్తయి 1:21; లూకా 19:10)

**IV. జ్ఞానులు యేసును దర్శించుట మత్తయి 2:1–12లో వ్రాయబడినది :**

A. జ్ఞానులు (ఎంతమందోమనకు తెలియదు) యేసును వెదకుచు యెరూషలేముకు వచ్చిరి.

1. పితరుల కాలమునాటి యూదులు కానివారు వీరైయుండవచ్చును. వారికి దైవిక బయల్పాట ఏదో ఒకటి సంభవించియుండెను.
2. అద్భుత రీతిగా దర్శనమిచ్చిన ఒక నక్షత్రమును వారు వెంబడించిరి. అది వారిని యేసునొద్దకు నడిపించెను.
3. జ్ఞానులు హేరోదునొద్దకువచ్చి యూదులకు రాజుగా పుట్టిన యేసును గూర్చి వాకబు చేసిరి.
4. హేరోదు తనకు స్థానభ్రంశము సంభవించునని భయపడి శిశువుగా యున్న యేసును చంపజూచెను.

5. పాతనిబంధన ప్రవచనముల ప్రకారము రక్షకుడు బేత్లెహేములో జన్మించునని తెలియ జేయగా వారు అక్కడికి వెళ్లిరి (మీకా 5:2).

B. జ్ఞానులు యేసును కొనుగొనిరి.

1. ఈ మనుష్యులు అక్కడికి వచ్చుసరికి వారు పశువులపాక నుండి ఒక యింటిలోనికి తమ వసతిని మార్చుకొనియుండిరి.
2. అప్పటికే యేసు జన్మించి రెండు సంవత్సరములమట్టుకాయెను.
3. ఆజ్ఞానులు ఎంతమందివెళ్లారో మనకు తెలియదుగాని వారు బంగారము, బోళము, సాంబ్రాణిని బహుమతిగా ఆయనకు సమర్పించిరి.

V. **మత్తయి 2:13-18లో యేసుతో సహా యోసేపు మరియలు ఐగుప్తుకు పారిపోవుట, పసిపిల్లలు చంపబడుట కనబడును.**

A. జ్ఞానులు దేవునిచేత హెచ్చరించబడినవారై హేరోదుకు తెలియజెప్ప కుండా వేరేమార్గమున వెడలిపోయిరి.

B. యోసేపు మరియను, యేసును తోడ్కొని ఐగుప్తుకు పారిపొమ్మని కల ద్వారా హెచ్చరింపబడెను.

1. హేరోదు రాజు యూదుల ఆత్మీయ రాజుగా పుట్టిన యేసు తన భౌతిక రాజ్యాన్ని కూలద్రోయుననే భ్రాంతివలన బాలుడైన యేసును చంపగోరాడు.
2. మరియను, యేసును యోసేపు క్షేమకరమైన ప్రదేశానికి తరలించాడు.
3. రెండు సంత్సరములలోపు పిల్లలనందరినీ హేరోదు బెత్లెహేము ప్రాంతములో వధచేయించాడు. తద్వారా యేసును చంపించానని అతడు తలంచాడు.
4. వారు ఐగుప్తుకుపోయి అక్కడి నుండి మరల తిరిగి వచ్చుటకూడ పాతనిబంధన ప్రవచన నెరవేర్పే. (హోషేయ 11:1).

VI. **మత్తయి 2:19-23 యేసు తిరిగి వచ్చుటను రికార్డు చేసింది :**

A. స్వప్నము ద్వారా యోసేపును దేవుని దూతహెచ్చరించగా మరియను, యేసును అతడు తిరిగి పాలస్తీనాకు తీసికొనివచ్చాడు.

B హేరోదుచనిపోయెను. అతనికి ప్రతిగా అతని కుమారుడైన అర్కెలాయు ఏలుబడి చేయుచుండెను. గనుక వారు గలిలయ ప్రాంతములో నజరేతు అను ఊరిలో కాపురముండిరి.

C. అందువలన ఆయన నజరేయుడనబడెను. యిదికూడలేఖనముల నెరవేర్పే (మత్తయి 2:23).

1. నజరేతువానికిని, నాజీరుచేయబడినవానికిని గొప్ప వ్యత్యాసము కలదు.
2. నాజీరు చేయుబడినవారుదేవునికి ప్రత్యేక సేవకొరకు సమర్పించుకొన్నవారు (I సమూ 1:11; న్యాయాధి 13:5).
3. నజరేతులో నివసించువాడు నజరేయుడు.

D. తదుపరి పది సంవత్సరముల మట్టుకు యేసు జీవిత రికార్డుయేమీలేదు.

1. సామాన్య చరిత్రకూడ ఈ సమయాన్ని గూర్చియేమీ చెప్పుటలేదు.
2. మతసంబంధ చరిత్రకూడ నిశ్శబ్దమే.
3. ఆయన బాల్య దశలో అద్భుతములు చేసెనని పారంపర్యము చెప్పుచున్నది.
4. ఆయన ప్రత్యేకంగా యేమీచేసియుండలేదు. అందువలన ఆయన దేవుని కుమారుడని ఎవరు అనుమానించి యుండలేదు (మత్తయి 13:54-56).
5. ఈకాల వ్యవధిలో లూకా 2:40 మాత్రమే ఆయనను గూర్చి స్వల్పముగా చెప్పుచున్నది.

VIII . **లూకా 2:41-60 యేసుతన 12వయేట పస్కానాచరించుటను గూర్చి చెప్పుచున్నది.**

A. యేసు పస్కానాచరించుటకు యోసేపు, మరియలతో యెరూషలేము వెళ్లెను.

B. యోసేపు మరియలు తిరిగి ప్రయాణమైపోగా **యేసు :**

1. యెరూషలేములో ఉండిపోయెను. బహుశావారందరు ఒక గుంపుగా ప్రయాణము చేసియుండిరి. ఆ గుంపులో ఎవరో ఒకరియొద్ద ఆయన యున్నాడని వారు తలంచియుండిరి.
2. యేసు వారితో లేడని వారు గమనించి యోసేపు మరియలు యెరూషలేముకు తిరిగివచ్చి మూడు రోజుల తరువాత ఆయనను కనుగొనిరి.
3. ఆయన దేవాలయములో ధర్మశాస్త్రోపదేశకులతో ధర్మశాస్త్రమును గూర్చి తర్కించుట వారుచూచిరి.
4. యూదుల నాయకులు ఆయన ప్రజ్ఞకును, ప్రత్యుత్తరములకును విస్మయమొందిరి.
5. యేసుతనదైవిక పనివిషయమైన బాధ్యతనుగూర్చి తన తలిదండ్రులకు తెలియజేసెను.
6. యేసు నజరేతుకు వచ్చి తలిదండ్రులకు లోబడియుండెను.

VIII. **లూకా 2:51-52 ఆయన బాల్యదశనుండి యౌవన దశకు పెరుగుట వర్ణించుచున్నది.**

A. తదుపరి 18 సంవత్సరములలో యేసు యొక్క అభివృద్ధిని ఈ రెండు వచనములు మాత్రమే తెలియజేయుచున్నవి.

B. యేసు విధేయత గల కుమారుడు.

1. పిల్లల యొక్క విధేయత పాత నిబంధన వక్కాణించుచున్నది. నిర్గమ 20:12, 21:15,17; సామె 23:13-14.
2. అదేరీతిగా క్రొత్తనిబంధనకూడ పిల్లల విధేయతనుగూర్చి వక్కాణించు చున్నది. (ఎఫెసీ 6:1)

C. యేసు జ్ఞానమందును వయస్సునందును వర్ధిల్లెను.

1. ఆయన లోక జ్ఞానముతో కూడ ఆత్మీయ జ్ఞానమును సంపాదించెను. ఆయన ఆ జ్ఞానమును సద్వినియోగము చేసెను.

2. ఆయన శారీరకముగా కూడ పెరిగెను.

D యేసు మనుష్యుల దయయందును దేవుని దయయందును వర్ధిల్లెను.

1. ఆయన నైతిక సద్వర్తనుడు
2. ఆయన యధార్థవర్తనుడు
3. కష్టజీవి
4. సోమరికాదు, దుర్భాషలాడలేదు
5. ఆయన అందరివలన మెప్పుపొందెను.

**ముగింపు :**

1. దేవుని నుండి 400 సంవత్సరముల మట్టుకు క్రొత్త బయల్పాటు యేమీ లేకపోగా, ప్రజలందరు యేసుయొక్క జననమును గూర్చిన బయల్పాటును అందుకొనిరి.
2. మనప్రభువు తన తలిదండ్రులతోను సోదరసోదరీలతోను పెరిగెను (మత్తయి 13:54-56).
3. యేసు సిలువవేయబడకమునుపే బహుశ యోసేపు మరణించి ఉండెను. మరియ యొక్క సంరక్షణ ఆయన అందుకే యోహానుకు అప్పగించెను.
4. యేసుయొక్క $3\,^1/_2$ సంవత్సరములు పరిచర్యకు ఆయన అంతకు ముందున్న 30 సంవత్సరముల అనుభవము ప్రయోజనకరమాయెను.
5. యేసు యొక్క ఆఖరి మూడున్నర సంవత్సరముల జీవితము వలన మానవ జాతి అంతయు ప్రభావితమయ్యెను.

**ఆహ్వానము :**

1. నీవు క్రీస్తు జీవితము వలన ప్రభావితుడవు ఇంకా కాకపోతే నీవు రక్షింపబడలేదని యర్థము.
2. నమ్మిబాప్తిస్మము పొంది ఈనాడే రక్షింపబడుము (మార్కు 16:16)

# 7. ఈలోకములో యేసుక్రీస్తు జీవితము, పరిచర్య

## (The Earthly Life and Ministry of Jesus Christ)

**యెషయా 40 : 3-5**

**పరిచయము :**

1. యేసు ప్రభువు యొక్క మొదటి 30 సంవత్సరముల జీవిత చరిత్రను గూర్చి పెద్దంత వివరములు యేమీలేవు. దాని ముఖ్యాంశములు సువార్తలలో చెప్పబడినవి.
2. అయితే ఆయన పరిచర్యలోని ఆఖరి మూడున్నర సంవత్సరములు సువార్తల పేజీలలో నిండుకొనియున్నది.
3. ఈ పవిత్ర చరిత్ర గ్రంథములు చదువుట వలన యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఈ లోక రక్షకుడని తెలిసికొనుటకుచాలును.

I . **యేసు క్రీస్తు యొక్క పరిచర్య ఆరంభమును గూర్చి ముందుగానే సిద్ధపాటు జరిగెను.**

A. యేసు యొక్క 30 సంవత్సరముల జీవితకాలము తదుపరి 3 1/2 సంవత్సరముల పరిచర్యకు సిద్ధపరచెను.

1. 12 సంవత్సరముల ప్రాయమున దేవునికుమారుడైన యేసుక్రీస్తు తన దైవిక బాధ్యతను గూర్చి వ్యక్తపరచెను.
2. తదుపరి 18 సంవత్సరముల మట్టుకు నరావతారియైన యేసు మనుష్యులతోను, దేవునితోను పెరిగెను (లూకా. 2:52).
3. తన పరిచర్యనారంభించకముందు యేసు 30 సంవత్సరములు కనిపెట్టెను (లూకా 3:23).

B. బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క బోధ, పరిచర్యలు కూడా యేసుక్రీస్తు పరిచర్యకు మార్గము స్థిరపరచెను.

1. ఏలియా వంటి స్వభావముగల ప్రవక్తయొకడు ముందుగా వచ్చి

మెస్సీయా యొక్క మార్గము సరాళము చేయునని పాతనిబంధన ప్రవచించినది (యెషయా 40:3-5; మలాకీ 3:1; 4:5; మత్తయి 3:1-3; లూకా 3:2-6).

2. దేవుని రాజ్యము సమీపించి యున్నదని చెప్పుచు బాప్తిస్మమిచ్చు యోహాను ప్రభువుకు మార్గము సరాళము చేసెను (మత్తయి 3:2).
3. బాప్తిస్మమిచ్చు యోహాను మారుమనస్సును, పాపక్షమాపణను బోధించెను. (లూకా 3:3).
4. కలుగబోవు రక్షణ విషయమై యోహాను మారుమనస్సు పొందిన వారికి బాప్తిస్మమిచ్చెను (మత్తయి 3:5-8; అపొ. కా. 19:1-6)
5. మెస్సీయవచ్చి అగ్నిలోను, పరిశుద్ధాత్మలోను బాప్తిస్మమిచ్చునని అతడు బోధించాడు (మత్తయి 3:10-12).
6. బాప్తిస్మమిచ్చు యోహాను యేసుకు బాప్తిస్మమిచ్చాడు. ఆయనే అందరు ఎదురు చూచుచున్న మెస్సీయ యని గుర్తించాడు (మత్తయి 3:13-17).
7. బాప్తిస్మమిచ్చు యోహాను తనకు ప్రాణహాని కలిగినను పాపమును ఖండించాడు (లూకా 3:18-20; మత్తయి 3:7-9; 14:3-12).

## II. యేసుయొక్క పరిచర్య ఆరంభములో జరిగిన సంఘటనలు తదుపరి ఆయన పరిచర్యకు సహాయపడ్డాయి :

A. యేసుక్రీస్తు బాప్తిస్మము పొందుట తదుపరి 3 1/2 సంవత్సరముల మట్టుకు ఆయన చేయబోయే పరిచర్యకు నాందివేసెను.

1. యేసు తప్ప బాప్తిస్మమిచ్చు యోహానుచే బాప్తిస్మము పొందిన వారందరు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిరి (మత్తయి 3:5-6)
2. అయితే యేసుకు పాపమేమియులేదు (2 కొరింథీ 5:21; I పేతురు 2:2)
3. నీతియావత్తు నెరవేర్చుటకు యేసుక్రీస్తు బాప్తిస్మము పొందారు. ప్రతి యూదుడు యోహాను పరిచర్యలో బాప్తిస్మము పొందవలెనని

కోరబడియుండెను (మత్తయి 3:15).

4. ఆయనకు పాపమేమియు లేకపోయినను తండ్రియైన దేవుని ఆజ్ఞకు లోబడుటకు (నీతియావత్తు జరిగించుటకు) యేసుక్రీస్తు బాప్తిస్మము పొందెను. (హెబ్రీ 5:8-9).
5. ఆయన బాప్తిస్మము పొందిన తరువాత తన పరిచర్యప్రారంభించెను (మత్తయి 4:17).

B. అరణ్యములో అపవాది యేసును శోధించుట వలన ఆయన తన పరిచర్య విషయం మరింత ఎక్కువ సిద్ధపడెను.

1. ఆయన బాప్తిస్మము పొందిన వెంటనే యేసు అరణ్యములో అపవాదిచేత శోధింపబడెను. అక్కడ ఆయన నలువది దినములు ఉపవాసముండెను (మత్తయి 4:1-11; మార్కు 1:12-13).
2. అపవాది ఆయనపై ప్రయోగించిన ప్రతి అస్త్రమును యేసు లేఖనముల నుపయోగించి ఎదిరించెను. (మత్తయి 4:1-11).
3. యేసు మనవలె అన్ని విషయములలోను శోధింపబడినను పాపము లేని వాడుగా ఉండెను.
4. మనము అపవాదిని ఎదిరిస్తే వాడు పారిపోవునని యేసు మంచి మాదిరిని మన కిచ్చారు. (యాకోబు 4:7; ఎఫెసీ 4:27; I పేతురు 5:8-9)
5. శోధింపబడినను ఆయనపాపముచేయక పవిత్రునిగా యున్నందున యేసు తన పరిచర్య నారంభించుటకు పూర్తిగా సిద్ధపడియుండెను.

C. ఆయన తన కొరకు శిష్యుల నేర్పరచుకొనుటలో తన పరిచర్య నిమిత్తము సిద్ధపడి యుండెను.

1. మొదట యేసు అంద్రెయను, పేతురును పిలిచారు (యోహాను 1:43-51).
2. తదుపరి ఆయన ఫిలిప్పును నతనయేలును పిలిచారు (యోహా 1:43-51)

3. ఇంతవరకు యేసు నలుగురినే పిలిచారు. వారు తదుపరి అపొస్తలులయ్యారు.

D. నీళ్ళను ద్రాక్షరసముగా మార్చి యేసు ప్రభువు మొదటి అద్భుతమును చేసారు (యోహాను 2:1–11).

1. ఒక సంతోషసందర్భములో యేసు ఒకే ఒక్క అద్భుతముచేసెను. అది యిదే.
2. ఈ అద్భుతము తరువాత యేసు కపెర్నహూములో కొద్ది దినములు కాలము గడిపెను.

III. **యేసు ప్రభువు యొక్క బహిరంగ పరిచర్యను యూదయపరిచర్యయని చెప్పుకొనవచ్చును.**

A. యేసుక్రీస్తు మొదట యెరుషలేముకు వెళ్లెను

1. అక్కడ ఆయన దేవాలయమును శుద్ధిచేసారు. రూకలు మార్చువారిని, వ్యాపారములు చేయువారిని అక్కడ నుండి త్రోలివేసారు. (యోహాను 2:13–22).
2. తదుపరి యేసు అద్భుతములు చేసారు; అనేకులు ఆయన యందు విశ్వాసముంచారు.
3. యేసుక్రీస్తు ప్రైవేటుగా నీకోదేముతో సంభాషించారు. అతడొక పరిసయ్యుడు. యిట్టి సంభాషణ మొదటిది. (యోహాను 3:1–21).

B. యేసు ఆయన శిష్యులును యెరుషలేము విడిచి యూదయ ప్రాంతమునకు వెళ్లిరి.

1. అక్కడ యేసుబోధించి, బాప్తిస్మమిచ్చు చుండెను.
2. యిదే ప్రాంతములో బాప్తిస్మమిచ్చు యోహాను, అతని శిష్యులు బోధించు చుండిరి. బాప్తిస్మమిచ్చు యోహాను యేసే క్రీస్తని నిర్ధారించి చెప్పెను (యోహాను 3:25–36).

C. తదుపరి యేసు యూదయ ప్రాంతము విడిచి గలిలయ ప్రాంతమునకు

సమరయ గుండా ప్రయాణించెను. (మత్తయి 4:12; మార్కు 1:14; యోహాను 4:1-4).

1. బాప్తిస్మమిచ్చు యోహాను చెరసాలలో వేయబడిన తరువాత యేసు యూదయ ప్రాంతము విడిచెను. యోహాను కంటె యేసు ఎక్కువమంది శిష్యులనుగా చేసికొనెనని పరిసయ్యులు వినిరి.
2. యేసు సమరయలోని సుఖారు అను గ్రామములో బావియొద్ద ఒక సమరయ స్త్రీతో సంభాషించెను. ఆయన ప్రైవేటుగా చేసిన రెండవ బోధ యిది. ఇక్కడ తానే మెస్సీయనని ఆమెకు ఆయన తెలియజేసెను. (యోహాను 4:5-26).
3. యేసే మెస్సీయ యని సమరయులలో అనేకులు విశ్వసించిరి (యోహాను 4:27-42).
4. అక్కడ రెండు దినములు గడిపి, యేసు ఆయన శిష్యులు గలిలయకు బయలువెళ్లిరి (యోహాను 4:43).

IV. **మన ప్రభువు యొక్క తదుపరి పరిచర్య గలిలయ పరిచర్యయని మనము పిలువ వచ్చును.**

A. గలిలయులు యేసును మెస్సీయ యని అప్పటికే అంగీకరించారు. ఏలయనగా పస్కా సమయములో ఆయన యెరూషలేములో చేసిన సూచక క్రియలను వారుచూచారు (యోహాను 4:45).

1. యేసు గలిలయ అంతటిలో సమాజమందిరములో బోధించుచు అందరిచేత ఘనతనొందెను (లూకా 4:14-15).
2. గాని యేసు యొక్క స్వగ్రామమైన నజరేతు ఆయనను నిరాకరించెను. సరిగదా వారాయనను చంపజూచిరి (లూకా 4:16-30).
3. యేసు కానా వెళ్లగా అక్కడ కపెర్నహూములో ప్రధానియైన ఒకడు తన కుమారుని స్వస్థపరచుమని వేడుకొనెను (యోహాను 4:46-53).
4. యేసు కపెర్నహూములో కాపురముండెను (మత్తయి 4:16;

లూకా 4:31-32).

B. యేసు నలుగురు జాలరులను తన్ను వెంబడించుమని పిలిచెను. వారు పేతురు, అంద్రెయ, యోహాను, మత్తయి అనువారు (మత్తయి 4:18-22; మార్కు 1:16-20 ; లూకా 5:1-11).

C. యేసు అనేక అద్భుతములు చేయుచు, అనేక రోగములను బాగుజేయుచు గలిలయలో బోధించుచు కొనసాగెను (మత్తయి 4:23-25, 8:2).

1. సిరియా, దెకపోలి, యూదయ, యెరూషలేము ప్రాంతములవారు తమరోగులను యేసునొద్దకు స్వస్థత పొందుటకు తీసికొని వచ్చుచుండిరి.
2. యేసునొద్దకు వచ్చిన ప్రతివాడు స్వస్థతనొందిరి.

**D యేసు యొక్క గలిలయ పరిచర్యలో మరియు అనే సంఘటనలు జరిగినవి.**

1. యేసు ప్రఖ్యాతిగాంచిన కొండ మీద ప్రసంగము చేసెను (మత్తయి 5,6,7 అధ్యా)
2. యేసు శతాధిపతి దాసుని స్వస్థపరచెను (మత్తయి 8:5-13).
3. యేసు కపెర్నహూములో పేతురు అత్తను బాగుచేసెను, అపవిత్రాత్మగల యొక మనుష్యుని స్వస్థపరచెను (మత్తయి 8:14-17; మార్కు 1:21-34; లూకా 4:31-41).
4. యేసు ఒక కుష్టరోగిని బాగుపరచెను (మత్తయి 8:2-4).
5. గలిలయ సముద్రముపై యేసు తుఫానును గద్దించి, నిమ్మళపరచెను (మత్తయి 8:18, 23-27).
6. గదరేనీయుల దేశములో దయ్యములను వెళ్లగొట్టెను (మత్తయి 8:28-34; మార్కు 5:1-20; లూకా 8:26-40)
7. యేసుమత్తయిని తన శిష్యునిగా యుండుటకు పిలిచెను (మత్తయి 9:9-13; మార్కు 2:13-17; లూకా 5:27-32)
8. యేసు యాయీరు కుమార్తెను బ్రదికించెను (మత్తయి 9:17-26,

మార్కు 5:22-43; లూకా 8:41-56).

9. యేసు ఒక స్త్రీని బాగుచేసెను, గ్రుడ్డివారిని, మూగవారిని బాగుచేసెను, దయ్యములను వెళ్ళగొట్టెను (మత్తయి 9:27-33).
10. నాయీను విధవరాలి కుమారుని యేసుబ్రదికించెను (లూకా 7:11-77).
11. ఒకస్త్రీ అత్తరుతో యేసుపాదములను అభిషేకించెను (లూకా 7:36-50).
12. ఇద్దరు రుణస్థులను గూర్చిన ఉపమానము యేసుచెప్పెను (లూకా 7:41-42).
13. యేసుతన శిష్యులను ఏర్పాటు చేసికొనెను (మత్తయి 10:2-4)
14. నీవు మెస్సీయవేనా యని యోహాను శిష్యులు యేసును అడిగిరి (మత్తయి 11:2-30).
15. ఊచ చెయ్యిగల వానిని యేసు స్వస్థపరచెను. (మత్త 12:9-14).
16. గలిలయ సముద్ర తీరమున జన సమూహములకు యేసు బోధించెను (మత్తయి 13:1-2).
17. యేసు విత్తువాని ఉపమానమును బోధించెను (మత్తయి 13).
18. విత్తనము, గురుగులు, పులిపిండి, దాచబడిన ధనము, విలువైన ముత్యము, చేపలవలను గూర్చిన ఉపమానములు బోధించెను. (మార్కు 4, మత్తయి 13).
19. నజరేతువారు రెండవమారుయేసును నిరాకరించుట (మత్తయి 13:54-58).
20. బాప్తిస్మమిచ్చు యోహాను శిరచ్ఛేదనము చేయబడుట (మత్తయి 14:1-12).
21. యేసు స్త్రీలు, పిల్లలు గాక 5000 మందికి ఆహారమును అద్భుతముగా పెట్టుట (మత్తయి 14:13-23).
22. యేసు గలిలయ సముద్రము మీద నడుచుట (మత్తయి

14:24-36).

23. యేసు తూరు, సీదోను పట్టణములకు వెళ్లి అన్యుల బాలికకు పట్టిన దయ్యమును వెళ్లగొట్టుట (మత్తయి 15:21-28).
24. యేసు గలిలయ సముద్ర ప్రాంతమునకు తిరిగివెళ్లి అనేక అద్భుతములు చేసెను (మత్తయి 15:29-31).
25. యేసు అద్భుత రీతిగా 4000 మందికి ఆహారము పెట్టెను (మత్తయి 15:32-38).
26. యేసు బేత్సయిదాలో ఒక గ్రుడ్డివానిని స్వస్థపరచెను (మార్కు 8:22-26).
27. అపో. పేతురు యేసు దేవుని కుమారుడని ఒప్పుకొనెను. (మత్తయి 16:13-20).
28. యేసు రూపాంతరము పొందెను (మత్తయి 17:1-13).

E. యేసు యెరుషలేములో పర్ణశాలల పండుగకు హాజరై తన గలిలయ పరిచర్యను ముగించెను (యోహాను 7:1-52).

1. ఆయన యెరుషలేములో యుండగా వ్యభిచారములో పట్టుబడిన స్త్రీ ఒకతె ఆయన యొద్దకు తేబడినది. ఆయనను మాటలలో ఇరికించడానికి ఆయన శత్రువులు ఆ సందర్భమును వినియోగించుకొన ప్రయత్నించారు (యోహాను 7:53-8:11).
2. ఆయన లోకమునకు వెలుగై యున్నానని యేసుక్రీస్తు బోధించారు. (యోహాను 8:12-30).

V. **యేసుక్రీస్తు యొక్క తదుపరి పరిచర్య 'పెరెయ' పరిచర్యయని చెప్పవచ్చును.**

A. యేసుక్రీస్తు గలిలయ విడిచి యోర్దానుకు ఆవలినున్న ప్రదేశమునకు వెళ్లెను (మత్తయి 19:1-2; మార్కు 10:1).

B. ప్రభువు తన 70 మంది శిష్యులను పంపించెను.

C. ఆయన మంచి సమరయుని ఉదంతమును గూర్చిచెప్పెను (లూకా 10:25-37).

D. ఆయన ఒక గ్రుడ్డి వానిని బాగుచేసెను (యోహాను 9:1-4)

E. ఆయన మంచి కాపరిని గూర్చిన పాఠము బోధించెను (యోహాను 10 : 22-42).

F. యేసుక్రీస్తు యెరుషలేములో ప్రతిష్టిత పండుగకు హాజరయ్యెను (యోహాను 10:22-42).

G. బుద్ధిహీనుడైన ధనవంతుని ఉపమానమును యేసుచెప్పెను (లూకా 12:1-59).

H. ఆయన ఫలించని అంజూరపు చెట్టు ఉపమానము చెప్పెను (లూకా 13:1-9).

I. యేసు నడుమువంగిపోయినడవలేని స్థితిలో యున్న స్త్రీని బాగుచేసెను (లూకా 13:11-13).

J. వివాహ విందు అతిధిని గూర్చిన ఉపమానము చెప్పెను (లూకా 14:1-24).

K. శిష్యత్వపు మూల్యమును ఎంచుకొనవలెనని ఆయన బోధించెను (లూకా 14:25-35).

L. యేసు తప్పిపోయిన గొర్రె, పడిపోయిన నాణెము, తప్పిపోయిన కుమారుని గూర్చిన ఉపమానములు చెప్పెను (లూకా 15 :1-32).

M. ఆయన అన్యాయస్థుడైన గృహనిర్వాహకుని ఉపమానము చెప్పెను (లూకా 16).

N. యేసు ధనవంతుడు లాజరు యొక్క ఉదంతమును గూర్చి చెప్పెను (లూకా 16:19-31).

O. నిష్ప్రయోజకుడైన దాసునిగూర్చి ఆయన చెప్పెను (లూకా 17:1-10).

P. యేసు తన మిత్రుడైన లాజరును సమాధిలో నుండి లేపెను (యోహాను 11:1-46).

Q. ప్రధానయాజకులు, పరిసయ్యులు మొదలగువారు ఆయనను చంపజూచు చున్నందున యేసు వారి మధ్య స్వేచ్ఛగా తిరుగలేదు

(యోహాను 11:54).

R. యేసు పదిమంది కుష్టరోగులను బాగుచేసెను (లూకా 17:11-19)

S. అన్యాయస్థుడైన తీర్పరినిగూర్చిన ఉపమానము చెప్పెను (లూకా 18:1-8).

T. యేసు గర్విష్టుడైన పరిసయ్యుని యొక్కయు దుఃఖ భరితుడైన సుంకరి యొక్కయు ప్రార్థనల తారతమ్యమును చూపెను (లూకా 18:9-14).

U. యేసు మీనాలను గూర్చిన ఉపమానము చెప్పెను (లూకా 19:11-27).

V. బేతనియలో ప్రశస్త సుగంధతైలముతో ఆయన అభిషేకించబడెను (మత్తయి 26:6-13; మార్కు 14:3; యోహాను 14:1-8).

W. యేసు చివరికి అందరిపాపముల కొరకు తన్నుతాను అర్పించుకొనుట మిగిలియుండెను!

**ముగింపు**

1. యేసు క్రీ॥శ 4 సం॥లో జన్మించెను, ఒక్క సంవత్సరములోనే ఆయన ఐగుప్తుకు పారిపోవలసివచ్చెను.
2. తన 12వయేట యేసు యెరుషలేములో పస్కా నాచరించుటకు వెళ్లెను
3. బాప్తిస్మమిచ్చు యోహాను క్రీ॥శ 26లో వసంతకాలమున తన పరిచర్య ఆరంభించెను.
4. యేసు తన యూదయ ప్రాంతపరిచర్య క్రీ॥శ 27లో ప్రారంభించెను
5. తదుపరి గలిలయ పరిచర్య క్రీ॥శ 28లో ప్రారంభించెను
6. తన పెరెయప్రాంత పరిచర్య A.D.29 మార్చి 29 నుండి A.D.30 వరకు కొనసాగెను.
7. ఈ రీతిగా ప్రభువు పరిచర్య ఆయన మరణముకు ముందు వారము వరకు కొనసాగెను.

# 8. బోధకులకు బోధకుడైన యేసుక్రీస్తు

## (Jesus Christ, the Master Teacher)

**పరిచయము :**

1. యేసుప్రభువు యేమిచేసినా అది వర్ణనాతీతము, అసమానము, ఆయన సృష్టికర్త, నరావతారి, కల్వరిలో బలి, రక్షకుడు, రారాజు, తీర్పరి మరియు బోధకులకు బోధకుడు.
2. యేసుకంటె యోగ్యుడైన బోధకుడింకెవరు లేరు.

**1. బోధకుడుగా యుండుట అంటే యేమిటి?**

A. రెండు గ్రీకుపదములు బోధకుని వర్ణిస్తాయి.

1. డిడాస్కో అనగా ఉపదేశము, హెచ్చరిక నిచ్చువాడు. ఉదా. మత్తయి 4:23; 9:35; రోమా 1:27; I కొరింథీ 4:17; I తిమో 2:12, 14:11
2. మథేటియో (Matheteuo) అనగా బోధించుట, మత్త 28:19 (మత్తయి 28:20, Didasa) అపొ.కా. 14:21

B. దేవుడు మానవుని బోధకుడైయున్నారు

1. పాతనిబంధనలో దేవుడు మానవుని బోధకుడైయుండెను. ఆయన మోషేకు బోధించెను (నిర్గమ 4:15).
2. అదేరీతిగా మానవులందరికి క్రొత్త నిబంధనను బోధించుటకు వాగ్దానము చేసెను. యెషయా 2:2-3
3. అందువలన యేసుక్రీస్తు శరీరధారియై ఈ లోకములో అవతరించినప్పుడు ఆయన గొప్పబోధకునిగా యుండెను.

**II. యేసుక్రీస్తు బోధకుల బోధకుడు :**

A. యేసుప్రభువు యొక్క ప్రాథమిక ఉద్దేశ్యము, బోధించుట, మత్తయి 4:28, 7:29; 9:35; 11:1, 13:54; 21:23; 26:55

1. గొప్ప బోధకుడైన యేసు తన బోధనలో ఉపమానముల నుపయోగించెను.

2. ఉపమానముల ద్వారా రాజ్యము యొక్క మర్మములను ఆయన బోధించెను.

3. వారిదైనందిన జీవితమును వర్ణించు చిత్రములతో, వారెరిగిన సందర్భమునుపయోగిస్తు ఆత్మీయ సత్యములను ఆయన బోధించెను.

4. బయలుపరచబడిన దేవునివాక్యముపై పరలోకాధికారము ఆధార పడియున్నది.

   యేసుకు దేవుని వాక్యమందలి విశ్వాసము వలన ఆయనకు సాటియైన బోధకుడు ఎవరులేరు. ఆయన లేఖనములకు గొప్ప ప్రాధాన్యత యిచ్చారు (మత్తయి 4:4; 22:29–31; యోహాను 5:39). ఆయనతో పోల్చిచూడగా, ఇశ్రాయేలు బోధకులు లేఖనములను ఎరిగియుండలేదు (మత్తయి 22:29; యోహాను 3:10, 12). గనుక నేటి బోధకులు తమ పాఠములలో ప్రాధాన్యత ఇవ్వాలి.

   బైబిలు పరిశుద్ధాత్మావేశపూరిత దేవుని వాక్యము (2 తిమో 3:16; 2 పేతురు 1:20–21), అది క్రైస్తవులను బలపరుచును (అపొ.కా. 20:32). అదిమాత్రమే యేసును గూర్చి మనకు తెలియజేయును (యోహాను 5:39; 8: 31–32, 47).

C. **ప్రజలకేది అవుసరమైయుండెనో దానినే యేసు బోధించేవారు గనుక యేసు గొప్పబోధకుడు**: (2 తిమో 4:2–4).

1. మనవలెగాక మనుష్యుని ఆంతర్యము నాయన ఎరిగినవాడు. అందు వలన ఆయనకు సాటియైన బోధకుడెవరు లేరు (యోహాను 2:23–24)

2. యేసువలె మనము దేవుని వాక్యమును బోధించాలి. అదిప్రజల జీవితములో మార్పును కలుగజేస్తాది.

   యేసు సాటిలేని బోధకుడు ఎందువలననగా ఆయన ప్రజల దైనందిన పరిస్థితులను బట్టివారికి బోధించారు. అనేకులకు తమ జీవితం వేరు, మతం వేరు. యేసుకు అట్లుకాదు. ఆయన

దైనందిన జీవితసంఘటనలను ఉపమానములుగాను, ఉదాహరణగాను వినియోగిస్తు బోధించారు. అందువలన బహుశ సామాన్యప్రజలు సంతోషముతో ఆయన బోధలను వినేవారు (మార్కు 12:37). దైనందిన జీవితంలో లేఖనముల ప్రభావ మెంతో యేసు నిరూపించారు (మార్కు 7:1–13). అను దినజీవితంతో ఆయనకున్న అనుబంధము వలన పరిసయ్యుల బోధకును ఆయన బోధకును గొప్ప వ్యత్యాసము కనబడెను (లూకా 11:40, 52; మత్తయి 22:3–4).

D. **యేసు యేమిబోధించారో దానిని పాటించారు** (అపొ.కా. 1:1)

1. పరిసయ్యుల వలెగాక యేసు బోధించిన దానిని పాటించారు. (మత్తయి 23:3–5).
2. దేవునివాక్యమును వ్యక్తిగతముచేసికొనినవాడే ఈ భూమిపై ప్రముఖవ్యక్తి. చివరిగా యేసు అసమానబోధకుడు ఎందువల ననగా ఆయన బోధించిన దానిని అనుసరించారు. అన్ని విషయములలోను ఆయన మనమాదిరి యైయున్నారు. విధేయతలో ఆయన మనకు గొప్పమాదిరి (యోహాను 13:17; హెబ్రీ 5:8–9; । పేతురు 2:21). అపొ. పౌలు ద్వారామార్పు నొందినవారికతడు అనుకరింపదగిన మాదిరి ననుకొన్నాడు (। కొరింథీ 4:16; 11:1; ఫిలిప్పీ 3:17). థెస్సలోనికలోయున్న క్రైస్తవులు, క్రీస్తును, పౌలును అనుకరించుచున్నందు వలన అతడు సంతోషించాడు (। థెస్స 1:6–7). దేవుని వాక్యమును నేడు బోధించువారు, విధేయతను ధ్యేయముగా యుంచుకొనాలి (మత్తయి 7:24–27; రోమా 2:17, 21, 25). విధేయతను కోరువారు ముందు విధేయతను నేర్చుకోవాలి. మనము వెళ్లలేని ప్రదేశమునకు నడిపించలేము. మనకు లేని దానిని మనం ఇయ్యలేము. బోధించుచుండగా మనము జ్ఞానము నభ్యసించు టయేకాదు గాని అనుకరింపదగిన మాదిరిగా మనం ఉండాలి.

E. **యేసు యొక్క బోధ అయన దైవత్వాన్ని రుజువుపర్చాయి.**

1. యేసుతో వాగ్వాదమునకు దిగిన వారెవరు ఆయనపై విజయము సాధించలేదు. అది ఆయన దైవత్వానికి గురుతు.

ప్రజలదృష్టిలో యేసును కించపరచడానికి యూదుల నాయకులు ఎంత ప్రయత్నించినా, బోధకుల బోధకుడైన ప్రభువు వారి నోళ్లు ప్రతిసారి మూయించారు.

**పోరాట పటిమ గల క్రీస్తు.** మనం అపవాదితో యుద్ధము చేయుచున్నాము. దానిని మరచిపోకూడదు. లేఖనములలో ప్రభువు గొర్రెపిల్లగాను, సింహముగాను వర్ణించబడ్డారు. ప్రాథమిక పాఠముయిది. ఏమంటే, మన ప్రభువును వ్యక్తిగతముగా ఎవరైనా ఎదురించినప్పుడు ఆయన పగతీర్చుకొనరు. ప్రతిస్పందించరు (I పేతురు 2:22-23). గాని ఆయన బోధనుఎవరైనా ఎదిరిస్తేమట్టుకు ఆయన స్పందన వేరేగా యుండును. ఆయన తిరిగికొట్టారు. కఠినముగా ఎదుర్కొన్నారు. ఖండించారు, తప్పుదిద్దారు (మత్తయి 23:15; 25, 27-28).

2. **యేసుక్రీస్తుతప్ప మానవలోకంలో అంతగొప్ప ప్రభావముగల బోధకుడు ఎవరు, ఎన్నడులేరు.**

యేసుబోధనాపరిచర్య కేవలం మూడున్నర సంవత్సరములే యుండెను. ఆయన గ్రంథములేమీ వ్రాయలేదు. ఏ విశ్వవిద్యాలయమునకు ఆయన వెళ్లలేదు, అక్కడ చదువలేదు, బోధించలేదు, ఆయన జన్మస్థలమునుండి పెద్దంత దూరము ప్రయాణించలేదు. అయినను ఆయన తర్ఫీతు యిచ్చిన మనుష్యుల ద్వారా మరియేమానవుడు తేలేనంతమార్పును ఈ లోకంలో ఆయన తీసికొనివచ్చారు. ఆయన దైవత్వము ఆయనబోధలలో ప్రతిబింబించినందున అదిసాధ్యమాయెను.

F. యితరులు బోధకులుగా యుండవలెనని యేసుబోధించారు

1. ఆయన శిష్యులు యితరులకు బోధించునట్లు ఆయనవారికి బోధించారు, సంకల్పించారు. ఆయన తన శిష్యులను మనుష్యులను పట్టు జాలరులుగా చేతునని వాగ్దానముచేసారు (మత్తయి

4:18-22).

2. అదేరీతిగా అపొ.పౌలు తిమోతికి బోధించి, యితరులకు బోధింప సామర్థ్యముగల వారినిగా మనుష్యులను తయారుచేయాలని హెచ్చరించాడు (2 తిమో 2:2).

III. **దేవుడు తన సంఘములో బోధకులను, ఉపదేశకులను ఉంచారు.**

A. అదిమ సంఘములో బోధకులు, ఉపదేశకులు ఉండేవారు. తద్వారా సంఘము క్షేమాభివృద్ధి కలుగజేసికొనెడిది. (I కొరింథీ 12:28; ఎఫెసీ 4:11).

1. I కొరింథీ 12:28లో అపొస్తలులు, ప్రవక్తలు, ఉపదేశకులు
2. ఎఫెసీ 4:11లో అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు కాపరులు. బోధకులు కనబడ్తారు.
3. బోధకులు, కాపరులు (పెద్దలు), ఉపదేశకులు దేవుని వాక్యమును ధరించుకొని యుండాలి. వారు మంచి బోధకులు అట్లుకాగలరు.

B. **దైవిక కృషిలో రెండు ప్రాముఖ్యసంగతులున్నాయి.**

1. లోకమంతటికీ సువార్త చాటుబడుటలో సువార్తబోధించు వారున్నారు (మత్తయి 28:19-20)
2. సంఘక్షేమాభివృద్ధిలో ఉపదేశకులున్నారు (I కొరింథీ 14:12,26)
3. ప్రతిక్రైస్తవుడు యితరులకు బోధించుసామర్థ్యము గల వానిగ తయారుకావలసిన బాధ్యతయున్నది (హెబ్రీ 5:11-14;I పేతురు 3:15).

**ముగింపు :**

1. యేసుయొక్క పరిచర్యలో బోధించుట ప్రాముఖ్యాంశము (మత్తయి 4:23)
2. ప్రతి క్రైస్తవుడు యితరులకు బోధించేబాధ్యతగలవాడైయున్నాడు.
3. యేసుక్రీస్తు అనుసరించిన పద్ధతులను మనమును అనుకరించిన యెడల మంచి బోధకులము కాగలము.
4. మనము నిత్యము యేసుక్రీస్తు శిష్యులుగా యుందుముగాక!

# 9. యేసుక్రీస్తు సిలువ ప్రాముఖ్యత

## (Significance of Cross of Christ)

**రోమా 6 : 3-6**

**పరిచయము :**

యేసుక్రీస్తు సృష్టికర్త, అవతారమూర్తి, గొప్పబోధకుడు అని ఇంత వరకు మనము తెలిసికొన్నాము.

ఈ పాఠంలో క్రీస్తు సిలువ ప్రాముఖ్యతను తెలిసికొందాము.

I. **సిలువ ఒకక్రూరమైన, ఘోరమైన శిక్ష :**

A **చరిత్రలో ఆయాజనాంగములు వివిధ రీతులుగా శిక్షను అమలు పర్చారు.**

1. రెండు కొయ్యల మీద, ఒకటి నిలువుగాను, ఒకటి అడ్డముగాను దిగగొట్టబడిన సిలువ మీద నేరస్థులను వ్రేలాడదీసేవారు.
2. పురాతన దేశములలో అనేకులు ఏదోరీతిగ సిలువశిక్షను అమలు పరిచేవారు. ఫినేకీయులు, కార్తీజినీయులు, ఐగుప్తీయులు, పారసీకులు, అష్షూరు దేశస్థులు, రోమీయులు సిలువశిక్షను అమలుపరచేవారు.

B. **రోమీయులు సిలువను మరణశిక్షగా అమలుపరచేవారు**

1. రోమీయుల 9 అడుగుల నిలువకొయ్యను, 7 అడుగుల అడ్డకొయ్యను సిలువగా దిగగొట్టేవారు.
2. సిలువ కొయ్యపై ఒక చిన్న కరముక్క మధ్యలో యేండేది. అది నేరస్తుని శరీరము యొక్క బరువును కొంతమట్టుకు భరించేది. సిలువయొక్క పైభాగములో సిలువవేయబడినవాని నేరమును వ్రాయుటకు చిన్న బల్ల లాంటిది అతుకబడి యుండేది.
3. యేసు ప్రభువు సిలువు యొక్క శిలాఫలకముపై "యూదుల రాజైన నజరేయుడగుయేసు" అని వ్రాయబడెను (యోహాను 19:19; మత్తయి 27:37; మార్కు 15:26; లూకా 23:38).

C. సిలువమరణము యొక్క క్రూరత్వము వలన ప్రజలు ప్రభుత్వానికి లోబడియుందురని ప్రభుత్వము యొక్క ఆలోచనయైయుండెను.

1. ఓడదొంగలు, రాజకీయ హంతకులు, దేశద్రోహులు, చట్టవిరోధులకు సిలువశిక్షవేయబడేది.
2. రోమాసామ్రాజ్యము ఆయాప్రాంతములను బలవంతముగా తనలో కలుపుకొని కఠినముగా, క్రూరముగా పాలించెను.
3. సిలువ వేయడం కొందరికి నైపుణ్యముగల విద్యయైయుండెను.

D. **సిలువ వేయబడకముందు కొరడాలతో కొట్టేవారు.** కొరడాలతో నేరస్థుల వీపు చిట్లగొట్టేవారు. సిలువవేయబడకముందు యిదిచాలాక్రూరమైన పరిచయముగా యుండేది. దీనిని మధ్యస్థమరణమని పిలిచేవారు.

1. నేరస్థుడు బట్టలు ఊడదీయబడి ఒక కొయ్యకు తన అరచేతులు మణికట్టువరకు కట్టబడి యుండేవాడు. అతని వీపు కొరడా ఝుళిపించేవానికి బాహాటముగా త్రిప్పబడియుండేది.
2. కొరడా పిడికి కొన్ని చర్మపు త్రాళ్లు కట్టబడియుండేవి. ఆత్రాళ్ల చివర ఎముకల ముక్కలు, ఇనుప కొక్కిళ్లు మొదలగునవి అతుకబడియుండేవి. ఇవ్విధమైన కొరడాతో నేరస్థునివీపుపై కొట్టుచుండగా అతని చర్మము, కండలు ఊడదీయబడి చివరకు ఎముకలు సయితము బయటికి కనబడేవి.
3. ఈ లాగున కొరడా దెబ్బలు తినేవారిలో 10 మందిలో 7 గురు అక్కడిక్కక్కడే మరణించేవారు.
4. మెస్సీయను గూర్చిన ప్రవచనములలో కొరడా వలన ఘోరబాధ వర్ణింబడినది (కీర్తన 35:15; 129:3; యెషయా 50:6).

E. **కొరడాదెబ్బలు కొట్టిన తరువాత నేరస్థుడు తన సిలువనుతానే సిలువ వేయబడే స్థలమునకు మోసికొనపోవలెను.**

1. పట్టణమునకు వెలుపల ఒక కొండమీదగాని, రాజమార్గము ప్రక్కన గాని మనుష్యులను సిలువ వేసేవారు.
2. నేరస్థుని వివరములు, అతనినేరము వ్రాయబడినపలక అతనికి

ముందుగా, అందు చదువగల్గునట్లు కొనిపోబడేది.

F. **నేరస్థుడు సిలువకు కట్టబడుట గాని, మేకులతో కొట్టబడుట గాని జరిగేది.**

1. సిలువ వేయబడే స్థలము దగ్గర నేరస్థుడు పూర్తిగా దిగంబరిగా చేయబడేవాడు.
2. నేరస్థుని మణికట్టులో నుండి సిలువ యొక్క అడ్డకర్రకు మేకులు దిగగొట్టబడేవి.
3. రెండు కాళ్ళలోనుంచి పొడవుపాటిమేకు దిగగొట్టబడేది.
4. అప్పుడు ఆ సిలువ భూమిలో త్రవ్వబడిన గోతిలో నిలబెట్టబడి యుండేది.
5. క్రూరమైన కొరడాదెబ్బలవలన, అవమానమువలన, శరీరము గుండా గొట్టబడిన మేకుల వలన శరీరమంతయు క్రుళ్లి కృషించెడిది, పచ్చిపుండుగా తయారయ్యేది (యెషయా 1:6).
6. సిలువవేయబడిన వాడు సాధారణంగా 36 గంటలు బ్రతికి యుండేవాడు. అది క్రూరమరణము.

G. **సాధారణంగా నలుగురుసైనికులు ఒక శతాధిపతి, సిలువమీద నున్నవానిని ఎవడు ఎత్తికొనిపోకుండు నిమిత్తము అక్కడ కాపలా యుండేవారు.** (యోహాను 19:23; మత్తయి 27:54).

H. **ఇశ్రాయేలులో రోమీయులు ఈ సిలువ పద్ధతికి స్వల్పమార్పులుచేసారు.**

1. ఇశ్రాయేలీయులు గాక వేరే ప్రజలు సిలువవేయబడితే సిలువపైనే శవములు వ్రేలాడి కుళ్లిపోయేవరకు ఉంచేవారు. వారి శవములను పక్షులు పీకుకొని తినేవి.
2. మోషేధర్మశాస్త్రము సిలువవేయబడిన వాడు చీకటిపడేంతవరకు సిలువపైయుంచుటను నిషేధించినది. గనుక ఈవిధముగా ధర్మశాస్త్రము అమలు పరచబడేది (ద్వితీ 21:22, 23; అపొ.కా. 5:30; 10:39; గలతీ 3:13).

3. అందువలన చీకటిపడేవారకు సిలువమీద యున్నవాడు బ్రతికియుంటే వాడు త్వరితగతిని ప్రాణము విడుచునట్లు రోమీయులు అట్టివాని కాళ్లువిరుగ గొట్టేవారు. వాడుచనిపోగానే సిలువమీద నుండి ఆ శరీరమును క్రిందికి దించేవారు (యోహాను 19:31-34).

I. యేసు నీకొరకు నా కొరకు అంతఘోర సిలువమరణమును సహించారు. మనము ఆత్మీయముగా నిత్యము జీవించునట్లు యేసు ప్రభువు యిష్టపూర్వకముగా భౌతిక మరణము ననుభవించారు.

II. **కల్వరి సిలువపై యేసుక్రీస్తుయొక్క మరణము క్రైస్తవ్యమునకు ముఖ్యమూలాధారమైయున్నది.**

1. రక్షకుడు అట్టిహీనస్థితిమట్టుకు తన్నుతాను తగ్గించుకొనునని పాతనిబంధన ప్రవచనములు చెప్పెను. కొరడాదెబ్బలు, సిలువ మొ॥నవి ముందుగానే ప్రవచింపబడెను (కీర్తన 22:16-18; 69:12; యెషయా 53:1-2).

2. ఆయన రోమీయులచే సిలువవేయబడి చంపబడుదునని యేసు క్రీస్తుతానే చెప్పారు (మత్తయి 10:38; లూకా 14:27).

B. ఈలోకమును పాపము నుండి రక్షించుటకు యేసుయొక్క కృషిలో సిలువమరణము ఆఖరిమెట్టు (యోహాను 3:16-17; I యోహాను 3:16).

1. క్రైస్తవుడు క్రీస్తుసిలువ మరణము, సమాధి, పునరుత్థానములను సారూప్యముగా బాప్తిస్మములో చిత్రీకరించును (గలతీ 2:20; 6:16; రోమా 6:3-13).

2. సిలువ ద్వారా మానవులంతా యూదులు, అన్యులుకూడ దేవునితో సమాధానపడు మార్గమును యేసుక్రీస్తు తెరచియున్నారు (ఎఫెసీ 2:18; కొల్స 1:20).

C. క్రైస్తవ్యమును గూర్చిన యితరవివరములన్నియు నేరుగా సిలువతో సంబంధము గలవియై యున్నవి.

1. క్రీస్తుసిలువ ద్వారా పాతనిబంధన క్రొత్తనిబంధనవలన ఎత్తివేయ

బడెను (కొలస్స 2:14).

2. సిలువబలియాగము ద్వారా యేసుక్రీస్తు పస్కాపశువుయొక్క నిజస్వరూప మాయెను (నిర్గమ 12:46; యోహాను 19:33–36)

D. **ఇదియేగాక సిలువ మీద వ్రేలాడుచు యేసుప్రభువు మనస్థానములో అనుభవించిన సిగ్గును, అవమానమును, హింసను గ్రహించుము.**

1. యూదా మతములో సిలువపై శవముగా వ్రేలాడుట బహు శాపగ్రస్థమైనది (ద్వితీ 21:22–23).
2. పరిశుద్ధ దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నీకొరకు, నాకొరకు ఈశాపమును భరించారు (గలతీ 3:అ13).
3. యేసుక్రీస్తు ఇట్టి అవమానకరమైన సిలువ మరణము నొందనందున మొదటి శతాబ్దములో అనేకులు విశ్వాసులగుటకు అభ్యంతరపడిరి. గాని క్రైస్తవులు ఇట్టి ఘోరమైన సిలువను మహిమాన్విత రక్షణమార్గముగా మార్చిరి (I కొరింథీ 1:18, 23).
4. యేసుక్రీస్తు సిలువ అవమానమును సహించినందువలన ఆయన రాజులకు రాజుగాను, ప్రభువులకు ప్రభువుగాను పట్టాభిషేకము చేయబడెను. (హెబ్రీ 12:2).

E. **అనేకులైన క్రైస్తవులు, క్రైస్తవేతరులు కూడ సిలువ యొక్క శత్రువులుగా తమ్మునుతాము తయారుచేసికొనిరి (ఫిలిప్పీ 3:18).**

1. క్రైస్తవులు మానవకల్పిత జ్ఞానము ననుసరించి సిలువను నిరర్థకము చేయకుండా చూచుకొనాలి (I కొరింథీ 1:17).
2. సిలువవలన అభ్యంతరపడేవారు నేడుకూడ చాలమందియున్నారు (గలతీ 5:11).

F. **యేసుప్రభువు మానవ విమోచనార్థము, నీయొక్కయును నా యొక్కయు పాపవిమోచనార్థము దేవాతిదేవుని మహిమను విడిచి, తన్నుతాను తగ్గించుకొని సిలువ మరణము నొందారు (ఫిలిప్పీ 2:7–8; 2 కొరింథీ 5:21).**

**III. సిలువపై యేసు యొక్క మరణము మనలో మంచి మార్పుతీసికొని రాలేకపోతే అది నిష్ప్రయోజనమే.**

A. యేసు ప్రభువు మానవుల కొరకు శ్రమలనొందిన రక్షకునిగా యుండు నిమిత్తము పరలోక మహిమను విడచివచ్చారు (యోహాను 3:17).

1. యేసుక్రీస్తు సువార్తను మనము అంగీకరించకపోతే ఆయన మరణించుట వ్యర్థము (రోమా 1:16; హెబ్రీ 5:9)

2. నశించిన వారిని వెదకి రక్షించుటకు యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చారు గాని మనము దేవునితో సహకరించాలి (లూకా 19:10; ఫిలిప్పీ 2:12).

B. **క్రైస్తవులు అనుక్షణము క్రీస్తు మార్గమును అనుసరించకపోతే క్రీస్తు యొక్క బలియాగము వ్యర్థమగును (లూకా 6:46; మత్తయి 2:21)**

1. యేసు యొక్క పిలుపును నిరాకరించువారికి ఆయన ప్రభువు కాదు (లూకా 6:46; మత్తయి 7:21).

2. మానవజాతి, ముఖ్యముగా క్రైస్తవులు సత్క్రియలు చేయాలి, వాటియందు ఆసక్తి కలిగియుండాలి (ఫిలిప్పీ 4:8; తీతు 2:12).

3. ప్రతివారము క్రైస్తవులు దేవుని నారాధింపబాధ్యులైయున్నారు. (హెబ్రీ 10:25; అపొ.కా. 20:7; I కొరింథీ 16:1-2).

4. క్రైస్తవులు క్రీస్తు సువార్తను ప్రపంచమంతటా చాటించాలి, క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు మేలు చేయాలి (మార్కు 16:15-16; I పేతురు 2:2; గలతీ 6:10).

5. క్రైస్తవులు సత్క్రియలయందాసక్తి కలిగియుండాలి (తీతు 2:14; యాకోబు 2:18).

C. **మన ప్రభువును సిలువపై ఏలాగు వ్రేలాడుదీసారో ఆలోచించుము :**

1. నిజంగా ఇనుపమేకులు ఆయన శరీరములోనుండి సిలువ కొయ్యకు దిగగొట్టిరి.

2. సిలువపైనుండి దిగివచ్చేయడానికి లేదా వేలకొలది సేనా

వ్యూహములను పిలవడానికి ఆయనకు శక్తియుండెను. ఆయన శత్రువులను లోకమును నాశనము చేయుశక్తి కలిగియుండెను (మత్తయి 27:40, 42; 26:53).

3. నిజానికి మేకులు కాదు గాని నీయొక్కయు నాయొక్కయు పాపములు ఆయనను సిలువకు అంటగొట్టెను.
4. నీవు, నేనుచేయు ప్రతిపాపము ఆయనను అనుదినము మరల సిలువవేయుచున్నది (హెబ్రీ 6:6).
5. క్రైస్తవులు చేయు అపరాధముల వలన ఆయన మరల సిలువ వేయబడుచున్నట్లు అగుపడుచున్నది.

**ముగింపు :**

1. రోమీయులకు సిలువయనగా శిక్షయని తప్పవేరే ప్రత్యేక గుర్తింపు యేమీలేదు. క్రైస్తవ్యము వ్యాప్తి జెందిన మీదట సిలువ ఒకచారిత్రాత్మక, వేదాంత, చట్టపరమైన ముఖ్యగుర్తుగా మార్పుజెందినది.
2. సిలువ యనగా వివిధరీతులుగా అమలుపరచబడుచున్న మరణ శిక్షలలో ఒకటి. యితి అతిక్రూరమైన మరణశిక్ష,
3. సిలువవేయబడు వానికి, వాని కుటుంబమునకు, బంధువులకు మిత్రులకు భయంకరమైన అవమానమును కల్పించుటకు సిలువ శిక్ష ఉద్దేశించబడెను.
4. అయితే దేవుని బిడ్డయైన వానికి సిలువ యేసుక్రీస్తు ద్వారా కలిగిన విజయమునకు గొప్పగురుతు.

**ఆహ్వానము :**

1. యేసుక్రీస్తు నేడు నీరక్షకుడా?
2. యేసుక్రీస్తు నీరక్షకుడు కాకపోతే నీవింకా పాపములలోనే యుండి ఆయనను మరల సిలువవేయుచున్నావు (అపో.కా. 8:22; I యోహాను 1:9).
3. సువార్తకు లోబడి ఆయనయందు విశ్వాసముంచి, మారుమనస్సు పొంది బాప్తిస్మము పొంది రక్షింపబడుము (మార్కు 16:16; అపో.కా. 2:38; రోమా 6:3-6).

# 10. మూడు సిలువలు

## (Three Crosses)

**లూకా 23 : 39-43**

**పరిచయము :**

1. నజరేయుడైన యేసుక్రీస్తు యెరూషలేము వెలుపల కల్వరికొండపై సిలువ వేయబడెను (మత్తయి 27:33-35; లూకా 23:33)
2. యేసుతో కూడ సిలువవేయబడుటకు మరోఇద్దరు అక్కడికి నడిపింపబడిరి (లూకా 23:32). వారిద్దరు బందిపోటుదొంగలు.
3. ఈ యిద్దరి దొంగల మధ్య యేసు ప్రభువుసిలువవేయబడెను.

**1. ఒక దొంగ యొక్కసిలువ తిరుగుబాటు, క్రోధము సూచించెను. అతడు పశ్చాత్తాపము లేనివాడు.**

A. **ఆ దొంగ యేసును హేళనచేసెను**

1. అతడాయనను దూషించాడు. "నీవుక్రీస్తువుగదా, నిన్నునీవు రక్షించుకో మమ్మును కూడ రక్షించు" యని పలికాడు (లూకా 23:39).
2. అతడు పొందుచున్న ఘోరమైన బాధకంటే యేసును చేసిన హేళన ఎక్కువాయెను.
3. మరియు అట్టి పరిహాసమున కవకాశమిచ్చునది యేదీ యేసుచేయలేదు.
4. ఈ దొంగ యొక్క మాటల వలన అతడు తిరుగుబాటుచేయువాడు, క్రోధపూరితుడు మరియు పశ్చాత్తాపము లేనివాడు.

B. **ఈ దొంగ నశించు అనేక ఆత్మలకు గురుతుగాయున్నాడు.**

1. కోట్లాది ప్రజలు వారి ఆత్మవిషయమైన చింతయేమీలేకుండానే మరణించుచున్నారు.
2. మనచుట్టూ నివసించుచున్న కోట్లాది ప్రజలు దేవునినీతిని లక్ష్యము

చేయకయే జీవించుచున్నారు.

3. వారు ప్రభుత్వములపై తిరుగుబాటుచేయుచు, నేరముచేయుచు పట్టుబడినా పశ్చాత్తాపముగాని, భయముగాని లేకయున్నారు.
4. వారిలో కొందరు మేము పరలోకమునకు వెళ్లగోరుటలేదని కూడా ప్రగల్భాలు పలుకుదురు.

C. **యేసుక్రీస్తుకు ఆయన సువార్తకు లోబడకుండా యున్న అనేకులకు ఆ దొంగమాదిరిగా యున్నాడు.**

1. ఈ దొంగ ఒక అవిశ్వాసి.
2. తనమాటప్రకారమే రక్షింపబడాలని అతడు కోరాడు. అదేరీతిగా అనేకులు తమ యిష్టప్రకారమే రక్షింపబడాలని కోరుదురు.
3. తదుపరి ఈ దొంగ చాల శంకించువాడు. అవకాశం దొరికితే ప్రభువు సూచక క్రియచేస్తే నమ్మదుననేవాడు ! నేటి ప్రజలు కూడా ఏమంత వేరుగాలేరు. యేసుప్రభువు అనేక అద్భుతములు చేసి దేవుని కుమారుడని నిరూపించుకొనినా నేటి ప్రజలు సూచక క్రియలను వెదుకుచున్నారు (మార్కు 16:20; హెబ్రీ 2: 3–4; యోహాను 20:30–31).

II. **రెండవదొంగ, అతని సిలువ మారుమనస్సుకు సూచనగాయున్నది. ఆత్మలు రక్షింపబడగల స్వభావమును అతడు కలిగియుండెను.**

A. **రెండవ దొంగ యేసును క్రీస్తు అని ఒప్పుకొన్నాడు (లూకా 23:40–43).**

1. యేసుయొక్క పరిచర్యను ఆ రోజులలో అందరు ఎరిగియుండిరి.
2. యేసే దేవుడని ఆ దొంగ గుర్తించెను (లూకా 23:40).
3. మరియు అతడును వేరొక దొంగయు నేరస్థులమని, యేసు నిరపరాధియని అతడు అంగీకరించాడు (లూకా 23:41).
4. యేసే రక్షకుడని, వాగ్దానము చేయబడిన రాజ్యస్థాపన చేయువాడని ఆ దొంగ నమ్మెను.

5. వారిద్దరిమధ్యనున్న సిలువపై నున్న వ్యక్తికి తన ఆత్మను అప్పగించునంత మట్టుకు అతడు ఆయన యందు విశ్వాసముంచాడు.

B. **ఆ దొంగ విశ్వసించుటయే గాక, మారుమనస్సు పొందాడు:**

1. ఈలోకం ఎరిగిన ఏకైక రక్షకునికి అతడు తన ఆత్మరక్షణ విషయము విజ్ఞాపన చేసాడు.

2. యేసు ఆ దొంగను తక్షణమే క్షమించారు. (అప్పటికింకా మోషేధర్మశాస్త్రము అమలులో యుండెను (హెబ్రీ 9:16-17). ఇప్పుడైతే క్రొత్త నిబంధన అమలులో యున్నందున మనము దాని షరతులకు లోబడాలి (రోమా 1:16).

3. పాపములు క్షమింపబడినందున దాని పర్యవసానము సంభవింపదని యర్ధము కాదు. ఆ దొంగ తన నేరమును బట్టి శిక్షించబడ్డాడు. అది న్యాయమే (రోమా 13:1-7).

C. **మారు మనస్సు పొందిన ఈ దొంగ సాటినేరస్థుని గద్దించాడు, యేసును సమర్థించాడు.**

1. ప్రభువును వెంబడించువారు అవినీతిని ఖండిస్తారు (I పేతురు 5 :8-9; యాకోబు 4:7).

2. ప్రభువును వెంబడించువారు నీతిని యదార్థతను సమర్థిస్తారు, పరిరక్షిస్తారు (ఫిలిప్పీ 1:17; యూదా 3).

3. మారుమనస్సు పొందినవారు తమగతపాపములనుండి హృదయ పూర్వకముగా మార్పుజెందుదురు (2 కొరింథీ 6:14-18).

III. **మన రక్షకుడైన యేసు మధ్యనున్న సిలువపై నుండెను :**

A **మధ్యనున్న సిలువను పలువిధములుగా వీక్షించవచ్చును.**

1. మారుమన్సులేని దొంగ యేసును ఒక మనుష్యునిగా, తనవంటి వానిగా, వంచకుడైన రక్షకునిగా చూచాడు.

2. మారుమనస్సు పొందిన రెండవదొంగ మధ్యసిలువపైనున్న

యేసును దేవుని కుమారుడుగా, మానవ రక్షకునిగా చూచాడు.

B. **యేసుప్రభువు తన కొరకుగాక మనకొరకు సిలువబాధననుభవించారు.**

1. ఆ దొంగలు తమకొరకు తామేచనిపోయారు. యేసు ఇతరుల పాపముల కొరకు చనిపోయారు. ( 2 కొరింధీ 5:21; I పేతురు 2:21-24; 3:8).
2. మధ్యనున్న సిలువపై యేసుయొక్క మరణము ప్రవచముల నెరవేర్పైయున్నది (యెషయా 53:4-12).
3. చిందింపబడిన యేసుయొక్క పవిత్రరక్తము మన ఆత్మలను రక్షించును (I పేతురు 1:18-20; ఎఫెసీ 1:7)

C. **యేసుక్రీస్తు ఈలోకరక్షకుడు. రక్షింపబడగోరు వారందరు ఆయన వైపు మార్పుజెందాలి.**

1. నశించిన వారిని రక్షించుటకే ఆయన ఈలోకమునకు వచ్చెను (లూకా 19:10; మత్తయి 1:21-23).
2. నమ్మిన వారిని యేసు రక్షించును (యోహాను 8:24; మార్కు 16:16)
3. మనం మారుమనస్సుపొంది ఆయనను బహిరంగముగా ఒప్పుకొనాలని యేసు కోరుచున్నారు (లూకా 13:3; మత్తయి 10:32-33).
4. రక్షింపబడగోరువారు యేసుకు విధేయత చూపాలి (లూకా 6:46; హెబ్రీ 5:8-9)
5. రక్షింపబడిన వారిని యేసుక్రీస్తు తన సంఘముతో చేర్చుకొనును (అపొ.కా. 2:47)

**ముగింపు :**

1. మారుమనస్సుపొందని పాపులు నశిస్తారు
2. మారుమనస్సుపొందని పాపులు రక్షింపబడు నిమిత్తము బాప్తిస్మము పొందాలి.

3. “నేను పాపము చేసాను” అని ఒప్పుకొనేమాటతో రక్షణమార్గము ప్రారంభిస్తాది (నెహెమ్యా 1:6)

4. పాపపరిహారార్థముగా యేసుక్రీస్తు తన రక్తాన్ని చిందించారు. దేవుని కృపవలన మానవులు రక్షింపబడుదురు (రోమా 3:23-25)

**ఆహ్వానము :**

నీ మాటలు, ప్రవర్తన మారుమనస్సుపొందిన దొంగవలెయున్నవా?

మధ్యనున్న ఆ సిలువను గూర్చి నీ ప్రవర్తన ఎట్లుండునో, దానిని బట్టియేనీ నిత్యత్వము నిర్ధారింపబడును.

నీవు బాప్తిస్మముపొంది, క్రీస్తును ధరించుకొని, రక్షింపబడిన వారితో చేర్చబడుము (గలతీ 3:27; అపొ.కా. 22:16).

క్రైస్తవుడవై పాపము చేస్తే రక్షకుని దగ్గరకు క్షమాపణ కోరుతూ చేరుకొనుము (I యోహాను 1:7-9).

# 11. మనకు బదులుగా క్రీస్తు పొందిన శ్రమలు

## (The Vicarious Suffering of Christ)

**2 కొరింథీ 5:21; I పేతురు 2:24**

**పరిచయము**

1. క్రైస్తవ్యమునకు ముఖ్య మూలసూత్రములు నాలుగున్నవి.

   ఎ. కన్యకు జన్మించుట

   బి. పాపవిమోచన

   సి. మనకుబదులుగా క్రీస్తు శ్రమపడుట

   డి. మృతుల పునరుత్థానము

2. క్రైస్తవ్యము యొక్క మూల సూత్రములను ఆధునికవాదులు లౌకికవాదులు, నాస్తికులు ఎదురాడుదురు.

   ఎ. ఆధునిక వాదులు (Modernists) క్రైస్తవ్యము యొక్క మూలసూత్రములకు ఆధునిక నిర్వచనము నిస్తు క్రైస్తవ విశ్వాసమును ఎదురాడువారు. వీరే లౌకికవాదులు

   బి. నాస్తికుడు దేవుడు లేడని చెబుతాడు.

3. ఎ) వారు కన్యక జననమిచ్చుటను తిరస్కరింతురు (యెషయా 7:14).

   బి) నాస్తికులు, లౌకికవాదులు దేవుడున్నాడని నమ్మరు. మంచి అని చెడ్డ అని యేదీలేదంటారు, పాపవిమోచన అంటూ యేమీ లేదంటారు, రక్షకుడు, మానవుని ఆత్మ, మృతుల పునరుత్థానము లేదంటారు.

   సి) నాస్తికులు, లౌకికవాదులు, ఆధునిక వాదులు యేసుక్రీస్తును, ఆయనమనకు బదులుగా పొందిన హింసను కేవలము తృణీకరిస్తారు.

4. దేవుని కుమారుడుగా, యేసు మావనజాతికొరకు మరణించుటయేగాక, ఆయన మనస్థానమున, మనకు బదులుగా హింసపొందెను.

   ఎ. యేసు ఇష్టపూర్వకముగానే సిలువననుభవించెను. ఆయన తన

పాపములకొరకు కాదుగాని మనపాపముల కొరకే మరణించెను (2 కొరింథీ 5:21; హెబ్రీ 4:15; I పేతురు 2:22,24).

బి. తదుపరి మనందరి పాపములను భరిస్తు యేసు ఇష్టపూర్వకముగా శ్రమననుభవించెను (యోహాను 4:34; 6:38).

I. **క్రీస్తుశ్రమలను లోతుగా ఆలోచింతము :**

A. దేవుని యొక్క యదార్థతను బట్టి యేసుక్రీస్తు మనకు బదులుగా మరణించుట అత్యవుసరము. అయిష్టముగా నున్న క్రీస్తును మనకొరకు తండ్రి బలవంతము చేసిపంపలేదు. అట్లయిన ఆయన అన్యాయస్థు డగును.

B. మరొకరిస్థానములో క్రీస్తు బలియగుట దేవుని యదార్థతకు అత్యవుసరము; లేనియెడల అదిదేవుని అన్యాయస్థునిగా చేయును.

C. క్రీస్తు మరొకస్థానములో బలియగుట దేవుని తత్వముతో ఏకీభవించు చున్నది.

1. ప్రకృతి సూత్రప్రకారము వృక్షములు మరణించినా వాటి స్థానములో నూతన వృక్షములు ఉద్భవించును.
2. ప్రకృతిసూత్ర కర్తయైన దేవుడు, క్రీస్తు యొక్క మరణము ద్వారా పాపియైన మానవుడు తిరిగిబ్రదుకునట్లు సంకల్పించెను (రోమా 6:3-5).
3. ప్రకృతిలో జంతుజీవనవిషయంలో జంతువులు తమ బిడ్డల కొరకు ప్రాణము కోల్పోవునంతమట్టుకు సహజజ్ఞానమును బట్టి సంరక్షిస్తాయి. (మత్తయి 23:27).
4. దేవుడు తన బిడ్డయైన మానవుని రక్షించునిమిత్తము ఆయన ఏకైక కుమారుని బలియిచ్చారు.

D. ఒకనికి బదులుగా ఇంకొకరు హింసపొందుట దేవుని కృపకు అనుగుణంగా యున్నది.

1. అపరాధికొరకు నిరపరాధి మరణించడం దేవుని కృపకు

మూలము.

2. గతంలో చేయబడిన బలుల నిజస్వరూపము క్రీస్తు బలి (I పేతురు 3:18; హెబ్రీ 9:7,14).

3 దేవుడు అమితంగా మంచివాడును, మితానుభావుడైన మానవుడు దుష్టత్వాన్ని అనుసరించువాడును అగుట చేత దేవుడు మానవుని రక్షించడానికి కృపను చూపాడు. అత్యంత న్యాయమూర్తియైన వాని చేతులలో న్యాయప్రకారము మానవుడు రక్షింపబడనేరడు, మానవులందరు తప్పక నశింతురు (రోమా 3:24; 5:17; 20-21).

## II. పాపరహితుడైన దేవుడు పాపముతో సహవాసము చేయడు :

### A. అందువలన తనకుగా తాను మానవుడు దేవునితో సహవసింపలేడు.

1. దేవుడు దుష్టత్వాన్ని సృజింపలేదు, గనుక దానితోఆయన సహవాసము చేయడు (యాకోబు 1:13-16).

2. దూతలకు, మానవులకు ఆయన స్వేచ్ఛా పూర్వక నిర్ణయాన్ని గైకొనుశక్తినిచ్చారు గనుక వారు దుష్టత్వాన్ని జరిగించాలనుకొంటే దేవుడు దానిని నిరోధించడు (యెహోషువ 24:15; ప్రక 22:17).

3. ఎంపికచేసికొనేశక్తిలేకపోతే మానవులు మర యంత్రములే.

### B. అందువలన దేవునికి మానవునికి మధ్య సహవాసము పునరుద్ధరింపబడుటకు గాను, తండ్రియైన దేవుడు మానవుని పాపతత్వమును పరిహరించుటకు పాపరహితుడును, నీతిమంతుడునైన తన కుమారుని పాపులకు బదులు బలిగా పంపించెను. (యోహాను 3:16).

1. అయినను సరే మారుమనస్సు పొందని పాపులను దేవుడు రక్షించలేరు. అట్టివారిని రక్షిస్తే ఆయన తననీతి, యదార్థాలను కోల్పోవును (ద్వితీ 19:21).

2. గనుక మానవులు పాటించవలసిన రక్షణ సంకల్పమును దేవుడు సంకల్పించెను (ఎఫెసీ 3:1-12; తీతు 1:1-3).

3. యేసుక్రీస్తు మనకొరకు బలియగుటలో దేవుడు తన కృపను

కనికరమును నీతిని యదార్థతను మిళతము చేసెను (తీతు 3:5, ఎఫెసీ 2:8).

4. పాపవిమోచన దేవుని ఉచితవరమే అయినను, ప్రతి ఆత్మకూడ దేవుని షరతులకులోబడుచు తన స్వంతము చేసికొనవలెను (రోమా 5:15-21; 6:3-5).

**ముగింపు :**

క్రీస్తుమానవుని కొరకు చనిపోవుట అత్యంత ప్రాధాన్యతగలది. యేసు ప్రభువు మనస్థానమున బలియగుటకు తనకుతానే ఇష్టపూర్వకముగా అర్పించుకొనెను. క్రీస్తు బలియాగము ద్వారా నీతిమంతుడైన దేవుడు పాపులను రక్షించుటకు వీలుపడెను.

**ఆహ్వానము**

అయినను మానవుడు దేవుడిచ్చు రక్షణషరతులకు లోబడవలెను. మానవుడు క్రీస్తు సువార్తనువిని, విశ్వసించి (రోమా 10:17), మారుమనస్సుపొంది (అపొ.కా. 17:30), యేసేప్రభువని ఒప్పుకొని (రోమా 10:9-10) బాప్తిస్మము పొందవలెను (అపొ.కా. 22:1; I పేతురు 3:21).

# 12. యేసుక్రీస్తు యొక్క బలియాగము

## ( The Sacrifice of Jesus Christ)

**అపొ. కా. 20:28**

**పరిచయము :**

1. భూమిమీద ప్రతి స్థలములోను మానవులు క్రీస్తు సువార్తకులోబడి క్రైస్తవులగుటకు నిశ్చయించు కొనరు.

a ప్రపంచములో అత్యంత జనాభాగల దేశములో ఆ దేశప్రభుత్వ అనుమతి లేనిదే ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందకూడదు. అదిచట్ట విరుద్ధము.

b ఆసియాలోని ఒక దేశములో బౌద్ధమతములో నుండి వేరొకమతము లోనికి మార్పుజెందుట చట్టవిరుద్ధము. అయినను క్రీస్తును తెలిసికొని ఆయా దేశాలలో అనేకులు బాప్తిస్మము పొందుచున్నారు, క్రైస్తవు లగుచున్నారు. (అపొ. కా. 16:33; అపొ. కా. 5:29).

2. కొన్ని దేశాలలో క్రైస్తవుడయితే పర్యవసానములు తీవ్రముగా యుండును.

a యూనివర్సిటిప్రొఫెసరు ఒకరు బాప్తిస్మము పొంది క్రైస్తవుడుకాగా అతడు తన ఉద్యోగము కోల్పోయాడు, రెండు సంవత్సరములు జైలులో గడిపాడు, అతని కుటుంబమంతా ఛిన్నాభిన్నమైపోయింది.

b ఒక ముస్లిము స్త్రీ క్రైస్తవు రాలవ్వగా తన భర్తచేతహత్యచేయబడింది. అయినను హత్యగావించబడిన ఆ స్త్రీయొక్క మిత్రురాలైన మరియొక ముస్లిము స్త్రీ బాప్తిస్మము పొంది క్రైస్తవురాలయ్యింది. తాను కూడ చంపబడుదునని ఆమె పూర్తిగా ఎరిగియేయుండెను.

I **యేసుప్రభువు యొక్క త్యాగము, పైవారి త్యాగము వెనుకనున్నశక్తి :**

A యేసుక్రీస్తుయొక్క త్యాగము లేకుండా, క్రైస్తవులగుటకు మానవులు చేసేత్యాగము వృధా అవుతాది (యోహాను 3:16; రోమా 8:32).

1. యేసుక్రీస్తు యొక్క త్యాగము (బలియాగము) బైబిలు యొక్క

ముఖ్యాంశమైయున్నది. దాని మొదటిపేజీలలోనే యిదికనబడును (ఆదికా 3:15).

2. బైబిలు అంతటిలోను ఇంచుమించు 300 ప్రవచనములు యేసుక్రీస్తు యొక్క బలియాగమును గూర్చి చెప్పబడినవి. (కీర్తనలు 22 : 34; యెషయా 53; దానియే 9).

B. **అపో. పౌలు యేసుక్రీస్తు యొక్క బలియాగముపై కేంద్రీకరించాడు**

1. యేసుక్రీస్తు యొక్క బలియాగము కంటె ప్రాముఖ్యమైనది యేదీలేదు. (I కొరింథీ 2:2). "నేను యేసుక్రీస్తును, అనగా సిలువవేయబడిన యేసు క్రీస్తును తప్ప మరిదేనిని మీ మధ్య ఎరుగకుందునని నిశ్చయించుకొంటిని".
2. క్రీస్తు యొక్క బలియాగము జరుగకపోతే మన పాపవిమోచన క్రయధనము చెల్లించుట అసాధ్యము (అపో.కా. 20:28;I తిమో 2:5-6).

II. **యేసుక్రీస్తు యొక్క బలిలో ఆయన సిలువకంటే ఎక్కువ ఇమిడియున్నది.**

A. మానవుని వలె అవతరించుటకు మన ప్రభువు దైవత్వమును, దాని సంబంధిత మహిమను పరిత్యజించారు (ఫిలిప్పీ 2:6-8).

"ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను".

B. **యేసుక్రీస్తు పరలోకమహిమను ఘనతను విడిచిపెట్టిదాసుని వలె భూమి మీద జీవించుటకు వచ్చెను (హెబ్రీ 2:9).**

C. యేసుమనపాపములను భరించునిమిత్తము దేవుని నుండి వేరగుటకు ఇష్టపడెను.

1. "నాదేవా నాదేవా, నన్నేల విడినాడితివి? " (మత్తయి 27:46)
2. పాపులకు సంభవించేది దేవునినుండి నిత్యఎడబాటు (2 థెస్స 1:9).

III. **యేసుక్రీస్తు బలియాగము వలన ఆయన పునరుత్థానము, ఆరోహణము సంభవించెను.**

A. పాతనిబంధన ఆయన మరణము పునరుత్థానముల మీద కేంద్రీకరించెను (అపో. కా. 26:22-23).

B. సువార్తయనగా యేసు క్రీస్తుయొక్క మరణము, సమాధి, పునరుత్థానము అని అపో. పౌలు నిర్వచించెను (I కొరింధీ 15 :1-4; మత్తయి 26:28).

C. **యేసుక్రీస్తు మరణము ద్వారా మనము సమాధాన పరచబడితిమి (రోమా 5:12; 6:3-5)**

1. యేసుకు విధేయులైన వారి పాపములను ఆయన తీసివేయును (హెబ్రీ 5:8-9; 9:28).

2. ఆపాపములన్నియు యేసుక్రీస్తు శరీరము ద్వారా సిలువకు మేకులతో కొట్టబడెను (I పేతురు 2:24;) "మనము పాపము విషయమై చనిపోయి నీతి విషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మనపాపములను మ్రాను మీద మోసికొనెను".

**ముగింపు :**

యేసుక్రీస్తు యొక్క బలియాగమును మనము తీవ్రముగా ఆలోచించాలి, చులకనచేయకూడదు. మొదటి శతాబ్దములో హతసాక్షులైన క్రైస్తవులను బట్టి మనము క్రైస్తవ్యమును చులకనగా ఎంచరాదు. నేడుకూడా క్రీస్తును గూర్చి శ్రమలు పొందుచున్న వారిని బట్టిక్రీస్తు మార్గమును మనము తీవ్రముగా ఎంచాలి.

**ఆహ్వానము :**

నీవు త్యాగపూరిత జీవితమును జీవించుచున్నావా? త్యాగపూరిత ఆరాధన చేయుచున్నావా? నీవింకను క్రైస్తవుడవు కాకపోతే సువార్తను నమ్మి బాప్తిస్మము పొందుము.

# 13. మన యతిక్రమముల నిమిత్తము గాయపరచబడెను

## (Bruised for our Sins)

### యెషయా 53:5

**పరిచయము :**

1. మానవుల పాపముల నిమిత్తము క్రీస్తుగాయపరచబడుని లేఖనముల ప్రవచించినవి.

   a ఆది కా. 3:15 మొట్టమొదటి ప్రవచనము. క్రీస్తు గాయపరచబడునని అక్కడ ప్రవచింపబడెను.

   b యెషయా 53:5 మన రక్షకుని సిలువను గూర్చి ప్రవచింపబడెను. ఆయన మన యతిక్రమముల నిమిత్తము గాయపరచబడునని అక్కడ చెప్పబడెను.

2. గాయపరచబడెను అనుమాటలో నిజముగా దానిలో ఇమిడియున్న బాధ, యేసుప్రభువు సిలువలో పడినబాధ అంతా వర్ణించబడలేదు.

   a యెషయా 53:5లో యున్న గాయపరచబడెననుమాటలో ముక్కలు ముక్కలుగా కొట్టబడుటయను భావమున్నది.

   b క్రీస్తును సిలువవేయుటలో యున్నసంగతులన్నియు గమనిస్తే ఆ ఘోరహింసను మనము తెలిసికొనవచ్చును.

I. **యేసును బంధించుట, ఆయనకు తీర్పుతీర్చుట :**

   A. ఒలీవకొండమీద గెత్సెమనే వనములో యేసుయొక్క చెమట రక్త బిందువులుగా మారెను (మత్తయి 26:30,36; లూకా 22:44).

      1. యిది అరుదుగాని యదార్థము, చెమట రక్తపురంగులో మారుట అరుదైన వైద్య సంబంధిత ప్రక్రియ.

      2. అత్యంత ఒత్తిడిని ఎదుర్కొను సందర్భములో యిట్లుజరుగునని అనేక సందర్భాల్లో గుర్తించబడెను.

3. మానవజాతి యొక్కపాపములన్నియు ఆయన భరించబోవుచున్నానని ఎరిగి ఆయన పొందిన ఆవేదన, మరియు సిలువలో ఆయన పొందబోయే ఘోర హింసను ముందుగా ఎరిగి యుండుటవలన ఆయన చెమట రక్తముగా మారెను.

B. **యేసు బంధింపబడకముందు రాత్రి యేమీ నిద్రపోలేదు. ఆయనకు విచారణ, కొరడాదెబ్బలు, చివరకు సిలువకుముందు నిద్రపోలేదు.**

1. గాని ఆయన శిష్యులు నిద్రపోయారు (మత్తయి 26:40-45; మార్కు 14: 37-41).
2. నిద్రలేమి, భౌతికదూషణలు, కొరడాదెబ్బలు, సిలువ మొ॥గునవన్ని ఆయన మరణమునకు దారితీసెను. సిలువవేయబడినవారి కాళ్లు విరుగగొట్టుటకు సైనికులు రాకముందే ఆయన ప్రాణము విడిచెను.

C. **ఆయన ఎదుర్కొనిన వివిధ విచారణలలో యేసును నిందించారు, హేళన చేసారు, ఖండించారు**

1. మనప్రభువు కళ్లకు గంతలకు కట్టి ఆయన ముఖము మీద గుద్దారు, ఉమ్మివేసారు (లూకా 22:63-64).
2. ప్రధాన యాజకుని ఎదుట కూడ ఆయననుకొట్టారు (యెహాను 18:22).
3. తెల్లవారగానే సమాజ మందిరమునకు ఆయన కొనిపోబడ్డారు. వారాయన దేవదూషణ చేసాడని చెప్పి సిలువ వేయబడుటకు నిర్ణయించారు (మత్తయి 27:1; లూకా 22:66-71; యోహాను 18:31)
4. తదుపరి రోమాగవర్నరయిన పిలాతునొద్దకు ఆయన కొనిపోబడ్డారు. అక్కడ యూదులు ఆయనపై దేశద్రోహమనే నేరము మోపారు (లూకా 23:1-2).
5. పిలాతు యేసును విచారణ నిమిత్తము హేరోదు దగ్గరకు పంపాడు. అక్కడ కూడ యేసునుహేళన చేసారు (లూకా 23:7-11).

6. మరల పిలాతునొద్దకు పంపబడగా యేసునుకొరడాలతో కొట్టారు, హేళన చేసారు, గుద్దారు, ముండ్ల కిరీటము ఆయన తలపై పెట్టారు. దానినితలపై నొక్కారు (మార్కు 15:15-20).

## II. కొరడా దెబ్బల క్రూరత్వము

A. రోమియులు ఎవరినైనా సిలువ వేయకముందు కొరడాలతో కొట్టేవారు.

1. బాధితుడు నగ్నముగా గాని, అర్ధనగ్నముగా గాని చేయబడేవాడు. మరియు అతని వీపు భాగము మాత్రము కనబడునట్లు ఒక దుంగకు కట్టబడేవాడు.
2. ఆ కొరడా పిడికి తోలుతోచేయబడిన త్రాళ్లును, వాటిచివర ఇనుప ముక్కలు తగిలించి యుండేవి.
3. కొరడాతో ఎంత ఘోరముగా కొట్టేవారంటే బాధితులలో పదిమందిలో ఏడుగురు అక్కడే చనిపోయేవారు.
4. బహుశ రోమాసైనికులు ఈ కొరడాదెబ్బలు కొట్టేవారు. ఆదెబ్బలకు పరిమితిలేదు.

**B. కొరడాదెబ్బల పర్యవసానము :**

1. దీనివలన బాధితుడు స్పృహకోల్పోయేవాడు. రక్తము బహుగా స్రవించేది.
2. కొరడాలోని త్రాళ్లు వీపును, కాళ్లను, పిరుదులను గీకుతూ ఛాతిచుట్టు అవిచుట్టుకొనేవి.
3. మొదటి దెబ్బలతోనే మాంసము ఊడదీయబడేది.
4. తదుపరి దెబ్బలవలన కండరములు చీల్చబడేవి. రక్తనాళములు చీల్చబడేవి, గుండెలోనుంచి రక్తము బయటకు కారుచుయుండేది.
5. బాధితుని వీపు శుభ్రముగా చితుకగొట్టబడిన మాంసపు ముద్దవలె తయారయ్యేది.
6. కొరడా దెబ్బవలననే అవయవములు తిరుగులేనంతరీతిగా గాయపరచ బడేవి.
7. బాధితుడు చివరకు ఒకమనిషిగా అగుపడేవాడుకాదు.

C. **కొరడాలతో కొట్టిన తరువాత పిలాతు యొక్క సైనికులు యేసును సిలువవేయకముందు మరింత తూలనాడారు.**

1. వారు యేసుకు ఊదా రంగు వస్త్రము తొడిగించి ఆయనను మరింత తూలనాడారు. ఆయన తలపై ముండ్ల కిరీటముపెట్టి, ముఖము మీద ఉమ్మివేసారు, గుద్దారు (యోహాను 19:1-3).
2. ముండ్ల కిరీటములోని ముళ్లుపొడవుగా యుండుటవలన గొప్పబాధ కలిగించేవి. మరియు ముండ్లు లోపలికిగుచ్చుకొనుట వలన రక్తము ముఖము నిండా కారేది.
3. ఆయనపై వస్త్రము తీసివేయగానే గాయములవలన కలిగిన బాధ భరింపరానిదై యుండేది.

III. **సిలువ యొక్క క్రూరహింస :**

A. మానవుడు తయారుచేసిన దానిలో సిలువయంత ఘోర కృత్యము ఇంకొకటియుండదు.

1. రోమీయులు వారికి ముందున్న అనాకరిక దేశముల నుండి ఈ శిక్షను నేర్చుకొన్నారు. ముందున్న జాతుల కంటెవారు దీనిని మరింత ఘోరముగా తయారుచేసారు.
2. బానిసలకు, రోమపౌరులు కానివారికి ఈ శిక్షను అమలు పరచేవారు.
3. దేశద్రోహము, రాజద్రోహము, బందిపోటు దొంగతనము వగయిరా నేరస్థులను వారు సిలువవేసేవారు.
4. రోమీయులచే జయించబడిన దేశములు వారి కంట్రోలులో యుండునట్లు రోమీయులు ఈ సిలువశిక్షను అమలుపరచేవారు.
5. సాధారణముగా పట్టణముల వెలుపల, రహదారి ప్రక్కన నేరస్థులు సిలువవేయబడేవారు.

B. **రోమీయుల సిలువ :**

1. అది 9 అడుగుల నిడివిగల కొయ్యకు 7 అడుగుల నిడివిగల అడ్డ కొయ్యకు దిగవేయబడినది.

2. బాధితులు ఆ అడ్డకొయ్యను సిలువవేయబడే ప్రదేశమునకు తానే మోసికొని వెళ్లాలి. అది 50 లేక 60 కిలోల బరువుండేవి.

3. బాధితుని యొక్క నేరమును తెలియజేయు శిలాఫలకము నేరస్థునికి ముందుగా కొనిపోబడేది.

4. నేరస్థుడు ఆ సిలువ కొయ్యను ఒకమైలులోపు మోసి కొనిపోయేవాడు, యేసుక్రీస్తు అయితే 2 1/2 మైళ్లు దానిని మోసారు.

5. నిలువుగాయున్న కొయ్యకు ఒక చిన్న బల్ల దిగగొట్టబడేది. సిలువపై నున్న వాని శరీర బరువును అది కొంతమట్టుకు మోసేది.

C. **సిలువ యొక్క పర్యవసానము :**

1. 4 1/2 నుండి 7 అంగుళాల వరకు యున్న మేకులు నేరస్థుని మణి కట్టులో నుండి అడ్డకొయ్యకు చేతులను నిలువకొయ్యకు కాళ్లను దిగగొట్టేవారు.

2. యిది ఘోరమైన బాధ కల్పించే ప్రక్రియ

3. సిలువ మీద వ్రేలాడుచు ఊపిరిపీల్చుకొనుట కష్టము. ఊపిరిపీల్చుకొనుట ఒక విపరీతమైన కష్టముతోకూడిన ప్రక్రియ.

4. బాధితుని ఎముకలన్నియు వాటిస్థానము తప్పేవి. (కీర్తన 22:14).

5. బాధితుడు చివరకు ఊపిరాడక మరణించేవాడు.

6. యేసుయొక్క ఆఖరి గడియలలో కుక్కలు ఆవరించుకొని యుండుట, ఆయన వస్త్రములు పంచుకొనబడుట, శరీరములో నీరులేకపోవుట, హేళనచేయబడి ఉమ్మివేయబడుట జరిగెను (కీర్తన 22; యెషయా 50:6).

D. **మరణము తథ్యము**

1. సిలువ వేయబడిన వారు 36 గంటల వరకు కొరప్రాణముతో కొట్టుకొనేవారు. అయితే వారికాళ్లు విరగగొట్టబడుట వలన వారు ప్రాణము విడిచేవారు.

2. వారు సిలువపై బ్రదికి యున్నంతసేపు సైనికులు కాపలా యుండేవారు. బ్రతికియున్న బాధితుని యితరులు సిలువపై నుంచి దించుకొనిపోయే ప్రమాదమున్నందున వారు కాపలా యుండేవారు.

3. యేసు నిజముగా చనిపోయినట్లు నిర్ధారించుకొనుటకు సైనికుడొకడు ఆయన ప్రక్కలో బల్లెముతో పొడిచిచూచాడు (యోహాను 19:34).

IV. **రోమీయుల ఆ సిలువపై యేసు కాదు గాని మనమే ఉండాలి!**

A. **సృష్టికర్తయైన యేసుక్రీస్తు, పరలోకమహిమలన్నియు విడిచి తన సృష్టము యొక్క ఆకారము ధరించెను** (I కొరింధీ 15:47; యోహాను 1:14)

1. దేవుడు శరీరాకారముతో ప్రత్యక్షమయ్యెను (I తిమో 3:16).

2. హెబ్రీ 2:14-17; 10:5

B. **అపవాది యొక్క నరకము నుండి మానవులను రక్షించుటకు ఆయన ఈలోకమునకు వచ్చెను గాని మనమాయనను సిలువవేసాము.**

1. ప్రేమవలన యేసు ఈలోకమునకు వచ్చి మనకొరకు చనిపోయారు (రోమా 5:8; యోహాను 15:13).

2. మొదటిశతాబ్ధములో యున్న యూదులు రోమీయుల చేతులు మీదుగా ఆయనను హత్యగావించారు (మత్తయి 27:23-25; అపొ.కా. 2:36).

3. పాపులు, పాపము చేయుచున్న క్రైస్తవులు ఆయనను మరల సిలువ వేయుచున్నారు. (హెబ్రీ 6:4-6)

**ముగింపు :**

1. యేసు ఏపాపము చేయలేదు (I పేతురు 2:22).

2. మనపాపముల వలన యేసుపరమును వీడి ఈలోకానికి వచ్చారు.

3. మన పాపములు ఆయనను దిగంబరిగా చేసి ఘోరహింసకు గురిచేసాయి.

**ఆహ్వానము :**

1. మనపాపముల నిమిత్తము యేసు ఘోరమరణము నొందెను. ఆయన బలియాగమును మనం ఉపయోగించుకొనకపోతే ఆయన మరణము వ్యర్థము.
2. ఇప్పుడే సువార్తకులోబడి పాపక్షమాపణ పొందుము (అపొ.కా. 22:16).
3. తప్పిపోయినవారు తిరిగి ప్రభువు నొద్దకురావాలి (లూకా 15:11-32; అపొ. కా. 8:22).

# 14. యేసుక్రీస్తు చరిత్రాత్మక పురుషుడా?

## (Is Jesus Christ, a Historical Person?)

**I కొరింథీ 1 : 18-26**

**పరిచయము :**

యేసుక్రీస్తు నిజముగా చరిత్రాత్మక పురుషుడు.

యితరులు ఆయనను గూర్చి యేమి చెప్పుకొనినను చరిత్రను మాత్రము మార్చలేరు (I కొరింథీ 1:18-26)

బైబిలు యొక్క ముఖ్యవ్యక్తి అయిన వానిని గూర్చి దురభిమానముతో చెప్పు సంగతులన్నియు రుజువుల వలన పటాపంచలగును.

I. **యేసుక్రీస్తునందలి విశ్వాసమును పాడుచేయడానికి చాలమంది ప్రయత్నము చేయు చున్నారు.**

A. యేసును గూర్చిన విమర్శలకు జవాబిచ్చుటకు సాధారణముగా యువకులు సిద్ధపడియుండరు.

1. తలిదండ్రులు, పెద్దలు, బోధకులు యేసును గూర్చిన వాస్తవములు చరిత్రాత్మక సత్యములు యువకులకు బోధించాలి. తద్వారా వారు అసత్యమును ఎదుర్కొందురు.

B. బైబిలు విమర్శకులు నజరేయుడైన యేసు ఎన్నడు జీవించలేదని చెబుతారు. అవ్విధముగా క్రైస్తవ్యము యొక్క ప్రభావమును వారు చులకన చేయుటకు ప్రయత్నిస్తారు. క్రైస్తవ్యము యొక్క విమర్శకులు ఇద్దరు చెప్పిన మాటలను దిగువ పొందు పరచుచున్నాను.

ప్రఖ్యాతిగాంచిన వైద్యుడును, తన జీవితకాలమంతా క్రైస్తవ్యమును విమర్శించిన ఆల్బర్ట్‌శ్వెట్జర్ అనునతడు ఇట్లు చెప్పాడు : "నజరేయుడైన యేసుక్రీస్తు బహిరంగముగా మెస్సీయానని ముందుకు వచ్చారు. ఆయన దేవునివాక్యమును గూర్చిన సూక్తులు బోధించారు. భూమిపై పరలోక రాజ్యమును స్థాపించారు, ఆయన పనిని ప్రతిష్ఠించుటకుగాను చనిపోయెను. ఆయన ఎన్నడు జీవించలేదు. తార్కికవాదులచే ఆయన

సృష్టింపబడెను. ఆధునిక వేదాంతాన్ని చరిత్ర దుస్తులలో ఆయనను అలంకరించారు".

"ఇటలీలో వెటిర్బో అను పట్టణములో యున్న కోర్టులో ఒక కేసు నడుచు చున్నది. లూయిగి కేసియోలి అనునాస్తికుడు ఎద్రికో రేగి అను కేథలిక్కు గురువు 2000 సంవత్సరముల క్రితము యేసు భూమిపై జీవించాడని బోధించుటవలన అతనిని కోర్టుకు లాగాడు. మొదటి శతాబ్దములో యేసు అనేవ్యక్తి నిజముగా భూమిపై జీవించాడని కేథలిక్కువారు చెప్పి ప్రజలను మోసగించారు" (Lyon)

II. **యేసుక్రీస్తు నిజముగా భూమిపై జీవించారనడానికిన బోలెడన్ని రుజువులున్నాయి;**

A. పురాతన వ్రాతప్రతియైన బైబిలు గ్రంథము నజరేతువాడయిన యేసు క్రీస్తు భూమిపై నిజముగా మొదటి శతాబ్ధములో జీవించారని రుజువు పరచుచున్నది.

క్రొత్త నిబంధన వ్రాతప్రతులు సంపూర్తిగా గాని, పాక్షికముగా గాని 5366 ఈనాడున్నవి. అవి క్రొత్తనిబంధన యధార్థతను ధృవీకరించు చున్నవి. మానవుడెరిగిన చరిత్ర అంతటిలోను క్రొత్తనిబంధన కున్న రుజువులు అత్యధికములు. హోమర్ వ్రాసిన 'ఇలియడ్' అనే గ్రంధము యొక్క 643 ప్రతులునేడున్నవి. అది పురాతన గ్రీకుల అత్యంత ప్రఖ్యాతిగాంచిన గ్రంథము, జూలియస్ సీజర్ వ్రాసిన Gallic Wars అనే గ్రంధపు ప్రతులు 10 మాత్రమే యున్నవి. దాని మొదటి ప్రతి ఆ గ్రంథము వ్రాయబడిన వెయ్యి సంవత్సరముల తరువాత తయారుచేయబడెను. అయితే క్రొత్తనిబంధన వ్రాయబడిన 70 సంవత్సరములలోపే దాని ప్రతులు అనేక వేలు తయారుచేయబడుట అత్యంత ఆశ్చర్యము. Livy అనేవాడు 142 రోమాచరిత్ర గ్రంధములు వ్రాసాడు. వాటిలో 35 మాత్రమే నేడున్నాయి. దాని ప్రతులలో ఒకటి నాలుగవ శతాబ్ధములో తయారు చేయబడెను. Tacitus అనునతడు వ్రాసిన Histories and Annals అనే గ్రంథము యొక్క రెండే రెండు ప్రతులు నేడున్నవి. అవి ఒకటి 9వ శతాబ్ధములోను, మరొకటి 11వ

శతాబ్దములోను తయారుచేయబడెను. మరొక పురాతన గ్రీకు గ్రంథమగు The History of Thucidides అనుదాని ప్రతులు ఎనిమిది మాత్రమే నేడున్నవి. దాని పురాతన ప్రతి క్రీ॥శ 400లో వ్రాయబడెను.

1. పురాతన అనేక చరిత్రగ్రంథముల కంటె క్రొత్తనిబంధన వాస్తవమని ధృవీకరించబడుచున్నవి. మిగతా గ్రంథములకున్న రుజువులు స్వల్పమే అయినను వాటిని ప్రశ్నించకుండా చరిత్ర గ్రంధములని అంగీకరిస్తారు.
2. యేసుక్రీస్తు యొక్క ఉనికి యదార్థమని సాక్షమిచ్చునది క్రొత్త నిబంధన, ఆయన మొదటి శతాబ్ధములో జీవించెనని అది సాక్ష్యమిచ్చుచున్నది.

B. **పాలస్తీనాలో మొదటి శతాబ్ధములో యేసుజీవించి మరణించెనని చరిత్రకారులు సాక్ష్యమిచ్చుచున్నారు.**

1 యేసుక్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవారిలో ఆదిమ చరిత్రకారుడైన Flavius Josephus అను యూదుల చరిత్రకారుడున్నాడు. అతడు క్రైస్తవేతరుడు (కీ॥శ 37-100). అతడు వ్రాసిన యూదుల చరిత్ర గ్రంథమగు Antiquities of the Jews అనే గ్రంధములో రెండుసార్లు యేసును గూర్చి చెబుతాడు. ఒకచోట యేసుక్రీస్తు అని చెబుతాడు. ఆయన చేసిన ఆశ్చర్య కార్యములు, మరణము, పునరుత్థానమును గూర్చి కూడా అతడు వ్రాసాడు. (18:3,3).

2. దానికితోడు యూదుల యొక్క Babylonian Talmud గ్రంధము యేసుక్రీస్తు పాతనిబంధన ప్రవచనము నెరవేర్పని ఒప్పుకొనక పోయినను ఆయన మొదటి శతాబ్ధములో పాలస్తీనాలో జీవించెనని అంగీకరించుచున్నది (Jackson).

3. మొదటి శతాబ్ధపు రోమాసామ్రాజ్య చరిత్రర పుటలు నజరేతువాడైన యేసు చారిత్రాత్మక పురుషుడని చెప్పుచున్నవి.

బితూనియకు గవర్నరయిన ప్లీనీ అనునతడు కీ॥శ 112లో రోమా

చక్రవర్తి ట్రాజన్‌కు వ్రాస్తు, క్రైస్తవులు ఒక ప్రత్యేక దినమున కూడుకొని క్రీస్తు దేవుడని పాటలుపాడుచుండుటవలన వారి విషయమై తానెట్లు ప్రవర్తించాలో సలహాకోరాడు (Epist, X 96) టేసిటస్ అనే రోమా చరిత్రకారుడు Annals అనే చరిత్ర గ్రంథములో తిబెరియ ప్రాంతములో పొంతిపిలాతు ఆధ్వర్యములో క్రైస్తవులు హతమార్చబడేవారని వ్రాసాడు. (XV. 44). సుయోనిటస్ అనునతడు క్రీ॥శ 120లో యున్న ప్రముఖ గ్రంధకర్త, క్లేదియచక్రవర్తి రోమాపట్టణములో యున్న యూదులు క్రీస్తు యొక్క ప్రభావమువలన తరుచు అశాంతిని సృష్టించుచున్నారని చెప్పివారిని అక్కడనుండి బహిష్కరించినట్లు వ్రాసాడు. లూకా ఈ పరిస్థితిని గూర్చి వ్రాసాడు (లూకా 18:2).

C. **క్రైస్తవ్యము యొక్క పురాతన శత్రువులు నజరేయుడైన యేసు యొక్క ఉనికిని కాదనలేదు.**

దేవతార్చకుడైన సెల్సస్ అనే వేదాంతి రెండవ శతాబ్దములో జీవించాడు. అతడు క్రైస్తవ్య వ్యతిరేక సాహిత్యాన్ని విడుదలచేసాడు. అతడు వ్రాసిన True Discourse అనుగ్రంథము క్రైస్తవ్యమునకు వ్యతిరేకముగా వ్రాయబడిన విషపూరిత గ్రంథము. అయినను యేసుబహుదీన స్థితిలో Panthera అను ఒక సైనికునికి అక్రమముగా జన్మించిన శిశువని వ్రాసాడు. అతడు పెరిగిపెద్దవాడై తానే దేవుడనని చాటుకున్నాడు. అనేకులను మోసగించాడు, క్రీస్తు స్వజనులే అతనిని చంపారు, అతనిపునరుత్థానము ఒక మోసము అనివ్రాసాడు, గాని సెల్సస్ యేసు యొక్క చరిత్ర వాస్తవాన్ని ఎన్నడు ప్రశ్నించలేదు. లూసియస్ సమోసాట (క్రీ॥శ 115-200) అనునతడు గ్రీకు సాహిత్యానికి వోల్టేయిర్ లాంటివాడని చెప్పబడేవాడు. అయితే క్రైస్తవులు ప్రఖ్యాతిగాంచిన దయామయుని ఆరాధించేవారని, క్రీస్తు అనునతడు అనేక క్రొత్తమర్మములను ప్రవేశపెట్టుట చేత సిలువవేయ బడ్డాడని వ్రాసాడు. యేసుయొక్క ఉనికిని అతడెన్నడు కాదనలేదు. తూరువాడైన పోర్ఫిరి అనునతడు క్రీ॥శ 233లో జన్మించాడు, గ్రీసులో వేదాంత విద్య నభ్యసించాడు, సిసిలిలో జీవిస్తు క్రైస్తవ విశ్వాశాన్ని గూర్చి 15 గ్రంథాలు

వ్రాసాడు. Life of Pythogoras అను అతని గ్రంథములో క్రీస్తుకంటె దేవతార్చన చేయు మాంత్రికులు గొప్ప పనులు చేస్తారని అతడు వ్రాసాడు. అతని వాదన నిజానికి యేసు యొక్క ఉనికిని చెప్పకనే చెప్పుచున్నది. ఆయన శక్తిని గూర్చి చెప్పకనే చెప్పుచున్నది.

D. **గనుక బైబిలు సంబంధమైన, బైబిలు సంబంధముకాని రుజువులు యేసు యొక్క చారిత్రాత్మక వాస్తవముల విషయములను అంగీకరించుచున్నవి.**

1. యేసుక్రీస్తు నిజముగా మొదటి శతాబ్దములో జీవించెనని, బైబిలు, క్రొత్త నిబంధన ఆయన జీవిత విశేషములు వాస్తవమని వక్కాణించుచున్నవి.
2. బైబిలు సంబంధముకాని పురాతన చరిత్ర, యేసుయొక్క దైవత్వాన్ని గూర్చి వ్యతిరేకియైనా, నజరేతువాడైన యేసుక్రీస్తు మొదటి శతాబ్దములో నిజముగా యున్నవ్యక్తియని చెప్పుచున్నవి.
3. యేసుక్రీస్తు చరిత్రాత్మకమైనవాడు కాదనువాడెంత విద్యావంతుడైనను మోసగాడే.
4. యేసుక్రీస్తు యొక్క చారిత్రాత్మకత చెప్పనశక్యమైనంత వాస్తవము.

**ముగింపు :**

1. యేసు యొక్క చారిత్రాత్మక వాస్తవములు కోకొల్లలు

   చరిత్రలో ఎవరికీలేనన్ని వాస్తవములు క్రీస్తుకు ఉన్నాయి.
2. యేసు యొక్క చారిత్రాత్మక సాక్షులలో ఆయనను వ్యతిరేకించువారే ఆయనను గూర్చిన బలమైన సాక్షులు.

# 15. రక్షకునిగా యేసుక్రీస్తు

## (Jesus as the Saviour)

**లూకా 2:11**

**పరిచయము :**

1. తన్నుతాను రక్షించుకొనని స్థితిలో మానవునికి రక్షకుడవసరమయ్యెను
2. తండ్రియైన దేవుడిచ్చిన బాధ్యతను, మానవుల రక్షకునిగా యుండే బాధ్యతను యేసు క్రీస్తు సంతోషముతో అంగీకరించారు.
3. మనముపాపము నుండి విమోచింపబడకముందు రక్షకుడైన యేసును గూర్చి తెలిసికొనవలసిన బాధ్యత కలిగియున్నాము.

I. **మానవుల రక్షణార్థము దైవాంశుడైన రక్షకుని గూర్చి పాతక్రొత్త నిబంధనలు బోధించుచున్నవి.**

A. రక్షకుడు అనుపదమునకు ప్రాథమిక భావమొకటియున్నది. అయితే ఆపదము ఉపయోగింపబడిన సందర్భమును బట్టి దాని ప్రాముఖ్యత తెలియనగును.

1. యెహోషువ తరువాత రాజులు రాకముందున్నా 15 మంది న్యాయాధిపతులు ఇశ్రాయేలీయులకు మానవ సంబంధ రక్షకులు (న్యాయా 2:16; 3:9; 15).
2. అయితే పాపమునుండి రక్షించుటకు యేసుక్రీస్తు దైవరక్షకుడు. రక్షకుడు అనుపదము లేఖనములలో ముఖ్యముగా యేసుక్రీస్తుకే వర్తించును.

B. రెండు నిబంధనలలో రక్షకుని పర్యాయపదములు కూడ వాడబడినవి.

1. రక్షకుడు, విమోచకుడు అనుపదములు యెషయా 49:26లో సరిసమాన ముగా వాడబడెను.
2. విమోచకుడు అనుపదము యేసుక్రీస్తు మానవులను రక్షించుటలో ఇమిడియున్న భావమును తెలియజేయుచున్నది. (యెషయా

59:20; తీతు 2:13-14). యేసుక్రీస్తు తన ప్రాణమును 'అనేకుల విమోచన క్రయధనముగా' అర్పించారు (మార్కు 10:45). అందువలన ఆయన విశ్వాసులు ఆయన రక్తము ద్వారా విమోచింపబడ్డారని పౌలు చెప్పుచున్నాడు (ఎఫెసీ 1:7).

3. యేసుక్రీస్తు రక్తము చేత మానవులు విమోచింపబడితిరని అపో. పేతురు కూడ చెప్పుచున్నాడు (I పేతురు 1:18; 19).

4. రోమా 3:24-25 కూడ చూడుము.

II. **యేసుక్రీస్తు పరమును వీడి ఈభువికి రక్షకునిగా ఏతెంచుటకు గల కారణమును లేఖనములు తెలియజేయుచున్నవి.**

A. యేసుక్రీస్తు పాతనిబంధన ప్రవచనముల నెరవేర్పుగా పరలోకము నుండి భూలోకమునకు ఏతెంచెను.

1. యేసుక్రీస్తు దీనునిగా ఈ పాపలోకమున కేతెంచుటలో దేవుడు అబ్రాహాముకు చేసిన ఆత్మీయ వాగ్దానము నెరవేరెను (ఆదికా. 12:3; లూకా 1:68-77).

2. రక్షకునిగా యేసుక్రీస్తు మానవుల పాపములను పరిహరించుటలో ప్రవచనములను నెరవేర్చెను (యెషయా 53:10-11; యిర్మీయా 23:5-6; జెకర్యా 9:9).

B. **యేసుక్రీస్తు మానవ జాతి యొక్క రక్షకునిగా పనిచేయుటకు ఈ లోకమున కేతెంచెను.**

1. యేసుక్రీస్తును మనపరలోకపు తండ్రి మన రక్షకునిగా యుండుటకు పంపించెను (యోహాను 3:17;I యోహాను 4:14)

2. యేసు జన్మించగా గొర్రెల కాపరులకు ప్రభువుదూత "నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు" అనిప్రకటించెను (లూకా 2:11). దూత యోసేపుకు చెప్పినదానిని మత్తయి 1:21లో చూడుము.

3. ఆయన మనుష్యులందరికి రక్షకునిగా యుండుటకు యేసుక్రీస్తు

ఈ లోకమున కేతెంచెను (I తిమో 4:10).

4. యేసుప్రభువు ఈలోకపాపములను తీసివేయుటకు వచ్చెనని బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించాడు (యోహాను 1:21).
5. "ఈయన నిజముగా లోకరక్షకుడని తెలిసికొని నమ్ముచున్నామని" సమరయులు ప్రకటించారు (యోహాను 4:42).
6. తాను లోకరక్షకునిగా వచ్చానని యేసు ఉద్ఘాటించారు (మత్తయి 18:11; లూకా 19:10; యోహాను 12:47-48).
7. మృతులలో నుండి పునరుత్థానుడై, పరమునకు ఆరోహణుడగుట వలన యేసుక్రీస్తు మానవుల రక్షకుడయ్యారు (అపో.కా. 5:31).
8. నిజంగా చెప్పాలంటే యేసుక్రీస్తు తన శరీరమైన సంఘముకు రక్షకుడైయున్నారు (ఎఫెసీ 5:23)

C. **మన రక్షకుని కృషిని గూర్చి దైవగ్రంథమును పఠించుట ద్వారా మనము కూడ రక్షణ పొందగలము.**

1. లేఖనములను చదువుట వలన రక్షకుని ద్వారా పాపవిముక్తి ఎట్లు పొందగలమో తెలిసికొనగలము (2 తిమో 3:15; 2 పేతురు 3:18).
2. రక్షకుడు తిరిగివచ్చు కాలాంత సమయమును గూర్చి క్రైస్తవులు ధైర్యముగా ఎదురుచూడ వచ్చును (ఫిలిప్పీ 3:20).

**ముగింపు :**

1. "మన పాపములను తీసివేయుటకై ప్రత్యక్షమైన" యేసుక్రీస్తు మన రక్షకుడు (తీతు 1:4; I యోహాను 3:5).
2. యేసుక్రీస్తు రక్షకుడు గనుక "నీవే నిత్యజీవపుమాటలు గలవాడవని" పేతురు ఆయనను గూర్చి ఒప్పుకొనెను (యోహాను 6:68).
3. యేసుక్రీస్తు రక్షకుడు గనుక యేసుక్రీస్తు వలన మాత్రమే రక్షణకలుగునని అపో. పౌలు పదేపదే ఉద్ఘాటించెను (అపో.కా. 13:23; 38-39; 2 తిమో 2:10; I థెస్స 5:9).

4. “నా విమోచకుడు సజీవుడని” యోబువలె మనమును ధైర్యముగా చెప్పగలము (యోబు 19:25).

**ఆహ్వానము :**

1. తనకు విధేయులైన వారందరికీ యేసుక్రీస్తు రక్షకుడు (రోమా 6:17; హెబ్రీ 5:10).

2. యేసుప్రభువునందు విశ్వసించి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, బాప్తిస్మముపొందితే ఆయన నిన్ను రక్షించును (మార్కు 16:16; అపొ.కా. 2:38).

# 16. మెస్సీయ, రాజైన యేసు

## (Jesus as Messiah and King)

**యోహాను 1:41; 4:25-26**

**పరిచయము :**

1. మెస్సీయ, రాజు అను పదములు యేసును గూర్చి ఉద్దేశించబడినవి. ఒక దానితో ఒకటి ముడివడియున్న పదములు.
2. పాపములో పడిన మానవుల విమోచనను గూర్చి పాతనిబంధన ప్రవచనముల నెరవేర్పు ఆ పదములలో యున్నది.
3. మెస్సీయ, రాజు అయిన యేసును గూర్చి తెలిసికొందము.

I. **యేసుక్రీస్తు మెస్సీయ అనగా అర్థమేమిటి?**

A. మెస్సీయ అనుహెబ్రీపదము పాత క్రొత్తనిబంధనలలో కనబడును.

1. మెస్సీయ అనగా అభిషిక్తుడు అని అర్థము. (సాధారణంగా రాజులు, యాజకులు, పరిశుద్ధులు అభిషిక్తులు).
2. మెస్సీయ అనుహెబ్రీ పదము పాతనిబంధనలో 39సార్లు, కనబడును. దానియేలు 9:25-26లో రెండుసార్లు కనబడును.
3. మెస్సీయ అనుపదము క్రొత్తనిబంధనలో రెండు మారులుమాత్రమే అగుపడును (యోహాను 1:41; 4:25).

B. **క్రొత్తనిబంధనలో అయితే మెస్సీయ యొక్క పర్యాయపదము ఎక్కువగా వాడబడెను.**

1. క్రిస్టోస్ అనుగ్రీకుపదమును క్రీస్తు అని, అనగా అభిషిక్తుడని చెప్పబడినది. యేసుకు వివరణాత్మకముగా క్రీస్తు అనిచెప్పబడినది.
2. క్రిస్టోస్ అనగా లేపనముచేయబడిన లేక అభిషేకించబడిన వాడనియర్థము. ఆపదము బైబిలు సంబంధితము కాని వ్యక్తులకు ఎన్నడు వాడబడలేదు, వాడబడదు. యేసు అనేది ఆయన మొదటిపేరని, క్రీస్తు అనేది రెండవపేరని అనేకులు తలస్తారు.

గాని అది అట్లుకానేకాదు.

3. క్రీస్తుఅనుపదము క్రొత్తనిబంధనలో 572సార్లు కనబడును.
4. క్రొత్తనిబంధనలో మెస్సీయ అనుపదముకుబదులు క్రీస్తు అనుపదము ఇంచుమించు అన్నిచోట్ల వాడబడెను.

## II. **యేసు మెస్సీయయని, రాజు అని అనుటలో యున్నభావమేమిటి?**

A. పాతనిబంధనలో మెస్సీయను గూర్చి వందలాది ప్రవచనములున్నాయి.

1. ఉల్లేఖించిచెప్పాలంటే అవి అసంఖ్యాకములు.
2. యేసుక్రీస్తులో నెరవేరిన 332 ప్రవచనములు పాతనిబంధనలో యున్నాయి.

బైబిలులో 300పైగా యున్న ప్రవచనములు యేసుక్రీస్తును గూర్చి చెబుతాయి. అవి ఆయనను గూర్చిన ప్రత్యేకసమాచారములు ఇచ్చుచున్నాయి. ఆయన గోత్రము (ఆదికా 49:10), జన్మస్థలము (మీకా 5:2), ఆయన జననమరణ దినములు (దానియేలు 9:25-26), ఆయనకు ముందుగా వచ్చు దూత, బాప్తిస్మమిచ్చు యోహాను (మలాకీ 3:1; 4:5; మత్తయి 11:10), ఆయన పరిచర్య (యెషయా 52:13-53 :12), ఆయున సిలువవేయబడుట (కీర్తన 22:1-18), ఆయన పునరుత్థానము (కీర్తన 16:8-11; అపొ.కా. 2:25-28), ఆయన ఆరోహణము (కీర్తన 2; అపొ.కా. 13:33), ఆయున రాజుగాను, యాజకునిగాను ప్రతిష్ఠింప బడుట (కీర్తన 110; అపొ.కా. 2:34), ఇవన్నియు క్రీస్తులో నెరవేరినవి.

మెస్సీయను గూర్చిన చెప్పబడిన పాతనిబంధన ప్రవచనములు క్రైస్తవుల పరిగణలో కంటే యూదుల పరిగణలోనే ఎక్కువయున్నవి.

B. **బాలుడైన యేసుక్రీస్తు పాతనిబంధన ప్రవచనవేర్పే (లూకా 2:25-32)**

1. కీర్తనగ్రంథములో అనేక కీర్తనలు మెస్సీయాను గూర్చిన ప్రవచనములు (కీర్తన 2, 16:7-11; 67; 68:28-35; 69;

72:1-19, 93; 96; 97; 98; 99; 110; 118:19-29),

2. పాతనిబంధన ప్రవచనములు ఒక మెస్సీయను గూర్చి ప్రకటించు చున్నావని ఫిలిప్పు ఒప్పుకొన్నాడు (యోహాను 1:45).
3. పాతనిబంధనలో మెస్సీయ యొక్క శ్రమలను గూర్చి చెప్పబడిన ప్రవచనములను అపొస్తలులు ఎరుగనందున యేసువారిని గద్దించెను (లూకా 24:25-27).

C. **మొదటి శతాబ్దములో పరిశుద్ధాత్మావేశము గల అపొస్తలులు, బోధకులు క్రీస్తును గూర్చి పాతనిబంధనలో యున్న ప్రవచనములను ఎత్తిచూపించే వారు** (అపొ.కా. 3:14-18, 22-26).

1. క్రీస్తు శ్రమపడి మృతులలో నుండి లేచుననియు, తాను ప్రచురము చేయుచున్న యేసుక్రీస్తయి యున్నాడనియు పౌలు లేఖనములను దృష్టాంతములుగా చూపిస్తు బోధించేవాడు (అపొ.కా 9:22, 17:2-3, 26: 22-23; రోమా 1:1-3; I కొరింథీ 15: 3-4).
2. అపొ. పేతురు క్రీస్తుశ్రమలను గూర్చిన ప్రవచనములను ఎత్తి చూపించేవాడు (I పేతురు 1:10-11).

D. మొదటి శతాబ్ధకాలములో రాబోయేమెస్సీయను గూర్చి ప్రజలు ఎదురుచూచుచుండిరి.

యూదులలో రాబోవు చున్న మెస్సీయను గూర్చిన నిరీక్షణ యున్నట్లు సువార్తలలో యున్న రికార్డు మనకు ధృవీకరించుచున్నది. బాప్తిస్మమిచ్చు యోహానువేసిన ప్రశ్న "రాబోవువాడవు నీవేనా?" మెస్సీయను గూర్చిన నిరీక్షణ తెలియజేయుచున్నది (మత్తయి 11:3). కొందరు యూదులైతే బాప్తిస్మమిచ్చు యోహానే మెస్సీయ యేమో అనితలంచేవారు (లూకా 3:15).

1. అంద్రెయ తన సహోదరుడైన పేతురును కలసికొని "మేము మెస్సీయను కనుగొంటిమి" యని చెప్పెను (యోహాను 1:40-41).
2. యాకోబు బావిదగ్గర యేసుతో మాట్లాడిన సమరయస్త్రీ

రాబోవుచున్న మెస్సీయ కొరకు ఎదురుచూచుచున్నట్లు చెప్పెను (యోహాను 4:25-29).

3. యేసే క్రీస్తని సమరయులు అంగీకరించారు, ఆయనే లోకరక్షకుడని వారంగీకరించారు (యోహాను 4:42).
4. యేసేక్రీస్తని పేతురు బలముగా ఉద్ఘాటించాడు (మత్తయి 16:15-16) (అపో.కా. 4:26-27).

E. **యేసుతానే మెస్సీయనని నిస్సందేహముగా ప్రకటించారు.**

1. తానే క్రీస్తునని సమరయస్త్రీతో యేసు చెప్పారు (యోహాను 4:25-26).
2. ప్రధాన యాజకునికిని, తదితరులకును తానే మెస్సీయనని యేసు ఉద్ఘాటించారు (మత్తయి 26:63-64).

F. **తండ్రియైన దేవుడు యేసును క్రీస్తుగా అభిషేకించారు (అపో.కా. 4:26-27).**

1. మెస్సీయ అనుపదముకు అభిషిక్తుడు అని యర్థము. పాతనిబంధనలో రాజులు, యాజకులు ఆస్థానములోయుండుటకు అభిషేకించబడేవారు.
2. యాజకులు (నిర్గమ 28:41; 40:15; సంఖ్యా 3:3), ప్రవక్తలు (I రాజులు 19:16), మరియు రాజులు (I సమూ 9:16; 16:3; 2 సమూ 12:7) అభిషేకించబడ్డారు. నూనెతో వారు అభిషేకించ బడగా తమతమ స్థానములలో వారు స్థిరపడేవారు.
3. నజరేయుడైన యేసు ప్రవక్త, యాజకుడు మరియు రాజు. ఈ పనులన్నిటి కొరకు ఆయన దేవునిచే అభిషేకించబడెను. ఈ మూడు స్థానములు యేసులో మిళితమవ్వగా ఆయనక్రీస్తు ఆయెను, మనరక్షకుడాయెను.

G. **అయితే మెస్సీయ ఎట్లుండునో యనుదానిని గూర్చియూదులు దోషపూరిత అభిప్రాయములను కలిగియుండేవారు.**

యూదుల అభిప్రాయ ప్రకారము మెస్సీయ యూదుల రాజుగా

అవతరించును. అతడు రాజకీయ నాయకుడై, తమ శత్రువులందరిని ఓడించి, శాంతిని, సౌభాగ్యముగల రాజ్యమును స్థాపించును. క్రైస్తవ అభిప్రాయ ప్రకారము మెస్సీయ ఆత్మీయ స్వాతంత్ర్యము ననుగ్రహించు నాయకుడు, ఆయన తన ప్రజలను పాపమునుండి మరణము నుండి విడిపించును. మెస్సీయ అను హెబ్రీపదముకు గ్రీకులో క్రిస్టోస్ అనుపదముకు అభిషిక్తుడు అనియర్ధము. యేసుఎవరో చెప్పుటకు గాను క్రైస్తవులు ఆయనను క్రీస్తు అనగా అభిషిక్తుడని క్రైస్తవుల తలంపు. యూదులు మెస్సీయను రాజకీయనాయకునిగా ఎంచుకొని, ఆయన రోమీయులను ఓడించి, ఇశ్రాయేలీయుల భౌతికావసరములను తీర్చునని భావించారు.

1. మొదటిశతాబ్ధములో మెస్సీయను గూర్చి తలంచితే రాజును గూర్చి తలంచుటే, అదివాస్తవమే.
2. మొదటిశతాబ్ధపు యూదులు మెస్సీయ వచ్చి ఈ లోక సంబంధ రాజ్యమును స్థాపించునని భావించుటలో పొరబడ్డారు. నిజానికి మెస్సీయ రాజ్యము ఆత్మసంబంధమైనది (యోహాను 18:36).

H. **నజరేయుడైన యేసు (నరావతారమెత్తినదేవుడు) ఆయనమెస్సీయ, ఆయనే రారాజు.**

1. ఆ గొప్పరాజు గాడిదపిల్లనెక్కి విజయోత్సాహముతో యెరూష లేములో ప్రవేశించును (జెకర్యా 9:9; మత్తయి 21:5).
2. యేసు “యూదుల రాజుగా పుట్టెను” (మత్తయి 2:2).
3. తానే యూదుల రాజునని యేసు ఒప్పుకొనెను (మత్తయి 27:11, 29,37).
4. యేసు సకల యుగములలో రాజైయున్నాడు. ఆయన అక్షయుడు, అదృశ్యుడు (I తిమో 1:17).
5. యేసుక్రీస్తు శ్రీమంతుడును, అద్వితీయుడునగు సర్వాధిపతియై యున్నారు. ఆయన రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైయున్నారు (I తిమో 6:15).
6. యేసుక్రీస్తు పరిశుద్ధులకు రాజు (ప్రకటన 15:3-4).

**ముగింపు :**

1. ఏదెనువనములో సంభవించిన పాపము వలన మెస్సీయ యొక్క ఆవశ్యకత ఏర్పడెను.
2. మానవుడు పాపము చేసిన వెంటనే దేవుడు వారిని పాపమునుండి విముక్తులు చేయడానికి మెస్సీయ కొరకు ఏర్పాట్లు ప్రారంభించెను (ఆది. కా 3:15; గలతీ 4:4; ఎఫెసీ 3:10-11; I పేతురు 1:18-21).
3. పాపములో పడినవారి కొరకు దేవుడు మెస్సీయను పంపారు. అయితే మానవులు రక్షింపబడడానికి ఆయన మాటలకు లోబడాలి.

# 17. ప్రధాన యాజకుడుగా యేసు

## (Jesus as High Priest)

**హెబ్రీ 9 : 7-12**

**పరిచయము :**

1. పరలోక తండ్రియెదుట మనమేమి చేసుకొనలేమో ప్రధాన యాజకునిగా యేసు దానిని మనకొరకు చేయును. అనగా మనకొరకు విజ్ఞాపన చేయును. యేసు భూమి మీదనుండగా అత్యున్నత యాజకునిగా యున్నారు. మనపాపముల నిమిత్తము తన్నుతాను బలిగా అర్పించుకొని, మన కొరకు విజ్ఞాపన చేయుటలో ఆయన ప్రధాన యాజకుడయ్యారు.
2. ఆయన ప్రధాన యాజకుడైయుండి క్రైస్తవులను క్రొత్తనిబంధన యాజకులుగా నడిపించుచున్నారు.

I. **యేసుక్రీస్తు మెల్కీసెదెకు క్రమముచొప్పున ప్రధానయాజకుడయ్యారు :**

A. మోషే ధర్మశాస్త్రప్రకారము లేవీయాజకత్వమునకు వేరుగా మెల్కీసెదెకు యాజకత్వముండెను.

1. మెల్కీసెదెకు యొక్క యాజకత్వము ఒక గోత్రమునకు గాని ఒక కుటుంబమునకుగాని చెందినట్టిదికాదు. అహరోను యాజకత్వము వంటిది కాదు (హెబ్రీ 7:1-3; ఆదికా. 14:18-20).
2. మెల్కీసెదెకు యొక్క యాజకత్వము మార్పులేనిది, నిరంతర ముండు నట్టిది. (హెబ్రీ 6:20; 7:23-24, 28).

B. మెల్కీసెదెకు యాజకత్వము మోషేధర్మశాస్త్ర ప్రకారమున్న యాజకత్వము కంటె శ్రేష్టమైనదని హెబ్రీపత్రిక లేఖకుడు తెలియజేయుచున్నాడు (హెబ్రీ 7:4-10).

1. తత్ఫలితముగా యేసుయొక్క యాజకత్వము మెల్కీసెదెకు క్రమము చొప్పున యున్నందున, ఆయన యాజకత్వము అహరోను క్రమప్రకారమున్న దానికంటె శ్రేష్టమైనది (హెబ్రీ 7:11).
2. క్రైస్తవ యాజకత్వము యూదుల యాజకత్వము కంటె భిన్నమైనది.

శ్రేష్టమైనది (హెబ్రీ 7:12-17).

C. తండ్రియైన దేవుడు యేసుక్రీస్తును మెల్కీసెదెకు క్రమముచొప్పున మన ప్రధాన యాజకునిగా నియమించారు (హెబ్రీ 5 :10).

1. పాతనిబంధన ప్రవచన నెరవేర్పుగా యాజకునిగా యుండుటకు దేవుడు క్రీస్తును పిలిచారు (హెబ్రీ 5:4-6; కీర్తన 2:7; 110:4).
2. దైవిక ప్రమాణముతో యేసుక్రీస్తు ప్రధానయాజకునిగా నియమించబడెను (హెబ్రీ 7:20-21).

## II. యేసుక్రీస్తు మన ప్రధాన యాజకుడైయున్నారు :

A. యేసుక్రీస్తు అపొస్తలుడును, ప్రధానయాజకుడునని పిలువబడ్డారు (హెబ్రీ 3:1).

1. యేసుక్రీస్తును మన ప్రధాన యాజకునిగా తండ్రియైనదేవుడు నియమించారు (హెబ్రీ 5:5).
2. ప్రధాన యాజకునిగా ఆయన దేవునియింటిపైన యున్నారు (హెబ్రీ 10:21).
3. ప్రధాన యాజకునిగా ఆయనకనికరమును, నమ్మకమును గలవాడై యున్నారు (హెబ్రీ 2:17).

B. ప్రధానయాజకునిగా యేసుక్రీస్తు ఆకాశమండలముగుండా వెళ్లియున్నారు. (హెబ్రీ 4:14).

1. ప్రధాన యాజకునిగా ఆయన పరలోకమందు మహామహుని సింహాసన మునకు కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నారు (హెబ్రీ 8:1).
2. ఆయన యూదుల ధర్మశాస్త్ర ప్రకారమైతే యాజకునిగా యుండుటకు అవకాశము లేదు (హెబ్రీ 7:13-14; 8:4).

C. యూదామత ప్రధాన యాజకునికంటే, మనప్రధాన యాజకుడైన యేసుక్రీస్తు ఘనుడు.

1. యేసుక్రీస్తు మనవలె అన్నివిషయములలోను శోధింపబడినను

పాపములేనివాడుగా యుండెను. గనుక ఆయన ఘనుడైన ప్రధాన యాజకుడు (హెబ్రీ 4:15).

2. యేసుక్రీస్తు శరీరధారియై వచ్చి, మనవలె శోధింపబడినను, ఆయన కనికరముగల ప్రధానయాజకుడు
3. అహరోను యాజకత్వ యాజకుల వలెగాక యేసుక్రీస్తు శ్రేష్టమైన గుడారములోయుండి పరిచర్య చేయుచున్నారు (హెబ్రీ 9:11).
4. యేసుక్రీస్తు పదేపదేగాక ఒక్కసారే బలి అర్పించుటవలన ఆయన శ్రేష్టమైన ప్రధాన యాజకుడు (హెబ్రీ 9:25; 10:11-12).
5. మోషేధర్మశాస్త్రప్రకారమున్న యాజకులవలె గాక మనప్రధాన యాజకుడైన యేసు క్రీస్తు "పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును పాపులలో చేరక ప్రత్యేకముగా యున్నవాడు" (హెబ్రీ 7:26-28).

D. ప్రధాన యాజకుడు పాపముల కొరకు అర్పణలను బలులను అర్పించుటకు నియమింపబడినవాడు (హెబ్రీ 5:1).

1. గనుక మన ప్రధాన యాజకుడైన యేసుక్రీస్తు అర్పణలను బలిని అర్పించుటకు నియమింపబడెను (హెబ్రీ 8:3).
2. యూదామతములో ప్రధాన యాజకుడు పాపపరిహారము నిమిత్తము అతి పరిశుద్ధస్థలములో సంవత్సరమునకు ఒక్కమారే ప్రవేశించినట్లయితే, మనప్రధాన యాజకుడైన యేసుక్రీస్తు మేకల యొక్కయు కోడెల యొక్కయు రక్తముతోగాక, తన స్వరక్తముతో అతి పరిశుద్ధస్థలములో ఒక్కసారే ప్రవేశించెను (హెబ్రీ 9:7-12; 25).

E. క్రైస్తవులు యేసుక్రీస్తుకు సహపరిచారకులైన యాజకులైయున్నారు. (I పేతురు 2:5,9; ప్రక 1:6; 5:10; 20:6).

ప్రార్థన, స్తుతి, కానుకలు మొ။నవన్నీ ఆరాధనలో క్రైస్థవులు అర్పించు బలియాగములు. క్రీస్తు ప్రధాన యాజకుడైయుండగా క్రైస్తవులు ఆయనతోకలసి సహయాజకులుగా పనిచేతురు (హెబ్రీ 9:11-28).

వారు తమ బలులను ఆత్మీయ మందిరమైన సంఘములో అర్పింతురు.

**ముగింపు :**

1. యూదమతములో యున్న ప్రధాన యాజకుని కంటె మిన్న యైనవాడు యేసుక్రీస్తు.

   ఇశ్రాయేలీయుల యాజకులు ఛాయ మాత్రమే. వారు దేవుని యొక్క అత్యంత శ్రేష్టమైన ప్రధాన యాజకుని యొద్ద మసకబారిన యాజకఛాయ యైయున్నారు.

   యేసుక్రీస్తును ప్రధానయాజకునిగా దేవుడే నియమించారు (హెబ్రీ 5:5)

   ప్రమాణపూర్వకముగా ఆయన నియమించబడ్డారు (హెబ్రీ 7:20-22)

   ఆయన పాపములేనివాడు (హెబ్రీ 7:26)

   ఆయన యాజకత్వము మార్పులేనిది (హెబ్రీ 7:23-24)

   ఆయన అర్పణ పరిపూర్ణము. ఇంకొకటిలేదు (హెబ్రీ 9:25-28; 10:12).

   ఆయన విజ్ఞాపన అందరికీ, అన్నిటికీ తగినది (హెబ్రీ 7:25)

   దైవమానవునిగా ఆయన పరిపూర్ణమధ్యవర్తియైయున్నారు (హెబ్రీ 1,2).

   యేసు యొక్క యాజకత్వము మెల్కీసెదెకు వలె ప్రత్యేకమైనది.

   క్రైస్తవులు యేసుక్రీస్తుకులోబడి పనిచేయు యాజకులైయున్నారు.

# 18. మధ్యవర్తి, విజ్ఞాపనకారుడు, ఉత్తరవాదిగా యేసుక్రీస్తు

## (Jesus as Mediator, Intercessor & Advocate)

I తిమోతి 2 :5

**పరిచయము :**

1. దేవునికి మానవునికి మధ్యనున్న ఏకైక మధ్యవర్తి యేసుఒక్కడే.
2. మానవులకు దేవునికి మధ్య విజ్ఞాపన చేయువాడు యేసుఒక్కడే
3. మానవులకు ఉత్తరవాదిగా దేవుని దగ్గరనున్న వాడు యేసుఒక్కడే.
4. పరిశుద్ధ దేవుని దగ్గరకు ఉన్న మార్గము యేసుఒక్కడే (యోహాను 14:6)

I. **మానవులకు దేవునికి మధ్యవర్తి యేసుక్రీస్తు ఒక్కడే**

A. మధ్యవర్తి అంటేయేమిటి?

ఇద్దరు వ్యక్తుల మధ్య లేక రెండు గుంపుల మధ్యనున్న సమస్యను పరిష్కరించుటకుగాను సహాయపడు వ్యక్తిని మధ్యవర్తియన వచ్చును. మధ్యవర్తిసాధారణముగా నిష్పక్షపాతిగా యుండును. అతడు ఇద్దరి మధ్య సంచరించును, మధ్యవర్తిత్వము వహించి ఇద్దరి మధ్య సఖ్యత నెలకొల్పును, సమాధనమేర్పరచును. మధ్యవర్తి ఒప్పందమును కుదుర్చుటకు మాటలాడును, ఒప్పందము కుదిరిన తరువాత దానికి సాక్షిగాను, గ్యారంటీగాను ఉండవచ్చును. మధ్యవర్తికి చట్టబద్ధమైన అధికారము గాని గుర్తింపు పొందిన అదికారస్థానముగాని అవుసరమై యున్నది.

1. పరలోకమందుగాని భూలోకమందుగాని, దైవ, మానవ సందర్భములను బాగుగా ఎరిగిన వ్యక్తి యేసుకంటే వేరొకడులేడు. అందు వలన మానవునికి దేవునికి మధ్యవర్తిగా యుండగల అర్హత ఆయనకు ఒక్కడికే యున్నది.
2. తదుపరి "ఇహమందును పరమందును యేసుక్రీస్తు సమస్తాధికారము" కలిగియున్నారు (మత్తయి 28:18). ప్రయోజనాత్మక మధ్యవర్తికి యిది అవుసరము. మధ్యవర్తి, ఘర్షణపడు

ఇరుపక్షములతోను జోక్యము కలుగజేసుకొనువాడు.

3. మధ్యవర్తి మధ్యనున్న ఒక వ్యక్తియే (Middle Man). "మా యిద్దరి మీద చెయ్యి ఉంచదగిన మధ్యవర్తి మాకులేడు" అని యోబు వాపోయాడు (యోబు 9:33).
4. దేవునికి మానవునికిని మధ్య మానవుని యొక్క పాపము వైరుధ్య వాతావరణము సృష్టించెను (యాకోబు 4:17). మరియు పాపము యొక్క సమస్యను ఎరిగిన వాడై యేసుక్రీస్తు దేవునికి మానవునికి మధ్య సంధిచేయుటకేతెంచెను.
5. మధ్యవర్తి అంపైర్‌లాంటివాడు.

B. పాతనిబంధనకు క్రొత్త నిబంధనకు తమ తమ మధ్యవర్తులున్నారు.

1. యూదా మతములో దేవునికి మానవునికి మధ్యవర్తిగా మోషే కృషి సల్పాడు (నిర్గమ 20:19-22; ద్వితీ 5:5).
2. పాతనిబంధనకు మోషే మధ్యవర్తిగా యుండెనని అపొ.పౌలు అంగీకరించెను (గలతీ 3:19-20).
3. యేసుక్రీస్తు క్రొత్తనిబంధనకు మధ్యవర్తి ఆయెను (I తిమోతి 2:5; హెబ్రీ 9:15; 12:24).
4. క్రొత్తనింధనను గూర్చిచెబుతు మనప్రభువు "శ్రేష్టమైన నిబంధనకు మధ్యవర్తి" యాయెను అని చెప్పబడెను (హెబ్రీ 8:6).
5. మరల యేసుక్రీస్తు యొక్క మధ్యవర్తిత్వము మానవుని పాపమువలన దేవునికి మానవునికి కలిగిన వైరమును నిర్మూలించుటకు ముఖ్యపాత్ర ఆయెను (I తిమో 2:5-6; హెబ్రీ 9:12-15).

## II. యేసుక్రీస్తు మానవునికి దేవునికి మధ్య విజ్ఞాపన చేయు వాడాయెను :

A. విజ్ఞాపన కారుడెవరు?

క్రీస్తుయొక్క విజ్ఞాపన, యాజకునిస్థానములోయున్న క్రీస్తుకు ఇది చెందును. దేవునికి మానవునికి మధ్యవర్తిగా పనిచేయుట వలన ఆయన

విజ్ఞాపన చేయును. ఇంకొకమాటలో మానవులు దరపున యేసుక్రీస్తు దేవుని సన్నిధికి చేరుకొని మానవుల పక్షముగా విజ్ఞాపన చేయుచున్నారు (రోమా 8:27; హెబ్రీ 7:25). అందువలన విజ్ఞాపన చేయువాడు గనుక ఆయన మన ఉత్తరవాదియని కూడ అనవచ్చును. “ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అనుఉత్తరవాది తండ్రియొద్దమనకున్నాడు” (I యోహాను 2:1).

1. విజ్ఞాపన అనుమాటకు మధ్యవర్తిగావచ్చుటయని అర్థము.
2. యిది మానవుల కొరకై తండ్రియైన దేవుని యొద్దవారి పక్షముగా విజ్ఞాపన చేయుట.
3. సొదొమ కొరకు అబ్రాహామును, ఇశ్రాయేలీయుల కొరకు మోషేయు దేవుని యొద్ద విజ్ఞాపన చేసియుండిరి.
4. అయితే ఎవరికొరకైతే విజ్ఞాపన చేయబడుచున్నదో వారు దేవుని వాక్యమునకు లోబడియుంటే విజ్ఞాపన విజయవంతమగును.
5. ఆదాము హవ్వలు పాపము చేసేవరకు మానవునికి దేవునికి మధ్య విజ్ఞాపన చేయువాని అవశ్యము లేకపోయెను (ఆది 3:8).

B. మనప్రభువు యొక్క పరిచర్యను అపొ. పౌలు సమాధాన పరిచర్యయని వర్ణించాడు (2 కొరింధీ 5:18-19).

1. ప్రవక్తయైన యెషయా మెస్సీయ లేక క్రీస్తు “తిరుగుబాటుచేసిన వారిని గూర్చి విజ్ఞాపన చేయునని” ప్రవచించాడు (యెషయా 53: 12).
2. ఆయన పరమున కారోహణుడై దేవుని కుడిపార్శ్వమున యుంటూ యేసుక్రీస్తు మనపక్షమున విజ్ఞాపన చేయుటకు సరియైన స్థానములో యున్నారు. (రోమా 8:34).
3. యేసు చేయు ఈ విజ్ఞాపన నిరంతరము వుండును (హెబ్రీ 7:25). విజ్ఞాపన చేయుట మధ్యవర్తియొక్క పనియై యున్నది.
4. సమాధాన పరిచర్య మానవుల పాపములను గూర్చి చేయు విజ్ఞాపనయై యున్నది (హెబ్రీ 2:17).

C. లేఖనములలో యేసుక్రీస్తుగాక ఇంకా విజ్ఞాపన చేయు ఇద్దరు కనబడుదురు.

1. మానవులకు దేవునికి మధ్య పరిశుద్ధాత్ముడు విజ్ఞాపనచేయును (రోమా 8:26-27).

2. క్రైస్తవులు తమప్రార్థనల ద్వారా దేవునికి విజ్ఞాపన చేతురు (I తిమో 2:1).

III. **యేసుక్రీస్తు దేవునిదగ్గర మానవుల ఉత్తరవాదిగాయున్నారు :**

A. ఉత్తరవాది అనగా యెవరు?

1. ఉత్తరవాదియనగా ఇంకొకని పక్షమున వాదించువాడు. ఈ పదమును యేసుక్రీస్తు పరిశుద్ధాత్మునికి వాడారు (యోహాను 14:16; 15:26; 16:17). అక్కడ ఆయన ఆదరణకర్త యని చెప్పబడినది. ఉత్తరవాది యనగా అడ్వకేటు, లాయరు, అతడు తన క్లయింటు యొక్కకేసును తీర్పరికి వినిపించును.

2. న్యాయస్థానములోగాని, తీర్పరి యెదుట గాని ఒకని పక్షమున వాదించువాడు ఉత్తరవాది,

B. యేసుక్రీస్తు దేవుని న్యాయస్థానము యెదుట మనపక్షముగా వాదించు ప్లీడరుగా యున్నారు. (I యోహాను 2:1). మన విరోధియైన అపవాది దేవుని యెదుట మనపై ఎల్లప్పుడు నిందలు మోపుచు యుండుటవలన మనపక్షమున వాదించుటకు మనకు ఒక అడ్వకేటు (ఉత్తరవాది) అవుసరము (I పేతురు 5:8; ప్రక 12:10). సాతానుడు ఆరోపణలు చేయున్యాయవాది అయితే, చట్టపరమైన డిఫెన్సులాయరుగా యేసుక్రీస్తు, పరిశుద్ధాత్ముడు మనపక్షమున దేవుని యొద్దవాదింతురు.

1. అపొ. యోహాను, యేసుక్రీస్తుకూడ మొదటి శతాబ్ధములో యున్న ప్రజలు ఎరుగుపదమును వాడిరి (అపొ.కా. 24:1).

2. పరలోకదైవన్యాయస్థానములో మనపక్షమున వాదించుటకు యేసుక్రీస్తు తప్ప ఇంకెవ్వరు ప్రయోజనకారులు కారు.

**ముగింపు :**

1. యేసుక్రీస్తుమధ్యవర్తిగా యుండుటకు ఇష్టపూర్వకముగా అంగీకరించెను (I తిమో 2:5), మానవులందరికి యున్న మధ్యవర్తి ఆయన ఒక్కడే.
2. మధ్యవర్తిగా యుంటూ యేసుక్రీస్తు సమాధాన కర్త ఆయెను. మానవుని పాప సమస్యను పరిష్కరించుటకు యేసుమధ్యవర్తి ఆయెను.
3. యేసుమధ్యవర్తికంటే ఎక్కువైనవాడు, ఏలయనగా పాపపరిహారార్థమై బలిపశువుగా తన్నుతాను అర్పించుకొని, దేవునికి మానవునికి మధ్యనున్న వైరమును ఆయన నిర్మూలించారు (యెషయా 59:1-2; 2 కొరింథీ 5:21).

# 19. చట్ట ప్రదాత మరియు ప్రవక్తయైన యేసు

## (Jesus as the Law Giver and Prophet)

**ద్వితీయో 18:15**

**పరిచయము :**

1. క్రొత్తనిబంధన ప్రదాత యేసుక్రీస్తు ; అయితే పాతనిబంధన చట్ట ప్రదాత మోషే అయ్యున్నాడు (యోహాను 1:17; 7:19).
2. మోషే పాతనిబంధన యొక్క గొప్పప్రవక్త అయితే యేసుక్రీస్తు క్రొత్త నిబంధన యొక్క గొప్పప్రవక్త (ద్వితీ 18:15; 18; యోహాను 1:45; అపో.కా. 3:22; 7:37).
3. యేసుక్రీస్తుకు యిచ్చిన అనేక బిరుదులు, పేర్లు అన్నికలసి ఒకగొప్ప దైవికవ్యక్తిలో మిళితమవుచున్నాయి. ఆయన చట్టప్రదాత మరియు ప్రవక్తకూడాను.

   యూదామతములో వలె మెస్సీయ యొక్క బిరుదులు, పనులు ఒకదానితో ఒకటి కలిసిమెలిసి యుండును. గనుక యేసుక్రీస్తు రాజును, ప్రవక్తయునై యున్నారు (యోహాను 6:14-15; మత్తయి 21:9), ఆయన క్రీస్తు, ప్రవక్తయుకూడ (అపో.కా. 3:18).

   మోషే పాలకుడు, చట్టప్రదాత, విమోచకుడు, మరియు ప్రవక్త. క్రీస్తుకూడ ప్రజలకు అట్లే గాని వారాయనను నిరాకరించారు.
4. గనుక చట్టప్రదాత, ప్రవక్తయైన యేసును ఇప్పుడు తెలిసికొందము.

I. **మోషే పాతనిబంధన చట్టప్రదాత అయితే యేసుక్రొత్తనిబంధన చట్ట ప్రదాత అయ్యున్నారు :**

   A. చట్ట ప్రదాత అనగా బైబిలు భావముయేమిటి?

      1. ఇంగ్లీషు బైబిలులో Law Giver (చట్టప్రదాత) అను మాట పాతనిబంధనలో 5 సార్లు క్రొత్త నిబంధనలో ఒక్కసారే కన్పడును.
      2. యెహోవాయే చట్టముల నిచ్చువాడు. ఆయన నుండియే దైవిక

శాసనములన్నియు బయల్వెడలును (యెషయా 33:22; యాకోబు 4:12).

B. పాతనిబంధనలో చట్టప్రదాతగా మోషేకు ప్రత్యేక స్థానమున్నది.

1. మోషే చట్టప్రదాత కన్నా మిన్నయైనవాడు, దేవుడు కలలద్వారా గాక ముఖాముఖిగా సంప్రదించిన గొప్ప ప్రవక్త మోషే (సంఖ్యా 12:6; ద్వితీ 34:12).

2. ధర్మశాస్త్రము మోషేద్వారా కలిగెను అయితే సువార్త యేసుక్రీస్తు ద్వారా కలిగెనని అపో. యోహాను వ్రాసాడు (యోహాను 1:17; 7:19).

3. మోషే ధర్మశాస్త్రమునకు కర్త కాదుగాని దేవుడే మోషేద్వారా తన ప్రజలకు దానిననుగ్రహించెను.

4. అట్లే పాతనిబంధనస్థానములో క్రొత్తనిబంధనను యేసుక్రీస్తు అనుగ్రహించెను.

C. యేసుక్రీస్తుకు ఛాయగా మోషేయున్నాడు. యేసుక్రీస్తు కొత్తనిబంధనను గ్రహించారు.

1. యేసు రూపాంతరము పొందిన సందర్భములో దేవుని చట్ట ప్రదాతగా యున్న బాధ్యత మోషే నుండి క్రీస్తువైపు మళ్లించబడుట గమనించగలము (మత్తయి 17:5; 3:17; యోహాను 12:28; 2 పేతురు 1:17-18).

   పాతనిబంధన చట్ట ప్రదాతయైన మోషే యొక్కయు, ప్రవక్తలలో ఘనుడైన ఏలియా యొక్కయు సమక్షములో యేసు తన కుమారుడని దేవుడు ప్రకటించారు. ఆయన మాటలను మనం వినాలి. మోషే ఏలియాలు ఎంతత్వరగా ప్రత్యక్షమయ్యారో అంతత్వరగా వెడలిపోయారు. వారు నిష్క్రమించి యేసుకు స్థానము నిచ్చారు. ఆయన క్రొత్త నిబంధన చట్ట ప్రదాత, ప్రవక్త.

II. **మోషే పాతనిబంధనలో గొప్పప్రవక్త అయితే యేసుక్రీస్తు క్రొత్త నిబంధనలో గొప్పప్రవక్త :**

A. ప్రవక్త అనుపదముకు బైబిలు భావమేమిటి? మోషేను గూర్చి యేసును గూర్చి వాడబడిన ఈ పదము యొక్క భావమేమిటి?

1. దేవుని ప్రవక్తలు భవిష్యత్‌వాణిని విన్పించేవారు, కొన్నిసార్లు వాస్తవాన్ని ఉన్నది ఉన్నట్లుగా ప్రకటించేవారు.

   'నబీ' అను హెబ్రీ పదమునుండి ప్రవక్తయను మాట వచ్చినది. దేవుని ప్రకటనలను ఉచ్చరించువాడని యర్థము. గ్రీకు భాష నుండి వచ్చిన ప్రొఫెటిస్ అను పదమునకు, దేవుని దరపున మాటలాడు వాడు, దేవునివాక్యమునకు భావార్థము చెప్పువాడని యర్థము. ఆధునిక భావమైతే దేవుని చిత్తమును భవిష్యత్‌ను చెప్పువాడని యున్నది.

2. మోషే, యేసుక్రీస్తులేగాక పాతనిబంధనలోను క్రొత్త నిబంధనలోను అనేమంది ప్రవక్తలున్నారు (ఎఫెసీ 4:11).

   బైబిలులో అబ్రాహాము మొట్టమొదటిగా ప్రవక్తయని పిలువబడెను (ఆదికా 20:7; కీర్తన 105:5) అయితే మోషే యొక్క జీవితములో ప్రవక్తయను పేరు సార్థకమాయెను. అతడు మిగతా ప్రవక్తలందరికి ఒక ప్రమాణమాయెను (ద్వితీ 18:15-19; 34:10). యెహోవా దేవుని ప్రవక్త యొక్క లక్షణములన్నియు మోషేలో ప్రత్యక్షమాయెను.

B. పాతనిబంధన గొప్పప్రవక్తలలో మోషేకు ప్రత్యేకస్థానముండెను.

1. దేవునితో మోషేకు గల సన్నిహిత సంబంధము మిగతా అందరి ప్రవక్తల కంటె మిన్నదియై యుండెను. యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చు వరకు అది అట్లుండెను (ద్వితీ 34:10; సంఖ్యా 12:6-7).
2. క్రొత్త నిబంధన ప్రవక్తకు ముందున్న ఛాయగా మోషేప్రవక్తయై యుండెను (ద్వితీ 18:15, 18; అపొ.కా. 3:22-23; 7:37).
3. యేసుక్రీస్తు వచ్చేవరకు మోషేవంటి స్థాయి గల ప్రవక్త యెవరులేరు.

C. మోషేఛాయయైతే నిజస్వరూపుడైన యేసుక్రీస్తు క్రొత్తనిబంధన యొక్క గొప్ప ప్రవక్తయై యున్నారు.

1. మొదటి శతాబ్దములో సామాన్య ప్రజలు యేసుక్రీస్తును దేవుని ప్రవక్తగా తలంచేవారు (మత్తయి 21:11; లూకా 7:16).
2. ఆయన బోధలవలన క్రియలవలన మోషే ఎవనిగూర్చి ప్రవచించాడో ఆ ప్రవక్తయే యేసుక్రీస్తని ప్రజలు నమ్మారు (యోహాను 6:14; 7:40).
3. మోషేయు, ప్రవక్తలు ఎవని గూర్చి ప్రవచించారో ఆయనే యేసుక్రీస్తని ఫిలిప్పు తనసోదరుడైన నతనియేలుకు చెప్పాడు (యోహాను 1:45).
4. మోషే ఎవనిగూర్చి వ్రాసాడో ఆయనే యేసుక్రీస్తని సమరయులు నమ్మిరి. (సమరయులు పాతనిబంధనలోని మొదటి 5 పుస్తకములనే గౌరవించేవారు). (యోహాను 4:26;42).
5. సమరయులు మోషేను తప్ప ఇంకెవరికి ప్రవక్తగా ఎంచనందున వారి దృష్టిలో ప్రవక్తయనగా ఆయన మెస్సీయ యనే అర్థము.
6. ద్వితీ 18:15, 18 తనకే వర్తించునని యేసు ప్రకటించారు. యూదులు మోషేను నమ్మినట్లయిన, మోషే ప్రవచించిన ప్రవక్తయేసు క్రీస్తేయని వారి గ్రహించియుందురని ఆయన చెప్పారు (యోహాను 5:46).
7. పాతనిబంధన యెవని గూర్చి ప్రవచించెనో ఆయనే తానని యేసు తన్నుగూర్చి చెప్పుకొనెను (లూకా 4:16-21; 13:33; యోహాను 4:26).
8. మానవజాతి యిక మోషేను, ప్రవక్తలను గాక తన కుమారుడైన యేసు మాటలనే వినాలని తండ్రియైన దేవుడు ప్రకటించారు (మత్తయి 17:5).
9. “యేసుక్రీస్తు ఇప్పుడు ప్రవక్తయు, చట్టప్రదాతయునైయున్నారు. పరలోకము నుండి మాట్లాడువాడు ఆయనే, ఆయనే క్రొత్త నిబంధనకు మధ్యవర్తియై యున్నారు” అని ఒక వ్యాఖ్యానకర్త చెప్పాడు (హెబ్రీ 12: 22-25).

D ప్రవక్తయైన యేసు ప్రవక్తయైన మోషే కంటె ఘనుడు. మరియు పాత నిబంధన సంస్థకంటె క్రొత్త నిబంధన సంఘము శ్రేష్టమైనది (హెబ్రీ 3:2-6).

1. ధర్మశాస్త్ర ప్రదాతగా, ప్రవక్తగా మోషేభూమిపై దేవుని చట్టాన్ని అమలు పరిచాడు.
2. యేసుక్రీస్తు నూతన ధర్మశాస్త్ర ప్రదాతగా, ప్రవక్తగా దేవుని చిత్తమైన క్రొత్తనింధనను పరలోకము నుండి భూమిపై అమలు పరచుచున్నారు.

**ముగింపు :**

1. ద్వితీ 18:15, 18 యేసుక్రీస్తుకు ప్రత్యేకముగా వర్తించును, ఆత్మావేశ లేఖకులు ఆ ప్రవచనము క్రీస్తుకే వర్తింపజేసారు. గనుక దానిని మనం నిర్లక్ష్యము చేయకూడదు (యోహాను 1:45; అపో.కా. 3:22-23; 7:37).
2. చట్టప్రదాత, ప్రవక్తయను అనేక బిరుదులు, నామకరణములు అన్నియు యేసుక్రీస్తుకు వర్తించును. మధ్యవర్తియైన వాడు ప్రవక్తయేగాక, ప్రధాన యాజకుడు కూడాను, అయితే ఆయన రాజులకు రాజైయున్నాడు.

   'స్త్రీ సంతానమని" చెప్పబడిన బీజమే ఈ మెస్సీయ (ఆదికా 3:15). ఆయన అబ్రాహాము సంతానము (ఆదికా 22:18); మోషేవంటి ప్రవక్త (ద్వితీ 18:15), మెల్కీసెదెకు క్రమము చొప్పున యున్న యాజకుడు (కీర్తన 110:4), యెష్షయి మొద్దు నుండి చిగిర్చిన వేరు (యెషయా 11:1,10), ఇమ్మానుయేలు, కన్యక కుమారుడు (యెష 7:14), యెహోవా చిగురు (యెష 4:2) నిబంధన దూత (మలాకీ 3:1). ప్రవక్తలును మోషేయు ఎవని గూర్చి వ్రాసిరో ఆయనే ఈయన. గొప్పవిమోచకుని గూర్చిపాత నిబంధన అంతా ప్రవచనములతో నిండియున్నది. యేసుక్రీస్తే ఆ గొప్ప విమోచకుడు, అభిషిక్తుడు, మానవుల రక్షకుడు,
3. గొప్ప ప్రవక్తయు, ధర్మశాస్త్ర ప్రదాతయునైన యేసుక్రీస్తు పాత నిబంధనకు బదులు క్రొత్తనిబంధన నిచ్చుటకు అధికారము గలవాడు. (ఎఫెసీ 2:15; కొలస్స 2:14; హెబ్రీ 8:6).

# ౨౦. తన సంఘముకు, శరీరముకు, యింటికి, శిరస్సయిన యేసుక్రీస్తు

## (Jesus as  Head of His Church, His Body and His House)

**పరిచయము :**

1 యేసుక్రీస్తు తన సంఘమునకు శిరస్సుగా లేఖనములు వర్ణించుచున్నవి. ఆయన తన శరీరమునకు, తన యింటికి కూడ శిరస్సయి యున్నారు.

a. సంఘముకు ఆయనకు వున్న సంబంధమును బట్టి ఆయన దానికి శిరస్సయి యున్నారు.

b. శిరస్సు అను పదము బైబిలును బట్టి యేసుకు ఎట్లు వర్తించునో పరిశీలించుదము.

I. **యేసుక్రీస్తు తన సంఘమునకు శిరస్సయి యున్నారు :**

A. అపొ. పౌలు దైవిక ప్రేరణ వలన యేసుక్రీస్తు తన సంఘమునకు శిరస్సయి యున్నారని తరచు ప్రత్యేకముగా చెప్పాడు.

1. ఎఫెసీయులకు పౌలువ్రాసిన పత్రికలో రెండు అధ్యాయములలో యేసుక్రీస్తు తన సంఘమునకు శిరస్సని పౌలు ఉద్ఘాటించాడు (ఎఫెసీ. 1:22-23; 5:23).
2. ఎఫెసీ 1:22-23లోను 5:23లోను సంఘము, శరీరము అను పదములను పర్యాయపదములుగా పౌలు వాడాడు.
3. కొలస్సయులకు వ్రాస్తు పౌలు యేసుక్రీస్తు ఆయన శరీరమైన సంఘమునకు శిరస్సని ఉద్ఘాటించాడు (కొలస్స 1:18).

B. **యేసుక్రీస్తు మాత్రమే ఆయన సంఘముకు శిరస్సు :**

1. అనగా యేసుక్రీస్తు మాత్రమే సంఘము యొక్క మెదడు, నోరు అయ్యున్నారు
2. మన ప్రభువు మాత్రమే దాని యొక్క నాయకుడు, రక్షకుడు
3. సంఘములో అత్యున్నత స్థానములో యేసు మాత్రమే యున్నారు.

4. సంఘంములో అత్యున్నత స్థానము నాక్రమించువారు యేసుమాత్రమే

5. యేసు ఒక్కడు మాత్రమే ఆయన సంఘమునకు శిరస్సు గనుక సంఘము యొక్క మార్గ దర్శకత్వము ఆయనే నిర్ణయించును.

C. యేసు స్థాపించిన సంఘమునకు ఆయన తప్ప భూమిపై శిరస్సుగా ఎవడును లేడు.

II. **యేసుక్రీస్తు తన ఆత్మీయ శరీరమునకు శిరస్సు :**

A. అపొ. పేతురు యేసుక్రీస్తు తన ఆత్మీయ శరీరమునకు శిరస్సయి యున్నారని విశదముగా, తరుచుగా వ్రాసాడు.

1. అపొ. పౌలు శరీరము, సంఘము అను పదములను పర్యాయ పదములుగా వాడాడని ఇంతకు ముందే గమనించాము (ఎఫెసీ 1:22-23; 5:23; కొలస్స 1:18).

2. ఎఫెసీ 4:15-16లోను, కొలస్స 2:19లోను సంఘమును అనేక అవయవములుగల శరీరముగా పౌలు వర్ణించాడు, ఆ శరీరమునకు క్రీస్తు శిరస్సయి యున్నారు. (I కొరింథీ 12:12-31; రోమా 12:4-5).

B. **యేసు ఒక్కడు మాత్రమే ఆయన ఆత్మీయ శరీరమునకు శిరస్సు**

1. అనగా యేసుమాత్రమే దాని మెదడు, నోరు అయ్యున్నారు.
2. మన ప్రభువు మాత్రమే దాని డైరక్టరు, నాయకుడు
3. యేసుక్రీస్తు తన శరీరములో ముఖ్యస్థానము కలిగియున్నారు.
4. ఆయన శరీరములో యేసు ఒక్కడే అత్యున్నత స్థానములో యుండును.
5. ఆయనే మార్గదర్శకుడు గనుక ఆయనను బట్టియే శరీరము నడిపించబడును.

C. మరిఎవడు, ముఖ్యముగా ఏ మానవుడు మనప్రభువు యొక్క ఆత్మీయ శరీరముకు భూమిమీద శిరస్సుగా లేనేలేడు.

III. **యేసుక్రీస్తు ఆయన ఆత్మీయ గృహము లేక కుటుంబమునకు శిరస్సయి యున్నారు :**

A. యేసు తన ఆత్మీయ గృహముకు శిరస్సయి యున్నారని అపొ. పౌలు విశదీకరించాడు.

1. దేవునిమందిరము, సంఘము అను పదములను పర్యాయ పదములుగా అతడువాడియున్నాడు (I తిమో 3:15)
2. దేవుని మందిరమే దేవునిగృహము
3. యేసుక్రీస్తుతన యిల్లంతటిపైన యున్నాడని హెబ్రీ లేఖకుడు వ్రాసియున్నాడు (హెబ్రీ 3:2-6)

B. యేసుక్రీస్తు ఒక్కరుమాత్రమే ఆయన ఆత్మీయ గృహముపై శిరస్సుగా యున్నారు.

1. అనగా ఆ గృహమునకు ఆయనే మెదడు, నోరు.
2. ఆయన ఒక్కడు మాత్రమే దాని నాయకుడు, మార్గదర్శకుడు.
3 తన ఆత్మీయ గృహములో ఆయన మాత్రమే ఘనత వహించును.
4. తన ఆత్మీయ గృహములో యేసుక్రీస్తు శిఖరాగ్ర స్థానము కలిగియున్నారు.
5. యేసుక్రీస్తు ఒక్కకు మాత్రమే తన ఆత్మీయ గృహమునకు శిరస్సుగా యున్నందున, అది పయనించు దిశను ఆయన మాత్రమే నిర్ణయించును.

C. మరియెవరు, ముఖ్యముగా భూమిమీద మరిఎవరు ఆయన గృహమునకు శిరస్సుగా లేనేలేరు.

IV. **'శిరస్సు' అనే ఈ స్థానమును గూర్చి లేఖనాల్లో క్రీస్తును గూర్చి చెప్పబడినవి. తదితరవిషయాల్లో కూడ ఆయనే శిరస్సు :**

A. యేసుక్రీస్తు మూలకు తలరాయి అయ్యెను (కీర్తన 118:22; మత్తయి 21:42-43; మార్కు 12:10; లూకా 20:17; అపొ.4:11; ఎఫెసీ 2:20; I పేతురు 2:6-7)

**మూలరాయి :** రెండు గోడలను కలుపు మూలరాయి ఆ రెంటిని కలుపును; మరి ముఖ్యముగా భవనము యొక్క పునాదిలో మూలరాయియే తల (ముఖ్య) రాయి అగును. రాతితోకట్టబడే భవనాలలో ఈ మూలరాయి తగు రీతిగా చెక్కబడుట ద్వారా రెండుగోడలను, తదుపరి భవనము నంతటిని కలుపును, ఏకము చేయును.

1. యూదులు నిరాకరించిన మూలరాయిని గూర్చిన ప్రవచనములో వారు యేసుక్రీస్తును నిరాకరించినా, దేవుడు ఆయననే తలరాయిగా చేసారు (ఆది కా 49:24; యెషయా 28:16; రోమా 9:33).
2. సజీవ రాళ్లవలెయున్న క్రైస్తవులతో నిర్మించబడిన ఆత్మీయ గృహమునకు లేక మందిరమునకు యేసుక్రీస్తు ముఖ్యమైన మూలరాయిగా యున్నారు (I పేతురు 2:5-7).

B. యేసుక్రీస్తు ప్రతి పురుషునికి శిరస్సుగా యున్నారు (I కొరింథీ 11:3).

C. యేసుక్రీస్తు సమస్తప్రధానులకును అధికారులకును శిరస్సైయున్నారు. (కొలస్స 2:10).

**ముగింపు :**

1. సంఘము, శరీరము, మందిరము, యిల్లు అనుపదము ఒకే దానిని వర్ణించుటకు వాడబడిన వివిధ పదములు.
2. క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్నందునను, శరీరము సంఘము ఒక్కటే అయ్యున్నందునను, మనప్రభువు తన గృహమునకును శిరస్సయి యున్నారు (ఎఫెసీ 1:22-23)
3. కొలస్స 1:18లో ఈ వివరణ ఇయ్యబడియున్నది.
4. యేసుక్రీస్తు తన ఆత్మీయ గృహమునకు శిరస్సయి యున్నారు.
5. నిస్సందేహముగా యేసుక్రీస్తు తన సంఘమునకు, శరీరమునకు, గృహమునకు శిరస్సయి యున్నారు.

**ఆహ్వానము :**

1. యేసుక్రీస్తు నీ జీవితానికి శిరస్సుకాకపోతే నీవు సువార్తకు లోబడాలి (రోమా 6:17; 2 థెస్స 1:7-9)
2. ఆయనకు విధేయులైనవారికి యేసుక్రీస్తు రక్షకుడైయున్నారు. (హెబ్రీ 5:8-10).

# 21. తీర్పరిగా యేసుక్రీస్తు

## (Jesus as the Judge)

ప్రక 20 :11-15

**పరిచయము :**

1. న్యాయాధిపతియైన యేసును గూర్చి ఈ పాఠములో తెలిసికొందము.
2. కొన్ని ప్రశ్నలు వేసి వాటికి బైబిలు నుండి జవాబులను వెదకుదము.

I. **ఆఖరి తీర్పు నిశ్చయమనడానికి బైబిలు ఏమిబోధించుచున్నది?**

A. కడవరి తీర్పు ఖచ్చితమని, దానిని ఎవడు తప్పించుకొనలేడని బైబిలు బోధించుచున్నది (హెబ్రీ 9:27).

B. కడవరి తీర్పు, తీర్పరిగా యేసుక్రీస్తు అనునవి క్రైస్తవ్యమునకు మూల సూత్రములు (హెబ్రీ 6:1-2).

C. కడవరి తీర్పు ఎంత నిశితమైనదంటే మనుష్యుల రహస్యములు, వారి తలంపులు ఆనాడు పరీక్షింపబడును (రోమా 2:16; I కొరి 4:5).

కడవరి తీర్పు ఖచ్చితము (ప్రసంగి 11:9), సార్వజనికము (2 కొరింథీ 5:10), న్యాయపరము (రోమా 2:5), తప్పించుకొనలేము (I కొరింథీ 15:52). దాని పర్యవసానము నిత్యము (హెబ్రీ 6:2). గనుక మననిత్య గమ్యము నిమిత్తము ఆసక్తి కలిగియుందము, మన యెదుట ఉంచబడిన దుర్గమునకు పారిపోదము, మన ప్రశస్తసమయాన్ని సద్వినియోగం చేయుదము, మనవిమోచకునిపై ఆధారపడుదము, దైవిక వాక్కును బట్టినడుచు కొందము. ఆయన శాంతిలో ప్రవేశింతము.

**తీర్పు :** కడవరి తీర్పులో దేవుడు నేరుగా మానవ చరిత్రలో ప్రవేశించును, ఈ లోకమునకు అంతముపలుకును, మానవుల నిత్య గమ్యమును నిర్ణయించును, వారి అంతిమస్థితిలో వారిని స్థిరపరచును.

II. **కడవరి తీర్పులో ఎవరు తీర్పు పొందుదురు?**

A. మృతులు, సజీవులు కూడ కడవరి తీర్పు పొందుదురు.

1. యేసుక్రీస్తు మృతులకును, సజీవులకును తీర్పుతీర్చునని అపొ. పేతురు ప్రకటించాడు (అపొ.కా. 10:42; I పేతురు 4:5).
2. “సజీవులకును, మృతులకును తీర్పు తీర్చు” క్రీస్తుయేసును గూర్చి అపొ.పౌలు తిమోతికి వ్రాసాడు (2 తిమోతి 4:1).

B. కొద్దివారేమి, గొప్పవారేమి అందరు తీర్పు దీర్చబడుదురు (ప్రక 20:12).

C. భక్తిహీనులకు తీర్పు తీర్చబడును (2 పేతురు 3:7; యూదా 1:14-15).

D. తీర్పుతీర్చబడువారలెవరనగా : ఆదాముసంతతి వారందరు (మత్తయి 25 : 31-46; I కొరింధీ 15:51, 52, ప్రక 20 : 11-15), మరియు 2) పాపము చేసిన దేవదూతలు (2 పేతురు 2:4; యూదా 1:6).

## III. కడవరి తీర్పు ఏ ప్రమాణమును బట్టి యుండును ?

A. ప్రతి వాడు తాను భూమిమీదయున్నప్పుడు తన పొరుగు వానితో ఎట్లు ప్రవర్తించాడో దానిని బట్టి తీర్పు తీర్చబడును.
1. దీనిని యేసుక్రీస్తు మత్తయి 25:31-46లో వివరించారు.
2. మనుష్యుల యొక్క క్రియలు చెడ్డవైనను సరే, మంచివైనను సరే వాటిని బట్టి తీర్పుపొందురు (2 కొరింధీ 5:10).
3. యౌవనులు తమ జీవితాన్ని ఎట్లు జీవించారో దానిని బట్టి తీర్పు పొందుదురు (ప్రసంగి 11:9),

B. నీతిని బట్టి ఆత్మలు విమర్శించబడును.
1. యేసుక్రీస్తు నీతిని బట్టి భూలోకమునకు తీర్పు తీర్చునని అపొ.పౌలు ఏథెన్సు పురప్రజలకు ప్రకటించాడు (అపొ.కా. 17:31).
2. మానవుని నీతికి దేవుని నీతికి తేడా యున్నది (రోమా10 :3)
3. మానవుడు యేసుక్రీస్తు యొక్క నియమమును బట్టి నడుచుకొనాలి,

అప్పుడుమాత్రమే నీతిమంతుడని తీర్పుతీర్చబడును (2 కొరింథీ 5:21)

C. దేవుని గ్రంథములో వ్రాయబడిన దానిని బట్టి ప్రతివాడును తీర్పుపొందును (ప్రకటన 20:12).

D. ప్రతివాడు వానివాని క్రియలను బట్టి తీర్పుపొందును ( ప్రక 20:12; ప్రసంగి 12:13-14; 2 కొరింథీ 5:10).

## IV. కడవరి తీర్పులో తీర్పరి యెవరు?

A. కడవరి తీర్పులో యేసుక్రీస్తే తీర్పరియైయుండును.

1. న్యాయాధిపతిస్థానమును యేసుక్రీస్తుకు తండ్రియైన దేవుడు అనుగ్రహించియున్నారు మరియు అంత్యతీర్పును ఇచ్చుటకు ఆయనకు అధికారము ననుగ్రహించారు (యోహాను 5:22; 27-29).

2. ప్రతివాడు క్రీస్తు న్యాయపీఠము యెదుట ప్రత్యక్షముకావలెను (రోమా 14:10; 2 కొరింథీ 5:10).

B. యేమానవునికి మరొకనిపై కడవరితీర్పు చెప్పే అధికారము లేదు. (యాకోబు 4:12).

## V. కడవరి తీర్పు యొక్క ఫలితమెట్లుండును ?

A. కడవరి తీర్పు యొక్క ఫలితములు రెండే రెండు విధములుగా యుండును.

1. యేసు వాటిని జీవపునరుత్థానము, నాశన (తీర్పు) పునరుత్థానలము అని సూచించారు (యోహాను 5:29).

2. ఇంకొకమాటలో లేఖనములు వాటిని నిత్యజీవము నిత్యనరకము అని చెప్పుచున్నవి (మత్తయి 23:33; 25:46; యోహాను 14:3).

B. దేవునితో నిత్యపరలోకములో యుండుటను లేఖనములలో వివిధ రీతులుగా వర్ణించబడినది.

1. అపో.పౌలు నీతిగల న్యాయాధిపతి నీతి కిరీటమును అనుగ్రహించుటను గూర్చి చెబుతాడు, అంత్యతీర్పులో అభినందించబడిన ప్రతివానికి అవి అనుగ్రహించబడును (2 తిమో 4:8).
2. యేసు నిత్యజీవకిరీటము ననుగ్రహించునని అపో. యోహాను వ్రాసాడు (ప్రకటన 2:10).
3. అపో.పేతురు దానిని మహిమ కిరీటమని చెప్పాడు (I పేతురు 5:4).

**ముగింపు :**

1. యేసుక్రీస్తు మాత్రమే కడవరి తీర్పరిగా యుండు అధికారము, బాధ్యత కలిగియున్నారు.
2. తీర్పు జరిగిన తరువాత రెండే రెండు నిత్యస్థానములున్నాయి.
3. మానవజాతి తమ తమ క్రియలను బట్టి అంత్యతీర్పు పొందుదురు (మత్తయి 25:31-46; యాకోబు 4:17).
4. మానవజాతి అంతటకును దేవుని గ్రంథము చొప్పున తీర్పు తీర్చబడును (ప్రక 20:11-15).

   మనం క్రీస్తు సువార్తకు లోబడాలి, నమ్మకముగా జీవించాలి. (అపో.కా. 2:38, 41, 47, 11:26; ప్రక 2:10, I యోహాను 1:7-9).

# 22. అన్నిటిలో ప్రాముఖ్యము కలిగి యున్న యేసుక్రీస్తు

## (Jesus as the Pre eminent one)

### కొలస్స 1:18

**పరిచయము :**

1. యేసుక్రీస్తుకు 250కి పైగా నామకరణములున్నాయి.

2. గత పాఠములలో వాటిలో కొన్నింటిని గమనించాము, సృష్టికర్త, భూమికి రాకముందే దేవుడు, మానవావతారియైన దేవుడు, గొప్ప బోధకుడు, రక్షకుడు, మెస్సీయ, రారాజు, ప్రధానయాజకుడు, విజ్ఞాపనకారుడు, ఉత్తరవాది, ధర్మశాస్త్రప్రదాత, ప్రవక్త, సంఘమునకు శిరస్సు, శరీరమునకు శిరస్సు, గృహమునకు శిరస్సు మరియు తీర్పరి.

3. మనము గమనించిన ఈ వర్ణనలన్నిటిలోను, స్టడీచేసిన 200పైగా యున్న వర్ణనలలోను యేసుక్రీస్తు అన్నిటిలోను ప్రాముఖ్యము కలిగినవానిగా గ్రహించగలము.

4. గనుక అన్నటిలోను ప్రాముఖ్యుడైన యేసును తెలిసికొందాము.

I. **సర్వప్రాముఖ్యత** (Pre eminence) **అంటే ఏమిటి?**

A వెబ్‌స్టర్ డిక్షనరీ దానిని సర్వశ్రేష్టమైన స్థానము, ప్రాముఖ్యత, ఘనతయని నిర్వచించుచున్నది.

B గ్రీకు నిఘంటువులో అది మొదటిస్థానములోయుండుట, శ్రేష్టమైన స్థాయి కలిగియుండుట, మొదటిగా యుండుట, ఉత్కృష్ట స్థితి కలిగియుండుట అని నిర్వచించబడినది.

II. **యేసుకు మాత్రమే చెందిన మొదటిస్థానమును ఇంకొకడెవరు అనుభవించలేరు.**

A. యేసుక్రీస్తు కంటే పైగా యుండాలని సాతానుకోరాడు.

1. యేసు సాతానుకు సాగిలపడి మ్రొక్కినట్లయితే ఈలోకరాజ్యము

లన్నిటిని ఆయన కిత్తునని చెప్పి సాతాను యేసును శోధించాడు (మత్తయి 4:8-9).

2. రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా యేసు ఈలోకరాజ్యము లన్నిటిమీదను విజయముసాధించారు. (I తిమో 6:15; ప్రక 11:15).

B. క్రీస్తుకు మాత్రమే చెందు మొదటిస్థానమును పొందాలని క్రైస్తవులు కూడా కొన్నిసార్లు తాపత్రయపడతారు.

1. విచారకరం యేమంటే కొందరు క్రైస్తవులు సంఘములో ప్రాముఖ్యతను కోరుకొంటారు. దియొత్రెఫే అట్టివాడు (3 యోహాను 1:9-10).

2. దియొత్రెఫే ప్రధానత్వమును కోరుకొనెను. కొలస్స 1:18లో యున్న భావము అట్టిదే.

C. యేసుక్రీస్తుకు మాత్రమే చెందు ప్రధానత్వమును కోరుకొనే వారు మతశాఖల నిండా యున్నారు.

1. కేథలిక్కుల పోపుకు వున్న Vicar of Christ అనుబిరుదు అట్టిదే. అంటేవారి పరిభాషలో క్రీస్తు సంఘముపై పోపుకు వున్న సర్వశ్రేష్టమైన ప్రాముఖ్యత, ఘనత, ప్రభావము అని దానిని నిర్వచించారు. వికార్ ఆఫ్‌క్రైస్ట్ అనగా క్రీస్తుప్రతినిధియని అర్ధము

2. మోర్మను సంఘమువారు తమ ప్రవక్తను, ప్రసిడెంటును కలిగియున్నారు.

3. వివిధ మతశాఖలవారు మానవులను తమ శిరస్సులుగా ఎన్నుకొని దైవిక చట్టములను మార్చే అధికారము వారికున్నదని చెబుతారు.

4. అయితే యేసుక్రీస్తు మాత్రమే తన సంఘమునకు శిరస్సయి యున్నారు. ఆయన ఒక్కడే సర్వశ్రేష్టప్రాధాన్యత గలవాడు. ఏ మానవుని తోను ఆయన దానిని పంచుకొనుటలేదు.

D. ఒక విధముగా చూస్తే మృగజాతిపై మానవులకు ప్రాధాన్యతలేదు.

1. మానవజాతి నిజానికి మృగజాతిపై ప్రాముఖ్యత కలిగియున్నది.

ఏలయనగా మానవులలో జీవించు ఆత్మను దేవుడు వారికి అనుగ్రహించియున్నారు. పరిణామ సిద్ధాంత్రీకులు దీనిని గమనించరు. (ఆదికా. 2:7; I కొరింథీ 15:45).

2. జీవించు ఆత్మ మానవులకు ప్రత్యేకమైనది. దానిలో మానవుని ఆత్మీయతత్వము ఇమిడియున్నది, మిగతా సృష్టివిషయంలో దేవుడు అట్లుచేయలేదు.
3. అయితే మరణము వలన, మర్త్యమైన జీవమువలన, యితర ఆత్మీయ జీవుల కంటే శ్రేష్టులమని మానవులు చెప్పుకొనలేరు (కీర్తన 8:4 –5; హెబ్రీ 2:6–7).
4. మరణము విషయం వచ్చేసరికి మృగజాతివలెనే మానవులు కూడా ప్రాముఖ్యతను కలిగియున్నామని చెప్పుకొనలేరు (ప్రసంగి 3:9).

III. **యేసుక్రీస్తు ఒక్కడు మాత్రమే సర్వశ్రేష్టప్రాధాన్యత గలవాడు:**

A. ఆయనను ఘనపరిచే లేఖనములలో యేసుక్రీస్తు యొక్క ప్రాధాన్యత కాననగును.

1. బాప్తిస్మమిచ్చు యోహాను తండ్రియైన జెకర్యా యేసు సర్వోన్నతుడని చెప్పాడు (లూకా 1:76).
2. ఆయన సర్వోన్నతుడు అనగా అన్నిటిలోను ప్రాధాన్యత గలవాడు.
3. ఆయన అద్వితీయదేవుని యొక్క ఏకైక కుమారుడు (యోహాను 1:14; 18, 3:16; 18; I యోహాను 1:9).

B. ఒక విధంగా యేసుక్రీస్తు యొక్క ప్రాధాన్యత తండ్రియైన దేవుని కంటె, పరిశుద్ధాత్మ దేవునికంటె ప్రాధాన్యత కగలది.

1. యేసుక్రీస్తు దైవత్వము యొక్క మహిమను ఘనతను, మానవత్వము యొక్క పేదరికమును అనుభవించెను.
2. తత్ఫలితముగా దైవత్వములోని మిగతావ్యక్తుల కంటే యేసుక్రీస్తు అన్నిటిలోను ప్రాధాన్యత అనుభవించుచున్నారు.
3. ఇహమందును, పరమందును అన్ని సంగతులు యేసుక్రీస్తు యొక్క

ప్రాధాన్యతను గూర్చి చెప్పుచున్నవి. (ఎఫెసీ 1:10).

4. ఎఫెసీ పత్రిక, కొలస్సయ్యుల పత్రిక, ఈ రెండూ క్రీస్తు యొక్క ప్రాముఖ్యతను మహిమ పర్చుచు వ్రాయబడిన కవల పత్రికలు (కొలస్స 1:18; ఎఫెసీ 1:10).

C. యేసుక్రీస్తు అన్నిటిలోను ప్రాముఖ్యము గలవాడని కొలస్స 1:18 చెప్పుచున్నది.

1. సంఘముకు, శరీరముకు శిరస్సయి యున్నందున యేసుక్రీస్తు అన్నిటిలోను ప్రాముఖ్యతగలవాడు.

2. శరీరాకారముతో యున్నందున ఆయన సృష్టికర్తయైయుండి సృష్టము యొక్క జీవితానుభవమును పొందెను. మరెన్నడు మరణించకుండా మరణించి తిరిగిలేచెను. సర్వశ్రేష్టప్రాముఖ్యుడైన యేసుక్రీస్తు.

3. సర్వసృష్టికి ఆది సంభూతుడు, సంఘమునకు శిరస్సు మృతులలో నుండి తిరిగిలేచిన ప్రాముఖ్యుడు. అన్నిటిలోను ప్రాముఖ్యత గలవాడు.

   శిరస్సు, మృతులలోనుండి తిరిగిలేచిన ఆదిసంభూతుడు, ఆదియైన వాడు ఈ పదములన్నియు నూతన సృష్టిపై యేసుక్రీస్తుకు వున్న ప్రాముఖ్యతను వర్ణించుచున్నవి. ఆయన పునరుత్థానములో యివన్నియు ఆరంభమైనవి (I కొరింధీ 15:22; ప్రక 1:5; 3:14).

4. "ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యత కలుగు నిమిత్తము"

D. కొలస్స 1:18లో చెప్పబడిన క్రీస్తుయొక్క ప్రాముఖ్యతను గూర్చిపలు వ్యాఖ్యాన కర్తలు వ్రాసారు.

"ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యత కలుగునిమిత్తము". ఆయనకు మృతులలోను, సజీవులలోను ప్రాముఖ్యత ఇయ్యబడెను. ఆయనకు అందరిలోను, అన్నిటిలోను ప్రాముఖ్యత యున్నది. ఇక్కడ క్రీస్తుకున్న ప్రాముఖ్యత సృష్టిలోనేగాకుండ, ఆత్మీయ సృష్టిలో ఆయన యొక్క

ప్రాముఖ్యత ప్రత్యక్షమగుచున్నది. అనగా మన ప్రభువు యొక్క సంఘములో ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యత కలుగవలెను.

**ముగింపు :**

1. పరలోకములో గాని, భూమిమీదగాని, చివరకు సాతానుకుగాని క్రీస్తుకున్న ప్రాముఖ్యతకు సాటిరారు.

   క్రైస్తవ్యము యొక్క ప్రాముఖ్యత అనగా అత్యంత ఘనత మహిమ ప్రభావమలు క్రీస్తుకు చెందును. ఈ బోధ కొలస్స 1:18లో చెప్పబడి యున్నది. స్వభావములోను, వ్యక్తిత్వములోను, కృషిలోను, అధికారము లోను, శక్తిలోను ఘనతలోను క్రీస్తుకు దూతలకంటెను, మానవులకంటెను, మరియే సృష్టికంటెను అత్యంత ప్రాధాన్యత ఇయ్యబడెను.

**ఆహ్వానము :**

1. అయితే యేసు నీ జీవితములో ప్రముఖవ్యక్తి కాకపోతే, నీవు ఇంకా క్రైస్తవుడవు కాకపోతే, ఆయన యందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞలకు లోబడుము.

2. యేసు ప్రభువు నందు విశ్వాసముంచి, మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము. (అపొ.కా. 2:38).

# 23. అన్నిటిలో ప్రాముఖ్యుడై యున్న క్రీస్తు

## ( The Pre eminent Christ)

**కొలస్స 1:9–23**

**పరిచయము :**

1. యేసుక్రీస్తు ఎవరు ?
2. దేవునిగా ఆయన సృష్టి జరిగించుటలో సమానముగా పాలు పొందెనా? లేక ఆయనే మొదట సృజింపబడిన వ్యక్తా?
3. సృజింపబడిన ఈ విశ్వము ఎట్లు ఉనికి కలిగియున్నది?

I. **'ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడై యున్నాడు' (కొలస్స 1:15).**

A. యోహాను 1:1–3, 10, 14, 17–18; ఫిలిప్పీ 2:6–11; హెబ్రీ 1:1–14తో పోల్చిచూడుము.

B. యేసుగా యున్నదెవరో సందర్భమును బట్టి తెలియనగును.

C. యేసుక్రీస్తు అదృశ్యదేవుని స్వరూపి (12–14 వచనములు).

1. స్వరూపము అనగా ఒక వ్యక్తి వస్తువు యొక్క ఆకారము, దాని కాపీ. మనకు కాపీలు చేసిపెట్టే జిరాక్స్ మెషీన్లున్నవి.
2. యేసుక్రీస్తు దేవుని యొక్క అసలైన సిసలైన నకలు (కొలస్స 1:15). క్రైస్తవులు యేసు యొక్క నకలులుగా యుండాలి (రోమా 8:29).
3. యేసుక్రీస్తు సృష్టింపబడిన వ్యక్తియని నమ్మేవారిని ఖండించుటకు పౌలు ప్రయత్నించాడు.
4. తండ్రియైన దేవుని వ్యక్తిగతముగా బయలుపరచుటకు యేసు ఈ లోకమునకు వచ్చెను. అదృశ్యదేవుని యొక్క దృశ్యమైన అవతారము, యేసుక్రీస్తు (యోహాను 14:9).

D. "అదృశ్యుడు"

1. I తిమోతి 1:17; హెబ్రీ 11:27

   ''సకల యుగములలో రాజైయుండి, అక్షయుడును, అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు, మహిమయు, యుగయుగములు కలుగును గాక, ఆమేన్" (I తిమో 1:17).

   "విశ్వాసమును బట్టి అతడు అదృశ్యుడైన వానిని చూచుచున్నట్టు స్థిరబుద్ధిగలవాడై రాజాగ్రహమునకు భయపడక ఐగుప్తును విడిచిపోయెను" (హెబ్రీ 11:27).

E. జ్యేష్ఠుడు

1. "కావున నేనతని నా జ్యేష్ఠకుమారునిగా జేయుదును" అని తండ్రి వాగ్దానము చేసెను (కీర్తన 89:27).
2. దేవునివలె క్రీస్తు సృష్టిలో పాల్గొనెను, తదుపరి శరీరమును ధరించెను. (యోహాను 1:1–3; 14).
3. జ్యేష్ఠుడు, అద్వితీయకుమారుడు; ఆది సంభూతుడు అనుపదములు అన్ని సమానమే (హెబ్రీ 1:6).

II. **"ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు దృశ్యమైనవి గాని అదృశ్యమైనవిగాని అవిసింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను సర్వమును ఆయన యందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను" (కొలస్స 1:16).**

A. I కొరింథీ 8:6; ఎఫెసీ 3:9; హెబ్రీ 1:2తోపోల్చి చూడుము

B. 'సృజింపబడెను' అనుటలో చేసిన వాని యాజమాన్యమును గూర్చి తెలియజేయుచున్నది ((Proprietorship of the manufacturer)

C. ఆకాశమందున్నవియు అనగా ఉన్నత స్థితికి హెచ్చింపబడెనను అభిప్రాయము అందున్నది.

D. భూమియందున్నవియు అనగా సమస్త భూమికి వర్తించునట్టిది.

E. దృశ్యమైనవి అనగా కనబడునట్టివి

F. అదృశ్యమైనవి అనగా కనబడనట్టివి.

G. సింహాసనము అనగా కూర్చొనే ఆసనము

H. ప్రభుత్వములు - అనగా పాలించు ప్రదేశములు

I. ప్రధానులు అనగా మొదట ఏదైనా చేయువారు, పాలకుడు, ముఖ్యుడు, నాయకుడు మొ॥నవి (కొల్స 2:10, 15; రోమా 8:38; ఎఫె 6:12)

J. అధికారములు - యితరులపై అదికారులు, విధేయత చూపించదగినవారు (I పేతురు 3:22).

K. సర్వమును అనగా అన్నిసంగతులును ఇమిడియున్నవి (ఎఫెసీ 1:10).

L. ఆయన ద్వారా సృజింపబడెను (రోమా 11:36; హెబ్రీ 2:10).

III. **'ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు; ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు" (కొలస్స 1:17).**

సమస్తమును ఆయన వలన కలిగెను. సమస్తానికి ఆధారము ఆయనే.

**ముగింపు :**

1. యేసుక్రీస్తు మన సృష్టికర్త
2. యేసుక్రీస్తు సర్వసృష్టి కంటె, దూతల కంటె శ్రేష్టుడు.
3. సర్వశ్రేష్టుడు గనుక యేసుక్రీస్తు సృజింపబడిన విశ్వముపై విజేయుడు.
4. సమస్తమును ఏశక్తివలన యేసుక్రీస్తు సృజించారో అదేశక్తి వలన సర్వసృష్టిని ఆయన నడిపించుచున్నారు.
5. యేసుక్రీస్తు సంఘమునకు శిరస్సయి యున్నారు (కొలస్స 1:18).
6. యేసుక్రీస్తు మన తీర్పరి (యోహాను 12:48; 2 కొరింధీ 5:10).
7. యేసుక్రీస్తు మన రక్షకుడు (లూకా 19:10; యోహాను 4:42)

# 24. యేసుక్రీస్తు యొక్క అధికారము

## (The Authority of Jesus Christ)

**యోహాను 12 : 48**

**పరిచయము :**

1. ప్రతివాడు బైబిలు దైవావేశగ్రంథమని, దోషరహితమైన యదార్థ గ్రంథమని నేడు అంగీకరిస్తారు.

   a అందువలన క్రైస్తవునికి బైబిలు సత్యప్రమాణ గ్రంథము. దానిని బట్టి ఆత్మీయ సత్యములను అతడు తెలిసికొనును.

   b బైబిలు విద్యార్థికి అదియేసుక్రీస్తు యొక్క అధికారమును గూర్చి యిచ్చు సాక్ష్యముచాలును.

2. బహుశ అందరు నేడు యేసుక్రీస్తు దేవుని కుమారుడని అంగీకరిస్తారు. మరియు ఆయనకు అధికారమున్నదని అంగీకరిస్తారు.

   a గనుక సంఘమునకు శిరస్సుగా యున్న ఆయన అధికారమును గూర్చి మనకున్న విశ్వాసము మరింత బలపడును (కొలస్స 1:18).

   b సంఘమును పాలించునదెవరో అను దానిపై అనుమానమున్న యెడల యేసుక్రీస్తు యొక్క అధికారమును గూర్చి ఈ పాఠము మన విశ్వాసాన్ని మరింత బలపరచును.

I. **యేసుక్రీస్తుకు సమస్తాధికారము వున్నది.**

   A. దైవత్వములో రెండోవ్యక్తిగా యేసుక్రీస్తు తండ్రితోను, పరిశుద్ధాత్మతోను సమానుడు.

      1. దైవత్వము అనగానే ఒకరికంటె ఎక్కువ వ్యక్తులున్నారని గ్రహింపనగును (అపో.కా. 17:29; రోమా 1:20; కొలస్స 2:9)

      2. దైవత్వములోని బహుళవ్యక్తులను గూర్చి ఆది.కా 1:26 చెప్పుచున్నది.

      3. దైవత్వములోని ముగ్గురుమూర్తులు మత్తయి 28:19లో

కనబడును.

B. తండ్రితోను పరిశుద్ధాత్మతోను సమానుడుగనుక యేసుక్రీస్తుకు వారివలెనే సమస్తాధికారము వున్నది.

1. లోకము పుట్టకమునుపు దేవునికున్న మహిమ అధికారము యేసుక్రీస్తుకు వుండెను (యోహాను 17:5).
2. యేసుక్రీస్తు దైవస్వరూపుడు, దేవునితో సమానుడు, దేవుడు (ఫిలిప్పీ 2:6)
3. యేసుక్రీస్తు దేవుని తత్వము యొక్క మూర్తిమంతుడు (కొలస్స 1:15; హెబ్రీ 1:3).

II. **తనకు సర్వాధికారమున్నదని యేసుచెప్పెను, అపొ.పౌలుకూడా సమస్తాధికారము యేసుక్రీస్తుకు వున్నట్లు చెప్పాడు :**

A. యేసుక్రీస్తు బోధించుటకారంభదశలో దేవుని ప్రవక్తగా అధికారము గలిగియుండెను (మత్తయి 4:17; 3:1-2).

B. పాతనిబంధన ఆజ్ఞలను విశ్లేషిస్తూ యేసుక్రీస్తు తన అధికారమును వక్కాణించెను. “నేనుచెప్పునదేమనగా” (మత్తయి 5:20-48).

C. మానవజాతిపై తీర్పుతీర్చు అధికారము తనకున్నదని యేసుక్రీస్తు ప్రకటించెను (యోహాను 12:48; మత్తయి 7:21-23; 2 కొరింధీ 5:10)

D. తన అనుచరులకు విశ్రాంతి ననుగ్రహించుటకును, అవిధేయులకు శిక్ష విధించుటకును యేసుక్రీస్తుకు అధికారమున్నదని అపొ.పౌలు వ్రాసాడు. (I థెస్స 4:16-17; II థెస్స 1:7-9)

III. **యేసుక్రీస్తుకు అప్పగింపబడిన అధికారమున్నది:**

A. తండ్రియైన దేవుడు యేసును ఒప్పుకొనుట ద్వారా ఆయనకు అధికారము నప్పగించెను (మత్తయి 3:16-17; 17:1-5)

B. అప్పగింపబడిన అధికారమే గొప్పఆజ్ఞ యొక్క ఆధారము (మత్తయి 28:18-20).

IV. **యేసుచేసిన అద్భుతములు ఆయన అధికారమును దృఢపరచెను, ఆయన బోధను స్థిరపరచెను.**

A. వాక్యమును స్థిరపరచుటకే అద్భుతములు చేయబడెను.

1. అద్భుతముల ద్వారా వాక్యము స్థిరపరచబడెను (మార్కు 16:20)
2. హెబ్రీ పత్రిక లేఖకుడు కూడా వాక్యము స్థిరపరచబడి యుండెనని వ్రాసెను (హెబ్రీ 2:3-4).

B. యేసుకు ప్రకృతిపై అధికారముండెనని ఆయన అద్భుతములు నిరూపించెను.

1. యేసుక్రీస్తు సముద్రమును గద్దించి, నిమ్మళపరచెను (మత్తయి 8:23-27)
2. ఆయన వేలకొలది ప్రజలకు అద్భుతరీతిగా ఆహారమునను గ్రహించెను (మత్తయి 14:13-23; 15 : 32-38).
3. యేసు నీళ్లమీద నడిచెను (మత్తయి 14:24-36).
4. ఆయన అద్భుతరీతిగా రోగులను బాగుచేసెను (యోహాను 4:46-54; మత్తయి 8:2-4; 9:2-8; యోహాను 5:1-16)
5. యేసు నీళ్లను ద్రాక్షారసముగ మార్చెను (యోహాను 2:1-11)

C. అపవిత్రాత్మలపై యేసుకున్న అధికారమును ఆయనచేసిన అద్భుతములు ధృడపరచెను (మార్కు 1:23-26; మత్త 8:28-34; 9:27-34; 17:14-20).

D. యేసుకు మరణముపై అధికారముండెనని ఆయనచేసిన అద్భుతములు ధృవీకరించెను. (లూకా 7:11-17; మత్తయి 9:18-26; యోహాను 11:1-46)

**ముగింపు :**

1. ఆత్మీయ విషయాల్లో యేసుక్రీస్తుకు సర్వాధికారమున్నది.
2. యేసుక్రీస్తుకు ఇహపరముల యందు సర్వాధికారమున్నది

3. ఈ లోకమున్నంతకాలము యేసుక్రీస్తు అధికారము కలిగియున్నారు ( I కొరింథీ 15:24-28).

**ఆహ్వానము :**

1. యేసుక్రీస్తుకున్న అధికారమును బట్టి మనం ఆయన బోధలకు లోబడాలి లేదా శిక్షకుగురికావాలి (యోహాను 12:48)
2. యేసుక్రీస్తు అధికారమునకు క్రైస్తవేతరులు తప్పకలోబడాలి (మార్కు 16:16).
3. యేసుక్రీస్తు అధికారమును బట్టి తప్పిపోయిన క్రైస్తవులు మారుమనస్సు పొందాలి ( I యోహాను 1:7-10).

# 25. యేసుక్రీస్తు పునరుత్థానము

## (The Resurrection of Jesus Christ)

I కొరింథీ 15:14

**పరిచయము :**

1. సమాధిలోనుండి యేసుక్రీస్తు తిరిగిలేచుట క్రైస్తవ్యమునకు అతివిశిష్టమైన సంగతి.

2. క్రీస్తుగనుక సమాధినుండి లేపబడకపోతే పాపముతో నిండిన ఈలోకమునకు నిరీక్షణ అంటూ యేమీ లేకపోవును.

   a) యేసుక్రీస్తుదేవుని కుమారుడైనను, మృతులలోనుండి లేపబడకపోతే మానవజాతి నిరీక్షణ అంతయు కూలిపోవును.

   b) పూర్వకాలమునుండి ప్రవచింపబడిన మెస్సీయ యేసే అయినను పునరుత్థానుడు కాకపోతే ఆయన ఎవరినీ రక్షించలేడు.

   c) యేసుక్రీస్తు తన పరిశుద్ధ రక్తమును కల్వరిసిలువపై చిందించినను, పునరుత్థానుడు కాకపోతే దానిలోని విమోచన శక్తి నిర్వీర్యమగును.

   d) యేసుక్రీస్తు అన్ని ప్రవచనములను నెరవేర్చినను, పునరుత్థానము లేకపోతే అవన్నియు వ్యర్థములే.

   e) పితరుల కాలములోను, యూదుల కాలములోను అనేకులు నమ్మకముగా దేవునికి లోబడినను, యేసుక్రీస్తుపునరుత్థానము లేకుండా వారెవరు పరలోకము చేరుకొనలేరు.

   f) యేసుక్రీస్తు పునరుత్థానము జరిగియుండకపోతే సమస్తమును వ్యర్థమే.

3. యేసుక్రీస్తు పునరుత్థానము లేకపోతే సంఘము స్థాపించబడకపోవును:

4. నశించిన దానిని వెదకి రక్షించే పనిలో క్రీస్తు పునరుత్థానము పతాక శీర్షికవంటిది (లూకా 19:10).

   a) చనిపోయి తిరిగి లేచిన యితరుల వలెగాక క్రీస్తు పునరుత్థానము భిన్నమైనది. యేసుమరల ఎన్నడు చనిపోలేదు.

b) మిగతా మనుష్యుల యొక్క పనులన్నియు మరణముతో సమాప్తమగును. యేసు విషయములో అట్లుకాదు. ఆయన పని అక్కడితోనే ఆరంభమయ్యెను.

c) యేసుక్రీస్తు పునరుత్థానము సాతానుకు చావుదెబ్బ వంటిది. మరియు మనము ఒకానొక దినమందు తిరిగి లేపబడుదుమనే నిర్ధారణ అందులో యున్నది.

5. మృతులలో నుండి తిరిగిలేచుటలో క్రీస్తు విఫలుడైయుంటే, క్రైస్తవ్యమే లేకపోవును.

I. **క్రీ॥శ 30వ (లేక 33వ) సంవత్సరములో ఏప్రియల్ 9వ తేదీన యేసుక్రీస్తు మృతులలో నుండి తిరిగిలేచారు. అది ఆదివారము.**

A. యేసు ప్రభువు ఏప్రియల్ 7వ తేది శుక్రవారము సిలువవేయబడ్డారు.

1. ఆ దినమందు అనేక సంఘటనలు జరిగాయి. భూకంపము సంభవించినది; దేవాలయము తెర పైనుండి క్రిందికి చినిగెను; భూలోకమంతయు చీకటికమ్మెను; పరిశుద్ధులలో అనేకులు సమాధినుండి తిరిగిలేచి యెరూషలేములో నడిచిరి.

2. అరిమతయి యోసేపు, నీకోదేము ఆరోజు సాయంకాలము సబ్బాతు 6:00 గం॥లకు ప్రారంభము కాకముందు యేసును త్వరగా పాతిపెట్టిరి.

B. ఏప్రియల్ 8వ తేదీ శనివారము సమాజ మందిరమువారు యేసుక్రీస్తు సమాధికి ముద్రవేసి భద్రము చేయునట్లు పిలాతును ప్రోత్సహించిరి.

1. యేసుక్రీస్తు తిరిగిలేస్తారని యూదుల నాయకులు తలంచలేదు; గాని ఆయన శిష్యులు ఆయన శరీరమును ఎత్తికొనిపోయి ఆయన పునరుత్థానుడయ్యాడని చెబుతారని శతకించారు.

2. మూడవ దినము ఆఖరువరకు సమాధి దగ్గర పిలాతు ఉంచిన వారు కావలికాయుచుండిరి.

C. ఏప్రియల్ 9వ తేది ఆదివారం యేసు తిరిగిలేచారు!

1. ఆ యాదివారాన్ని లోకం అంతా ఈస్టరు ఆదివారమంటారు.
2. సమాధికి ముద్రవేయబడిన పెద్దరాయిని దేవుని దూత ఒకడు పొర్లించాడు.
3. ప్రభువు పునరుత్థానుడగుట చూచిన కావలివారు భయాక్రాంతులయ్యారు! గాని వారు నిద్రపోవుచుండగా క్రీస్తు శిష్యులు ఆయన శరీరమును ఎత్తుకొని పోయారని చెప్పుడని వారికి యూదులు ద్రవ్యమిచ్చారు.
4. యేసుతల్లియైన మరియయు, మగ్దలేనే మరియయు మరి కొందరు స్త్రీలును ఇంకా చీకటియుండగానే క్రీస్తు సమాధి దగ్గరకు వెళ్లిరి. సమాధిఖాళీగా యుండుట కనుగొనిరి.
5. వారు పేతురు యోహానులకు ఆసంగతి తెలియజేయగా వారును సమాధిదగ్గరకు పరుగెత్తుకొని వెళ్లిరి.

II. **పునరుత్థానుడైన యేసు ఆ దినమందే అనేకులకు ప్రత్యక్షుడాయెను. :**

A. మగ్దలేనే మరియ మొదట యేసును చూచెను (మార్కు 16:9)

1. యేసు ఆమెనుండి ఏడు దయ్యములను వెళ్లగొట్టెను
2. ఆమె పునరుత్థానుడైన యేసును గూర్చి అపొస్తలులకు చెప్పెను గాని వారామెను నమ్మలేదు (మార్కు 16:10-11).

B. విశ్వాసులైన కొందరు స్త్రీలు కూడ ఆయనను చూచిరి (మత్తయి 28:9-10).

C. ఇద్దరు శిష్యులు నడుచుచు వెళ్లుచుండగా యేసువారికి కనబడెను. గాని వారాసంగతిని మిగతా శిష్యులకు చెబితే శిష్యులు నమ్మలేదు. (మార్కు 16:12-13).

D. యేసు పేతురుకు కనబడెను (లూకా 24:34).

E. యేసు పదిమంది అపొస్తలులకు కనబడెను (యోహాను 20:13-23).

1. యూదా యేసును అప్పగించి మరణించెను.
2. మిగతా అపొస్తలులతో అప్పుడు తోమా దగ్గరలేదు (యోహాను 20:24).

III. **పునరుత్థానుడైన తరువాత తన్నుతాను సజీవునిగా యేసు 40 దినముల మట్టుకు అగపడుచుండెను (అపొ.కా. 1:3).**

A. ఏప్రియల్ 16న మిగతా శిష్యులకు యేసు అగపడెను . వారిలో తోమా కూడా ఉండెను (యోహాను 20:26-28).

B. తదుపరి యేసు గలిలయ సముద్రము దగ్గర ఏడుగురు అపొస్తలులకు కనబడెను (యోహాను 21:1-23).

1. ఇంకొక సందర్భములో గొప్ప సంఖ్యలో చేపలు పట్టుబడెను.
2. యేసు పేతురు యొక్క విశ్వాస ప్రేమనుగూర్చి పదే పదే అతని ప్రశ్నించెను.

C. యేసు పరమున కారోహణము కాకముందు 11 మంది అపొస్తలులకు అగపడెను (లూకా 24; అపొ.కా. 1)

D. ఇస్కరియోతుయూదా స్థానమును భర్తీ చేయుటకున్న ఇద్దరు వ్యక్తులు పునరుత్థానుడైన యేసును చూచి యుండాలి. ఏలయనగా అపొస్తలుడగుటకు అది కావలసిన గొప్ప అర్హతయై యుండెను (అపొ.కా. 1:21-23).

E. ఐదువందలకంటే ఎక్కువ మంది సహోదరులు పునరుత్థానుడైన యేసును చూచిరి (I కొరింథీ 15:6).

**IV. పునరుత్థానుడైన క్రీస్తుపరమున కారోహణుడైన తరువాత కూడా కొందరికి కనబడెను.**

A. మొట్టమొదటి హతసాక్షియైన స్తెఫను తాను రాళ్లురువ్వబడి చంపబడక ముందు యేసును చూచెను (అపొ.కా. 7:55-56).

B. తార్సువాడైన సౌలు (పౌలు) దమస్కు మార్గములో యేసును చూచెను (అపొ. కా. 9:22; 26; I కొరింథీ 15:8).

**ముగింపు :**

1. యేసుప్రభువు యొక్క మరణము పునరుత్థానము ప్రవచింపబడెను.

2. యేసు క్రీస్తుశరీరమును ధరించి, భూమిపై జీవించి, మరణించి తిరిగిలేచెను.

3. యేసును సమాధిలోనేయుంచుటకు ఆయన శత్రువులు ప్రయత్నించిరి, ఆయన తిరిగిలేవలేదని చెప్పడానికి ఎవ్విధమైన రుజువు చూపలేకపోయిరి.

4. యేసు వివిధసమయాల్లో ప్రత్యక్షమైనందున ఆయన పునరుత్థానము నిరూపింపబడినది. దిగువ గమనించుము.

   a) ఆయన వివిధ ఘడియలలో ప్రత్యక్షమయ్యారు.

   b) ఆయన వివిధరోజులలో ప్రత్యక్షమయ్యారు.

   c) ఆయన శిష్యులతో కలిసి నడిచారు, రొట్టెభుజించారు, సంభాషించారు.

5. యేసు మరణించగా శిష్యులు బహుగా దుఃఖించారు, ఆయన తిరిగి లేచునని అనుమానముగా నమ్మారు. గాని ఆయన తిరిగిలేచిన తరువాత బలముగా నమ్మి, ఘోరహింసలను సయితము దాని నిమిత్తము అనుభవించారు. క్రీస్తు పునరుత్థానము యదార్థమని చెబుతు దాని నిమిత్తము మరణించుటకు సయితము సిద్ధపడియుండిరి.

6. ఒక్కసారే 500 మందికిపైగా ఆయనను చూచారు. ఏ తీర్పరినైనా నమ్మించడానికి సరిపడినంతమంది వారు.

7. క్రైస్తవ్య వ్యాప్తి కొరకు యేసు యొక్క పునరుత్థానము ఆధారమాయెను.

8. క్రీస్తు యొక్క పునరుత్థానము లేకపోతే క్రైస్తవ్యము వ్యర్థము.

9. క్రైస్తవ్యము యొక్క గుండెకాయ I కొరింథీ 15 : 1-4లో యున్నది.

# ౨౬. యేసు పైనే దృష్టి

## (Focus on Jesus)

**I కొరింథీ 11:1**

**పరిచయము :**

1. నీ దృష్టి దేనిపైనున్నది? వస్త్రములపైనా? ఆభరణములపైనా
2. అది ఎల్లవేళలా క్రీస్తుపైనే యుండవలెను.

**I. ఈ లోకంలో యాత్రికులవలె మనదృష్టియేసుపైనే యుండవలెను.**

A. మన కనుదృష్టి యేసునుండి వైదొలగరాదు

1. మానవజాతికి ముఖ్య ఉదాహరణగా క్రొత్తనిబంధన యేసు క్రీస్తును సూచించు చున్నది (I పేతురు 2:21)
2. యేసును వెంబడించు యితరులలో మనం యేసును చూస్తు మనముకూడ ఆయనను చూడవచ్చును. (I కొరింథీ 11:1; ఫిలిప్పీ 3:17).
3. ఇకొంక మాటలో యేసుతోయున్నవారిలో యేసును మనం చూడగలము (I కొరింథీ 15:33; హెబ్రీ 6:12).
4. మన యోగక్షేమం కొరకుఎదురుచూచుచున్న సోదరుడు యేసుక్రీస్తు. (మత్తయి 12:49-50; 21 :40; రోమా 8:29; హెబ్రీ 2:11).

B. మనం యేసువైపుచూచుచున్న యెడల, యేసు యొక్క లక్షణముల ననేకము మనమును అలవరచుకొనగలము.

1. మనం వినయము, సాత్వీకము నేర్చుకొందుము (మత్తయి 11:29; ఫిలిప్పీ 2:8; 2 కొరింథీ 10:1).
2. యేసు మన యెడల కనుబరచు ప్రేమను మనమును అలవరచుకొనాలి (ఎఫెసీ 5:2)

C. మన కనుదృష్టి యేసునుండి మళ్లించిన యెడల మన జీవితములు చిందరవందరమగును.

1. యేసుపై మన కనుదృష్టియుంచని యెడల మన గృహాల్లో మాదకద్రవ్యములు, మత్తుపానీయాలు, అక్రమక్రియలు, అసభ్యసంభాషణ తలయెత్తును (గలతీ 5:19-21).

2. మన కనుదృష్టి యేసునుండి మళ్లించిన యెడల, మన నివాస జీవితము ముక్కలగును (మత్తయి 19:4-6, 9; ఎఫెసీ 5:25, 28, 31).

3. మన కనుదృష్టి యేసునుండి మళ్లించితే మనం మంచి పనివారుగ మంచి తలిదండ్రులుగా యుండలేము (కొలస్స 3:22-24).

4. మనం కాంక్షించిన విధముగా మన జీవితాలు ఎన్నడు వుండవు.

II. **మనతోటి మానవులతో సంప్రదింపులలో యేసుపైకనుదృష్టియుంచాలి :**

A. మనం యేసును దృష్టిలో యుంచుకొంటే యితరులతో మన సంబంధాలు మెరుగవుతాయి.

1. మనం దేవుని, సాటిమానవుని ప్రేమించాలి. అప్పుడు మాత్రమే దేవుని యితర ఆజ్ఞలకు లోబడగలము (మత్తయి 22:37-40).

2. క్రైస్తవులు తమశక్తి కొలదీ సమాధానపరచువారైయుండాలి. (రోమా 12:8; 14:19; I కొరింధీ 14:33; ఎఫెసీ 4:3; I తిమో 2:1-2; హెబ్రీ 12:14).

B. యేసుపై మన దృష్టివుంచుతు ఈలోకంలో కొందరితో సహవాసము చేయలేము.

1. క్రైస్తవులు నిష్ఫలమైన అంధకార క్రియలతో పాలివారై యుండకూడదు (ఎఫెసీ 5:11).

2. అవినీతిపరులతో విజ్జోడుగా యుండకూడదు (2 కొరింధీ 6:14-18).

3. అపనమ్మకముగా యున్న క్రైస్తవులతోవారు సహవాసము చేయకూడదు, ప్రోత్సహించకూడదు (I కొరింధీ 5:11; 2 థెస్స 3:6,10,14-15; రోమా 16:17-18).

**III. సర్వశక్తుడైన దేవుని ఆరాధనలోను, పరిచర్యలోను యేసుపై దృష్టియుంచాలి.**

A. ఆరాధనలో ఆయనపై దృష్టియుంచుట అనగా ఆయన చెప్పినట్లు చేయుట.

1. బైబిలులో ఆజ్ఞాపించనది ఏదైనను ఖండించబడినది. స్వేచ్ఛారాధన యగును (కొలస్స 3:23; మత్తయి 15:9).

2. క్రొత్తనిబంధన ఆరాధనలో వాద్యములు లేకుండాపాటలు పాడుట, ప్రార్థనచేయుట, వాక్యోపదేశముగావించుట, ప్రభురాత్రి భోజనము, కానుకలిచ్చుట ప్రతి ఆదివారమున జరిగించబడును (ఎఫెసీ 5:19; అపొ. కా. 2:42; I కొరింధీ 16:1-2; కొలస్స 3:16; అపొ.కా. 20:7).

B. పరిచర్యలో యేసుపై దృష్టియుంచుటయనగా మనమేమిచేసినా యేసుకు మొదట సేవచేయుచున్నామని ఎరిగియుండుట.

1. ఈ లోకంలో యేసుకంటె సేవచేయవలసిన వాడు ఇంకెవరు యేమీలేదు (మత్తయి 6:33; 10:37).

2. క్రైస్తవుల జీవితంలో సత్క్రియలు విశిష్టముగ కనబడాలి. (తీతు 2:7, 14; 3:1,8,14).

3. సత్క్రియలు దేవునియందును ఆయనవాక్యమునందును ఉన్న విశ్వాసాన్ని బయలుపరుస్తాయి (యాకోబు 2:14-16).

4. సత్క్రియలు పరలోకమందున్న దేవుని మహిమపరుస్తాయి (యోహాను 15:8).

**ముగింపు :**

1. ఒకని దృష్టి యేసువైపు ఉంటే అతని జీవితం బాగుపడును.
2. మన ఆత్మీయాభివృద్ధికొరకు యేసుపై దృష్టియుంచాలి.
3. ఉండొరుల సంబంధాలలో యేసుపై దృష్టియుంచాలి.
4. క్రైస్తవ ఆరాధనలోను, పరిచర్యలోను మనం యేసుపై దృష్టియుంచాలి.

# 27. క్రీస్తు యొక్క సాత్వికము
## (Humility of Jesus)
### ఫిలిప్పీ 2:5-8

**పరిచయము :**

1. బైబిలు సంబంధమైన సాత్వికము కపటములేని ప్రవర్తన, నిరాడంబరము నిర్గర్వము.
2. సాత్వికము ద్వారా యేసుక్రీస్తు ఈ పాపలోకమును విమోచించుటకు సాధనమయ్యారు.
3. ఫిలిప్పీ 2:5-8లో యేసుయొక్క సాత్వికము వర్ణించబడినది.
4. మనము సాత్వికమును అలవరచుకొనుటకు యేసు యొక్క సాత్వికము గొప్ప మాదిరియైయున్నది.
5. యేసు యొక్క సాత్వికమును విశిష్టముగా పఠించితే అదిమన జీవితాలకు శక్తివంతమైన మార్గదర్శియై యుండును.
6. క్రైస్తవ జీవితంలో సాత్వికమును అలవరచుకొంటే ఇహపరముల యందు గొప్ప ధన్యతలు కలుగును.

I. **"క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి, ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీ 2:5-8).**

   A. "యీ మనస్సు కలిగియుండుడి"

      1. మనస్సు అనగా నైతిక ఇచ్ఛ, అన్యాయసంబంధమైన ఆలోచన మాత్రము కాదు.

2 ఈ లేఖన భాగం యొక్క అంశము సాత్వికము; యేసుక్రీస్తు యొక్క సాత్వికము దేవుని బిడ్డయైన వాని లక్షణమైయుండాలి.

3. ప్రతి క్రైస్తవుని యొక్కస్వాభావిక తత్వము సాత్వికమైయుండాలి.

B. "ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడైయుండియు"

1. స్వరూపము అంటే తత్వము.

2. ఈ మాటలో యేసుదేవుడని యున్నది. ఆయనలో దేవుని తత్వమంతయు సంపూర్తిగయుండెను.

3. తండ్రియైన దేవునికి కుమారుడైన దేవునికి మధ్య ఎవ్విధమైన తేడా కూడలేదు.

C. "ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడైయుండి"

1. యేసుక్రీస్తు దేవునివలె (దేవత్వముకలిగి) ఇప్పుడు, ఎల్లప్పుడు యుండెను. ఫిలిప్పీ 2:6లో యున్న ముఖ్య తలంపుయిది. ఆయన దేవుడు. ఆయన మానవావతారమెత్తకముందు, ఎత్తిన తరువాత కూడా దేవుడై యున్నారు.

D. "దేవునితో సమానముగానుండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకోలేదు"

1. ఇందులో రెండు భాగములున్నాయి.

2. దేవునితో సమానముగా నుండుట, అనగా ఆయన అప్పటికే దేవుడై యున్నారు. గనుక దైవత్వాన్ని వలకబోసుకొని మానవత్వాన్ని యేసు ధరించారు.

3. దేవునితో సమానత్వాన్ని ఎవరు దొంగిలించలేరు, బలవంతాన్న లాక్కోలేరు.

4. యేసు ఎల్లవేళలా దైవత్వాన్నే కలిగియున్నారు. ఆయన దానిని పట్టుకొని వ్రేళ్లాడలేదు.

E. "దేవునితో సమానము "

1. గ్రీకు భాషలో దేవునితో 'సమానత్వములు' అనియున్నది.

2. మరల యేసుయొక్క దైవత్వము ఇక్కడ వక్కాణించబడినది.

F. తన్నుతానే రిక్తునిగా చేసికొనెను:

1. క్రీస్తు తన్నుతానే ఖాళీచేసికొనెను. అనగా దైవత్వాన్ని పరిత్యజించెను.
2. ఆయన నిత్యుడైన దేవుడే అయినను తనస్థాయికి దిగువపాత్రను ఆయన ఇష్టపూర్వకముగా వహించెను.

G. "ఆయన మనుష్యుని పోలికగా పుట్టి, దాసుని స్వరూపము ధరించు కొనెను"

1. ఆయనదైవత్వాన్ని పరిత్యజించడానికిబదులు ఆయన తానే వేరొక పాత్రను అనగా సృష్టింపబడిన వ్యక్తి యొక్క పాత్రను అదనముగా స్వీకరించెను. మానవునిగా అవతరించెను.
2. ఆయన మనుష్యుని పోలికగాపుట్టి యనుటలో పోలికలలో మనుష్యునిగా ఆయన కనబడెను.
3. యేసుక్రీస్తు ఎల్లవేళలా దైవలక్షణములను కలిగేయుండెను.
4. ఆయన దైవత్వము ఎంతసత్యమో, మానవత్వము అంతేసత్యము!

H. "ఆయన ఆకారమందు మనుష్యునిగా కనబడి... తన్నుతాను తగ్గించు కొనెను"

1. అవతారమూర్తియైన ఆయన మిగతా మానవులవలె శరీరాకారమును కలిగియుండెను.
2. ఈ అవతారములో నిజానికి ఆయన ఎవరో చెప్పుటలేదుగాని ఆయన భౌతికంగా మానవుని వలె అగుపడెను.
3. ఆయన దేవుడుగనుక ఆయనకు స్తుతిమహిమలు చెల్లించబడాలి. గాని ఆయన మానవాకారమును ధరించుకొనినందున, సృష్టికర్తయే స్పష్టముగా తన్నుతాను తగ్గించుకొనెను.

I. సిలువమరణము పొందునంతగా విధేయతచూపెను.

1. యేసు ప్రభువు బలిపశువుగా తన్నుతాను సమర్పించుకొనుటలో

తన్నుతాను తగ్గించుకొనెను.

2. ఇంతసాత్వికముతో విధేయత చూపుటలో అతిఘోరమైన బాధను, శ్రమలను, అవమానమును, చివరకు సిలువ మరణమును ఆయన రుచిచూచెను.

3. యేసుక్రీస్తు బహుదూర ప్రయాణము చేసి శపింపబడిన నేరస్తునివలె పాపమేమియు లేకపోయినను శాపగ్రస్థమైన సిలువలో మరణించెను.

## II. అనేక విషయాల్లో యేసుక్రీస్తు మన పరిపూర్ణమాదిరియై యున్నారు!

A. తన అనుచరులు అనుకరించవలసిన పరిపూర్ణమాదిరి యేసుక్రీస్తు అని లేఖనములు చెప్పుచున్నవి.

1. యేసుక్రీస్తు మనకు మాదిరియైయున్నారు (I పేతురు 2:21)

2. నమ్మకమైన క్రైస్తవులు క్రీస్తును వెంబడించులాగున యితరులు కూడ ఆయనను వెంబడించవచ్చునని అపొ. పౌలు చెప్పాడు (I కొరింథీ 4:16; 11:1).

B. ఫిలిప్పీ 2:5-8లో యేసుక్రీస్తు సాత్వికమునకు శ్రేష్టమైన మాదిరిగా యున్నారని అపొ.పౌలు చెప్పుచున్నాడు.

1. యేసుప్రభువు తన శిష్యుల పాదములు కడుగుట ద్వారా సాత్వికము యొక్క మంచిమాదిరిని కనుబరిచారు (యోహాను 13:1-17).

2. యేసుఇతరుల కొరకు తన్నుతాను బలియగుట ఆయన సాత్వీకమునకు నిదర్శనము. యిది ప్రవచనాల్లో చెప్పబడింది. (యెషయా 53:7-9).

## III. యేసుప్రభువు మనకు చేసిన దానిని బట్టి మనమును సాత్వికముతో ఆయన మాటలకు స్పందించాలి :

A. ఫిలిప్పీ 2:5-8లో యేసు కనుబరచిన సాత్వికము మానవుల ఆత్మీయక్షేమము యొక్క ఆధారమైయున్నది.

B. అపొ.పౌలు ఫిలిప్పీయులకు తమ ఆత్మీయ క్షేమము నిమిత్తము యేసుక్రీస్తును అనుకరించాలని హెచ్చరించాడు.

C. క్రీస్తుమన నిమిత్తమై అంత ఓర్పు, సహనము సాత్వికము కనుబరిస్తే, క్రైస్తవులు కూడ ఒండొరుల యెడల ఓర్పును, సహనమును సాత్వికమును కనుబరచాలి.

D. సాత్వికము లేకపోవుటవలన స్థానిక సంఘమునకు హానికరము.

IV. **దేవుని బిడ్డయైన ప్రతివాడు క్రీస్తును అనుకరించుచున్నాడో లేదో తరుచు పరీక్షించుకోవాలి:**

A. సాత్వికములోనేకాదు గాని అన్ని సద్గుణములయందును క్రైస్తవులు నిలిచియున్నారో లేదో పరీక్షించుకోవాలి. (2 కొరింథీ 13:5).

1. క్రొత్తనిబంధనతో పరీక్షించుకోవాలి. అవుసరమైనచోట ప్రవర్తనలో సవరణలు చేసుకోవాలి.

2. స్వీయపరీక్ష, స్వీయసవరణ కడవరిపరీక్షకు ముఖ్యము.

B. బైబిలు సంబంధమైన సాత్వీకము కలిగియున్నామో లేదో కొన్ని లక్షణములు తెలియజేయును.

1. దేవుని వాక్యానికి బదులు మానవ కల్పితబోధలను ఏలాగు ప్రవేశపెట్టారో ఆలాగే అసత్య సాత్వికమును ప్రదర్శించేవారున్నారు (కొలస్స 2:33).

2. గర్వము, అహంకారము, క్రోధము, స్వీయప్రాముఖ్యత మొదలగునవి బైబిలు ప్రకారమైన సాత్వికమును తొలగించును. విజయవంతమైన క్రైస్తవ జీవితమునకు అవరోధముగా యుండును. (యాకోబు 4:6).

C. అనేక హెచ్చరికలతో క్రొత్తనిబంధన నిండియున్నది. గనుక దిగువ హెచ్చరికలను గమనించుము.

1. “చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి; మీరందరు ఎదుటివారి యెడల దీన మనస్సు అను వస్త్రము ధరించుకొని

మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును, దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్టమైన చేతిక్రింద దీన మనస్కులై యుండుడి" (I పేతురు 5:5-6).

2. "తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును, తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును" (మత్తయి 23:12).
3. "కాగా దేవుని చేత ఏర్పరచ బడినవారును పరిశుద్ధులును ప్రియులైనవారికి తగినట్లు మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి" (కొలస్స 3:12).
4. "ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి; అప్పుడాయన మిమ్మును హెచ్చించును" (యాకోబు 4:10).
5. "మీరు మారుమనస్సు నొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు" (మత్తయి 18:3-4).

**ముగింపు :**

1. వినయము ద్వారా పాపముతో నిండియున్న ఆత్మలను విమోచించు సాధనముగా యేసు తన్నుతాను అప్పగించుకొన్నారు.
2. వినయమును గూర్చిన అతి శ్రేష్ఠమైన మాదిరి యేసుక్రీస్తే,
3. యేసుక్రీస్తు యొక్క వినయవిధేయతల వలన మానము కూడ ఆయనవలె యుండుటకు మనకు దోహదపడును.

# 28. యేసుక్రీస్తు : వినయమును గూర్చి మాదిరి

## (Jesus Christ : Our Example of Humility)

**ఫిలిప్పీ 2:5-8**

**పరిచయము :**

1. యేసుక్రీస్తు తన జీవితంలో పాటించనిది యేదీ యితరులకు బోధించలేదు.
2. పరిసయ్యుల వలెగాక యేసు చెప్పింది చేసారు (మత్త 23:3-5; 16:24).
3. నమ్మకమైన సువార్త బోధకులు యేసు యొక్క మాదిరిననుసరిస్తు ఇతరులు వారివలె యేసును అనుకరించాలని ప్రోత్సహిస్తారు. (I కొరింథీ 4:16; 11:1).
4. అన్నిటి కంటె ముఖ్యముగా యేసుక్రీస్తు వినయమును, సాత్వికమును ప్రదర్శించారు (ఫిలిప్పీ 2:5-8).

I **యేసు తన శిష్యుల పాదములు కడిగి వినయమును గూర్చిన బలమైన మాదిరిని నెలకొల్పారు : (యోహాను 13:4-17).**

A. కాళ్లు కడిగే సంప్రదాయమును గూర్చి ఒకసారి ఆలోచించుము.

1. నాలుగువేల సంవత్సరముల క్రితము తన యొద్దకు వచ్చిన అతిధులు (దూతలు) కాళ్లు కడుగుకొనుటకు అబ్రాహాము నీళ్లు యిచ్చెను (ఆదికా 18:1-5).
2. దానికి రెండు వందల సంవత్సరముల తరువాత యోసేపు తన సహోదరులు కాళ్లు కడుగు కొనుటకు నీళ్లు ఏర్పాటుచేసెను (ఆదికా 43:24).
3. మూడు వేలసంవత్సరముల క్రితము అబీగయీలు తన అతిధుల పాదములు కడిగెను (I సమూ 25:41).
4. రెండు వేల సంవత్సరముల క్రితము ఒక స్త్రీ యేసుయొక్క పాదములను తన కన్నీళ్లతో కడిగి తన తల వెంద్రుకలతో వాటిని

తుడిచెను. అప్పుడు యేసు తనను పిలిచిన వాడు ఆయనకు చేయవలసిన సత్కారమును చేయలేదని గద్దించెను (లూకా 7:44-46).

5. దానికి కొన్ని సంవత్సరముల తరువాత విధవరాలి యొక్క సద్గుణములలో పరిశుద్ధుల పాదములు కడుగుటను గూర్చి చెప్పబడెను (I తిమో 5:9-10.)

B. కాళ్ల కడుగుటలోయున్న కారణమును బైబిలు బయలుపరచుచున్నది.

1. పాదములు మురికి యగుటవలన నాడునేడు కూడ వాటిని కడుగుకొనుట అవుసరము.

2. పూర్వము అన్నిమట్టిరోడ్లే. కొందరు చెప్పులు తొడుగుకొనేవారు, మరికొందరు చెప్పులు లేకనే నడిచేవారు. అందువలన పాదములకు ధూళి ధారాళముగా అంటుకొనేది, అట్టివాడు యింటికి రాగానే పాదములు కడుగుకొని లోపల ప్రవేశించేవాడు.

3. గృహయజమాని అతిథులకు నీళ్లు, తువాలు యిచ్చేవాడు. మరి కొందరు తమ సేవకులచేత అతిథుల పాదములు కడిగించేవారు. అయితే గృహయజమానియే స్వయంగా అతిథుల పాదములు కడుగుట అత్యంత శ్లాఘనీయమైన అతిధిసత్కారముగా పరిగణించబడేది.

C యేసు తన శిష్యులపాదములు కడుగుటలో వెనుకయున్న సందర్భమును గ్రహించుట ముఖ్యము.

1. యేసు రూపాంతరము పొందిన తరువాత, ఆయన శిష్యులు దేవుని రాజ్యములో వారిలో ఎవడు గొప్పవాడో యని తర్కించుచుండిరి. ఆసంగతిని యేసే చివరిగా నిర్ణయించాలని వారు ఆయననడిగారు (మత్తయి 18:1-4).

2. తరువాత యాకోబు యోహానుల తల్లి తన కుమారులకు ముఖ్య స్థానములిమ్మని యేసును కోరింది. యిదివిని మిగతా శిష్యులు యాకోబు యోహానులను గూర్చి సణుగుకొన్నారు.

3. యేసును ఆయన శిష్యులును ఆఖరిగా పస్కాను ఆచరించి, ప్రభురాత్రి భోజనము స్థాపించబడిన రాత్రికూడ యేసు శిష్యులు వారిలో దేవుని రాజ్యములో ఎవరుగొప్పవాడో యని తర్కించుకొనుచుండిరి (లూకా 22:24-30).

D. రాజ్యములో ఎవడుగొప్పవాడో తమ్మును తాము తర్కించుకొను చుండగా, యేసు ఒకదాసుని స్థానమును దాల్చి, శిష్యులపాదములు కడిగారు.

1. నడము కట్టుకొని, చెప్పులు తొడుగుకొని పస్కా ఆచరించవలెను (నిర్గమ 12:11).
2. పస్కా భుజించిన తరువాత యేసును, ఆయన శిష్యులును తమ చెప్పులు తీసివేయవచ్చును. గాని శిష్యులు తమపాదములు కడుగుకొనుటకైనను, యితరుల పాదములు కడుగుటకైనను తీరిక లేకుండ రాజ్యములో ఎవడు గొప్పవాడోయని తర్కించుటలో మునిగిపోయి యుండిరి.
3. అందువలన యేసే తన శిష్యుల పాదములు కడుగుటకారంభించి తనశిష్యుల వాగ్యుద్ధమును అంతమొందించారు.

E. పాదములు కడుగుటను గూర్చి లేఖనముల నుండి మనం కొన్ని ప్రయోజనకర పాఠములను నేర్చుకొనవచ్చును.

1. పరిశుభ్రత కొరకు, అతిధిసత్కారమునకు అది వినియోగింప బడినది.
2. పాదములు కడిగే సంప్రదాయమును యేసుస్థాపించలేదు. క్రీస్తుకు కొన్ని వేల సంవత్సరముల ముందునుండే అది వాడుకలో యున్నది.
3. దాసులు, బానిసలు చేసే చాకిరి అది.
4. వినయమును గూర్చిన పాఠము శిష్యులు నేర్చుకొనునట్లు (ఆ రోజు అది వారికి అత్యవుసరము) యేసు వారి పాదములు కడిగారు.

F. సంఘములో పాదములు కడుగుటను బైబిలు నిర్దేషించుట లేదు.

1. పాదములు కడిగే అలవాటును యేసుసంఘములో ప్రతిష్టించలేదు. ఆసంఘటన జరిగిన రెండు నెలలకు సంఘముస్థాపించబడినది.
2. సంఘములో ప్రభురాత్రి భోజనమును గూర్చి ప్రభువు ఆజ్ఞాపించారు. "నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని" ఆయన చెప్పారు. పాదములు కడుగుటను గూర్చి ఆయన అట్టి ఆజ్ఞ నీయలేదు (లూకా 22:19; I కొరింథీ 11:24-25).
3. సంఘము స్థాపించబడిన తరువాత వారు ప్రభురాత్రి భోజనమును జరిగించుచున్నట్లు లేఖనములు చెప్పుచున్నవి. గాని పాదములు కడుగుటనుగూర్చి కాదు.
4. పాదములు కడుగుట సంఘమున కీయబడిన నియమముకాదు. అతిధి సత్కారములో భాగముగ అది లేఖనాల్లో కనబడుచున్నది. (I తిమోతి 5:9-10).

## II. వినయమును గూర్చి యేసుక్రీస్తు వివిధములుగా బోధించి మాదిరిని నెలకొల్పారు:

A. యేసుక్రీస్తు బిడ్డలవంటి వినయమును గూర్చి బోధించారు (మత్తయి 18:1-4; మార్కు 9:33-37)

1. పరలోకరాజ్యములో గొప్పవాడైయుండాలంటే బిడ్డలవంటి వినయము కలిగియుండాలని ఆయన బోధించారు.
2. దేవుని రాజ్యములో ఎవడు గొప్పవాడోయని శిష్యులువాదించు కొనుచుండిరి.
3. వారు బిడ్డలవంటి మనస్తత్వము కలిగియుంటేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపనేరరని ఆయన బోధించారు.

B. యేసుక్రీస్తు సిలువ మరణములో తన్నుతాను తగ్గించుకొనెను,

1. ప్రభువు అతిసాత్వికుడై యెరూషలేములో ప్రవేశించెను (జెకర్యా 9:9; మత్తయి 21:5).

2. యేసుక్రీస్తు సిలువ మరణములో తన్నుతాను తగ్గించుకొనెను. (అపొ.కా.8:32-33; 2 కొరింథీ 8:9; ఫిలిప్పీ 2:7-8).

III. **మతనాయకులు వినయమును ప్రదర్శించాలని యేసుక్రీస్తు ప్రత్యేకముగా బోధించెను.**

A. యేసుక్రీస్తు మతసంబంధ బిరుదులను ఖండించెను మరియు సహోదరులు వినయము కలిగియుండాలని ప్రోత్సహించెను (మత్తయి 23:1-12).

1. "మీరందరుసహోదరులు" అనునది క్రీస్తు శిష్యుల లక్షణమై యుండవలెను.

2. రెవరెండు, పాస్టరు, మినిస్టరు, ఎవాంజిలిస్టు అను బిరుదులు యేసుకాలము నాటి 'రబ్బీ' 'యజమానుడు' అనుబిరుదులకంటే వేరైనది కాదు.

B. ఆదిమసంఘములో సంఘనాయకులలో గొప్పతనమును గూర్చిన పోరాటముతో విశ్వాసభ్రష్టత్వమారంభమాయెను.

1. దియొత్రెఫే సంఘములో ప్రధానత్వముకోరాడు. సంఘము నంతటిని పాలించాలని కాంక్షించాడు (3యోహాను 1:9-10).

2. సంఘనాయకులలోనే గొప్పతన వాంఛను బట్టి విశ్వాస భ్రష్టత్వము సంభవించునని అపొ.పౌలు చెప్పాడు (అపొ.కా. 20:30).

**ముగింపు :**

1. వినయమునకు యేసుక్రీస్తు సర్వశ్రేష్టమైన మాదిరియైయున్నారు.

2. నిజంగా క్రీస్తువలె యుండాలంటే క్రైస్తవులు క్రీస్తువంటి వినయమును పాటించాలి.

3. వినయము బలహీనత లక్షణముకాదుగాని అదొక సద్గుణము (మత్తయి 11:28-30).

రక్షింపబడాలంటే మనము మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందునంతగా తగ్గించుకోవాలి (అపొ.కా. 2:38; హెబ్రీ 5:8-9).

# 29. మనమాదిరియైన యేసుక్రీస్తు

## (Jesus Christ, our Example)

**I పేతురు 2:21-25; యోహాను 13:1-17**

**పరిచయము :**

1. ఒకని మాటలకంటె అతని మాదిరి శక్తివంతమైనది.

   a) "నేను చేసినట్లుగాక, చెప్పినట్లు చెయ్యి" అని తలిదండ్రులు పిల్లలకు హెచ్చరిక చేస్తే అది తప్పు.

   b) పరిసయ్యులకంటే యేసుక్రీస్తు ఎంతోగొప్పబోధకుడు. ఆయన చెప్పింది చేసారు. పరిసయ్యులు చెప్పుదురేగాని చేసేవారు కారు (మత్తయి 23:3-5).

   c) అపో.పౌలుకూడ క్రీస్తును అనుకరించాడు. అందువలననే క్రైస్తవులు అతనిని అనుకరించుమని చెప్పాడు (I కొరింథీ 11:1; 4:16).

2. క్రైస్తవులమని చెప్పుకొను వారి జీవితాలను లోకము నిశితముగా పరీక్షించుచున్నది గనుక క్రైస్తవులు తమ జీవితములో యేసు క్రీస్తును మాదిరిగా ఉంచుకోవాలి.

   a) అందువలన క్రైస్తవులే పత్రికలవలె లోకమువారిని స్టడీచేయుచున్నది (2 కొరింథీ 3:1-3).

   b) క్రైస్తవులు ఈలోక మర్యాద చొప్పున నడువరాదని హెచ్చరింపబడ్డారు (రోమా 12:1-2). వారు ఈలోక సంబంధమైనవారు కారు మరియు ఈ లోకముతోవారు స్నేహము చేయకూడదు (యోహాను 17:16; యాకోబు 4:4).

   c) తలిదండ్రులు, సంఘపెద్దలు, బోధకులు మాదిరిగా కనబడుదురు. గాని ప్రతిక్రైస్తవుడు మాదిరియై యుండాలి.

I. **శోధనల నెదుర్కొనునప్పుడు యేసుక్రీస్తు మన మాదిరియై యున్నారు :**

   A. యేసుక్రీస్తు అనేక శోధనలు జయించారు (మత్తయి 4:1-11; హెబ్రీ 2:18).

B. శోధనలో పడకుండు నిమిత్తము ప్రార్థించవలెనని ప్రభువు తన శిష్యులకు బోధించారు (మత్తయి 6:9-13).

C. క్రైస్తవులు శోధనను జయించ గలరని లేఖనములు బోధించుచున్నది. (I కొరింథీ 10:13; 2 పేతురు 2:9).

D. క్రీస్తువలె ప్రతిక్రైస్తవుడు ప్రతిశోధనను ఎదుర్కొనాలి, జయించాలి (హెబ్రీ 4:15; 6:1).

## II. ప్రార్థనలో యేసు మన మాదిరియై యున్నారు :

A. క్రీస్తు జీవితము ప్రార్థన జీవితము

1. మాదిరి ప్రార్థన (మత్తయి 6:9-15)
2. రహస్యమైనవాటిని గూర్చి, బయలుపరచబడిన వాటిని గూర్చి ప్రార్థించుట (మత్తయి 11:25-26).
3. లాజరు సమాధి దగ్గర ప్రార్థన (యోహాను 11:41-42).
4. పేతురు విశ్వాసము సడలకుండునట్లు ప్రార్థన (లూకా 22:31-32).
5. ప్రభురాత్రి భోజనము స్థాపించునప్పుడు ప్రార్థన (మత్తయి 26:26-27).
6. గెత్సెమనెకుముందు మానవులందరి కొరకు ప్రార్థన (యోహాను 17).
7. గెత్సెమనేలో ప్రార్థన (లూకా 22:41-44)
8. ఆయనను హత్యచేయుచున్న వారికొరకు ప్రార్థన (లూకా 23:34).

B. ఆదిమ శిష్యులు ప్రార్థించినట్లు లేఖనము చెబుతాయి (అపో.కా. 2:42; 6:4; 7:59-60; 12:5).

C. క్రైస్తవులందరు ప్రార్థించాలని హెచ్చరింపబడియున్నారు (I థెస్స 5:17; ఎఫెసీ 6:18; కొలస్స 4:2).

## III. క్షమించుటలో యేసుక్రీస్తు మన మాదిరియై యున్నారు.

A. ప్రార్థనలో క్షమించుమని యేసు నేర్పించారు (మత్తయి 6:9-15).

B. ప్రభువు యొక్క శత్రువులు ఆయనను సిలువవేసి చంపుచున్నను ఆయన వారిని క్షమించారు (లూకా 23:34).

C. మనుష్యులు మారుమనస్సు పొందితే అందరినీ ఆయన క్షమించుటకు సిద్ధముగా యున్నారు (హెబ్రీ 10:15-17; 2 పేతురు 3:9; I యోహాను 1:9)

D. క్రైస్తవులు ఇతరులను క్షమించాలని చెప్పబడియున్నారు (లూకా 17:3-4; ఎఫెసీ 4:32).

IV. **దేవుని వాక్యము బోధించుటలోను అసత్యాన్ని ఖండించుటలోను యేసుక్రీస్తు మన మాదిరియై యున్నారు :**

A. యేసుక్రీస్తు దేవుని నుండి వ్యక్తిగతముగా సువార్తను తీసికొనివచ్చారు. మరియు భూమిమీద నున్నపుడు ఆయన దేవుని వాక్యమునే పలికారు (యోహాను 1:17; 3:34).

B. మతసంబంధమైన పొరబాట్లను ఆయన ఖండించారు (మత్తయి 15:9; మత్తయి 23).

C. క్రైస్తవులు దేవుని వాక్యాన్నే బోధించాలని, అసత్యాన్ని ఖండించాలని బోధింపబడ్డారు (ఎఫెసీ 5:11; I పేతురు 4:11; రోమా 6:17-18).

V. **ఆయన బంధువులను ఆయన ఆరాధనకు పనికి అడ్డు రానీయలేదు :**

A. ఒకసారి యేసుతల్లియు, సహోదరులును ఆయన బోధించుచుండగా మధ్యలో ఏదో చెప్పబోయారు, అయితే వారివలన ఆయన ఆటంకపరచబడనీయ లేదు (మత్తయి 12:46-50)

B. మరొక సందర్భములో ఆయన సోదరులు ఆయన పనిలో అడ్డురాగా యేసువారిని అట్లు చేయనీయలేదు (యోహాను 7:2-9).

C. తనశిష్యులు దేవుని, దేవునివాక్యాన్ని తమ కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా ప్రేమించాలని యేసుచెప్పారు (మత్తయి 10:35-38).

ఆయన హేళన చేయబడినను, ద్వేషింపబడినను యేసుఎన్నడు తనపని నుండి విరమించలేదు.

A. హేళనచేయబడి, ద్వేషింపబడితే పనినుండి తప్పుకొనవలసి వస్తే యేసుకు అట్టి అవకాశములు మెండు (హెబ్రీ 12:1-3; I పేతురు 2:21-25).

B. క్రైస్తవులుకూడ నిరుత్సాహము నెదుర్కొంటారు గాని వారు ఎన్నడు విరమించుకోకూడదు (గలతీ 6:9: I కొరింథీ 15:58).

**ముగింపు :**

1. యేసుక్రీస్తు మన పరిపూర్ణ మాదిరియై యున్నారు (I పేతురు 2:21-23; యోహాను 13:1-15).

2. మనపొరుగింట్లోనే యేసుక్రీస్తు వుంటే మనం ఎట్లు జీవిస్తాము?

3. అంతకంటే దగ్గరగా యేసు మనకున్నారు. ఆయనమన హృదయాల్లో వున్నారు (2 కొరింథీ 13:5; ఎఫెసీ 5:17).

# ౩౦. నా సమస్తము యేసుక్రీస్తే!

## (Jesus is My Every thing!)

**ఆదికాండము 3:15**

**పరిచయము :**

1. బైబిలులో ఆదినుండి అంతము వరకు యేసుక్రీస్తు సింధూరవర్ణ దారముగా (Scarlet Thread) కనబడతారు.
2. బైబిలు యొక్క గుండె యేసుక్రీస్తు. ఆయనలేకుండా అది అర్థరహితమగును.
3. బైబిలు యొక్క కేంద్రము క్రీస్తు యొక్క సిలువ మరియు ఆయన పరిచర్య.
4. బైబిలులో యున్నదంతయు ముందుకు గాని వెనుకకుగాని క్రీస్తుసిలువ వైపే చూచును.

### I బైబిలులో అత్యంత మనోహరప్రకటన-యేసుక్రీస్తు వచ్చుచున్నారు!

A. ఆదికాండము 3:15లో యేసుక్రీస్తు రాకను గూర్చి సూచనప్రాయంగా చెప్పబడినది.

1. ఆదికా 12:1-3లో రాబోవు మెస్సీయను గూర్చిన వాగ్దానము విస్తరించబడినది.
2. బైబిలులో మెస్సీయను గూర్చి ఇంచుమించు 332 ప్రవచనము లున్నాయి (ఉదా : యెషయా 7:14; 53 అధ్యా). అవన్నీ యేసుక్రీస్తులో నెరవేర్చబడ్డాయి.

B. మొదటి శతాబ్ధములో బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చిరాబోవు మెస్సీయ యొక్క మార్గము సరాళము చేసెను (మత్తయి 3:1-3)

### II బైబిలు గొప్ప శుభవార్త ప్రకటించుచున్నది - యేసుక్రీస్తు వచ్చేసారు!

A. రక్షకుడు జన్మించినట్లు దేవదూతలు ప్రకటించారు (లూకా 2:10-11).

B. బాప్తిస్మమిచ్చుయోహాను చేసిన ప్రకటన నెరవేర్పుయేసుక్రీస్తు (మత్తయి 3:13-17; 4:17).

C. యేసుక్రీస్తు బలియాగముగా సిలువపై మరణించగా భూమిపై ఆయన వ్యక్తిగత పరిచర్యముగిసెను (యోహాను 19:30).

D. ఆయన పునరుత్థానుడైనట్లు నిరూపించుట కొరకు ఆరోహణుడు కాక మునుపు కొన్ని దినములమట్టుకు ఇక్కడ యుండెను (అపో.కా. 1:3).

III. **పరలోక చరిత్రను బైబిలు వృత్తాంతముగా వివరించు చున్నది:- యేసు ఆరోహనుడాయెను !**

A. లూకా తాను వ్రాసిన రెండు గ్రంథములలోను యేసుపరమున కారోహణుడగుటను రికార్డు చేసెను (లూకా 24:50-51; అపో.కా. 1:9-11)

B. మన ప్రభువు ఈలోకములో అతి దీనునిగా ఉద్భవించినను, ఆయన మహిమతో విజయోత్సాహముతో నిష్క్రమించెను.

IV. **యేసుక్రీస్తు ఇప్పుడు రాజుగా పాలించుచున్నారు! బైబిలు దీనిని వివరించుచున్నది:**

A. యేసుప్రభువురాజైపాలించునని దేవదూత ముందుగానే తెలియజేసాడు (లూకా 1:22-33).

B. తన రాజ్యము ఈలోక సంబంధమైనది కాదని యేసుప్రకటించారు. (యోహాను 18:36-37).

1. కాలాంతమువరకు యేసు రాజైపాలించును (I కొరింధీ 15:24-38).
2. రాజ్యము, సంఘము అనుపదములను ఒకేదానిని సూచించుటకు యేసుక్రీస్తు పర్యాయ పదములుగా వాటిని వినియోగించారు. (మత్తయి 16:18-19).
3. మనప్రభువు రాజ్యము శక్తివంతము, శాశ్వతము (దానియే 2:44; మార్కు 9:1; రోమా 1:16).

V. **బైబిలు సంతోషదాయకమైన భవిష్యత్తును ఆవిష్కరించుచున్నది - యేసు క్రీస్తు మరల రాబోవు చున్నారు :**

A. యేసుక్రీస్తు రెండవసారి ప్రత్యక్షమగును (హెబ్రీ 9:27–28).

B. ఆయన తన పరిశుద్ధులను పోగుచేసి వారు తనతోయుండుటకు వారిని కొనిపోవును ( I థెస్స 4:13–18; యోహాను 14 :1–3).

**ముగింపు :**

1. బైబిలు అంతాయేసునుగూర్చేయున్నది.
2. మన జీవితాలు కూడా అంతాయేసును గూర్చేయుండాలి.
3. మన జీవితమంతా యేసు చుట్టూ ప్రదక్షిణం చేయాలి.
4. మన జీవనశైలికి, నిర్ణయ విధానలకు యేసుక్రీస్తు ఆధారమై యుండాలి! యేసుక్రీస్తు తనవారి కొరకు మరల వచ్చుచున్నారు. ఆయన నీ కొరకు వచ్చుచున్నారా?
   రక్షింపబడుటకు క్రీస్తుసిలువవైపుచూడుము (కొలస్స 1:20–21).
   యేసు క్రీస్తును ధరించుకొనియుంటే నిత్య విశ్రాంతికొరకు ఎదురుచూడుము (హెబ్రీ 4:9; గలతీ 3:27).

# 31. యెహోవా నాప్రాణ దుర్గము

## (The Lord is the Strength of My Life)

### కీర్తన 27:1

**పరిచయము :**

1. ప్రజలు శక్తికొరకు రకరకాల సంగతులపై ఆధారపడుదురు.

   a) అనేకులు బంధుమిత్రుల యొద్ద పలుకుబడికొరకు ప్రయత్నించుదురు.

   b) అక్రమము చేయువారికి మద్యపానీయము రహస్య శక్తిగా అగుపడును.

   c) అయితే “సఫలుడగు ప్రతి పురుషుని వెనుక ఒకస్త్రీయున్నదనేది” విశ్వ విఖ్యాతమైన నానుడి.

   d) జీవితంలో శక్తికొరకు సహజంగా ప్రజలు వివిధ సంగతుల నెంచుకొంటారు.

2. అయితే మానవుడు శక్తికొరకు దేనిని లేక ఎవరిని ఆశ్రయించాలి?

   a) పలుకుబడి వలన వచ్చు శక్తి తాత్కాలికము.

   b) మద్యపానము, మాదకద్రవ్యముల భ్రమకలిగించు బలము పాపయుక్తము.

   c) జీవిత భాగస్వామిపై శక్తికొరకు ఆధారపడుట బలహీనము.

   d) శక్తికొరకు మానవులు ఆశ్రయించు భూసంబంధ సంగతులన్నియు తాత్కాలికము, అశాశ్వతము. శాశ్వతశక్తి నిత్య గమ్యనిర్దేశము క్రీస్తులోనే సాధ్యము.

I. **యెహోవాయే వెలుగు :**

A. యేసువెలుగైయున్నారని అనేక లేఖనములు చెప్పుచున్నవి.

1. సుమెయోనను ప్రవక్త బాలుడైన యేసు అనేకులకు వెలుగుగా యున్నారని చెప్పెను (లూకా 2:32).
2. తాను లోకమునకు వెలుగైయున్నానని యేసుక్రీస్తు తన్నుగూర్చి

చెప్పుకొనెను (యోహాను 8:12; 9:5).

3. పాతనిబంధన ప్రవచనములు యేసును వెలుగుగా చూపుచున్నాయి. (యెషయా 49:6; 58:8).
4. యేసుక్రీస్తు నిత్యవెలుగుగా ప్రవచింపబడ్డారు (యెషయా 60:19-20; మలాకీ 4:2).

B. తండ్రియైన దేవుడు కూడ వెలుగుగా చెప్పబడ్డారు. యిదిదైవ లక్షణము.

1. తండ్రి కుమారునితో కలసి పరలోకములో వెలుగును ప్రసరింతురు (ప్రక21:23).
2. దేవుడు జ్యోతిర్మయుడగు తండ్రియని పిలువబడ్డారు (యాకోబు 1:17).
3. "దేవుడు వెలుగైయున్నారు" (I యోహాను 1:5).

C. క్రీస్తునను కరించు క్రైస్తవులు కూడ వెలుగైయున్నారని చెప్పబడినది.

1. క్రైస్తవులు ఈలోకమునకు వెలుగైయున్నారు (మత్తయి 5:14-16; ఫిలిప్పీ 2:15).
2. క్రైస్తవులు వెలుగు కుమారులైయున్నారు ( I థెస్స 5:5); యోహాను 12:36; ఎఫెసీ 5:8).
3. క్రైస్తవులుగా మనం వెలుగులోనడువ వలసిన బాధ్యత కలిగియున్నాము (I యోహాను 1:7; యెషయా 2:5).

D. అందరు వెలుగు వైపునకు తిరుగువలసియున్నది (I యోహాను 1:7; యెషయా 2:5).

1. కీర్తన 119:105, 130 దేవుని వాక్యము వెలుగైయున్నదని చెప్పుచున్నది.
2. అపొ.పౌలు వలె చీకటిలోయున్న వారిని వెలుగులోనికి నడిపించ బాధ్యతగలవారమైయున్నాము. (అపొ. కా. 26:18).

## II. యెహోవా యే నా రక్షణ:

A. యేసుక్రీస్తు వలననే మానవులకు రక్షణయున్నది.

1. మనప్రభువు తన స్వరక్తముతో సంఘమును కొన్నారు (అపొ.కా. 20:28).
2. యేసు ప్రభువు మాత్రమే నిత్యజీవవపుమాటలు కలిగియున్నారు (యోహాను 6:68).
3. తనకు విధేయులైన ప్రతివారిని యేసుక్రీస్తు రక్షించును (హెబ్రీ 5:8-19).
4. దేవుని కుమారుడు భూమిపై ఆత్మలను రక్షించు నిమిత్తము పరలోకము విడిచి వచ్చారు (లూకా 19:10; యోహాను 3:17).

B. రక్షణ నిమిత్తము యేసు తప్ప వేరొక ఆధారము మనకులేదు.

1. రక్షింపబడగోరు వాడెవడైనా యేసుద్వారానే రక్షింపబడవలెను (అపొ.కా. 4:12).
2. యేసుక్రీస్తు ఒక్కడు మాత్రమే తండ్రియైన దేవుని యొద్ద మన మధ్యవర్తిగా యున్నారు (I తిమోతి 2:5).
3. సంఘము రక్షించునది కాదుగాని రక్షింపబడినవారే సంఘమగుదురు (అపొ.కా. 2:47).
4. మానవ జ్ఞానము చొప్పున ఎవడు రక్షింపబడజాలడు. అది కేవలము విభజనలకు దారితీయును (I కొరింధీ 1:10-13).

C. పురాతన లేక ఆధునిక అబద్ధ ప్రవక్తలలో ఎవడును రక్షింపజాలడు. బయలు ప్రవక్తలవలె వారందరును కూలుదురు (I రాజులు 18 అధ్యా).

## III. **నేనెవరికి భయపడుదును?**

A. యిది అతిపరిశుద్ధ దేవునిని గూర్చిన భయము.

1. యిది కీర్తన 111:9లో చెప్పబడిన దేవుని గూర్చిన భక్తి, భయము.
2. యిదేమాట కీర్తన 111:5, 10లో కనబడును.
3. గనుక నేనెవరికి భయపడాలి?

B. నిస్సందేహముగా దేవుని యెడల మనము గొప్ప భయభక్తులు కలిగియుండాలి.

1. కీర్తన 111:9ల దేవుని యొక్క తత్వము వర్ణించుచున్నవి. ఆయన పరిశుద్ధుడు, పూజ్యనీయుడు.
2. "లోకులందరు యెహోవాయందు భయభక్తులు నిలుపవలెను" అని కీర్తన 33:8 చెప్పుచున్నది.
3. దేవుని నెరిగిన పరిశుద్ధులందరు ఆయనకు మిక్కిలి భయపడుదురు (కీర్తన 89:7).
4. తన ప్రజలు ఆయనకు భయపడాలని దేవుడు కోరుచున్నారు (ద్వితీ 10:12-13).
5. తీర్పు రాబోవుచున్నది గనుక దేవునికి భయపడాలి (ప్రసంగి 12:13-14; యెషయా 8:13).
6. క్రైస్తవులు దేవునికి భయపడాలని క్రొత్తనిబంధన బోధించుచున్నది (I పేతురు 1:17; 2:17; హెబ్రీ 12:28; మత్తయి 10:28)
7. దేవునికి భయపడుటవలన ఆయన బిడ్డలు యితర దేవుండ్లకు దేవతలకు పూజచేయరు (యెహో 24:14).

C. దేవుని భయము వలన మనం ఎల్లప్పుడు ఆయనకు నమ్మకముగా యుందుము.

1. ఆయనకు భయపడువారి యెడల దేవుని కృపమెండుగా యుండును (కీర్తన 147:11; లూకా 1:50).
2. ఆయనకు నిజముగా భయపడు జనాంగములను, వ్యక్తులను దేవుడు కాపాడును (అపో.కా. 10:35).

D. మనందేవుని యెడల భయభక్తులు కల్గియుండుట ముఖ్యము. మరియు యితరులను కూడ గౌరవించుట అవశ్యకము.

1. బిడ్డలు తలిదండ్రులను గౌరవించాలి, సన్మానించాలి (లేవీ 19:3).
2. మనపాలకులను మనం గౌరవింప బాధ్యులం (రోమా 13:1; I పేతురు 2:17).
3. క్రైస్తవులు క్రీస్తు రక్తముతో కొనబడిన సంఘమును గౌరవించాలి (అపో.కా. 20:28; ఎఫెసీ 3:10-11).

4. మానవులందరు దేవునికి భయపడాలి (రోమా 1:16; ప్రక 22:18-19).

## IV యెహోవా నాప్రాణ దుర్గము :

A. దేవుని యొక్క పరిపూర్ణ శక్తి మానవుని బలహీనతలలో బలపరచును

1. బలహీనులై నిస్సహాయ స్థితిలోయున్న ఇశ్రాయేలీయులు రక్షించబడిరి, ఐగుప్తీయులు ఎర్రసముద్రములో మునిగిపోయిరి. తదుపరి ఇశ్రాయేలీయులు దేవుని బలమును బట్టిస్తుతి చెల్లించిరి (నిర్గమ 15:2).
2. దేవుని శక్తివలన బలహీనులైన ఇశ్రాయేలీయులు కానానును జయించిరి (ద్వితీ 7:17-24).
3. అపోస్తలుడైన పౌలు తనబలహీనతలలో దేవునిశక్తిపై ఆధారపడెను (2 కొరింధీ 12:9-10).
4. మానవుని ఉద్దేశ ప్రకారము దేవునికేమైనా బలహీనతయుంటే అదిమానవుని బలముకంటె బలమైనది. (I కొరింధీ 1:25)

B. మానవుడు నిజమైన దేవునిశక్తిపైననే ఆధారపడవలయును.

1. దావీదు మహారాజు దేవుని బలముపై ఆధారపడెను (2 సమూ 22:33).
2. అందుకే " యెహోవా నా ఆశ్రయము, నాకేడెము" అని అతడు చెప్పాడు (కీర్తన 28:7-8).
3. "దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు" (కీర్తన 46:12; 73:26; 81:1; 84:5; 89:21; యెషయా 49:5).

C. దేవుని యొక్క శక్తిమానవునికి లభించుచున్నది.

1. మనలను బలపరతునని దేవుడు వాగ్దానము చేసారు (కీర్తన 41:10).
2. తనను బలపరచునట్లు అపో.పౌలు యేసుక్రీస్తుపై ఆధారపడెను (ఫిలిప్పీ 4:13).

3. తమ జీవితాలలో పనిచేయుదేవుని శక్తిని గూర్చి రెండు నిబంధనలు తెలుపుచున్నాయి (దానియే 11:32; ఎఫెసీ 3:16; కొలస్స 1:9–11).

## V. నేను ఎవరికి భయపడుదును?

A. దేవునిబిడ్డ మానవులకు భయపడవలసిన పనియేమీలేదు.

1. భౌతికంగా కాకపోయినా యేసుక్రీస్తు ఆత్మీయంగా సహాయం చేస్తారు (మత్తయి 10:28).
2. మరణం సంభవించినను ఆయనకు నమ్మకముగా యుంటే మనకు నిత్యజీవ కిరీటం లభించును (ప్రక 2:10).
3. ఈలోకంలో శ్రమలు సంభవించినా, కలుగబోవుబహుమానము వలన క్రైస్తవుడు ఆనందముతో పట్టుదల కలిగియుండును (I పేతురు 3:14; 4:12–16).

B. అయితే పాపములో పడుదేవుని బిడ్డయైనవాడు భయపడవలసినది ఎంతోయున్నది.

1. సువార్తకు విధేయులుకాని వారితోబాటు, అవినీతిపరుడైన దేవుని బిడ్డను కూడ యేసుక్రీస్తు శిక్షించును (మత్తయి 10:28; 2 థెస్స 1:7–9).
2. అవినీతిపరులైన దేవుని బిడ్డలపై యేసుక్రీస్తు పగతీర్చుకొనును (హెబ్రీ 10:30–31).
3. తీర్పునాడు అక్రమకారులందరు నరకములో పడవేయబడుదురు (ప్రక 20:12–15; 21:8).

C. అవినీతిపరులు ప్రభుత్వమును గూర్చి కూడ భయపడవలెను.

1. దేవుని యొక్క అనుమతిని బట్టి ప్రభుత్వము నేరస్తులను శిక్షింతురు (రోమా 13:1–7).
2. క్రైస్తవులు ప్రభుత్వమునకులోబడవలెను. అదివారి బాధ్యత (తీతు 3:1; I పేతురు 2:13–14, 17).

3. చారిత్రాత్మకంగా నేరస్థులకు శిక్ష తక్షణమే సంభవించును (లేవీ 20:9-16; నిర్గ 21:12, 16-17).

**ముగింపు :**

1. క్రైస్తవునికి సమస్తము దేవుడే.
2. క్రైస్తవుడు దేవునిపై సమస్తానికి ఆధారపడవలెను.
3. దేవునిపై ఆధారపడకపోతే, తదనంతరము సంభవించే నిత్యజీవిత నిరీక్షణయుండదు.
4. అందువలననే దావీదు “యెహోవా నాకు వెలుగును రక్షణయునైయున్నాడు. నేను ఎవరికి భయపడుదును?” అని యుక్తముగానే చెప్పాడు (కీర్తన 27:1).

# 32. దేవా నాపక్షమున నుండుము

**(Be with me Lord)**

**2 దినవృ 15:2**

**పరిచయము :**

1. a) యూదా రాజులలో ఆసానీతిగలరాజు. అతడు యూదులను 41 సంవత్సరముల మట్టుకు పాలించాడు. మరియు దేశమందలి విగ్రహారాధన సంబంధమైన బలిపీఠములను నాశనం చేసాడు. (II దినవృ 14-16 అధ్యా, 14:3).

   b) అతడు యూదా దేశములో ప్రాకారములు గల పట్టణములను నిర్మించాడు (14:6).

   c) ఆసా యేలుబడిలో యుద్ధములు లేక ఎక్కువ కాలము నెమ్మదిగా యున్నను, అతడు చేసిన యుద్ధములలో యూదాదేశము విజయము సాధించెను. ఏలయనగా దేవుడు వారితో యుండెను (14:6, 9-15).

   d) అయితే అతని ఏలుబడి చివరిదశలో యుద్ధములో సహాయముకొరకు ఆసా దేవునిపైగాక ఒక అన్యదేశరాజునాశ్రయించెను. తత్ఫలితముగా అతడు దేవుని ఆదరణను కోల్పోయెను (II దినవృ 16 అధ్యా).

2. ప్రవక్తయైన అజర్యా రాజైన ఆసాకు యేమిచెప్పెనో అది దేవునితో గల సబంధము విషయములో మనకును వర్తించును (2 దిన 15:2).

   a. మీరు దేవునితోయుండిన యెడల ఆయన మీతో ఉండును.

   b. మీరు ఆయన యొద్ద విచారణ చేసిన యెడల ఆయన మీకు ప్రత్యక్షమగును.

   c. మీరు ఆయనను విసర్జించిన యెడల ఆయన మిమ్మును విసర్జించును.

I. **మీరు యెహోవా పక్షపువారైన యెడల ఆయన మీ పక్షమున నుండును.**

   A. దేవా నా పక్షమున నుండుము అనునది షరతులతోకూడినది.

      1. దేవుని మార్గములలో మానవుడు నడుచుకొనబాధ్యుడు, అతడు

వాటిలో నిలిచియుండాలి. దేవుడు మానవుల మార్గములలో నడువడు (యెషయా 2:2–3).

2. మానవుడే దేవుని నుండి తొలగిపోయాడు, గనుక అతడు దేవునితో సమాధాన పడవలెను (ఎఫెసీ 2:16; కొలస్స 1:20–22).

B. దేవుడు మనపక్షమున నుండగా మనకు విరోధముగా ఎవడును ఉండనేరడు (కీర్తన 124:1–8; రోమా 8:31).

1. కూషీయుల విస్తారమైన సైన్యములచేతిలో ఓడిపోకుండా దేవుడు ఆసాకు సహాయము చేసారు (2 దినవృ 14:9–15).

2. అదేరీతిగా క్రైస్తవులు తమశ్రమలలో కృంగిపోకుండా తండ్రియైన దేవుడు యేసుక్రీస్తు ద్వారా మనకు సహాయము చేయును. (ఫిలిప్పీ 4:13).

C. కొందరితో దేవుడు ఎన్నడు ఉండియుండలేదు.

1. ప్రతి అబద్ధబోధను, సంఘమును దేవుడు పెల్లగొట్టును (మత్తయి 15:9,13).

2. అబద్ధ బోధకులు, ప్రవక్తలు, ఉపదేశకులతో దేవుడు ఎప్పుడు ఉండరు (I యోహాను 4:1; రోమా 16:17–18).

## II. మీరు ఆయన యొద్ద విచారణ చేసిన యెడల ఆయన మీకు ప్రత్యక్షమగును.

A. పై మాటలు మనకు నిరీక్షణ ఆదరణనొసగుచున్నవి.

1. మానమాయనను వెదకిన యెడల దొరకుదునని యేసుప్రభువు మనకు వాగ్దానము చేసియున్నారు (మత్తయి 7:7–8; 6:33).

2. మానవులందరు దేవుని కనుగొనగలరు, అయినా అందరికీ దేవుడు దొరుకరు ( I దినవృ 28:9).

B. దేవుని కనుగొనుట షరతులతోకూడినది.

1. మనము దేవుని వెదకని యెడల ఆయనదొరుకరు.

2. సరియైన విధానములో మనము దేవుని వెదకని యెడల ఆయన

దొరుకరు. కొందరు బైబిలుకు బదులు మానవకల్పిత సిద్ధాంతములు, మార్గములలో వెదుకుదురు ఆయన వారికి లభించరు.

III. **మీరు ఆయనను విసర్జించిన యెడల ఆయన మిమ్మును విసర్జించును.**

A. దేవుని నుండి ఎవరు వైదొలగుతారో, వారి నుండి ఆయన వైదొలగును.

1. పాపమువలన ఆత్మలు దేవునినుండి దూరమైపోతాయి (యెషయా 59:1-3).
2. దేవుడు పాపుల మనవి నాలకించరు (యోహాను 9:31).

B. అనేకుల నుండి దేవుడు వైదొలగిపోయారు.

1. ఆయన యూదుల దేశములగు ఇశ్రాయేలు, యూదా దేశములనుండి తొలగిపోయారు. వారిని బానిసత్వమునకు అప్పగించారు.
2. బైబిలులో కనబడు అనేక వ్యక్తుల నుండి దేవుడు వైదొలగిపోయారు.
3. దేవుడు నేడుకూడా కొందరినుండి వైదొలగిపోయారు (కొలస్స 2:23).

**ముగింపు :**

1. మనము దేవునితో ఉండకుండా ఆయనమనతో యుండాలని అడిగే హక్కు మనకు లేదు (లూకా 6:46).
2. ఆయన దొరుకుచోట వెదకకుండా ఆయనను కనుగొనాలని ప్రయత్నించడం వ్యర్థము.
3. దేవుని నుండి తొలగిపోవు వారి నుండి ఆయన తొలగిపోవును.

**ఆహ్వానము :**

1. దేవుని షరతులను బట్టి ఆయన యొద్దకువచ్చువారిని ఆయన సంతోషముతో అంగీకరించును, వారి యొద్దకు వచ్చును.
2. తమపాపములు శుద్ధిచేయబడునట్లు క్రైస్తవేతరులు యేసునందు విశ్వాసముంచి, పాపముల విషయమై మారుమనస్సుపొంది బాప్తిస్మము పొందవలెను.
3. పాపము చేసిన క్రైస్తవులు మారుమనస్సు పొంది, ప్రార్థన చేయవలెను (అపొ.కా. 8:22).

# ౩౩. ఖాళీ సమాధి యొక్క సువార్త

## ( The Gospel of the Empty Tomb)

**(I కొరింథీ 15:1-4; 12-23)**

**పరిచయము :**

1. క్రైస్తవ్యము ప్రపంచములోయున్న మతములన్నిటికంటె అత్యంత ప్రత్యేకమైనది ఏలయనగా దాని స్థాపనకర్త యొక్త సమాధి ఖాళీగాయున్నది.

   a. ప్రపంచమందలి ప్రాముఖ్యమత స్థాపకుల శవములు వారిని పాతిపెట్టిన సమాధులలో ఇంకా వున్నాయి. కాలమును బట్టి అవి క్షీణించుట చేత ఈ జీవిత నిరీక్షణను గాని, నిత్యజీవిత నిరీక్షణనుగాని అవి యేమీ అందించలేకుండా వున్నాయి.

   b. యేసుక్రీస్తు సమాధినుండి మరలా అక్కడికి చేరుకొనకుండా తిరిగి లేచారు. ఆయన ఈరోజున కూడ సజీవుడై యున్నారు. అందువలన ఆయన మనకు ఇహలోక జీవితానికి తదుపరి నిత్యజీవితానికీ నిరీక్షణ నొసగుచున్నారు.

2. క్రైస్తవ్యమంతయు యేసుక్రీస్తు పునరుత్థానముపై ఆధారపడియున్నది.

   a. యేసుక్రీస్తు సమాధినుండి తిరిగి లేపబడి యుండకపోతే క్రైస్తవ్యమే లేదు.

   b. యేసుక్రీస్తు సమాధినుండి తిరిగి లేచియుండకపోతే ఒకప్పుడు నిరుత్సాహ పడిన ఆయన శిష్యులు, అపొస్తలులు ఆయనను, ఆయన బోధను ఎప్పుడో త్యజించియుందురు.

   c. యేసుక్రీస్తు సమాధినుండి తిరిగిలేచియుంకపోతే, క్రొత్తనిబంధన ఉండి యుండకపోవును, పాతనిబంధన అసంపూర్తిగా ఉండియుండును, నిష్ప్రయోజనకరమైనదైయుండును.

3. ప్రతి ఆత్మీయ వాగ్దానము, దేవుని యొక్క తత్వము, యేసుక్రీస్తు యొక్క దైవత్వము, రక్షించుటకు ఆయనకున్న అధికారము మొదలగునవన్నీ యేసుక్రీస్తు యొక్క పునరుత్థానముపై ఆధారపడియున్నవి.

a. ఆదికాండము 3:15లో చెప్పబడిన మొట్టమొదటి ఆత్మీయ వాగ్దానము, మరియు ఆదికా 12:1-3లో అబ్రహాముకు చేయబడిన వాగ్దానము, రాజ్యస్థాపన కొరకు చేయబడిన ప్రతి వాగ్దానము క్రీస్తు మృతులలోనుండి లేపబడి యుండకపోతే అవి కేవలము వ్యర్థము (దానియేలు 2; యెషయా 2; యోవేలు2).

b. యేసుక్రీస్తు మృతులలోనుండి లేపబడియుండకపోతే మన సర్వజ్ఞాని, నీతిగల న్యాయాధిపతియైన దేవుడు మోసగాని వలె అగుపడును.

c క్రీస్తు పునరుత్థానము జరుగకపోతే మన రక్షకుడు ఒక అబద్ధికుడును, వేషధారియునగును.

d క్రీస్తు పునరుత్థానము లేకపోతే సువార్త శుభవార్త కానేకాదు.

4. బైబిలుబోధయగు నిత్యగమ్యము, మరణము, రెండవరాకడ, పరలోకము, నరకము, కడవరితీర్పు, దేవుని సర్వాధికారము మొ॥గునవన్నీ పునరుత్థానము లేకపోతే కూలిపోవును.

a. పునరుత్థానము లేకపోతే నిత్యగమ్యం అంటూయేమీలేకపోవును.

b. పునరుత్థానము లేకపోతే సమాధియనంతరము యేమీలేకపోవును.

c. రెండవరాకడ యుండకపోవును.

d. తీర్పువుండకపోవును.

e. దేవుని అధికారమును మానవుడు స్వీకరించు ఆధారము యేమీ లేకపోవును.

5. పాతనిబంధన మెస్సీయ తిరిగి లేచునని ప్రవచించినది

6. సువార్తల రికార్డు, అపొస్తలుల కార్యముల గ్రంథము పునరుత్థానుడైన మెస్సీయను గూర్చి తెలియజేయుచున్నది.

7. మెస్సీయ తిరిగివచ్చునని క్రొత్తనిబంధన ప్రవచించుచున్నది.

I. **యేసుక్రీస్తు యొక్క మరణము, సమాధి, పునరుత్థానములు ప్రవచనముల యొక్క ముఖ్యాంశములు:**

A. యేసుక్రీస్తు పునరుత్థానము ఆదికా 3:15లో మొదటిసారిగా ప్రవచింపబడినది.

1. ఆ ప్రవచనము పాతనిబంధన కాలమంతటిలోను కనుమరుగుగా యుండి, మర్మముగానేయుండిపోయెను.
2. దేవుని విమోచనా సంకల్పము యేసుక్రీస్తు ద్వారా దేవుడు బయలు పరచేవరకు మర్మముగానే యుండెను (రోమా 16:25; I కొరింధీ 2:7; ఎఫెసీ 3:4, 9; కొలస్స 1:27; 4:3; I తిమో 3:16).

B. కీర్తన 16:10లో యేసుక్రీస్తు పునరుత్థానమును గూర్చిన మరియొక ప్రవచనమున్నది.

1. పరిశుద్ధాత్మవేశమువలన కీర్తన 16:10లోని ప్రవచనము క్రీస్తుకు వర్తించునని అపొ. పేతురు స్పష్టముచేసెను. (అపొ. కా. 2:27).
2. అది యేసుక్రీస్తులో నెరవేరేవరకు కీర్తన 16:10 ఒక మర్మముగానే యుండిపోయెను.

C. యేసుక్రీస్తు తన పునరుత్థానమును గూర్చిప్రవచించెను.

1. కొన్నిసార్లు ఆయన ప్రవచనములు వరుసగానుండెడివి. జనులు అపార్థము చేసికొనేవారు (యోహాను 2:18–22).
2. కొన్నిసార్లు ఆప్రవచనము విపులముగాను, అపార్థము చేసికొన వీలులేకుండా యుండేది గాని విననివారు నమ్మలేకపోయేవారు (మత్తయి 16:21–23; 20:17–19; 26:32; మార్కు 9:9; 14:28).

D. మోషేయు ప్రవక్తలును యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమును గూర్చి ప్రవచించారని అపొ. పౌలుచెప్పాడు (అపొ.కా. 26:22–23).

E. యేసుక్రీస్తు పునరుత్థానమును గూర్చి అసంఖ్యాకమైన పరోక్ష ప్రవచనములు పాతనిబంధనలో యున్నాయి.

1. మెస్సీయ యొక్క విజయవంతమైన మరణము ఆయన పునరుత్థానమును పరోక్షముగా ప్రవచించినది.

2. యేసుక్రీస్తు పాపపరిహారార్థ బలిగాయున్నారని చెప్పే లేఖన భాగములు ఆయన పునరుత్థానమును గూర్చి పరోక్షముగా చెప్పుచున్నవి.

3. యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమును సూచించు ప్రవచనముల మాదిరిగా యెషయా 53:10-12 యున్నది.

II. **యేసుక్రీస్తు పునరుత్థానము క్రొత్తనిబంధన యొక్క ప్రాథమిక బోధయైయున్నది. :**

A. పునరుత్థానుడైన యేసును గూర్చి పేతురు ప్రకటించాడు (అపొ.కా. 2:23-24).

1. మొట్టమొదటి సువార్త ప్రసంగము యొక్క ముఖ్యాంశమే పునరుత్థానము.

2. రెండవ సువార్త ప్రసంగములో కూడ యేసు యొక్క పునరుత్థానమే ముఖ్యాంశము.

3. సమాజమందిరము యెదుట అపొస్తలులు ముఖ్యముగా యేసు క్రీస్తు పునరుత్థానమును గూర్చి వక్కాణించారు (అపొ.కా. 4:9-10).

4 అన్యజనులు మొదటిసువార్త ప్రసంగము యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమే (అపొ.కా. 10:39-41).

5. పేతురు వ్రాసినమొదటి పత్రికలో కూడ అతడు క్రీస్తు పునరుత్థానమును గూర్చి బోధించాడు ( I పేతురు 1:3; 3:18).

B. పునరుత్థానుడైన ప్రభువును గూర్చియే అపొస్తలులందరు బోధించిరి (అపొ.కా. 4:33).

C. సువార్తికుడైన స్తెఫను పునరుత్థానుడైన క్రీస్తును గూర్చి బోధించగా ఆగ్రహముతో నిండుకొనిన జనసమూహము రాళ్లురువ్వి అతని చంపిరి (అపొ.కా. 7:52, 55-60).

D. అపొ.పౌలుకూడ పునరుత్థానుడైన యేసును గూర్చి బోధించాడు.

1. పిసిదియలోని అంతియొకయలో అపొ.పౌలు పునరుత్థానమును గూర్చి బోధించాడు (అపొ.కా. 13:30-34, 37).
2. థెస్సలోనికయులో యున్న యూదులకు వారి సమాజ మందిరములో పౌలు పునరుత్థానమును ప్రకటించాడు (అపొ.కా. 17:1-3)
3. రోమాలోని క్రైస్తవులకు పునరుత్థానమును గూర్చి పౌలు వ్రాసాడు (రోమా 1:4; 4:25; 6:4,9; 10:9).
4. కొరింథులోని క్రైస్తవులకు కూడ పౌలు క్రీస్తుపునరుత్థానమును గూర్చివ్రాసాడు (I కొరింథీ 15:1-23).
5. పునరుత్థానుడైన క్రీస్తును గూర్చి పౌలు రాజులకు, అధిపతులకు, జన సమూహమునకు వ్రాసాడు (అపొ.కా. 22:6-10; 23-6; 24:21; 26:22-23).

## III **యేసుక్రీస్తు పునరుత్థానమే పునరుత్థాన శక్తి :**

A. పునరుత్థాన శక్తి యేసుక్రీస్తుతో ఆరంభమాయెను (యోహాను 10 : 17-18).

1. ఆయన స్వశక్తినిబట్టియే యేసు తన ప్రాణము పెట్టెను.
2. ఆయన స్వశక్తిని బట్టియే యేసు తిరిగిలేచెను.
3. ఆయన స్వశక్తిని బట్టియే యేసు తన మరణ పునరుత్థానమును గూర్చి ముందుగానే ప్రవచించెను.
4. ఆయన స్వశక్తిని బట్టియే యేసు మరెన్నడు మరణించకుండునట్లు చావునుజయించి తిరిగిలేచెను!

B. క్రీస్తు పునరుత్థానశక్తి క్రొత్త నిబంధన ముఖ్యబోధయైయున్నది (ఫిలిప్పీ 3:10-11).

C. క్రీస్తు పునరుత్థాన శక్తియే సువార్తకు బలము నిచ్చుచున్నది. (I కొరింథీ 15:1-23).

1. పునరుత్థానమువలన రక్షణ సాధ్యమాయెను.

2. ప్రవచనముల విషయమై పాతనిబంధన యదార్థమని నిరూపించబడెను.

3. పునరుత్థానసాక్షులు సువార్త ప్రకటించు అవకాశము కలిగి యుండిరి (5-8 వచ)

4. క్రైస్తవ విశ్వాసము నమ్మదగినదని క్రీస్తుపునరుత్థానము నిరూపించుచున్నది.

5. పునరుత్థానము వలన సువార్త ప్రకటింప వీలయ్యెను (14-15 వచ).

6. పునరుత్థాన శక్తివలన పాపక్షమాపణ లభించును (17వ)

7. పునరుత్థాన శక్తివలన క్రైస్తవులు క్రీస్తు యొక్క రెండవ రాకడ కొరకు ధైర్యము వహింతురు (24-28)

IV. **క్రీస్తుపునరుత్థానమును గూర్చిన విశ్వాసము, బోధ సహవాస పరీక్షలలో నిలిచియున్నది.**

A. క్రీస్తు యొక్క పునరుత్థానమును విశ్వసించాలి.

1. పేతురు బోధించకముందునుండే యూదులు దేవుని యందును క్రీస్తు యొక్క మానవత్వమునందును విశ్వసించారు.

2. మొట్టమొదటి సువార్త ప్రసంగము యొక్క ముఖ్యాంశము క్రీస్తు యొక్క పునరుత్థానమే.

3. యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమును బట్టి అనేకులైన యూదులు వెనుకాడారు.

4. గాని పెంతెకొస్తునాడు మూడువేలమంది దానిని అంగీకరించారు.

B. క్రీస్తు యొక్క పునరుత్థానము విశ్వాసమునకు, ఒప్పుకోలుకు ముఖ్య ఆధారము (రోమా 10:9-10).

1. యేసుదేవుని కుమారుడని ఒప్పుకొనడానికి ఆధారమేఆయన యొక్క పునరుత్థానము (మత్త 10:32; అపో. కా. 8:37).

2. మృతులలోనే ఉండిపోయిన రక్షకుని గూర్చి ఒప్పుకొంటే

ప్రయోజనము యేమీవుండదు.

V. **క్రైస్తవ్యము యొక్క శత్రువులు పునరుత్థానమును కించపరచడానికి అనేక ప్రయత్నములు చేసారు.**

A. క్రైస్తవ్యము యొక్క శత్రువులు క్రీస్తుపునరుత్థానము యొక్క ప్రాముఖ్యతను గమనించారు, క్రైస్తవ్యమంతా క్రీస్తుపునరుత్థానము మీదనే ఆధారపడియున్నది.

B. క్రీస్తుస్పృహకోల్పోయెననే సిద్ధాంతముపై విమర్శకులు ఆధారపడతారు. పెంతెకొస్తునాడు పేతురు ప్రసంగించుచుండగా క్రీస్తు శరీరమును ప్రదర్శించి యుండేవారు.

నాటితో క్రైస్తవ్యము అక్కడికక్కడే అంతమయ్యివుండేది.

C. క్రీస్తు శత్రువులు ఆయన శరీరమును దొంగిలించిరి యని క్రైస్తవ వ్యతిరేకులు చెబుతారు.

1. నిజానికి క్రీస్తు శత్రువులు ఆయన శరీరము సమాధిలోనే యుండాలని కాంక్షించారు. సమాధిదగ్గర కావలివారిని ఏర్పాటు చేయించారు. (మత్తయి 27:62-66).
2. యేసుయొక్క శత్రువులు ఆయన శరీరము ఎత్తికొనిపోయియుంటే ఆయనను ఎవరు బాగుగాఎరుగుదురో వారు ఆయనను చూచారు, విన్నారు, ఆయనతో భుజించారు. వారిలో ఆయన తల్లియు అపొస్తలులును వున్నారు (లూకా 24:42-43; యోహాను 21).
3. ప్రభువుతన శిష్యులకు పలుప్రదేశాలలో, పలు సమయాల్లో 40 దినముల మట్టు అగుపడుచునుండిరి.
4. యేసు తిరిగిలేవకపోయినను ఆయన లేచారనే భ్రాంతిలో శిష్యులుండిన యెడల, యేసుయొక్క శరీరాన్ని యూదుల పెద్దలు అధికారులు వారికి చూపించి యుండేవారు.

D. శిష్యులు ఆయన శరీరమును దొంగిలించారనునది మరొక పురాతన అసత్యప్రచారమైయున్నది.

1. ఈ అబద్ధము యూదుల నాయకులలో ఆరంభమయ్యింది. వారు సమాధిదగ్గర కావలియున్న వారికి ద్రవ్యమిచ్చి, వారు నిద్రపోవు చుండగా శిష్యులు ఆయన శరీరమును ఎత్తికొని పోయారని చెప్పమన్నారు (మత్తయి 28:11-15).
2. నిద్రపోవు సాక్షుల మాటలను ఏ న్యాయస్థానము అంగీకరించదు.
3. సమాధికి కావలియున్న రోమా సైనికులను ఎదిరించడానికి శిష్యులకు సరిపడినంత ధైర్యము లేదు, రక్షకుడు ఇంకా బ్రదికియుండగానే శిష్యులందరు అటుయిటు పారిపోయారు.
4. పునరుత్థాన దినమందు నిజానికి శిష్యులు బహుభీతితో ఒక గదిలో దాగుకొని యుండిరి (యోహాను 20:19).
5. శిష్యులు గనుక నిజంగా యేసుశరీరమును దొంగిలించియున్న యెడల, సైనికులకు ఎవరు లంచము ఇయ్యనక్కరలేదు.
6. శిష్యులు నిజంగా క్రీస్తుశరీరమును ఎత్తికొని పోయివుంటే, ఆయన పునరుత్థానమును గూర్చి అసత్యసాక్ష్యమిచ్చుచుంటే వారు ఎవ్విధమైన హింసను, మరణమును ఎదుర్కొనక పోవుదురు.
7. శిష్యులు శరీరమును దొంగిలించలేదనునది విదితమే.

E. స్త్రీలు యేసు సమాధినిగాక వేరొక సమాధిని దర్శించిరనునది మరొక సిద్ధాంతము.

1. తాముప్రేమించిన వారి సమాధిని ప్రజలు అంతత్వరగా మరచిపోరు.
2. అరిమతయి యోసేపు తాను తొలిపించుకొనిన సమాధి ఎక్కడ వుండెనో మరచిపోలేదు.
3. యేసుతల్లియైన మరియయు, మగ్ధలేనే మరియయు యేసు సమాధిచేయబడిన ప్రదేశమును నిశితముగా పరీక్షించారు (మార్కు 15:47; లూకా 23:55).

F. ప్రజలను యేసుశిష్యులు బాహాటముగా మోసగించారు అని మరికొందరు చెబుతారు.

1. ఈ సందర్భములో కూడ యేసుశత్రువుల, యూదుల నాయకులు పునరుత్థానము చెందని ఆయన శరీరమును ప్రదర్శించియుండాలి. గాని వారట్లు చేయలేదు.
2. క్రీస్తు తిరిగిలేచారని బోధించుటవలన శిష్యులు గొప్పహింసను మరణమును సయితము సహించారు. అది అబద్ధమైతే వారు ప్రాణాలెందుకు కోల్పోతారు? (I కొరింథీ 4:9-13; 2 కొరింథీ 11:23-28).

G. యేసుప్రభువు తిరిగి లేచారని శిష్యులు తమకుతామే మోసపోయారని మరి కొందరు చెబుతారు.

1. అయితే వందలాది మంది శిష్యులు పునరుత్థానుడైన యేసునుచూచారు. నిజానికి వారందరు మోసపోవడం అసంభవము (I కొరింథీ 15:6).
2. యేసు సిలువమీదయున్నప్పుడు మరణించినట్లు 'నటించెనని' వారు చెబుతారు.
3. తదుపరి ఆయన ఉంచబడిన సమాధిలోని శీతల వాతావరణము వలన ఆయన బలమును పుంజుకొనెనని వారు చెబుతారు.
4. ఆయన సమాధిలోనుంచి తప్పించుకొని తాను తిరిగిలేచినట్లు శిష్యులకు నమ్మబలికెనని వారు చెబుతారు.
5. నిజానికి ఆయనను సిలువవేసి చంపడానికి అధికారము పొందిన సుశిక్షితులైన సైనికులు ఆయన ప్రక్కలో బల్లెము పొడుచుట ద్వారా ఆయన మరణించారని ధృవీకరించుకొన్నారు (యోహాను 19:31-33).
6. రోమా గవర్నరయిన పిలాతు యేసుచనిపోయెనని నిర్ధారించుకొని ఆయన శరీరమును సమాధిచేయుటకు చేయుటకు సమ్మతించెను (మార్కు 15:43-45).
7. అరిమతయి యోసేపు, నీకొదేము యేసు శరీరమును సమాధి కొరకు సిద్ధము చేసి సమాధిలో యుంచిరి. ఆయనలో ఇంకా

ప్రాణం ఉండియుంటే వారట్టిపని చేసియుండరు.

8. యేసు స్పృహకోల్పోయెనను చెప్పు అసత్య సిద్ధాంతము క్రైస్తవ్యాన్ని కించపరచడానికి ఉద్దేశించబడిన ప్రయత్నము.

H. యేసు తిరిగిలేచెను, హల్లెలూయ !!

**ముగింపు :**

1. యేసుయొక్క పునరుత్థానము క్రైస్తవ్యము యొక్క గుండెకాయ వంటిది. అదిలేకపోతే క్రైస్తవ్యము ఉండేదేకాదు.
2. యేసుయొక్క పునరుత్థానము నిరుత్సాహపడి పిరికి వారైన శిష్యులను ధైర్యవంతులుగా తయారుచేసింది.
3. క్రీస్తు యొక్క పునరుత్థానమును క్రైస్తవులు నాటినుండినేటి వరకు ప్రతి ఆదివారమున పండుగగా జరిపించుకొనుచున్నారు.
4. క్రీస్తు సంఘమునకు ఆయన పునరుత్థానము జీవముపోయు రక్తము వంటిది.
5. క్రీస్తు పునరుత్థానము నాస్తికులకు చెప్పుదెబ్బవంటిది. వారికి మరణశిల వంటిది.

# 34. మరియొక యేసు, మరియొక ఆత్మ మరియొక సువార్త

## (Another Jesus, Another Spirit and Another Gospel)

### 2 కొరింథీ 11:2-4

**పరిచయము :**

1. పౌలు కొరింథీయుల మధ్య చేసిన గొప్పపరిచర్యను యితరులు వచ్చిపాడు చేయుదురేమోయని భయపడ్డాడు. ఆ వచ్చిన వారు తాను బోధించిన ప్రాధమిక సత్యములను పాడుచేయుదురని అతడు తలంచాడు (2 కొరింథీ 11:2-4; గలతీ 4:11).

   a. మొదటిశతాబ్ధపు ఆత్మావేశలేఖకులు కూడ ఇట్టి భయమును అబద్ధ బోధకులను గూర్చి వ్యక్తపరిచారు (2 పేతురు 2:1-2; 2 యోహాను 9-11).

   b. అయితే ఒకేఒక్క యేసు ప్రభువున్నారు. ఆయన ద్వారానే పాపములు తీసివేయబడ్డాయి. (అపొ.కా. 4:12; I కొరింథీ 3:11; I తిమో 2:5).

2. వేరే ఒకడు వచ్చి వేరే సువార్తను బోధించునేమోయని అపొ.పౌలు భయపడ్డాడు (2 కొరింథీ 11:4; గలతీ 1:6-9).

   a. పౌలు పరిచర్యచేసిన అనేక సంవత్సరముల తరువాత ఇప్పుడు మరియొక యేసును, మరియొక సువార్తను వేలకొలది అబద్ధబోధకులు బోధించుచున్నారు.

   b. లౌకిక ప్రపంచమయితే యేసు యేమికాడో, అట్లే యున్నాడని చిత్రీకరించుటకు ప్రయత్నము చేయుచున్నది.

   c. డినామినేషన్లవారు, లౌకిక ప్రపంచము కూడ క్రీస్తుసువార్త విషయంలో తమయిష్టము వచ్చినట్లు బోధించుచున్నారు.

I **కొరింథులోని క్రైస్తవులు వేరేయొక క్రీస్తును, ఇంకొక ఆత్మను వేరొక సువార్తను అంగీకరించే ప్రమాదమున్నదని అపొ.పౌలు ఆశ్చర్యము వ్యక్తము**

**చేసాడు.**

A. వచ్చిన వాడెవడైనను "మేము ప్రకటింపని మరియొక యేసును ప్రకటించినను ...." అని పౌలు హెచ్చరించాడు.

1. ప్రకటించుట అనగా ఉద్ఘాటించుట – మానవుడు దైవిక సత్యము నుండి వైదొలగినప్పుడు మరియొక యేసును, మరియొక సువార్తను ప్రకటించును.

2. వేరొక యేసును, వేరొక ఆత్మను, వేరొక సువార్తను చాటుట మొదటి శతాబ్ధమునకు పరిమితికాలేదు.

B. కొరింథీయులు యేసుకాని యేసును అంగీకరించే ప్రమాదములో యుండిరి.

1. వారు వేరొక సువార్తను, అనగా సత్యసువార్తగాక వేరొక సువార్తను అంగీకరించే ప్రమాదములోయుండిరి.

2. అది నకిలీ సువార్త.

C. వేరొక ఆత్మ అన్నప్పుడు సందర్భానుసారముగా దానిని నిర్ణయించ వచ్చును.

1. ఇక్కడ ఆత్మ అనగా పరిశుద్ధాత్మయని బ్యానర్ అనునతడు భావించాడు.

2. అయితే 2 కొరింధీ 11:4లో చెప్పబడినది పరిశుద్ధాత్మను గూర్చిన సందర్భము కాదని అనేకులు భావిస్తారు.

3. I యోహాను 4:6లో సత్యస్వరూపమైన ఆత్మ, భ్రమపరచు ఆత్మను గూర్చి చెప్పబడినది. బహుశ ఈ భావముతోనే ఇక్కడ వేరొక ఆత్మను గూర్చి చెప్పబడినది.

D. అంగీకరించుట యనగా చెప్పబడిన దానిని ఆమోదించుట

1. థెస్సలోనికయులు ఎట్టి ఆసక్తితో సత్యసువార్తను అంగీకరించిరో, అదే ఆసక్తితో అసత్యమును కూడ అంగీకరింపవచ్చును ( I థెస్స 2:13).

2. సిద్ధాంతపరమైన అసత్యబోధవలన కొందరి విశ్వాసము చెరుపబడునని పౌలు గుర్తించాడు (2 తిమో 2:18).

E. సహించుట యనగా సహనము కలిగియుండుట

1. నిజమైన యేసు, నిజమైన ఆత్మ, నిజమైన బోధకు అసత్యమైన బోధకు, ఆత్మకుయేసుకు వ్యత్యాసమున్నదని గమనించుము. కొరింథీయులు ఈ వ్యత్యాసము నెరిగియుండియు అసత్యబోధను సహించే ప్రమాదమున్నది యని పౌలు గ్రహించాడు.

2. పౌలును, మిగతా ఆత్మావేశ లేఖకులును దైవిక సత్యము నుండి ఏ కొంచెము మాత్రము వైదొలగినా ఆత్మల నిత్యగమ్యము విషయములో గొప్ప ప్రమాదమున్నదని గ్రహించారు. కొందరు విశ్వాసవిషయములో ఓడ బద్దలైపోయిన వారివలె యుందురు. ( I తిమో 1:19; 2 యోహాను :9-11).

3. అనేకసార్లు సంఘములో యున్నవారు ఇట్టివారిని సహింతురు. అప్పటికే వారికది చాలా ఆలస్యమైపోయి యుండును.

## II. నేడుకూడ భక్తిపరులైనవారు వేరొక యేసును, వేరొక ఆత్మను, వేరొక సువార్తను అంగీకరించే స్థితిలోయున్నారు.

A. సత్యసువార్తలో కల్పించిన మార్పులు, కొరింథీయులు గమనించుకో లేకపోయారు. అవి చాల చాకచక్యముతో కుయుక్తితో ప్రవేశపెట్టబడుట వలన వారు గమనించుకో లేకపోయారు (2 కొరింథీ 11:2).

1. దేవుని ప్రజలు ఆయనకు పెండ్లి చేయబడినవారనే రూపకము పాతనిబంధన యంతటిలోను మనకు కనబడును. (యెషయా 54:5; 62:4-5; హోషేయ 2:19-20).

2. పాతనిబంధనలో దేవుని ప్రజలు ఆత్మీయ వ్యభిచారము తరుచు చేయుచుండిరి (యెహెజ్కేలు 16:15-16).

3. క్రొత్త నిబంధనలో కూడ దేవుని ప్రజలు ఆయనకు వివాహము చేయబడిన వారనే రూపకము కొనసాగింపబడినది (మత్తయి 9:15; రోమా 7:4; ప్రక 21:9).

4. గనుక ఏయుగములోనైనను, నేడును కూడ సంఘము ఆత్మీయముగా వ్యభిచారములో పడే ప్రమాదమున్నది.

B. క్రీస్తుకు ప్రదానము చేయబడియుండియు, కొరింధులోని సంఘము ఆత్మీయ వ్యభిచారమునకు లోనయ్యే ప్రమాదమున్నది.

1. అబద్ధబోధకులు ఇంపైన మాటల వలనను, ఇచ్చకముల వలనను అమాయకులైన ప్రజలను మోసగింతురు (రోమా 16:17-18).
2. మోసగాండ్రైన పనివారు తాముకాకపోయినను, నిజమైన వారిగా తమ్మును తాము కనబరచుకొందురు (2 కొరింధీ 11:13-15).
3. అబద్ధబోధకులు చక్కని మాటలచేత ప్రజలను మోసపుచ్చుదురు (కొలస్స 2:4).
4. అబద్ధ ప్రవక్తలు కల్పనా వాక్యముల వలన ప్రజలను వంచించుదురు (2 పేతురు 2:3).
5. అబద్ధ బోధకులు వ్యర్థమైన డంబపుమాటలు పలుకుచు ప్రజలను సత్యము నుండి తప్పించుదురు (2 పేతురు 2:18).
6. నేటి సంఘము కూడ నాటి సంఘమువలె పాడగుటకు అంతే ప్రమాదములో యున్నది.

**ముగింపు :**

1. బాప్తిస్మమిచ్చు యోహాను యేసునొద్దకు తనశిష్యులను పంపించితాము వేరొక క్రీస్తుకొరకు కనిపెట్టవలెనా? యని కబురు పంపించాడు. అయితే యేసు యొక్క అద్భుతములు పాతనిబంధన ప్రవచించిన క్రీస్తు ఆయనే యని వారికి, మనకు కూడ నిరూపించాయి. (యోహాను 20:30-31; మత్తయి 11:2-6).
2. అనేకులు ఆపనిచేస్తున్న ఎవడును వేరొక యేసును, వేరొక ఆత్మను, వేరొక సువార్తను ప్రకటింపధైర్యము చేయకూడదు (I తిమో 1:3-7; 4:1-3, 6:3-5; 2 తిమో 2:16-18; 4:3).

# 35. అభ్యంతరము కలిగించు రాయి

## ( A Stone of Stumbling)

### యెషయా 8:14-15

**పరిచయము :**

1. తనకు విధేయులైన వారికి యేసుక్రీస్తు రక్షకుడు (హెబ్రీ 5:9).
2. అదేసమయంలో ఆయనకు విధేయులు కాని వారికి ఆయన ఘోరమైన శిక్షవింధించువాడు (2 థెస్స 1:7-9).
3. మానవుల యెడల ఆయన యొక్క ద్విపాత్ర పరిచర్యను వర్ణించుచు యేసుక్రీస్తు ఈ లోకమునకు రాక 700 సంవత్సరముల ముందే యెషయా 8:14-15 లో చెప్పబడినది.
4. అవిధేయులను శిక్షించురాయిగాను, విధేయులైన వారిని విమోచించు వానిగాను మన రక్షకుడు రెండు నిబంధనలలోను వర్ణించబడియున్నారు.

I. **యెషయా 8:14-15ను మరింత విపులముగా పరిశీలించుదము :**

A. మొదటిగా మానవజాతికి రక్షకుని అనుగ్రహించుటకు దేవుడు ఇష్టపడుచున్నారు.

1. అప్పుడాయన మీకు పరిశుద్ధ స్థలముగా (ఐబిదీబీశితిబిజీగి) నుండును అని 13వ వచనములో చెప్పబడియున్నది. అనగా ఆయన మనకొక ఆశ్రయముగా నుండును.
2. మానవునికి ఆశ్రయ దుర్గముగా నుండుటకు దేవుడు ఎల్లప్పుడు ఇష్టపడుచుచే యున్నారు (సామె 18:10). (కీర్తన 46:1)
3. ప్రస్తుత కాలమందు దేవుని దీర్ఘశాంతమును బట్టి ఆయన ఎవడును నశింపవలెనని ఇచ్ఛయింపక అందరు రక్షింపబడవలెనని కోరుచున్నారు (2 పేతురు 3:9-11)

B. ఒకరాయి లేక పర్వతము సాధారణముగా లేఖనాల్లో దేవునికి గురుతుగా వాడబడిన పదములు (దానియే 2:34, 35).

1. దేవుడు మానవజాతి యొక్క బండయైయున్నారు. ఆయనపై అతడు ఆధారపడవచ్చును. ఆయన ఆశ్రయదుర్గము (ద్వితీ 32:4,15,18, 30–31; కీర్త 28:1; 31:2, 42:9).
2. విచారం యేమంటే దేవుని ప్రజలే తరచు ఆబండవిషయమై అభ్యంతరపడిరి. ఆయన వారికి అడ్డురాయియు, అడ్డు బండయు ఆయెను (I పేతురు 2:8). (రోమా 9:32–33).

C. పూర్వకాలపు ఇశ్రాయేలీయులకు ఆయున రక్షణ కర్తగాను ఆశ్రయదుర్గముగాను యుండుటకు బదులు ఆయనవారికి అడ్డు బండ ఆయెను.

D. అవిధేయులైన ఇశ్రాయేలీయుల గతి యెషయా 8:15 వర్ణించుచున్నది. వారు 'కాళ్లుచేతులు విరిగి పట్టుబడుదురు" అని అది చెప్పుచున్నది.
1. క్రీ.పూ. 721లో అష్షూరీయులు ఉత్తరముననున్న ఇశ్రాయేలు రాజ్యమును ఓడించిరి. వారిలో అనేకమందిని బందీలుగా అన్యదేశములకు కొనిపోయిరి.
2. బబులోను దేశస్థులు దక్షిణముననున్న యూదా రాజ్యమును క్రీ॥పూ. 587లో ఓడించిరి. వారిలో అనేకమందిని బానిసలుగా బబులోనుకు కొనిపోయిరి.

**II. పాతనిబంధనలోని యూదులు, మొదటిశతాబ్ధపు యూదులు దేవుని విసర్జించారు. దాని ఫలితము ననుభవించారు (యెష 28:16; మత్తయి 21:42–44).**

A. మెస్సీయ ముఖ్యమైన మూలరాయిగాను, పునాదిరాయిగాను యెషయా 28:16లో ఉదహరించబడినది.
1. రాతితోకట్టబడే భవనమును గూర్చిన ఉదాహరణ ఇక్కడ వినియోగించబడినది (I రాజులు 5:17; 7:9; యోబు 38:6).
2. యేసుక్రీస్తును యూదులు నిరాకరించినను ఆయన మన రక్షకుడు, తన రాజ్యమైన సంఘమునకు స్థాపకుడు (మత్తయి 21:42–44).
3. అపొ.పౌలుకూడ యేసుక్రీస్తును ముఖ్యమైన మూలరాయిగా

వర్ణించాడు (ఎఫెసీ 2:20).

B. మెస్సీయ ద్వారా రాజ్యమును స్థాపించే ఏర్పాట్లు యెషయా దినముల లోనే ఆరంభించబడియుండెను.

1. దేవుడు అప్పటికే పునాది వేసియుండెను. అది మెస్సీయ సంబంధమైన వాగ్దానము. అది దావీదు దినములలోనే ఆరంభించబడియుండెను. (2 సమూ 7:12). పునాదివేసే ప్రక్రియ క్రీస్తులో పూర్తియాయెను (మత్త 21:42, 44; లూకా 20:17; అపొ.కా 4:11; రోమా 9:33; ఎఫెసీ 2:20; I పేతురు 2:4-6).

2. దేవుడు ప్రవచించగా అది నెరవేరుట తథ్యము

3. వెయ్యి సంవత్సరముల క్రితమే వేయబడిన పునాది ఎంత పటిష్టమైనదో గమనించుము.

C. బలహీనమైన దానికంటె స్థిరమైన పునాది మీద కట్టబడిన భవనము ఎప్పటికైనా శ్రేష్టమైనదే (మత్తయి 7:24-27),

1. మొదటి శతాబ్ధపు యూదులు యేసును దేవుని కుమారుడని నిరాకరించుట ద్వారా ఇసుక మీద నిర్మించుకొనిన వారుగా అగుపడుచున్నారు (అపొ. కా. 4:11-12).

2. వారు స్థిరమైన పునాదిగాక తమస్వంత అభిప్రాయముపై నిర్మించుట వలన వారి మార్గము సరియైనదికాకపోయెను (మత్తయి 15:9; రోమా 10:1-3).

D. మెస్సీయను పరిశోధింపబడిన రాయిగా యెషయా 28:16లో వర్ణించబడినది. క్రీస్తు విషయమై అనిశ్చితియేమీలేదు.

1. క్రీస్తు రాజ్యము ఈలోకమందు స్థిరముగానుండును. అందులో సందేహములేదు.

2. పరిశోధింపబడిన రాయి అనగా దానిలో పగుళ్లు, చిట్లు మొ॥నవి యేమీలేని రాయి. అందువలన పునాదికి చక్కగా సరిపోయే రాయిఅది.

3. యేసుక్రీస్తు సాతాను వలన, సాతానుద్వారా పరిశోధింపబడెను (లూకా 4:1-13); మనుష్యుల వలన పరిశోధింపబడెను (లూకా 20: 1-38); దేవుని వలన పరిశోధింపబడెను (మత్తయి 27:46). మానవుని విమోచనా పథకము (భవనము) యొక్క పటిష్టమైన రాయి యేసుక్రీస్తు.

E. మన రక్షకుడు ప్రశస్తమైన మూలరాయి యని వర్ణించబడెను.

1. నిత్యరాజ్యమైన క్రీస్తు రాజ్యము / సంఘము అత్యంత ప్రశస్తమైనది. విలువైనది. విలువైన రాళ్లతో పునాది వేయబడినది (ప్రక 21:19:)

2. యేసుక్రీస్తే ఆపునాది (I కొరింథీ 3:11).

3. దేవుని ఆత్మీయమందిరములో నమ్మకమైన క్రైస్తవులు సజీవమైన రాళ్లని వర్ణించబడినది (I పేతురు 2:5).

F. మెస్సీయను గూర్చి యూదులు తొట్రిల్లుటువలన అన్యజనులకు సువార్త త్వరితముగా అందజేయబడెను.

1. యూదులు తమస్వంత రక్షకునినే నిరాకరించుటవలన పౌలు అన్యుల యొద్దకు వెళ్ళి వారికి సువార్తచాటించెను (అపొ.కా. 13:45-48).

2. యూదులు యేసుక్రీస్తును తమ రక్షకునిగా అంగీకరించుటకు సందేహపడినందున అన్యజనులు ఆయనను స్వీకరించుటకు వీలుపడెననిపేతురు వివరించాడు (I పేతురు 2:4-10)

## III. ప్రపంచములో అనేకులకు యేసుక్రీస్తు నేటికిని తొట్రిల్లు రాయిగా యున్నారు.

A. క్రైస్తవ మతముగాక యితరమతములన్నిటికి యేసుక్రీస్తు అడ్డుబండగాను, తొట్రిల్లురాయిగాను యున్నారు.

1. యూదుల సాంప్రదాయముగల వారిలో పెక్కుమంది యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనలేదు. అదివిచారము.

2. నేటియూదులకు ఏమైన భక్తియుంటే, వారిని గూర్చి పౌలుయేమి చెప్పాడో దానినే వారు చేయుచున్నారు (రోమా 10:1-3).

3. యూదులలో అనేకులు నేడు భక్తిగలవారనిగాక, తమ పూర్వ సాంప్రదాయమును గూర్చి ఎరిగినవారని మాత్రము చెప్పవచ్చును.

B. క్రైస్తవ్యముగాక యితర ప్రపంచమతములకు యేసుతొట్రిల్లురాయిగా యున్నారు.

1. యితర మతములగు హిందూ, బౌద్ధ, ముస్లిము, సిక్కుల మొ॥లగు ప్రపంచ వ్యాప్త మతములు.
2. యివన్ని, ముఖ్యముగా ఇస్లాము యితర మతములకు సవాలుగా తయారైనది.

C. శాఖోపశాఖలుగా విపరీతముగా విభజింపబడియున్న డినామినేషన్లకు యేసు తొట్రిల్లురాయిగా యున్నారు.

1. వందలకొలది డినామినేషన్లు వాటి వాటి ప్రత్యేకతలను కలిగి, వేల కొలది శాఖలను కలిగియున్నాయి.
2. వీటిలో ప్రతిశాఖయుకూడా క్రైస్తవులమనే చెప్పుకొనుచు తమస్వంత క్రీస్తును, విశ్వాస ప్రమాణములను, తమ స్వంత దేవుని, స్వంత సిద్ధాంతములను కలిగియున్నారు.

D. దురదృష్టావశాత్తు యేసుక్రీస్తు అనేకమంది క్రైస్తవులకు, క్రీస్తు సంఘము సభ్యులకు తొట్రిల్లు రాయిగా యున్నారు.

1. మనప్రభువు అన్నిజాతులవారిని అంగీకరించునుగనుక ఆయన కొందరికి అడ్డురాయిగా యున్నారు (మార్కు 16:15–16).
2. యేసుక్రీస్తు వివాహము, విడాకులు, పునర్వివాహమును గూర్చి చేసిన బోధను బట్టి ఆయన కొందరికి అడ్డురాయిగాయున్నారు (మత్తయి 19:9).
3. ఆయన మిగతా క్రైస్తవులతో కలిసి ప్రతి ఆదివారమున దేవుని ఆరాధించాలని కోరుటవలన కొందరికి అడ్డురాయిగా యున్నారు (I కొరింథీ 11:23–26; అపొ.కా. 20:7; I కొరింథీ 16:1–2).
4. ఆయన మననుండి నీతి భక్తి యదార్థతగల జీవితమును కోరుచున్నందున మరికొందరికి అడ్డురాయిగా యున్నారు. (రోమా

12:1-2; తీతు 2:12; ఫిలిప్పీ 4:8).

5. ఆయన మననుండి భక్తిగల పరిచర్యను కోరుచున్నందున కొందరికి అడ్డురాయిగా యున్నారు (తీతు 2:14; యాకోబు 2:17,20,26).

6. మనము ఆయనకు విధేయులమై యుండాలని కోరుచున్నందున యేసుక్రీస్తు ఇంకా కొందరికి అడ్డురాయిగా యున్నారు (రోమా 6:17).

**ముగింపు :**

1. యేసుక్రీస్తు తనకు విధేయులైన వారికి రక్షకుడు (హెబ్రీ 5:9).

2. అయినప్పటికీ, అదే సమయమందు ఆయన తనకు అవిధేయులైన వారిని తీవ్రముగా శిక్షించును (2 థెస్స 1:7-9)

యేసుక్రీస్తు అనేకులకు అడ్డురాయిగా యున్నను, మన రక్షకుడు నీకు అట్లుండకూడదు.

అయినను ఆయన యిచ్చు రక్షణను తిరస్కరించువారికి ఆయన తొట్రిల్లు రాయిగానే యుండును.

నమ్మి బాప్తిస్మము పొందిన వానిని ఆయన రక్షించును, నమ్మని వానికి శిక్షవిధించును (మార్కు 16:16).

# 36. యేసుక్రీస్తు ఎందుకు ద్వేషింపబడ్డారు?

## (Why was Jesus Christ hated?)

**యోహాను 15:18-25**

**పరిచయము :**

1. జనసమూహములు యేసుక్రీస్తును ప్రేమించినను, ఆయనను అనేకులు తీవ్రముగా ద్వేషించారు, చివరకు సిలువ వేయించారు.
2. మత విషయాల్లో తేడాలను గూర్చి ఆయన బోధించారు గనుక ఆయనను ముఖ్యముగా ద్వేషించారు.
3. ఆయన తన సంఘము కొరకు రక్తము ధారపోసి స్థాపించినను, దానికి శిరస్సుగా యుండినను మొదటి శతాబ్ధములో అది ద్వేషింపబడెను.
4. సంఘముకూడ మత విషయాల్లో యున్న తేడాలను గూర్చి బోధించి నందున అది ద్వేషింపబడ్డాది.

I. **మతవిషయాల్లో యున్న తేడాలను గూర్చి ఆయన బోధించినందున యేసును ద్వేషించారు.**

   A. యేసుప్రభువు దేవాలయములో నుండి రూకలు మార్చువారని తోలివేసి నందున ఆయన ప్రజాదరణ పొందలేదు (యోహాను 2:13-17; మత్తయి 21:12-13).

   B. మతనాయకులు తీరును ఆయన నిశితముగా ఖండించారు. గనుక యేసు ప్రజాదరణ పొందలేదు (మత్తయి 15:1-14; 23).

   C. యేసుక్రీస్తు యొక్క సువార్త వెలుగు ఈలోకపు చీకటిని బయలుపరచి నందున ఆయన ద్వేషింపబడ్డారు (యోహాను 3:19-20; 15:18-25).

II . **మత సంబంధ విషయాల్లో యున్న తేడాలను గూర్చిబోధించినందున ఆదిమ సంఘము ద్వేషింపబడెను.**

   A. యూదా మతమునకు క్రైస్తవ్యమునకు యున్న తేడాలను గూర్చి స్తెఫను

బోధించినందున అతడు ద్వేషింపబడ్డాడు (అపొ.కా. 6:8–7,60).

B. క్రైస్తవ్యమునకు విగ్రహారాధనకు యున్న వ్యత్యాసములను బోధించి నందున ఆదిమసంఘము ద్వేషింపబడినది (అపొ.కా. 19:18–41).

C. మొదటి శతాబ్ధములో క్రీస్తు సంఘమును, తోటిక్రైస్తవులను కొందరు ద్వేషించారు ఏలయనగా సువార్త సత్యముకు, సిద్ధాంత పరదోషములకు యున్న వ్యత్యాసమును గూర్చి అపొస్తలులు బోధించారు (గలతీ 1:6–9; 4:16; రోమా 16:17–18; 2 థెస్స 3:6; I యోహాను 4:1; 3 యోహాను 9–10).

D. సువార్త వెలుగు ఈలోకపాపపు చీకటిని బయలుపరచినందున ఆదిమ సంఘము ద్వేషింపబడ్డాది (యోహాను 17:14)

**ముగింపు :**

1. యేసు ప్రభువు అపొస్తలులకు పరిమితిగల ఆజ్ఞ యిచ్చి పంపి నప్పుడు వారు ద్వేషింప బడుదురని చెప్పారు (మత్త 10:22–25).

2. అదేరీతిగా ఈలోకము వారిని ద్వేషించునని ఆదిమ సంఘము బాగుగా ఎరిగియుండెను (2 తిమో 3:12; I పేతురు 4:16).

3. ఆదిమ సంఘము తీవ్రహింస ఎదుర్కొనినను ఈలోకమునంతటికీ సువార్త బోధించు బాధ్యతను సంతోషముతో స్వీకరించినది (అపొ.కా. 8:1–4; ప్రక 2:10).

4. మన స్వంత కుటుంబసభ్యులు మనలను ద్వేషించినను మనము సువార్తకు లోబడి నమ్మకముగా యుండాలి (మత్తయి 10:34–39).

   దేవుని యొక్క రక్షణ సంకల్పమును నిజముగా ఈలోకము ద్వేషించు చున్నది. దాని ద్వారా ఆయనపాపుల ఆత్మలను రక్షించును.

   సంక్షిప్తముగా, దేవుడు విధేయులను రక్షించి, అవిధేయులను శిక్షించును (2 థెస్స 1:7–9; హెబ్రీ 5:8–9; 2పేతురు 2:9).

# 37. దేవుని అనుగ్రహము, ఆగ్రహము

## ( The Goodness and Severity of God)

### రోమా 11:22

**పరిచయము :**

1. మనదేవుడు ప్రేమ, దయ, కృప కనికరము గలవాడు మాత్రమే కాదు.
2. మనదేవుడు భయంకరుడు, శిక్షించువాడు, తీర్పుతీర్చువాడు.
3. ఆయన కృప కనికరము చూపువాడే గాక తీవ్రముగా శిక్షించు దేవుడు.

I. **దేవుడు అనుగ్రహము, ఆగ్రహము గల దేవుడని బైబిలు బోధించు చున్నది.**

A. రోమా 11:22 యూదులు దేవుని ప్రజలుగా పొందిన గుర్తింపును కోల్పోవుటను గూర్చియు, అన్యజనులు అట్టి గుర్తింపును పొందే తరుణము కలిగి యుండుటను గూర్చిన సందర్భములో చెప్పబడినది.

1. అవిధేయులను రాజ్యము నుండి బహిష్కరించుటలో దేవుని యొక్క ఆగ్రహము వ్యక్తమగుచున్నది.
2. దేవుని రాజ్యములో అన్యులకు ప్రవేశమననుగ్రహించుట దేవుని అనుగ్రహమునకు సూచనగా యున్నది.
3. అన్యజనుల యెడలదేవుని అనుగ్రహము షరతులతో కూడియున్నది. మానవుల అవిధేయత వలన ఆయన ఆగ్రహము సాధ్యమగును.

B. అవిధేయుల యెడల దేవుడు ఎల్లప్పుడు ఉగ్రత కలిగియేయున్నారు.

1. పదియాజ్ఞలు దేవుని లక్షణములను సూచించును (నిర్గమ 20:5).
2. ఆయనను విడిచిపెట్టిన వారిని ఆయన శిక్షించును (హెబ్రీ 10:22-31).
3. దేవుడు ఇప్పటికిని అవిధేయులను శిక్షించును (2 థెస్స 1:7-9).

C. అయినను, దేవుడు తన అసమాన ప్రేమను మానవుల యెడల నేటికిని వెల్లడి పరచుచున్నాడు.

1. మానవజాతి యొక్క ఆత్మీయ, భౌతిక క్షేమమును దేవుడు కోరుచున్నారు. మానవజాతి వారియొక్క స్థితిగతులను ఎరుగక ముందునుండే ఆయన మనలను ఎరిగియున్నారు (రోమా 5:8; యోహాను 3:16; I యోహాను 4:9-10).
2. దేవుడు ఇప్పటికింకను మనలను ప్రేమించుచున్నారు.
3. దేవుడు నేటికిని విధేయులను దీవించును (హెబ్రీ 5:8-9)

II. **దేవుని సేవకులు దేవుని అనుగ్రహమును ఆగ్రహమును కూడ బోధించాలి.**

A. దేవునివాక్యము నంతటినీ బోధించే బాధ్యతను దేవుని దాసులు కలిగియున్నారు.

1. సువార్తను ప్రకటించువారు యేమీ దాచుకొనకూడదు, గాని దేవుని సంకల్పము నంతయు బోధించాలి.
2. బోధకులు, ఉపదేశకులు కూడ ప్రజలు వినినా, వినకపోయినా దేవుని వాక్యాన్ని బోధించాలి (2 తిమో 4:1-4).

B. కొన్నిసార్లు దేవుని వాక్యము ఖండించును.

1. అది రెండంచులుగల ఖడ్గమని వర్ణించబడినది (హెబ్రీ 4:12).
2. అది హృదయము యొక్క లోలోపలి తలంపులను కూడ పరిశోధించును (అపొ.కా. 2:37; 7:51-54).

C. అయినను దేవుని వాక్యము ఆదరణ నిచ్చును.

1. యేసుక్రీస్తు రెండవరాకడను గూర్చి, నిత్యత్వ ఆరంభమును గూర్చి విశ్వాసుల కున్న నిరీక్షణను దేవుని వాక్యము బలపరచును (I థెస్స 4:13-18).
2. ఆత్మల రక్షణార్థమైన నిరీక్షణను దేవుని వాక్యము మనకనుగ్రహించుచున్నది.
3. రెండు నిబంధనలు దేవుని నమ్మకమైన బిడ్డలకు ఆదరణను నిరీక్షణను ఒసగుచున్నవి (రోమా 15:4).

III. **తలిదండ్రులు తమ పిల్లలను సాకుటలో దేవుని యొక్క అనుగ్రహము**

ఆగ్రహముకూడ వర్ణించబడుచున్నది.

A. కొన్నిసార్లు తండ్రితన పిల్లలయెడల తీవ్రముగా స్పందించును. అది దేవుని ఆగ్రహమునకు గురుతుగాయున్నది.

1. తలిదండ్రుల క్రమశిక్షణ బిడ్డల మేలుకొరకే (హెబ్రీ 12:5-11).

2. క్రమశిక్షణ కఠినముగా తీవ్రమైనదిగా యుండకూడదు. (ఎఫెసీ 6:4).

3. అయినను, యూదామతములో క్రమశిక్షణ తీవ్రముగా యుండెను (ద్వితీ 21:18-20).

B. కొన్నిసార్లు తండ్రితన పిల్లల యెడలజాలి ప్రదర్శించవచ్చును. అది దేవుని అనుగ్రహమునకు గురుతుగాయున్నది.

1. థెస్సలోనికయులో యున్న క్రైస్తవుల యెడల తనకున్న ప్రేమతల్లిప్రేమ వంటిదని అపొ.పౌలు చెప్పాడు (I థెస్స 2:7).

2. తదుపరి అపొ.పౌలు ఒక తండ్రివలె ఆ క్రైస్తవులను ప్రోత్సహించాడు, హెచ్చరించాడు (I థెస్స 2:11).

C. కుటుంబములో బిడ్డలు ప్రవర్తించు విధానము, వాళ్లుఒక్కో సందర్భములో ఎట్లు ప్రవర్తిస్తారో తెలియజేయును.

1. అదేరీతిగా దేవుని యొక్క మంచితనము, అనుగ్రహము విధేయులైన వారిని ఆశీర్వదించును.

2. అవిధేయులకు దేవుని ఆగ్రహము నిలువచేయబడియున్నది (2 థెస్స 1:7-9).

3. అందువలన నమ్మకమైన సువార్తికులు దేవుని అనుగ్రహము ఆగ్రహములను తప్పకబోధించాలి.

**ముగింపు :**

1. నమ్మకమైన సువార్తికులు దేవుని ఉగ్రతను గూర్చి బోధించుటకు వెనుకాడకూడదు.

2. అదేరీతిగా వారుదేవుని ప్రేమానురాగములను గూర్చి బోధించుటకు కూడ

వెనుకాడకూడదు.

3. నమ్మకమైన సువార్తికులు సత్యమును బోధించుటవలన వినువారు అభ్యంతరపడినను, వెనుకాడరాదు.
4. అదేరీతిగా వారు దేవుని ఆదరణకరమైన వాక్యమును తెలియజేయాలి.
5. నమ్మకమైన సువార్తికులు వినువారికది ఇంపైనను, ఇంపైనది కాకపోయినను సువార్తను తప్పకబోధింతురు.

# 38. దేవుడున్నాడు !

## (God is!)

### యోహాను 4:24

**పరిచయము :**

1. మనం దేవుని సన్నిధిలో నిజంగా యున్నామని ఒక్కసారి ఊహించు.
2. ఆయనను పలుకోణముల నుండి చూచుటకుగాను ఆయనచుట్టూ ప్రదక్షిణం చేయుచున్నట్లు ఒక్కసారి ఊహించు
3. మనం దేవుని గూర్చి యేమి తెలిసికొనగలము?
4. ఆయన చుట్టూ మనం ప్రదక్షిణం చేయలేము, గాని ఆయన యిచ్చిన బైబిలు గ్రంథము ద్వారా ఆయనను పరిశీలించవచ్చును.
5. తద్వారా దేవుడు ఆత్మయని, మార్పులేని వాడని, సర్వజ్ఞానియని, ప్రతిచోట యున్నవాడని, నిత్యుడని, పరిశుద్ధుడు, నీతిమంతుడు, ప్రేమయై యున్న వాడు, సత్యమైనవాడు, నమ్మకమైనవాడని మనం గ్రహించుకొందుము.

I. **దేవుడు ఆత్మయై యున్నాడు.**

A. దేవుడు సర్వసంపూర్తిగా ఆత్మయైయున్నాడని యేసువక్కాణించారు (యోహాను 4:24).

B. అనగా ఆయనకు భౌతిక ఆకారము లేదు; ఆయన అదృశ్యుడు,

C దేవుని కుమారుడైన యేసుదృశ్యుడు ఏలయనగా ఆయన కన్య మరియ గర్భము ద్వారా శరీరము ధరించి ఈ లోకమునకు అవతరించారు (యోహాను 1:1, 14).

II. **దేవుడు మార్పులేనివాడు :**

A. దేవుడు మానవులతో సంపర్కము చేయుపద్ధతి వేర్వేరుగాయున్నను, ఆయన మాత్రము మార్పు లేనివాడు. ఉదా : పితరులయుగము, యూదాయుగము, క్రైస్తవయుగము (హెబ్రీ 1:2).

B. అదేరీతిగా యేసుక్రీస్తు దేవుడుగనుక ఆయన మానవులతో సంపర్కము చేయు విధానము వేర్వేరుగయుండును (హెబ్రీ 13:8). ఉదా : శరీరావతారము.

### III దేవుడు సర్వశక్తిమంతుడు :

A. దేవుని శక్తికి పరిమితిలేదు. ఆయన తత్వానికి సరిసమానముగా యున్న దేనినైనను ఆయన చేయగలరు (ఆది.కా. 17:1; 18:14). దేవుని శక్తికి ఏమైనా పరిమితియుంటే, దానిని ఆయనే అట్లుచేసి కొనియుంటారు.

B. దేవుడు ప్రపంచములను నిర్మించెను. అదేశక్తి వలన ప్రపంచములు నేటికిని కొనసాగుచున్నవి (కొలస్స 1:16-17; I కొరింథీ 8:6; ఎఫెసీ 3:9).

### IV. దేవుడు సర్వజ్ఞాని !

A. దేవునికంటె ఎక్కువ ఎరిగినవాడెవడులేడు (రోమా 11:33-34).

B. మంచిమనస్సుతో శాస్త్రీయముగా ఎంతపరిశోధించినను, మానవులు దేవునికి తెలిసినదంతా తెలిసికోలేరు. ఆయనను గూర్చిన క్రొత్త సంగతులు పరిశోధన ద్వారా మానవులు తెలిసికొనుచునే యున్నారు.

C ఆయన జ్ఞానమునకు మితిలేదు (కీర్తన 147:5).

### V. దేవుడు సర్వాంతర్యామి :

A. దేవుడు లేని చోటు యేదీలేదని దావీదు ఒప్పుకొన్నాడు. దేవునికి కనబడకుండా మనుష్యుడు దాగుకొనుచోటు యేదీలేదు (కీర్తన 139:7-12).

B. ఆయన భూమ్యాకాశముల యందంతటా యున్నవాడు (యిర్మియా 23:23-24).

### VI. దేవుడు నిత్యుడు!

A. వర్తమాన భూత భవిష్యత్కాలములని మనము పిలుచు కాలమునకు

ఆయన అతీతుడు (2 పేతురు 3:8).

B. ఆయనదృష్టికి వేయిసంవత్సరములు ఒక జామువలె యున్నవని దావీదు ఒప్పుకొన్నాడు (కీర్తన 90:4).

C. మానవుడు కాలమును ఒక జాతరగా, ఘడియ ఘడియలుగా మాత్రమే చూడగలడు. గాని దేవుడు ఆది నుండి నిత్యత్వము వరకు చూడగలడు.

D. యుగ యుగములు ఉండు వాడు దేవుడు! (హెబ్రీ 1:8).

VII. **దేవుడు పరిశుద్ధుడు !**

A. "సైన్యము కధిపతియగు యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అని దూతలు నిత్యము ఆయనను కొనియాడుచున్న దృశ్యమును యెషయా చూచాడు (యెషయా 6:1-3)

B. దేవుని యొక్క పరిశుద్ధతను దేవుని ప్రజలు నిత్యము అనుకరించాలి (హెబ్రీ 3:1; I పేతురు 1:15-16; 2:5,9).

VIII. **దేవుడు నీతిమంతుడు !**

A. దేవుడు, దేవుడుగనుక ఏదినీతియోదానిని ఆయనే నిర్ణయించును. మానవులను తగురీతిగా హెచ్చరించును, విధేయులను దీవించును, అవిధేయులను శిక్షించును (రోమా 1:16-17; 3:24-26; 6:16).

B. మానవుడు దేవుని నీతిని అనుకరించనప్పుడు తనకుతానే హానికలుగ జేసికొనును; లేదా తనస్వనీతిని స్థాపించబూనుకొనినప్పుడతడు వ్యర్థుడగును (రోమా 10:3).

C. పాపులు పరిశుద్ధులుకూడ నీతిప్రవర్తనగలవారైమేల్కొనవలెను (I కొరింధీ 15:34).

IX. **దేవుడు ప్రేమయైయున్నాడు !**

A. దేవుడు ప్రేమయైయున్నాడని లేఖనములు బోధించుచున్నవి. (I యోహాను 4:8,16).

B. బైబిలు అంతటిలో దేవునిప్రేమ ఒక బంగారు సూత్రమువలె

ప్రవహించును. అది ఏదెనువనమునుండి మానవుని అంతిమ విమోచన వరకు దేవుని కృపలో వ్యక్తమగుచున్నది (ఆదికా. 1:26-31; ఎఫెసీ 3:3-11).

## X దేవుడు సత్యమైయున్నారు :

A. సింపుల్‌గా, దేవుడు నమ్మదగినవాడు (2 కొరింథీ 1:18).

B. మంచికి చెడుగుకు, సత్యానికి అసత్యానికి నిర్ణేతస్థాయిలను దేవుడు నియమించకపోతే, సత్యం అంటూ యేమీవుండదు (రోమా 1:25; 15:8; యోహాను 14:6; 2 కొరింథీ 11:10; I యోహాను 5:6).

C. అందువలన యేసుక్రీస్తు వ్యక్తిగతముగా సత్యమును భూమికి తీసికొని వచ్చారు. పనికివచ్చేది అదియే (యోహాను 1:17; 18:37; గలతీ 2:5; ఎఫెసీ 1:31; కొలస్స 1:5; I థెస్స 2:13; 2 తిమో 2:15).

D. సత్యము ఒకని ఆత్మను పాపమునుండి స్వతంత్రునిగా చేయును (యోహాను 8:32; 17:19; రోమా 2:8).

E. మనందరికీ సత్యవాక్యమును, స్వస్థబుద్ధియు అవుసరము (అపొ.కా. 26:25).

## XI దేవుడు జ్ఞానమైయున్నారు :

A. దేవుడు మానవునికంటె అమితజ్ఞుడు (I కొరింథీ 1:25). దేవుడు శ్రేష్టమైన సంగతులను, శ్రేష్టమైన విధానములో, మంచి సమయములో, శ్రేష్ట ప్రయోజనముకొరకు చేయును. దానిలో ఆయన జ్ఞానము బయలు పడును. కొందరికి తెలివియున్నది గాని జ్ఞానములేదు - అయినను అత్యంత జ్ఞానులకు తెలివిలేదు. అయితే దేవుడొక్కడే అమితజ్ఞుడు (I తిమో 1:17). సృష్టిలో, చరిత్రలో, మానవజీవితము లలో, విమోచన పథకములో క్రీస్తులో దేవుని జ్ఞానము బయలుపరచబడి యున్నది.

B. సోలోమోనువలెను, యాకోబు వ్రాసినట్లును మనందరం దేవునిని జ్ఞానము కొరకు అభ్యర్థించాలి. ప్రవర్తనలో దానిని నెరవేర్చాలి- (I రాజులు 3:9; యాకోబు 1:5).

XII **దేవుడు నమ్మదగినవాడు :**

A. దేవుడు నమ్మదగినవాడు, ఆధారపడదగినవాడు, గనుక మన ఆత్మీయ క్షేమము నిమిత్తము ఆయనను ఆశ్రయించవచ్చును (I కొరింథీ 1:9).

B. దేవుడు నమ్మదగినవాడు ఎందుకనగా మానవుడు సహించలేనంత రీతిగా అతనిని శోధింపబడనీయడు (I కొరింథీ 10:3).

C. మారుమనస్సు పొందిన పాపియొక్క పాపములను ఆయనక్షమించును గనుక నమ్మదగినవాడు, మనదేవుడు (I యోహాను 1:9).

**ముగింపు :**

1. బైబిలు దేవుని ఉనికిని, తత్వమును బయలుపరచుచున్నది.
2. గనుక బైబిలు నుండి మానవులు దేవుని తెలిసికొనగలరు.
3. నిత్యత్వములో ప్రతి ఆత్మయు పూర్ణముగా తెలిసికొందురు, గాని ఇప్పటికైతే బైబిలు బయలుపరచుదానితో మనము తృప్తిజెందవలెను.
4. దేవుడు మార్పులేనివాడు, సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు.
5. ఆయన పరిశుద్ధుడు, నీతిమంతుడు, ప్రేమామయుడు, సత్యవంతుడు, సర్వజ్ఞానియైన దేవుడు.

# 39. దేవుని ఉనికిని గూర్చిన రుజువు

## ( Proof that God Exists)

### కీర్తన 14 :1

**పరిచయము :**

1. దేవుడు లేడని బుద్ధిహీనులు మాత్రమే తమహృదయములో అనుకొందురని కీర్తన కారుడు చెప్పాడు (కీర్తన 14:1).
2. సృష్టింపబడిన విశ్వము దేవుని నిత్యఉనికిని తెలియజేయుచున్నదని అపొ.పౌలు వ్రాసాడు. (రోమా 1:19-20).
3. దేవుని అంగీకరించుటలో, మానవజాతి అనుసరింపవలసిన హెచ్చరికలను దేవుడు బయలుపరచియున్నారు.
4. అందువలన కొందరు దేవుడు లేడనుకొనుటలో ఆశ్చర్యములేదు.
5. అయితే భౌతికప్రపంచములో యున్న రుజువులను మనము సరిగా యదార్థముగా పరిశీలిస్తే అవి దేవుని ఉనికిని గూర్చిసాక్ష్యమిచ్చుచున్నవి.
6. దిగువ సంక్షిప్తముగా దేవుని ఉనికిని గూర్చిన రుజువులను తెలియజేయుచున్నాము.

    a. విశ్వము యొక్క ఉనికి

    b. నైతికవిలువలు

    c. విశ్వములో యున్న క్రమపద్ధతి.

I. **విశ్వము యొక్క ఉనికి దేవుడున్నాడని రుజువుపరచుచున్నది :**

A. విశ్వము యొక్క ఉనికి వలన దేవుడున్నాడనునది సృష్టివిషయక శాస్త్ర వాదనయై (Cosmological Argument) యున్నది.

1. సృష్టివిషయకశాస్త్రమనగా విశ్వములో యున్న సహజసిద్ధమైన క్రమమును గూర్చిన సిద్ధాంతము.
2. విశ్వము యొక్క పూర్ణపతనము, దానిలో మానవుని పాత్రను

స్టడిచేయు శాస్త్రమును కాస్మోలజీ యనవచ్చును.

B. విశ్వము యొక్క ఉనికి విషయములో మూడేమూడు అవకాశము లున్నాయి. 1.ఆది నిత్యమువుండునది 2) అది దానికదే సృష్టించు కొనెను లేదా 3) అది సృష్టింపబడెను.

C. ఈ విశ్వము వ్యాప్తిచెందుచున్నది. నీటిలో ఒకరాయివేయగా దాని ప్రకంపనలు ఎలా వ్యాపిస్తాయో, విశ్వము అట్లు వ్యాపించుచున్నది.

1. అందువలన ఈ విశ్వమునకు ఆదియున్నది.
2. గనుక ఈ విశ్వము నిత్యము వుండు నదికాదు.
3. పరిణామ సిద్ధాంత్రీకులు కూడ ఈ విశ్వము నిత్యమైనదికాదని అంగీకరిస్తారు.
4. నిశ్చలముగా యున్న చెరువులో రాయివేయగా నీటియొక్క ప్రకంపనలు వెలుపలికి ఎట్లు వ్యాపించాయో, అట్లే వ్యాపించుచున్న విశ్వమునకు ఆరంభించిన కారణము లేక కారకుడు ఉండుట అత్యవసరము .

D. అదేవిధముగా థెర్మోడైనమిక్స్‌లోని రెండవ సూత్ర ప్రకారము ప్రతిదానికి ఒక ఆరంభమున్నదియని తెలియనగును.

1. థెర్మోడైనమిక్స్‌లోని రెండవసూత్రము ఉనికి కలిగియున్న ప్రతిసంగతి యొక్క మూలము మరియు గందరగోళమును తెలియజేయుచున్నది.

   థెర్మోడైనమిక్స్ దైనందిన జీవితములు జరుగుసంగతులను వివరించు చున్నది. కాలాన్ని బట్టి ప్రతి వస్తువు క్షీణదశకుచేరును. భౌతిక సంగతులు నిత్యముండునవికావు. ప్రతి వస్తువు క్షీణించును. మరణముకూడ ఈ సూత్రముపై ఆధారపడినట్టిదే.

2. అయితే పరిణామ సిద్ధాంత్రీకులు దీనికి భిన్నమైన దానిని చెప్పుదురు.

   నిజజీవితంలో కాలక్రమీప సంగతులు దిగజారునుగాని, ఎగజారవు. (downhill not uphill)

3. ఈ విశ్వము దానికదే సృష్టించుకొనలేదు కనుక అది సృష్టింపబడెను.

a. దానిని సృష్టించిన 'ఆదిమకారణము' First cause ఉండవలెను

b. ఆదిమకారణము దేవుడని బైబిలు చెప్పుచున్నది (ఆదికా 1:1; నెహెమ్యా 9:6; కీర్తన 8:3; 33:6; 102:25; సామె 3:19; హెబ్రీ 3:4; 11:3).

c. దేవుడు నిత్యుడు, స్వయంభూతుడు, ఆదిసంభూతుడు.

## II నైతిక విలువలు ఉనికి దేవుడున్నాడని రుజువుపరచుచున్నది.

1. మానవులలో సార్వత్రిక నైతికత ఉండుటవలన వారి నైతిక జీవనమునకు, విలువలకు ఉన్న ముఖ్యనైతిక ఆధారము దేవుడే.

   ఈ భూమిపై మానవుడెక్కడ యున్నను నైతిక విలువకలిగి జీవించును. ఈ విలువలు సార్వజనికమైనవి. యిది స్వయంగా కల్పించుకొన్నవికాదు. గనుక ఈనైతిక విలువలకాధారము వేరొకరైయుండవలెను.

2. ప్రపంచ వ్యాప్తమైన నైతిక పద్ధతిని బట్టి దేవుడున్నాడని బలముగా రుజువగుచున్నది.

3. మానవాతీతుడైనవాడు (దేవుడు) ఒక్కడు మాత్రమే సార్వజనిక నైతిక సూత్రములను మానవాళి కంతటికి నేర్పినవాడై యుండవలెను.

## III. విశ్వములో యున్న నమూనా దేవుడున్నాడని రుజువు చేయుచున్నది.

A. ఈ విశ్వమంతటిలోను చక్కటి క్రమము, నమూనా యున్నది. నమూనా (Design) ఎక్కడ యున్నదో అక్కడ నమూనాకారుడు (Designer) తప్పకయుండాలి.

B. నక్షత్ర సమూహములతో నిండియున్న విశ్వమంతటిలోను ఆశ్చర్యకరమైన నమూనాయున్నది. దేవుడున్నాడని అది రుజువు

చేయుచున్నది.

1. మనము అత్యంత గంభీరమైన విశ్వములో జీవించుచున్నాము. దాని బాహ్యవైశాల్యమును ఎవడుకొలువలేడు. అయినను అది 20 బిల్లియన్ కాంతి సంవత్సరములుండవచ్చునని అంచనా వేయబబడెను. కాంతి సంవత్సరమనగా వెలుగు ఒక సెకనుకు 186000 మైళ్ల చొప్పున ఒక సంవత్సరములో ప్రయాణించే దూరమైయున్నది. కనీసం ఒక బిలియన్ గేలాక్సీలు (పాల పుంతలు) విశ్వములోయున్నట్లు అంచనా. మనము నివసించే పాలపుంతలో వందబిలియన్ల నక్షత్రములున్నట్లు అంచనా. సెకనుకు 186,000 మైళ్ల చొప్పున ప్రయాణిస్తే మన గేలాక్సీని దాటుటకు లక్షసంవత్సరములు పట్టును.

2. సూర్యుని నుండి భూమి ఎంతదూరములో యుండాలో ఖచ్చితంగా అంతేదూరములో యుంచబడియుండుటవలన ఈ భూగోళము భస్మమైపోకుండగను లేదా ఘనీభవించకుండగను కొనసాగు చున్నది.

   భూమి సూర్యునికి 10 శాతం దగ్గరగా వెళ్లితే భూమిపై అమితమైన అణుధార్మికశక్తి విపరీతముగా హెచ్చగును. భూమి సూర్యునికి 10 శాతం దూరమైతే భూమిపై ఉష్ణోగ్రత బహుస్వల్పమగును. ఈ రెండు సందర్భాల్లో ఏదో ఒక్కటిసంభవించినా అదిభూమికి వినాశమే.

   భూమి తన ఇరుసుపై గంటకు వెయ్యిమైళ్ల వేగముతో తిరుగు చున్నది. మరియు సూర్యుని చుట్టూగంటకు 70,000 మైళ్ల వేగముతో తిరుగుచున్నది (అనగా సెకనుకు 19మైళ్లు తిరుగు చున్నది). అట్లు తిరుగుట వలన మనకు పగలు రాత్రి కలుగుచున్నవి.

3. భూమిపైనున్న మహాసముద్రములు వాటి ఒండొరుల నిష్పత్తి మొదలగునవన్నీ కలసి భూమిపై జీవన యోగ్యమైన వాతావరణము కలుగు జేయుచున్నవి.

C. జంతువులకు, వృక్షములకు అత్యవుసరమైన ప్రాణవాయువు, బొగ్గుపులుసు వాయువులను గమనించుము. మానవులు జంతువులు ప్రాణవాయువును పీల్చుకొని, బొగ్గుపులుసు వాయువును విడిచిపెట్టుదురు. అయితే వృక్షములు బొగ్గుపులుసు వాయువును స్వీకరించి, ప్రాణవాయువును విడిచిపెట్టును.. మన ఆక్సిజన్ సప్లయి కొరకు వృక్షములపై ఆధారపడియున్నాము. అయినను సముద్రములలో యున్న సూక్ష్మ మొక్కలనుండి మనము పీల్చుకొనే ప్రాణవాయువు 90% వచ్చుచున్నది. మన మహాసముద్రములు ఏమాత్రము చిన్నవైయుంటే ఆక్సిజన్ చాలక మరణింతుము.

D. మానవ జాతిలోయున్న నమూనా దేవుడున్నాడని రుజువు చేయుచున్నవి. మానవ శరీరములోని ప్రతి అవయవము, ప్రతికణము అత్యంత జ్ఞానియైన నమూనా కారునిచే నిర్మించబడినది. ఆజ్ఞాని దేవుడే.

**ముగింపు :**

1. ఈ విశ్వము ఉనికి కలిగియున్నదంటే దేవుడున్నాడు!
2. విశ్వవ్యాప్తమైన నైతిక విలువలు దేవుడున్నాడని చెప్పుచున్నవి.
3. విశ్వమంతటిలోను, వృక్ష, జంతు, మానవజాతులలో యున్న నమూనా దేవుడున్నాడని చెప్పుచున్నది.
4. ఈ విశ్వమంతటిని సృజించిన దేవుడు ఆయనతో నిత్యము జీవించునట్లు నిన్ను ఆహ్వానించుచున్నారు.
5. ఆయనతో నిత్యము జీవించాలంటే ఆయన ఆజ్ఞలకు లోబడుట అవుసరము (అపొ.కా. 17:24-31; 2:38; 8:22).

# 40. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చిన వాగ్దానము

## (The Promise of the Baptism of the Holy Spirit)

**పరిచయము :**

1. దిగువ పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చి చెప్పబడిన ప్రవచనములు:

   a. అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుదురని చెప్పబడిన సామాన్య ప్రవచనములు, ప్రత్యేక ప్రవచనములను గూర్చి తెలిసికొందము.

   b. యోవేలు, బాప్తిస్మమిచ్చు యోహాను, యేసుక్రీస్తు, మత్తయి, మార్కు లూకా, యోహాను చెప్పిన మాటలను తెలిసికొందము.

2. ఈ ప్రవచన వాక్యములు అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుటలో నెరవేరినవి.

   a. బైబిలు రెఫరెన్సులు రెండు నిబంధనలలోను కనబడును.

   b. చెప్పబడిన ప్రవచనము, దానినెరవేర్పు ముఖ్యముగా అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుటనుగూర్చిన వాటివలన దేవుని యందలి విశ్వాసము మరింత బలపడును. ఆయన వాక్యము నందును, సంకల్పము నందును మన విశ్వాసము బలపడును.

   c. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చిన ప్రవచనములు వాటినెరవేర్పుక్రైస్తవ మూలసూత్రము యందలి నమ్మకమును మరింత బల పరచుచున్నవి. (ఉదా : యేసు కన్యమరియ గర్భమున జన్మించుట, ఆయన పరిచర్య, మరణ సమాధి పునరుత్థానములు ఇవన్నీ దైవిక జ్ఞానము చొప్పున ముందుగనే చెప్పబడినవి.

3. అపొస్తలులు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుదురని యేసుచేసిన వాగ్దానమును ప్రత్యేకముగా పరిశీలింతము.

   a. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చిన వాగ్దానము చేయబడిన సందర్భము, తదుపరి అన్నికాలములలోను యున్న క్రైస్తవులకు చేయబడిన వాగ్దానముతో

కూడయున్నట్లు గమనింతము.

b. పరిశుద్ధాత్మ బాప్తిస్మము తరువాత అపొస్తలులతో కలిసి పరిశుద్ధాత్ముడు ఎట్లు పనిచేసెనో గమనింతము.

I. **అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుటను గూర్చియున్న ప్రవచన వాక్యములను గమనించుము :**

A. యోవేలు 2:28-32 పరిశుద్ధాత్మ బాప్తిస్మముతో కూడియున్న ప్రవచనమై యున్నది.

1. యోవేలు ప్రవచనము అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చియున్నది. అపొ. పేతురు దాని నెరవేర్పు యిదే అని చెప్పాడు (అపొ.కా. 2:1-4; 10-21).

a. అపొ.కా. 2:1-4 పంన్రెండుమంది అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుటను తెలియజేయుచున్నది. (అపొ.కా. 1:26).

b. "ప్రవక్తయైన యోవేలుద్వారా చెప్పబడినదియిదే" అని అపొ.కా. 2:16 చెప్పుచున్నది.

2. అయితే యోవేలు ప్రవచనము పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఒక్కటే గాక ఇంకా మిగతా సంగతులను గూర్చికూడ యున్నది.

a. యోవేలు ద్వారా చెప్పబడి, దానినెరవేర్పును లూకా ద్వారా లిఖించబడిన పరిశుద్ధాత్మ అద్భుత వరములు అపొస్తలులేగాక, యితరులుకూడ పొందియుండిరి.

b. గనుక అపొస్తలులు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుట యోవేలు ప్రవచనము యొక్క పాక్షిక నెరవేర్పుయియున్నది.

c. అపొస్తలులు, మిగతావారుకూడ, అనగా స్త్రీలు, అన్యజనులు కూడ పరిశుద్ధాత్మ అద్భుతవరములు పొందినప్పుడు యోవేలు 2:28-32లో చెప్పబడిన ప్రవచనము సంపూర్తిగా నెరవేరినది (అపొ.కా. 8:14-17; 21:9; 10:45).

B. మత్తయి 3:11 ఒక సహజ ప్రవచనము. దానిలో పరిశుద్ధాత్మ బాప్తిస్మము

కూడ ఇమిడియున్నది.

1. మత్తయి 3:11లో మూడు ప్రత్యేక బాప్తిస్మములు చెప్పబడెను.

   a. బాప్తిస్మమిచ్చు యోహాను ఇచ్చుచున్న బాప్తిస్మము

   b. అప్పటికి భవిష్యత్తులోయున్న యేసుక్రీస్తు యిచ్చు పరిశుద్ధాత్మ బాప్తిస్మము.

   c. అప్పటికే ఇంకా భవిష్యత్తులో యున్న శిక్షావిధి సంబంధమైన అగ్ని బాప్తిస్మము.

2. యోహాను చెప్పిన మాటలను వినిన ప్రజలు వివిధ వ్యక్తులు, యోహాను చెప్పిన బాప్తిస్మములు వివిధములుగా వారికి వర్తించును.

   a. యెరూషలేము, యూదయప్రాంతముల ప్రజలు బాప్తిస్మమిచ్చు యోహానుచే బాప్తిస్మము పొందుచుండిరి (మత్తయి 3:5-6).

   b. దుర్మార్గులైన పరిసయ్యులు, సద్దూకయ్యులు కూడ అక్కడ ఉండిరి (మత్తయి 3:7-8).

   c. అప్పటికంకా అపొస్తలులు కాని వారు కూడ కొందరు అక్కడ ఉండిరి. అప్పటికి వారు యోహాను యొక్క శిష్యులుగా నుండిరి. తదుపరి వారు క్రీస్తు శిష్యులయ్యిరి (యోహాను 1:35-42).

3. అగ్నిబాప్తిస్మము నిజానికి శిక్షకు సంబంధించినది. అది నాశనకరమైనది. (మత్తయి 3:11).

   a. మత్తయి 3:10లో యోహాను చెప్పిన నిష్ఫలమైన చెట్లు పరిసయ్యులు, సద్దూకయ్యులు నరకబడి అగ్నితో నాశనము చేయబడుదురు.

   b. గోధుమలనుండి పొట్టును వేరుచేసి, పొట్టును ఆయన ఆరని అగ్నిలో కాల్చివేయును (12వ వచనము).

   c. గనుక 11వ వచనములో చెప్పబడిన అగ్నిబాప్తిస్మము, నాశనకరమైనది, శిక్షసంబంధితమైనది. మారుమనస్సు పొందని

వారికి, పరిసయ్యులు సద్దూకయ్యుల వంటివారికి అది వర్తించును.

C. మార్కు 9:1 ఒకసాధారణ ప్రవచనము. అందులో పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఇమిడియున్నది.

1. ఈ వచనము సంఘము యొక్క జన్మదినమును వర్ణించుచున్నది. అది అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందగా ఆవిష్కరించబడినది.

a. యిది యేసుక్రీస్తుయొక్క మాటలు వినుచున్నవారి జీవిత కాలములోనే సంభవించునట్టిది.

b. భూ రాజ్యముల వలెగాక క్రీస్తు రాజ్యము ఆత్మయొక్క బలముతో ఆవిష్కరింపబడెను.

2. మార్కు 9:1లో చెప్పబడిన బలము లేక శక్తిని గూర్చి మిగతా ప్రవచనములు వివరణ యిచ్చుచున్నవి.

a. పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందినవారు ఇక్కడ గుర్తించబడిరి.

b. ఆ శక్తి యొక్క తత్వము, ప్రయోజనముల, ప్రత్యక్షత ఇక్కడ చెప్పబడలేదు.

D. యోహాను 14-16 అధ్యాయములు అపొస్తలులు పొందుపరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చి ప్రత్యేకముగా చెప్పబడిన ప్రవచనము.

1. యేసు ప్రభువు అపొస్తలులకు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మమును వాగ్దానము చేసెను.

E. లూకా 24:49 అపొస్తలులకు వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క ప్రత్యేక ప్రవచనము.

1. ఇక్కడ యేసు అపొస్తలులకు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మమును వాగ్దానము చేసెను.

2. లూకా 24:49పై ఆధారపడి బైబిలు విద్యార్థి యెవడును

అపొస్తలులు తప్ప ఇంకెవ్వరు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుదురని ఊహించడు.

F. అపొ. కా. 1:8 అపొస్తలులకు ప్రత్యేకముగా చేయబడిన పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క ప్రవచనము.

a. ఈ వచనము ప్రభువైన యేసు ఆరోహణముకాకముందు తన అపొస్తలులకు చెప్పిన సంగతియైయున్నది.

1. అపొ.కా. 1:8 నిబట్టి పరిశుద్ధాత్మ ద్వారా అపొస్తలులు శక్తి నొందెదరు అని చెప్పుచున్నది.

a. యేసుయొక్క వ్యక్తిగత పరిచర్యకు అపొస్తలులు పరిపూర్ణ సాక్షులు. వారాయనతో ఎక్కువ సమయమును గడిపిరి.

b. అపొస్తలులు పునురుత్థాన సువార్తకు పరిపూర్ణ వార్తవాహులు ఏలయనగా వారు పరిశుద్ధాత్మ ద్వారా సర్వసత్యములోనికి నడిపించబడిరి మరియు ఆయన సంగతులను వారు జ్ఞాపకము చేసికొనగల్గిరి.

c. పరిశుద్ధాత్మశక్తినొంది అపొస్తలులు సార్వజనిక సువార్తను సర్వలోకమునకు అందియ్యవలసియున్నది.

## II. యోహాను 14-16 అధ్యాయములలో పరిశుద్ధాత్మ బాప్తిస్మము కేవలము అపొస్తలులకు మాత్రమే వాగ్దానము చేయబడెను :

A. పరిశుద్ధాత్మ బాప్తిస్మము అపొస్తలులకు మాత్రమే వాగ్దానము చేయబడెను. ఈ అధ్యాయములలో యున్న యితర వాగ్దానములు అన్నియుగములలో యుండు క్రైస్తవులందరికి వర్తించును.

1. ఈ సంభాషణ జరిగేసరికి క్రీస్తుతో అపొస్తలులు మాత్రమే యుండిరి (యోహాను 13:1).

2. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చి ప్రత్యేక విధముగా అపొస్తలులకు మాత్రమే వాగ్ధానము చేయబడెను. అందువలన పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క నెరవేర్పు అపొస్తలులలో మాత్రమే కనబడును

(అపొ.కా. 2:1-4).

3. అపొస్తలులకు యేసు నిత్యనివాసమును సిద్ధపరచుచున్నట్లు యోహాను 14:1-3 చెప్పుచున్నది.

a. నిత్యనివాసము అపొస్తలులకు మాత్రమే గాక యితరులకును వాగ్దానము చేయబడెను.

b. ఈ సందర్భములో అపొస్తలులు మాత్రమే యేసునొద్ద యుండిరి.

c అయితే పరలోకమును గూర్చిన వాగ్దానము అపొస్తలులకు మాత్రమే పరిమితము చేయబడక క్రైస్తవులందరికీ వాగ్దానము చేయబడెను.

B. యోహాను 14:13-14 అపొస్తలులకు మాత్రమేవర్తించెను.

1. వివిధములైన అభ్యర్థనలను నెరవేర్చువాగ్దానము అపొస్తలులకు మాత్రమే చెందును. అది అపొస్తలులకు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చిచేసిన వాగ్దానముతో సరిసమానమైనవి.

2. అపొస్తలులకు చేయబడిన వాగ్దానము మత్తయి 18:18-19లో ఇయ్యబడిన ప్రత్యేక బాధ్యతలతో సమానముగా యున్నది.

C. యోహాను 14:16-17 అపొస్తలులకు మాత్రమే వర్తించును.

1. ఆదరణ కర్త అనగా పరిశుద్ధాత్మయని 26వ వచనము చెప్పుచున్నది.

2. గ్రీకు భాషలో ఆమాటకు పలుభావములున్నవి. అయిన అది సహాయకుడు, ఉత్తరవాది యను భావమిచ్చుచున్నది.

D. యోహాను 15:16 అపొస్తలులకు మాత్రమే వర్తించును.

E. యోహాను 15:26-27 అపొస్తలులకు మాత్రమే వర్తించును.

1. 26వ వచనములో యేసుపరిశుద్ధాత్మ (బాప్తిస్మమును) పంపుదునని వాగ్దానము చేసెను.

a. అంతకుముందు యోహాను 14:16లో యేసు, పరిశుద్ధాత్మను

తండ్రిపంపునని చెప్పెను.

b యిది స్వవిరుద్ధమైనది గాక దైవత్వములో యున్న ఏకత్వమును సూచించుచున్నది.

2. పరిశుద్ధాత్మ ఇక్కడ సత్యస్వరూపియైన ఆత్మయని చెప్పబడినది.

F. యోహాను 16:7–8 అపొస్తలులకు మాత్రమేవర్తించును.

G. యోహాను 16:13–14 అపొస్తలులకు మాత్రమే వర్తించును.

H. యోహాను 16:23–24 అపొస్తలులకు మాత్రమే వర్తించును.

1. యేసు వెడలిపోయిన తరువాత అపొస్తలులు నేరుగా యేసును అభ్యర్థించలేరు.

2. పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన తరువాత అపొస్తలుల అభ్యర్థన లన్నియును తండ్రికే చేయవలసియుండును.

పరలోకాధికారము వలన అపొస్తలులు క్రీస్తు బోధను ప్రకటించిరి (మత్తయి 10:19–20; 18:18–19; అపొ.కా. 2:42).

**ముగింపు :**

1. అపొస్తలులకు వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చిన ప్రవచనములు రెండు నిబంధనలలోను యున్నవి.
2. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చిన సాధారణ ప్రవచనములు ప్రత్యేక ప్రవచనములు రెండు అపొస్తలులను గూర్చి చెప్పబడినవే.
3. క్రీస్తు యొక్క అపొస్తలులు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందిరి.
4. యోహాను 14–16 అధ్యాయములలోని కొన్ని అంశములు నేటి క్రైస్తవులకును వర్తించును.
5. దేవుని సింహాసనము యెదుట, యేసుక్రీస్తు పరిశుద్ధాత్ముడుకూడ నమ్మకమైన క్రైస్తవులను గూర్చి విజ్ఞాపన చేతురు.

   a. పరిశుద్ధాత్ముడు క్రైస్తవుని యొక్క ఉత్తరవాది (యోహాను 14–16; రోమా 8:26).

b. యేసుక్రీస్తు కూడ క్రైస్తవుని యొక్క ఉత్తరవాది (I యోహాను 2:1)

6. క్రొత్తనిబంధన నిచ్చుటకు పరిశుద్ధాత్మప్రేరణ (inspiration) ను దేవుడు ఎంచుకొనెను.

a. అపొస్తలులు దేవుని చిత్తమును దోష రహితముగా పరిశుద్ధాత్మావేశము వలన ప్రజలకు తెలియజేసిరి.

b. పరిశుద్ధాత్మ దేవుని ప్రమేయము లేకుండా క్రైస్తవ్యములో మనకు కచ్చితమైన అధికారము ఉండియుండకపోవును.

7. దైవత్వములోని ముగ్గురు మూర్తులలోను పరిపూర్ణ ఐక్యతకలదు.

8. దేవుని సేవకులు పాపమును ఖండించి, మారుమనస్సు నాజ్ఞాపించు బాధ్యత కలిగియున్నారు (మత్తయి 19:28).

9. ఆదిమ సంఘాభివృద్ధి కొరకు పరిశుద్ధాత్మ బాప్తిస్మము అవుసరమాయెను. మరియు నేటికిని బైబిలు అధికారము స్థిరపరచబడియున్నది.

# 41. పరిశుద్ధాత్మ బాప్తిస్మము

## ( The Baptism of the Holy Spirit)

### మత్తయి 3 :11

**పరిచయము :**

1. పాతనిబంధన అపో.కా. 2వ అధ్యాయము వైపు ముందుకు చూచుచుండెను. క్రైస్తవ్యము తన ఆరంభమును గూర్చి అపో.కా.2లోని పెంతెకొస్తువైపు వెనుకకు చూచును.

   a. పాతనిబంధన ప్రవచనములు పెంతెకొస్తునాటి సంఘటనలను గూర్చి ప్రవచించెను (యిర్మియా 31 :31-34; యెషయా 2:2-4; మీకా 4:1-3).

   b. క్రీస్తుసంఘము అపో.కా.2లో పెంతెకొస్తు నాడు ఆవిర్భవించెను (అపో.కా. 2:47).

2. పెంతెకొస్తు ఒక యూదుల పండుగ. దానిని దేవుడే నిర్ణయించెను.

   a. అది వారముల పండుగ యని చెప్పబడెను కూడ. యూదులందరు హాజరుకావలసిన మూడు పండుగలలో అది ఒకటి (నిర్గమ 34:22-23).

   b. ఏడువారములు+ ఒకదినము తరువాత పెంతెకొస్తు ఆచరింపబడెను (అనగా మొత్తము 50 దినములు). పస్కా సబ్బాతు తరువాత మొదటి దినమున వచ్చును (లేవీ 23:4-21)

   c. గనుక పెంతెకొస్తు ఎల్లప్పుడు ఆదివారముననే వచ్చును.

   d. పెంతెకొస్తునాడు యెరూషలేముకు వచ్చుజనము, స్థానికులు కలసి పదిలక్షలకుపైగా యుందురు.

   e. క్రీస్తుసంఘము స్థాపించబడిన పెంతెకొస్తునాడు అపో.కా. 2వ అధ్యాయములో యెరూషలేము యొక్క పరిస్థితి అది.

3. అపో.కా. 2లో యున్న పెంతెకొస్తు ప్రత్యేమైనది ఏలయనగా ఆనాడు అపొస్తలులు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందిరి. తదుపరి

పరిశుద్ధాత్మావేశము వలన సువార్త బోధించిరి. ఆ సమయమందు ప్రభువు సంఘము ఆరంభమాయెను (అపొ.కా. 2:1-47).

a. పండ్రెండు మంది అపొస్తలులు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 1:26; 2:1-4, 7,14).

b. అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందినప్పుడు గొప్ప శబ్దము కలిగెను (అపొ.కా. 2:2).

c. అందరు చూడగల్గునట్లు అక్కడ కొంత వింతజరిగెను (2:3)

d. అపొస్తలులు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందగా కొంత వింత అక్కడ సంభవించెను. అపొస్తలులు దేవుని సత్యమును వారు నేర్చుకొనని వేర్వేరు భాషలలో ప్రకటించిరి.

4. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చి బైబిలునుండి కొన్ని వాస్తవములను పరిశీలించి, ఆ బాప్తిస్మము నేడున్నదా లేదాయని తెలిసికొందము.

a. లేఖనములను పరిశీలించిన తరువాత నేడు పరిశుద్ధాత్మ బాప్తిస్మము సంభవించుట లేదని గ్రహించితే, పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందితిమని నేడు చెప్పుకొను వారిని అబద్ధికులని నిర్ణయింపవచ్చును.

b. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చిగాని (మరింకేదైనా దానిని గూర్చిగాని) బైబిలు చెప్పునదే ఖచ్చితము. దానిని అందరు అట్లే అంగీకరించవలయును.

I. **దేవుడు మాత్రమే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడు:**

A. యేసుక్రీస్తు ఒక్కడు మాత్రమే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చు వాడని లేఖనములు చెప్పుచున్నవి (లూకా 24:49; యోహాను 16:7; అపొ.కా. 1:4; 2:33).

B. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పంపుటలో తండ్రియైన దేవుడు కూడ పాలుపొందారు (యోహాను 14:16; 15:26).

C. దేవుడు తప్ప మరెవరు పరిశుద్ధాత్మ బాప్తిస్మమిచ్చినట్లు లేఖనములలో ఎక్కడా చెప్పబడలేదు (మత్తయి 3:11).

II. **క్రీస్తుయొక్క అపొస్తలులు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందువారు (అపొ.కా. 1:5).**

A. యోవేలు 2:28–32లో చెప్పబడిన ప్రవచనములోని అద్భుతశక్తి సంఘావిష్కరణ దినమున నెరవేర్చబడెను.

1. అపొ. పేతురు దానిని నిర్ధారించెను. యోవేలు ద్వారా చెప్పబడినది యిదేయని అతడు ఉద్ఘాటించెను (అపొ.కా. 2:16–21)

2. పరిశుద్ధాత్మ బాప్తిస్మమునకును, పరిశుద్ధాత్మద్వారా అనుగ్రహింపబడిన అద్భుతశక్తికిని వ్యత్యాసమును యోవేలు ప్రవచనము తెలియజేయుట లేదు (హెబ్రీ 2:4; I కొరింథీ 12:4–11).

3. పరిశుద్ధాత్మబాప్తిస్మము అపొస్తలులు పొందియుండగా, మొదటి శతాబ్దములో యితరులు అపొస్తలులు తమమీద చేతులుంచగా అద్భుతవరములు పొందియుండిరి (అపొ.కా. 8:15–17; 19:6).

B. మత్తయి 3:11లో "పరిశుద్ధాత్మలో ఆయన మీకు బాప్తిస్మమిచ్చును అనుమాటలో యున్న "మీకు" అను పదము అపొస్తలులని యేసు గుర్తించెను (అపొ.కా. 1:2–5).

C. యేసుయొక్క అపొస్తలులే పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందువారని ప్రత్యేకముగా వాగ్దానము చేయబడినది.

1. యేసు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును వాగ్దానము చేసినప్పుడు అపొస్తలులు మాత్రమే హాజరైయుండిరి (యోహాను 14:26; 15:26–27; 16:7; 13).

2. దానిని బట్టి సంఘారంభదినమందు అపొ.కా. 2లో అపొస్తలులు మాత్రమే పరిశుద్ధాత్మలో బాప్తిస్మముపొందిరి (అపొ.కా. 1:26; 2:1–4; 7,14).

D. తదుపరి పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఒక వాగ్దానమే గాని ఆజ్ఞకాదు. (లూకా 24:49, అపొ.కా. 1:4; 2:33,39; 10:48).

## III. పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క ప్రయోజనమేమిటి?

A. ముఖ్యముగా అపొస్తలులను ప్రత్యేక పరిచర్య నిమిత్తము తగు రీతిగా సిద్ధపరచుటకు అది ఉద్దేశించబడినది.

1. పరిశుద్ధాత్మ బాప్తిస్మము ద్వారా అపొస్తలులకు దేవుని చిత్తము బోధింపబడినది. మరియు యేసువారికి బోధించినది వారు జ్ఞాపకముంచుకొనుటకు ఉపయోగపడినది (యోహాను 14:26).
2. పరిశుద్ధాత్మ బాప్తిస్మముద్వారా అపొస్తలులు సర్వసత్యములోనికి నడిపింపబడిరి (యోహాను 16:13).

B. దేవుని వాక్యమును స్థిరపరచుట పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క మరియొక ముఖ్యప్రయోజనమైయున్నది. మరియు దానిని ప్రకటించుచున్న అపొస్తలుల వర్తమానము, యదార్థమని ధృవీకరించబడెను.

1. యేసు దేవుని కుమారుడని రుజువుచేయుటకు ఆయన చేసిన అద్భుతములు ప్రయోజనకరమాయెను (యోహాను 20:30-31).
2. అపొస్తలులు ప్రకటించినది దేవునివాక్యమే యని వారిద్వారా జరిగించబడిన అద్భుతములు స్థిరపరచెను (మార్కు 16:17-20).
3. దేవుని వాక్యము, క్రొత్త నిబంధన అపొస్తలులు పొందిన పరిశుద్ధాత్మ బాప్తిస్మము వలనను, అపొస్తలుల ద్వారా చేతులుంచబడిన వారు జరిగించబడిన అద్భుతములవలనను స్థిరపరచబడెను (హెబ్రీ 2:2-4).

## IV. పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క కాలము పరిమితము :

A. అద్భుతవరములు ఏ ప్రయోజనము కొరకు ఉద్దేశించబడెనో, అది సాధించబడినప్పుడు అద్భుతములు నిలిచిపోవలెనని దేవుడు నిశ్చయించెను.

1. అద్భుతములు, అద్భుత వరములు తాత్కాలికము, సంఘారంభ సమయ మందును తదుపరి సమయమందును అవి ప్రత్యేకత కలిగియుండెను (I కొరింథీ 13:8-13).

2. ఆదిమసంఘ నాయకులును, తదుపరి కొన్ని దశాబ్ధముల వరకును సంఘంమును నడిపించుటకు అద్భుత వరములు ప్రయోజనకరమాయెను (ఎఫెసీ 4:11–14).

B. అద్భుతములు ఏ ప్రయోజనము నిమిత్తము జరిగించబడెనో, అది సాధించబడిన తరువాత అవి నిలిచిపోయెను.

1. క్రొత్తనిబంధన సంపూర్తిగ లిఖించబడిన తరువాత అద్భుతములు నిలిచిపోయెను (I కొరింధీ 13:8–13; ఎఫెసీ 4:11–14).

2. అపొస్తలులు, అపొస్తలులచే చేతులుంచబడినవారు మృతిజెందగా, ఇక అద్భుతము లెన్నడు లేకపోయెను.

C. ఎఫెసీ పత్రికను పౌలు వ్రాయుసరికి అమలులో యున్నది ఒకే ఒక్క బాప్తిస్మమని అతడు వ్రాసెను. ఆ బాప్తిస్మమే నేటికిని అమలులో యున్నది (ఎఫెసీ 4:5).

1. ఆ ఒక్క బాప్తిస్మమే యేసుయిచ్చిన గొప్ప ఆజ్ఞలలో ఆజ్ఞాపించిన నీటి బాప్తిస్మము (మత్తయి 28:18–20; మార్కు 16:16)

2. ఆ నీటి బాప్తిస్మమే ఇప్పుడు రక్షించు బాప్తిస్మము ( I పేతురు 3:20–21; అపో. కా. 22:16).

**ముగింపు :**

1. అపొస్తలులు మాత్రమే పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందిరి.

a. అది అపొస్తలులకు మాత్రమే వాగ్దానము చేయబడెను (యోహాను 14–16).

b. సంఘావిష్కరణదినమందు అపొస్తలులు మాత్రమే పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందిరి (అపో.కా. 1:26; 2:1–4; 7,14)

c ఆదినమందు ఇంచుమించు 3000 మంది బాప్తిస్మము పొందిరి (అపో.కా 2:42)

d 120 మంది శిష్యులుగాని, ఇంకెవరైనా గాని పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన రికార్డు యేమీలేదు.

e పెంతెకొస్తునాడు మారుమనస్సు పొందిన ప్రజలు సహోదరులారా,

మేమేమి చేతుమని అపొస్తలులనే అడిగారు గాని 120 మంది శిష్యులను కాదు (అపొ.కా. 2:37).

f పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందినవారు గలిలయులు కారా? యని ప్రశ్నింపబడినది. అందును బట్టి అది అపొస్తలులకు మాత్రమే పరిమితము చేయబడెను.

g గ్రంథకర్తయైన లూకా అపొస్తలులకార్యముల గ్రంథమును 120 మంది శిష్యుల కార్యములను గాక, అపొస్తలుల యొక్క కార్యములనే వ్రాసాడు.

2. అపొస్తలులు, అపొస్తలులు చేతులుంచబడినవారు మరణించగా అద్భుతములన్నీ ఆగిపోయెను.

3. యేసుయొక్క అపొస్తలులుగాయుండే అర్హతగలవారెవరు ఈనాడు సజీవవులుగా లేరు (అపొ.కా. 1:21-22; I కొరింధీ 15:8).

4. పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క ప్రయోజనము నెరవేరిపోయెను గనుక దాని అవుసరత ఇక యేమీలేదు (I కొరింధీ 13:8-13; ఎఫెసీ 4:11-14; యాకోబు 1:25; మార్కు 16:20; హెబ్రీ 2:3-4; యోహాను 20:30-31).

5. బైబిలును చదువుట ద్వారా పరిశుద్ధాత్మ బాప్తిస్మము గాని ఏరకమైన అద్భుతములుగాని ఇప్పుడు అవుసరము లేదని గ్రహించుకొనవచ్చును.

# 42. ప్రఖ్యాత ఉపమానములు

## ( The Remarkable Parables)

### మత్తయి 13 :10

**పరిచయము :**

1. ఉపమానమనగానేమి?

   a. ఒక నీతిని బోధించు చిరుకథ అది.

   b. బైబిలు సంబంధ ఉపమానము మానవుడు బాగుగా ఎరిగిన దానిని సూచిస్తు దాని ప్రక్కన ఆత్మీయపాఠమును నేర్పునట్టిది.

   c. భూసంబంధమైన కథలోయున్న ఆత్మీయ భావాన్ని బోధించేది ఉపమానము.

2. యేసు చెప్పిన ఉపమానములు, దైవిక సత్యములను వర్ణిస్తాయి. ఉపమానముల ద్వారా బోధించే విధానముశక్తివంతమైది.

I. **దైవిక సత్యాన్ని వర్ణించుటకు సాధారణ జీవనసంగతులు ఉపమానములలో వినియోగించబడెను.**

A. కొన్ని ఉపమానములు వ్యవసాయమును సూచించును.

1. విత్తువాని ఉపమానము సువార్తకును మానవుల హృదయానికి పరలోక రాజ్యవిషయంలో యున్న సంబంధాన్ని వర్ణిస్తాది (మత్తయి 13:1-23; మార్కు 4:1-20; లూకా 8:4-18).
2. విత్తనమును గూర్చిన ఉపమానము దేవుని వాక్యమును గూర్చిన యట్టిది (మార్కు 4:26-29)
3. గురుగులను గూర్చిన ఉపమానము అబద్ధబోధకులను గూర్చి వారి అబద్ధబోధను గూర్చి మరియు మెలకువగా యుండుటను గూర్చి చెప్పబడినది (మత్తయి 13:24-30, 36-43)
4. ఆవగింజను గూర్చిన ఉపమానము విశ్వాసమును గూర్చి హెచ్చరించునట్టిది (మత్తయి 13:31-32)

5 నిష్ఫలమైన అంజూరపుచెట్టును గూర్చిన ఉపమానము మోసమును గూర్చి హెచ్చరించునది (లూకా 13:6–9).

6. పనివారిని గూర్చిన ఉపమానము రాజ్యమును గూర్చిచెప్పబడిన ఉపమానములలో ఒకటిది (మత్తయి 20:1–16).

7. ద్రాక్షవల్లి మరియు గుత్తకియ్యబడిన కాపులను గూర్చిన ఉపమానము విశ్వాసములో నిలకడగా యుండుటను గూర్చి చెప్పబడినది (మత్తయి 21:33–46; మార్కు 2:1–12; లూకా 20:9–18).

8. చిగురించు లేతదైన అంజూరపుకొమ్మను గూర్చిన ఉపమానము ఆనాటి పరిస్థితులను వర్ణించును (మత్తయి 24:32–35; మార్కు 13:28–31; లూకా 21:29–33).

9. ద్రాక్షావల్లి, తీగలను గూర్చిన ఉపమానము మన ప్రభువుకు చేయు సేవను గూర్చినట్టిది (యోహాను 15:1–8).

10. నశించిన గొర్రెను గూర్చిన ఉపమానము పాపములో పడిన వారిని రక్షించుటకున్న దేవుని ఆసక్తిని గూర్చి చెప్పుచున్నది (మత్తయి 18:12–14; లూకా 15:1–7).

11. గొర్రెలదొడ్డిని గూర్చిన ఉపమానము రాజ్యములో ప్రవేశమును గూర్చి బోధించునట్టిది (యోహాను 10:1–18).

B. అనేక ఉపమానములు గృహనిర్వాహకత్వమును గూర్చి ధనమును గూర్చి బోధించును.

1. ఇద్దరు ఋణస్థులను గూర్చిన ఉపమానము క్షమాపణను గూర్చిబోధించును (లూకా 7:36–50).

2. దాచబడిన ధనమును గూర్చిన ఉపమానము సంఘము యొక్కయు రాజ్యము యొక్కయు అత్యంత విలువను గూర్చి బోధించును (మత్తయి 13:44).

3. ప్రశస్తమైన ముత్యమును గూర్చిన ఉపమానము కూడ సంఘము యొక్కయు రాజ్యము యొక్కయు అత్యంత విలువను గూర్చి

బోధించును (మత్తయి 13:45-46).

4. బుద్ధిహీనుడైన ధనవంతుని గూర్చిన ఉపమానము భౌతిక ధనము అశాశ్వతమని తెలియజేయుచున్నది. (లూకా 12:25-33).
5. శిష్యత్వపు మూల్యమును గూర్చి చెప్పబడిన ఉపమానము లూకా 14:25-33లో యున్నది.
6. పడిపోయిన నాణెమును గూర్చిన ఉపమానము నశించినవారిని వెదకుటలోనున్న ఆనందమును తెలియజేయుచున్నది (లూకా 15:8-10).
7. అనీతిమంతుడైన దాసుని గూర్చిన ఉపమానము నమ్మకముగా యుండుటను గూర్చి చెప్పబడినది (లూకా 16:1-13).
8. ధనవంతుడు లాజరును గూర్చిన సందర్భము తీర్పును గూర్చి తెలియజేయును (లూకా 16:19-31).
9. నిష్ఫలమైన దాసుని గూర్చిన ఉపమానము నమ్మకమైన శిష్యత్వమును గూర్చి బోధించును (లూకా 17:5-10).
10. మీనాలను గూర్చిన ఉపమానము తీర్పునాడు జరుగు బహుమానము శిక్షలను గూర్చి చెప్పును (లూకా 19:11-27; మత్తయి 25:14-30)
11. పరలోక ధనమును గూర్చిన ఉపమానము యేసుక్రీస్తు అనుచరులు భూసంబంధమైన వాటిని గూర్చిగాక పరలోకమును వెదకాలని హెచ్చరించుచున్నది (మత్తయి 6:19-21).
12. కఠినుడైన దాసుని గూర్చిన ఉపమానము క్షమాపణను గూర్చి బోధించుచున్నది (మత్తయి 18:21-25).
13. తప్పిపోయిన కుమారుని గూర్చి ఉపమానము విశ్వాసము నుండి తొలగిపోవుటను గూర్చి, మారుమనస్సును గూర్చి బోధించు చున్నది (లూకా 15:11-32).

C కొన్ని ఉపమానములు వివాహమును గూర్చి చెప్పుచున్నవి.

1. పది మంది కన్యలను గూర్చిన ఉపమానము నమ్మకముగా

యుండుటను గూర్చి బోధించుచున్నది (మత్తయి 25:1-13).

2. మెలకువగాయుండుటకు గూర్చి చెప్పిన ఉపమానము, క్రీస్తు మరల వచ్చువరకు నమ్మకముగా యుండవలెనని హెచ్చరించుచున్నది (లూకా 12:35-41).
3. వివాహ విందునుగూర్చిన ఉపమానము దేవుని పిలుపును అంగీకరించుటను గూర్చి చెప్పుచున్నది (మత్తయి 22:1-14).
4. ప్రథమస్థానమును గూర్చిన ఉపమానము వినయమును గూర్చి చెప్పుచున్నది (లూకా 14:7-11).

D. మిగతా ఉపమానములు దైనందిన జీవితమును గూర్చిబోధించును.

1. అర్ధరాత్రివేళ వచ్చిన మిత్రుని గూర్చిన ఉపమానము ఎడతెగని ప్రార్థనను గూర్చి బోధించుచున్నది. (లూకా 11:5-13).
2. పులిసినిపిండిని గూర్చిన ఉపమానము రాజ్యవిస్తరణఎట్లు జరుగునో బోధించుచున్నది (మత్తయి 13:33).
3. మంచిసమరయుని గూర్చిన ఉపమానము తోటిమానవుని యెడల బాధ్యతను గూర్చి బోధించును (లూకా 10:25-37).
4. వలలనుగూర్చిన ఉపమానము తీర్పును గూర్చినయట్టిది (మత్తయి 13:47-50).
5. సాకులు చెప్పే యుపమానము దేవుని పిలుపు విషయమును గూర్చిన యట్టిది (లూకా 14:15-24).
6. పరిసయ్యుడు సుంకరిని గూర్చిన ఉపమానము వినయమును గూర్చిబోధించును (లూకా 18:9-14).
7. ఇద్దరు కుమారులను గూర్చిన ఉపమానము మారుమనస్సును బోధించును (మత్తయి 25:31-46).
8. గొర్రెలు మేకలనుగూర్చినది తీర్పును గూర్చిన ఉపమానము (మత్తయి 25:31-46).
9. ద్వారములను గూర్చిన ఉపమానము తీర్పును గూర్చినట్టిది (మత్తయి 7:13-14).

10. ఉప్పును గూర్చినది శిష్యత్వమును గూర్చినట్టిది (మత్తయి 5:13).
11. వెలుగును గూర్చినది శిష్యత్వమును గూర్చినట్టిది (మత్తయి 5:14-16).
12. అభ్యంతర పరచేకన్నును గూర్చినది స్వీయక్రమశిక్షణను గూర్చినది (మత్తయి 5:29-30).
13. గ్రుడ్డివారు త్రోవచూపు ఉపమానము అవినీతిని గూర్చి బోధించును (మత్తయి 15:10-20).
14. మాసికలు, ద్రాక్షతిత్తులును గూర్చిన ఉపమానము దేవుని నిబంధనల సంబంధమును గూర్చి బోధించును (మత్తయి 13:10-17).

## II. ఉపమానములు పలువిధములుగా బోధించును :

A. అడిగిన ప్రశ్నలకు జవాబుగా యేసు ఉపమానములనుపయోగించెను. నా పొరుగువాడెవడు? అనే ప్రశ్నకు జవాబుగా యేసు మంచి సమరయుని ఉపమానము చెప్పెను (లూకా 10:25-37).

B. మంచిమనస్సుగలవారు గ్రహించునట్లును దుష్టహృదయులకు మర్మముగాను ఉండునట్లు యేసు ఉపమానములనుపయోగించెను (మత్తయి 13:10-17).

C. ప్రజలు సత్యమును అంగీకరించునట్లు ఉపమానములు వాడబడెను. ఆసత్యము వారికి వర్తించునని వారుగ్రహించకముందే దానిని వారంగీకరించేవారు.

1. మంచిసమరయుని ఉపమానమును యేసు అట్లు వినియోగించెను.
2. పాతనిబంధనలో చిన్న మేకపిల్లనుగూర్చి చెప్పబడిన ఉపమానమును అట్టిదే (2 సమూయేలు 12:1-14).

D. దైవిక సత్యమును బోధించుటకుగాను ఉపమానములు సాధ్యమైనంత సూక్ష్మముగా చెప్పబడెను.

1. యేసుదైనందిన చర్యలలోని సంఘటనలను యదార్థముగా చిత్రీకరించెను.
2. మానవుడేమాత్రము ఎరుగని దైవిక సత్యములను మానవుడెరిగిన సంగతులనుపయోగించి యేసుదైవిక సత్యములను చిత్రీకరించెను.
3. దేవుని వాక్యమును గంభీర పదజాలములతోను, క్లిష్టమైన వివరణలతోను అలంకరింప నవుసరంలేదు.
4. సాధ్యమైనంత సింపుల్‌గా దేవుని వాక్యము బోధింపబడాలి. అప్పుడే అది కార్యసిద్ధినొందును.

**ముగింపు :**

1. సత్యము నంగీకరించువానికి ఉపమానములు సత్యమును బోధించును.
2. ఉపమానములు సత్యమును లేపనముచే కప్పి సులభముగా జ్ఞాపకముంచుకొనులాగున చేయును.
3. పాత, క్రొత్తనిబంధనలు రెంటిలోను ఉపమానములు అగుపడును.
4. యేసుచేసిన బోధ అంతయు ఇంచుమించు ఉపమానములలోనే యుండెను.
5. క్రైస్తవులకు ప్రాముఖ్యమైన రక్షణ, క్రైస్తవ జీవనము, క్రైస్తవ విధులు, తీర్పు మొదలగు ప్రాముఖ్యమైన అంశములను యేసుచెప్పిన ఉపమానములు మనకు వివరించును.

# 43. అన్యాయస్థుడైన తీర్పరి ఉపమానము

## ( The Parable of the Unjust Judge)

**లూకా 18 : 1-8**

**పరిచయము :**

1. అన్యాయస్థుడైన తీర్పరిని గూర్చిన ఉపమానములోని పాఠము మొదటి వచనములోనే చెప్పబడెను (లూకా 18:1).
2. దేవుడు తమ ప్రార్థనల యెడల ఉదాసీనుడు కాదని ఈ ఉపమానము నెరిగిన విద్యార్థులు గ్రహింతురు. ఆత్మీయముగా ఉప్పొంగుదురు.
3. ఈ ఉపమానములో ముఖ్యపాత్రలు ఒక విధవరాలు, ఆమె విరోధి మరియు ఒక తీర్పరి కనబడును.

a. పూర్వమందు ప్రజలు సమస్యలను తీర్చుటకు న్యాయాధిపతులను దేవుడు నియమించెను. ఆ న్యాయాధిపతులు లంచము తీసికొనకుండ జాగ్రత్త వహించవలెను (ద్వితీ 16:18-20; నిర్గ 23:6-9; 2 దినవృ 19:5-7).

b. న్యాయాధిపతులు బీదల యెడల న్యాయమును, కనికరమును కనుబరచవలెనని కోరబడెను (ద్వితీ 1:16-17).

c. బీదలలో మరిముఖ్యముగా విధవరాండ్రయెడల జాగ్రత్తవహించవలెనని న్యాయాధిపతులు హెచ్చరింపబడిరి (నిర్గమ 22:22-24; ద్వితీ 24:17).

I. **ఈ ఉపమానములోయున్న న్యాయాధిపతిని గూర్చి ఆలోచింతము :**

A. ఈ ఉపమానములోయున్న న్యాయాధిపతి దేవునికి భయపడువాడు కాడు (లూకా 18:2-4).

1. దేవుని యందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానమునకు మూలము (సామె 1:7; 15:33; కీర్తన 119:98).
2. ఈ న్యాయాధిపతి తన స్థానముయొక్క నమ్మకత్వమును విసర్జించి దైవజ్ఞానము చొప్పున తీర్పు తీర్చుటకు నిరాకరించుచుండెను.

B. ఈ ఉపమానములోని న్యాయాధిపతి మనుష్యులను కూడ లెక్కపెట్టక

యుండెను (లూకా 18:2-4).

1. యిది ఆశ్చర్యముకాదు. అతనికి దేవుని యందు భయము లేనందున మానవునియెడలను గౌరవములేకుండెను.
2. ఇశ్రాయేలులో యున్న ఈ న్యాయాధిపతి అతని పౌరసత్వబాధ్యతలను నెరవేర్చుటకు అయిష్టపడుచుండెను.
3. ఆ న్యాయాధిపతి అక్రమకారుడు, నిందార్హుడు.

C. కానికారణము కొరకు ఆ తీర్పరి అయిష్టముతోనే తీర్పు తీర్చెను.

1. అతడు దైవికబాధ్యతవలన గాని, పౌర బాధ్యతల వలనగాని కదలింపబడలేదు.
2. అతడు జాలి చేతకదలింపబడలేదు.
3. గాని ఆవిధవరాలు ఎడతెగక గోజాడుటవలన తీర్పు చెప్పవలసి వచ్చెను.

D. ఈ ఉపమానములోయున్న తీర్పరి దేవునికి గురుతుగా యున్నాడు.

1. ఈ అన్యాయపు తీర్పరి దేవుని తత్వమునకు, ప్రవర్తనకు గురుతు మాత్రము కాదు.
2. ఈ న్యాయాధిపతి తనకు ప్రార్థనలు, విజ్ఞాపనలు చేయుదేవునికి గురుతుగా యున్నాడు (లూకా 18:7-8).

## II ఈ ఉపమానములో యున్న విధవరాలిని గమనించుదము

A. ఉపమానములో యున్న విధవరాలు బాధితురాలు

1. ఆమెచట్ట బద్ధమైన న్యాయమును కోరుకొన్నది.
2. ఆమె చట్టబద్ధమైన అధికారి నుండి న్యాయము కోరుకొన్నది.
3. ఆమెకున్యాయము తీర్చేస్థావరము ఇంకొకటిలేకపోయెను.
4. ఏమైనా లంచము నిచ్చుశక్తి బహుశ ఆమెకు లేకుండెను. ఆమె బీద విధవరాలు.

B. ఆవిధవరాలే విడువకుండా గోజాడింది :

1. ఎడతెగకుండా గోజాడుట వలన తీర్పరి తానుచేయవలసిన పని చేసాడు.
2. పదేపదే విజ్ఞాపన చేయుటవలన ఆమెకుపనిజరిగింది.

C. తమప్రార్ధనలను బట్టి దేవుని కదల్చు బిడ్డలకు మాదిరిగా ఈ విధవరాలున్నది.
1. ప్రార్థనలో వ్యర్థమైన మాటలు వల్లించరాదు (మత్తయి 6:7-8).
2. అయినను క్రైస్తవుడు తరుచు ప్రార్థించవలెను (I థెస్స 5:17; కొల్స 4:2; ఎఫెసీ 6:18; రోమా 12:12).

III. **ఈ ఉపమానము యొక్క ముగింపు ఆలోచింతము :**

A. బైబిలు మానవుల యొక్క వివిధరకములైన విశ్వాసమును గూర్చి చెప్పుచున్నది.
1. బలహీన విశ్వాసము (రోమా 14:1)
2. మృత విశ్వాసము (యాకోబు 2:17,20,26).
3. సహించు విశ్వాసము (మత్తయి 24:13; ప్రక 2:11).
4. విశ్వాసలేమి / విశ్వాసములేకపోవుట (2 థెస్స 3:2).
5. వణుకునట్టి విశ్వాసము (యాకోబు 2:19)
6. అల్ప విశ్వాసము (మత్తయి 6:30; 8:26; 17:17-21).
7. నిష్కపట విశ్వాసము (2 తిమో 1:5).
8. గొప్ప విశ్వాసము (లూకా 7:9).
9. కార్యాచరణ విశ్వాసము (2 థెస్స 1:11; యాకో 2:18).
10. పోరాడు విశ్వాసము (I తిమో 6:12).
11. డాలు లాంటి విశ్వాసము (ఎఫెసీ 6:16).
12. అచంచల విశ్వాసము (యాకోబు 1:6).

B. ఎడతెగక తరుచు చేయు ప్రార్థనలకు ముందు దైవభక్తి విశ్వాసములు అవసరము.

1. విశ్వాస సంబంధమైన ప్రార్థనలు, దేవుని బిడ్డను పాపమునుండి రక్షించును. (యాకోబు 1:5-8; 5:15).
2. నీతిమంతుని ప్రార్థనలు మనఃపూర్వకమైనవై బలమైనవై యుండును. వాటివలన మేలుకలుగును (యాకోబు 5:16).

C. దేవుని లిఖితపూర్వక వాక్యము వలన విశ్వాసము కలుగును.

1. ఈ విశ్వాసము ఇప్పటికే అప్పగింపబడియున్నది.
2. దేవుని వాక్యరుజువులపై విశ్వాసము ఆధారపడియున్నది (రోమా 10:17).

**ముగింపు :**

1. దేవుడు బేషరతుగా ప్రార్థనలు వినరు.

a. ఆయన మాటవినువారి ప్రార్థన నాయన ఆలకించును (మత్తయి 7:21; లూకా 6:46 -49).

b. సరియైన మనస్సుతో ప్రార్థించువారి ప్రార్థనలనాయన ఆలకించును (యోహాను 4:24).

c. విశ్వాసముతో ప్రార్థించువారి ప్రార్థనలను ఆయన ఆలకించును (యాకోబు 1:5-8).

d ఆయన చిత్తానుసారముగా ప్రార్థించువారి ప్రార్థనలను ఆయన ఆలకించును (I యోహాను 5:14).

e. నీతిమంతుల ప్రార్థనలనాయన ఆలకించును (I పేతురు 3:12).

f. ఇతరులను క్షమించేవారి ప్రార్థనలను దేవుడు ఆలకించును (మత్తయి 6:9-15).

g. బుద్ధిపూర్వకముగా పాపముచేయువాని ప్రార్థనలు దేవుడాలకించడు (యోహాను 9:31; కీర్త 66:18; I పేతురు 3:12).

h. యితర ఆజ్ఞల స్థానములో ప్రార్థనలనాయన ఆలకించడు. ఆయన ఆజ్ఞలకు విధేయత చూపాలి (హెబ్రీ 5:8-10).

2. దేవుడు తన ప్రజల అక్కరలను గూర్చి ఎరుగని వాడుకాదు.

a. పిచ్చుక పాటును సయితము దేవుడెరుగును (మత్త 10:29; లూకా 12:6).

b. గడ్డిపువ్వును సయితము దేవుడు లక్ష్యపెట్టును (మత్త 6:28-34).

c. మనమడుగకముందే మనకవుసరమైన వాటిని ఆయన ఎరిగియున్నారు (మత్తయి 6:8).

3. ఓర్పు పట్టుదల ప్రార్థనలో భాగమైయుండాలి.

a. అర్ధరాత్రివేళవచ్చిన మిత్రుని గూర్చిన ఉపమానములో ప్రార్థన యొక్క పట్టుదల భాగమైయున్నది (లూకా 11:5-13).

b. దేవుడెట్లు దీర్ఘశాంతుడో మనమును ప్రార్థన విషయములో దీర్ఘశాంతులైయుండాలి (2 పేతురు 3:9).

c. దేవుడు అవునని గాని, కాదని గాని జవాబిచ్చును ప్రార్థన జవాబులను మనము గుర్తించకపోవచ్చును.

# 44. గొర్రెల దొడ్డిని గూర్చిన ఉపమానము

## ( The Parable of the Sheepfold)

**(యోహాను 10 : 1-18, 26-27)**

**పరిచయము :**

1. గొర్రెల దొడ్డిని గూర్చిన ఉపమానము రైతుజీవనమును గూర్చిచెప్పును.

a. యేసుచెప్పిన అనేక ఉపమానములు వ్యవసాయమును గూర్చియున్నవి. విత్తువాడు, విత్తనము, గోధుమలు గురుగులు, ఆవగింజ, నిష్ఫలమైన అంజూరపుచెట్టు, ద్రాక్షతోట, ద్రాక్షతోటలో పనివారు మొదలగునవి.

b. గొర్రెలదొడ్డిని గూర్చి చెప్పబడిన ఉపమానము గొర్రెల పెంపకమును గూర్చినదికాదు.

c. గాని దైవిక సత్యమును బోధించుటకు ప్రజలెరిగిన ఉదాహరణను ఆయన వినియోగించెను.

2. గొర్రెల దొడ్డిని గూర్చిన ఉపమానము పాలస్తీనాలో గొర్రెలు పెంచుటలోయున్న కొన్ని ముఖ్యసంగతులను కూడ తెలియజేయును.

a. రాత్రివేళ గొర్రెలు ఒకదొడ్డిలో ఉంచబడేవి. మరియు గొర్రెల కాపరి దాని గుమ్మము దగ్గర పండుకొనేవాడు. తద్వారా గొర్రెలు బయటికి పోవాలని ప్రయత్నించుచున్నా, లేక దొంగలెవరు వచ్చినా వానికి తెలియును.

b. ప్రతిగొర్రెకు ఒక పేరు పెట్టబడేది. కాపరివాటిని, అవికాపరిని ఎరుగును.

c గొర్రెలు గొర్రెల కాపరి శబ్ధమును గురుతు పట్టేవి.

d పగటివేళ మేతమేయుటకు బయటికి అతడు వాటిని తీసికొని వెళ్లేవాడు.

3. అపొ.పౌలు, పేతురుకూడ ఆత్మీయ సత్యములు బోధించుటకు గొర్రెల కాపరులను ఉదాహరణగా ఉపయోగించారు.

a. పెద్దలు తాము పరిచర్యచేయు స్థానిక సంఘమునకు కాపరులని పౌలు

బోధించాడు (అపొ.కా. 20:28).

b. పేతురు కూడ అదేబోధించి, యేసుక్రీస్తును ప్రధానకాపరిగా వర్ణించాడు (I పేతురు 5:1-4).

I **1-6 వచనములు :**

A. 1 వచనము

1. గొర్రెలదొడ్డి ద్వారము ద్వారా గాక వేరొక మార్గమును దొడ్డిలోనికి ప్రవేశించు ప్రతిప్రయత్నము, అక్రమమైనది.

2. క్రీస్తుయొక్క మందలో చేర్చబడవలెనంటే, దాని ద్వారము, కాపరియైన ఆయన ద్వారానే ప్రవేశింపవలెను.

3. ప్రభువు యొక్క మందలోనికి వేరే విధముగా ప్రవేశించాలంటే, అది అక్రమము, బైబిలు విరుద్ధము.

B. 1. యేసుక్రీస్తు నిజమైన నాయకుడు, ప్రవక్త. అందువలన ఆయన ద్వారము గుండా ప్రవేశించును (2వ).

2. మిగతావారందరును దొంగప్రవక్తలు (I యోహాను 4:1).

C. 1. ద్వారపాలకుడు ఒక కాపలాదారుడు, గుమ్మముకాయువాడు.

2. బాప్తిస్మమిచ్చు యోహాను ముఖ్యముగా ఒక ద్వారపాలకుడు. అతడు యేసుక్రీస్తును గొర్రెల కాపరిగా గుర్తించాడు. (మత్తయి 3:3; యోహాను 1:29-34).

3. నిజమైన కాపరిని గొర్రెలు ఎట్లు గుర్తించునో, అట్లే దేవుని ప్రజలు అసత్యకాపరుల వలన అబద్ధప్రవక్తల వలన మోసగించబడరు.

4. మన కాపరితన గొర్రెలను పేరుపెట్టిపిలుచును (యెషయా 62:2; అపొ. 11:26). దానిలోని మేకలకు ప్రవేశములేదు (మత్తయి 25:31-46).

5. కాపరి గొర్రెలను ఎట్లు నడిపించునో, అట్లేయేసుక్రీస్తుతనను వెంబడించాలని ఎవరినీ బలవంతము చేయరు, గాని ఆయనను

వెంబడించాలని అందరినీ ఆహ్వానించును (మత్తయి 11:28-30).

D. 1. కాపరి యొక్క స్వరమును బట్టి వెంబడించుట ఎంతముఖ్యమో అసత్యకాపరి యొక్క స్వరమును వినకుండా యుండుటకూడ అంతేముఖ్యము (5వచ)

2. నిజక్రైస్తవులు అబద్ధక్రీస్తుల వలన, అబద్ధబోధకుల వలన మోసగించబడరు (మత్త 24:23-27; ప్రక 1:7).

E. 1. ఆత్మీయ జ్ఞానమును ఉపమానములు వృద్ధిచేయును.

2. ఈ ఉపమానమునువిన్నవారు దానిలోని ఆత్మీయసత్యమును గ్రహించుకొనలేదు. గాని ఆ ఉపమానము వాస్తవమని అంగీకరించారు.

3. గనుక యేసుక్రీస్తు ఆ ఉపమానమును వివరించినప్పుడు, దానిని వినినవారు దానిలోని ఆత్మీయ ఉపదేశమును గ్రహించేవారు.

II. **7-10 వచనములు :**

A. 1. కాపరిని దాటుకొని గొర్రెలు దొడ్డిలోనికి ప్రవేశించురీతిగా ప్రధానకాపరి యైన యేసుక్రీస్తు యొక్క ఎరుకలో మనము దొడ్డిలో ప్రవేశింతుము.

2. మొదటి శతాబ్ధపు యూదులు యూదా మతమును విడిచి క్రీస్తులోనికి క్రీస్తు ద్వారా ప్రవేశింపవలసివచ్చెను.

3. నేడున్న మంచిచెడ్డల నెరిగిన ప్రతివాడు ఈ పాపపు లోకము నుండి క్రీస్తు ఇచ్చురక్షణలోనికి ప్రవేశించాలంటే క్రీస్తుద్వారానే ప్రవేశించును.

B. 1. మిగతా ద్వారములు, ప్రవక్తలు, మెస్సీయలు, మతనాయకులు అందరు అసత్యనాయకులు (అపొ.కా. 4:12). (8వచ)

2. తెలివిగల గొర్రెలు కాపరికి, కాపరులుగా నటించేవారికి యున్న వ్యత్యాసమును గ్రహింతురు.

3. సంఘము స్థాపించబడిన మొదటిపది సంవత్సరములలోను, క్రైస్తవులుగామారిన యూదులతో సంఘము సమకూడినది పాతనిబంధన ప్రవచనములను గుర్తించివారు క్రీస్తుసంఘముతో చేర్చబడిరి.

C. 1. రక్షణకు యేసుక్రీస్తు ఆధారము. ఇంకొకచోట ఎక్కడా రక్షణలేదు.

2. (9వచ) క్రీస్తులోనికి బాప్తిస్మము పొందితే రక్షణ సాధ్యమగును (రోమా 6:3; గలతీ 3:27; 2 తిమో 2:10).

3. పచ్చిక, సంఘములో యుండువారు అనుభవించే ఆశీర్వాదములు (ఎఫెసీ 1:3).

D. 1. మొదటిశతాబ్ధపు పాలస్తీనాలో పరిసయ్యులు, సద్దూకయ్యులు, సమాజ మందిరమువారు అవినీతి పరులైన నాయకులు (10వ వచ).

2. ఆదిమక్రైస్తవ్యము నుండి తొలగిపోవువాడెవడైనను అబద్ధ బోధకుడే (రోమా 16:17-18).

3. నిత్యజీవమున కున్న ఆధారము యేసుక్రీస్తు ఒక్కరే (యోహా 6:68; I కొరింధీ 11:1).

III. **11-18 వచనములు**

A. 11వ వచనము. గొర్రెలకొరకు ప్రాణమును పెట్టుకాపరిగా యేసుక్రీస్తు ఇష్టపూర్వకముగా తనప్రాణమును బలియిచ్చెను (I తిమో 2:6)

2. మన కాపరియైన యేసుక్రీస్తు నమ్మదగినవాడు.

B. 1 మన రక్షకునిగా యేసుక్రీస్తుపై ఆధారపడగలము (12-13 వచ)

2 విరోధిచేతిలో పడకుండా యేసుక్రీస్తు మనలను కాపాడును.

C. 1. మన కాపరియైన యేసుక్రీస్తును ఆయన మందయైన మనము ఆయనను బాగుగా ఎరుగుదుము (14 వచ)

2. ఆయన మందలోని గొర్రెల పేరులు జీవ గ్రంధములో వ్రాయబడి యున్నవి (ప్రక 20:12-15).

D. 1. మన కాపరియైన యేసు ద్వారా పరలోక తండ్రితో సంబంధము కలిగియున్నాము (15 వచ)

2. గొర్రెలకాపరివాటి కొరకు తనప్రాణమును పెట్టుట అతి శ్రేష్టమైన త్యాగము.

E. 1. 16 వచనము డినామినేషన్లను గూర్చినది కాదు.

2. నిజానికి క్రీస్తు సంఘములో అన్యులు కూడా చేర్చబడుదురని యేసు యూదులకు తెలియజేసారు. సంఘస్థాపన జరిగినపది సంవత్సరముల తరువాత యిది జరిగెను (యెషయా 62:2; అపో.కా. 10–11 అధ్యా).

3. యేసుక్రీస్తు యూదులను అన్యజనులను తన సంఘములో ఏకముచేసారు (ఎఫెసీ 2:11–22).

4. క్రీస్తు సంఘము ఒకే ఒక్క గొర్రెలదొడ్డి ఒకే ఒక్క శరీరము (ఎఫెసీ 4:4; 1:22–23; కొలస్స 1:18).

F. 1. 17–18 వచనములలో యేసు యొక్కదైవత్వము కనబడును.

2. దేవుడే యేసుక్రీస్తు రూపమున మన కొరకు బలియాగము చేయుటకు స్వయముగా వచ్చారు. మనకొరకు తనప్రాణమును బలిగా యిచ్చారు (యోహాను 1:17; 2 కొరింథీ 5:21).

**ముగింపు :**

1. ఒకే ఒక్క కాపరి, ఒకే ఒక్క గొర్రెలదొడ్డి ఇప్పుడున్నది.
2. ఆ ఒకే దొడ్డిలో అన్ని జనాంగములు వున్నారు (రోమా 1:16).
3. ఆదొడ్డిలో మానవ కల్పిత మతశాఖలు, సంఘములు, సభ్యులులేరు (మత్తయి 15:13).
4. యేసుక్రీస్తు ఒక్కడే మందకు కాపరియైయున్నారు.

    a. రక్షింపబడినవారిని ఆయన తనమందతో (సంఘముతో) చేర్చును.

    b. క్రీస్తులో యున్నవారే రక్షింపబడిన వారు (రోమా 6:3; గలతీ 3:27).

    c. క్రీస్తుకు వెలుపలయున్నవారందరు నశించినవారే!

# 45. పదిమంది కన్యకలను గూర్చిన ఉపమానము

## ( The Parable of the Ten Virgins)

### మత్తయి 25 : 1-13

**పరిచయము :**

1. ఈ ఉపమానము యొక్క అసలు సందర్భము ఈ లోకాంతము, యేసుక్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చినట్టిది (మత్తయి 24:36-51)

   a. ఈ సందర్భమును పురస్కరించుకొని యేసుక్రీస్తు మూడు ఉపమానములు చెప్పారు. అవి తలాంతులు, గొప్ప తీర్పు, పదిమంది కన్యకలు అనునవి.

2. పదిమంది కన్యకల ఉపమానము తూర్పుదేశస్థుల వివాహాచారమును అందముగా చిత్రీకరించుచున్నది.

   a. ఈ అందమైన జీవితానుభవముతో నిత్యత్వము యొక్క విషాదమును గూర్చిన హెచ్చరిక ఇయ్యబడినది.

   b. పెండ్లికుమార్తె పరివారములో యున్న పదిమంది కన్యకలను ఊహించుకొనుము.

   c. పెండ్లికుమార్తెను తనయింటికి తీసికొని వెళ్లుటకు వచ్చుచున్న పెండ్లికుమారుని గూర్చి ఆలోచించుము.

   d. అతని మిత్రులు అతనితో యుందురు. పెండ్లికుమార్తె యొక్క మిత్రులు, ఇతరులు కూడ ఆపరివారముతో సరదాగా యుందురు.

   e. సాధారణముగా వివాహ విందు రాత్రి సమయమందు జరిగించబడేది. అదిచాలసేపు కొనసాగించబడేది (ఉదా : యాకోబు లేయాల వివాహము, ఆదికా. 29:21-25).

3. యేసు ఈ ఉపమానము చెప్పగా అపొస్తలులు ఆలకించిరి.

   a. ఈ ఉపమానము మొదటవారికి వర్తించెను.

b. నిజానికి ఈ ఉపమానము అందరికీ ఇప్పుడు వర్తించును.

c. పదిమంది కన్యకలను గూర్చిన ఉపమానము క్రైస్తవేతరులకు వర్తించదు.

4. ఈ ఉపమానము యొక్క ఉద్దేశ్యము 13వ వచనములో కనబడును. "ఆ దినమైనను ఆ ఘడియయైనను మీకు తెలియదుగనుక మెలకువగా యుండుడి".

a. ఇందులో ముఖ్యమైన మాట మెలకువగా యుండుడి.

b. ఈ ఉపమానములో క్రీస్తు మరల రావడం కొంత ఆలస్యము కావచ్చుననే భావము ఇమిడియున్నది. గనుక మెలకువగాయుండి, సిద్ధపడియుండుట ఆవశ్యకము.

5. క్రీస్తు రెండవరాకడ ఖచ్చితము. గాని ఆయన వచ్చు సమయము ఎవరికీ తెలియదు (మత్తయి 24:36).

a. తేదీలు నిర్ణయించు వారందరు తప్పుచేయుచున్నారు.

b. అందువలన క్రైస్తవులు మెలకువగా యుండాలి!

I. **ఉపమాన వివరణ ! (1వ)**

1. పరలోక రాజ్యము క్రీస్తు సంఘము రెండు సరిసమానమే.

2. యూదులు పది సంఖ్య పరిపూర్ణతను సూచించునని తలంచిరి. (ఉదా : పదిమంది యూదులున్నట్లయితే వారు సమాజమందిరమును స్థాపింప బాధ్యులు). (ఎల్కానా తన భార్యయైన హన్నాతో పదిమంది కుమారులకంటె నేను నీకు శ్రేష్టమైనవాడనుకానా? యని ప్రశ్నించెను. I సమూ 1:8).

3. కన్యకలు పవిత్రులు, సత్ప్రవర్తనులు, అందువలన వారు దేవుని బిడ్డలుగా గుర్తింపగును (2 కొరింధీ 11:2).

4. పదిమంది కన్యకలు సువార్తకు లోబడు వారందరికీ గురుతుగా యున్నారు.

5. దివిటీలు సాధారణంగా మట్టితో చేయబడిన దివ్వెలు.

6. ఈ ఉపమానములో పెండ్లికుమారుడు యేసుక్రీస్తుకు సాదృశ్యముగా యున్నాడు.

B. **2-4 వచనములు :**

1. పదిమంది కన్యకలలోని కొందరు బుద్ధిగలవారు, కొందరు బుద్ధిలేనివారని చెప్పబడినది. వారిలో ఎవరు అనీతిమంతులని చెప్పబడలేదు.

2. బుద్ధిగలవారు సిద్ధపడి యున్నారు, బుద్ధిలేనివారు సిద్ధపడలేదు.

3. ఆ కన్యకలందరు ఆరంభములో సిద్ధపాటును ప్రదర్శించి తమతో కొంత నూనెతీసికొనిపోయిరి. అయితే బుద్ధిలేని వారు పెండ్లికుమారుని రాక ఆలస్యమును గూర్చి సిద్ధపడలేదు. గనుక సరిపడినంత నూనె తీసికొనిపోలేదు.

4. గనుక 'నూనె' సిద్ధపాటును సూచించుచున్నది. క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి సరిపడినంత సిద్ధపాటు, లేక సరిపడనంత సిద్ధపాటును నూనె సూచించుచున్నది.

C. **5వచనము**

1. పెండ్లికుమారుడు వచ్చే సమయము ఎవరికీ తెలియదు. గనుక వారు కనిపెట్టుచుండిరి. ఈ కనిపెట్టుట క్రీస్తుకొరకు క్రైస్తవులందరు క్రీస్తు రెండవరాకడ కొరకు చేయవలసినదే.

2. ఆ పదిమంది కన్యకలు కునికి నిద్రపోవుచుండిరి; పెండ్లి కుమారునిరాకసమయము ఎరుగనందున అలసిపోయిమెల్లగా నిద్రలోకిపోయిరి. అదేరీతిగా క్రీస్తు ఎప్పుడు మరలావచ్చునో తెలియకనేటిక్రైస్తవులు తమ పనులలో కొనసాగుచుయున్నారు (మత్తయి 24:36-39).

D **6వ వచనము :**

1. 'అర్ధరాత్రివేళ' అనుకొనని గడియలో పెండ్లికుమారుడు వచ్చెను.

2. 'పెండ్లికుమారుడు వచ్చుచున్నాడు' అను ప్రకటన కన్యకలలో ఎవరు చేయలేదు. అదేరీతిగా క్రీస్తు సంఘము కూడా ఆయన ఎప్పుడు వచ్చునో చెప్పలేదు.

3. తదుపరి సిద్ధపాటు కొరకు తరుణము యేమీ లేకుండెను. వారు ఎదురుచూచుచున్న సంఘటన సంభవించుచున్నది.

E. **7-9 వచనములు :**

1. నిద్ర నుండి లేచిన తరువాత మాత్రమే నూనె లేమిని గూర్చి వారు తెలిసికొనిరి.

2. అయిదు మంది కన్యకలు ముందు కొంతమట్టుకు సిద్ధపడినను వారు సరిపడినంతగా సిద్ధపడలేదు.

3. బుద్ధిగలవారు లేని వారికిచ్చుటకు తమ యొద్ద నూనె లేకపోయింది.

4. నిజానికి బుద్ధిలేని వారి యొక్క ఉద్దేశ్యములు మంచివే. అయితే మంచి ఉద్దేశ్యములొక్కటే సరిపోవు. అవివ్యర్థమాయెను.

F. **10-13 వచనములు :**

1. పదవ వచనములో ముఖ్యమైన మాట సిద్ధపాటు ! సిద్ధపడియున్న వారుమాత్రమే పెండ్లివిందులో ప్రవేశించుటకు అనుమతి ఇయ్యబడెను.

2. అంతట తలుపు వేయబడెను. లోపలయున్న వారందరు విందులో చేర్చబడిరి, బయటనున్న వారందరు విందునకు బహిష్కరింపబడిరి (ఉదా: నోవహు నిర్మించిన ఓడ తలుపును దేవుడు మూయగా బయటనున్న వారందరు బహిష్కరింపబడిరి (ఆదికా 7:16).

3. ఆలస్యముగా వచ్చిన వారిని గుర్తించుటకు ప్రభువు నిరాకరించెను; వారెవరో ఆయనకు తెలిసినా వారికి ప్రవేశము లేకపోయెను.

4. బుద్ధిలేని కన్యకలు దగ్గరగానే వచ్చారు గాని వారు బయటనే ఉండిపోయారు.

5. ఈ ఉపమానము యొక్క ప్రయోజనము 13వ వచనములో గుర్తించనగును; కనిపెట్టు, ఓరిమితో కనిపెట్టు, రెండవ రాకడ కొరకు సిద్ధపడియుండు!

II **నేర్చుకొనదగినపాఠములు :**

A. ప్రాథమిక సిద్ధపాటు, దాని కొనసాగింపు అత్యవసరము.

B. దాటిపోయిన తరుణములను ఎవడు తిరిగి తెచ్చుకోలేడు.

C. నశించిన వారి ఆవేదన వలన దేవునితత్త్వములో మార్పువుండదు.

D. పరలోక ద్వారములలోనికి ప్రవేశించాలంటే విశ్వాసము, క్రియలు కూడ అత్యవసరము (యాకోబు 2:17; 20, 24,26).

E. కాలాంతమందు సిద్ధపడియుండలేని వారిని ఎవరు రక్షించలేరు; రక్షణ వ్యక్తిగత బాధ్యతయై యున్నది.

I. నైతిక సద్వర్తనము వలన మాత్రమే పరలోక ప్రవేశము కొరకు సరిపోదు.

G. విశ్వాస భ్రష్టత్వములో పడుట సాధ్యమే (I కొరింధీ 10:12).

H. యేసు తిరిగిరాగా తలుపు మూయబడును; రక్షింపబడినవారు మాత్రమే లోపల యుందురు. మిగతావారందరు బయటకుత్రోసివేయబడుదురు.

I. క్రైస్తవులమని చెప్పుకొనినంత మాత్రమున పరలోకప్రవేశము దొరుకదు (అపో.కా. 5:1-10).

J. అంత్యదినమందు పరలోక ప్రవేశముకొరకు తాముతగురీతిగా సిద్ధపడ్డారోలేదో దేవుని ప్రజలు నిర్ణయించుకోవాలి (2 కొరింధీ 13:5).

**ముగింపు :**

1. విచారం యేమంటే యేసు మరల వచ్చినప్పుడు కొందరుక్రైస్తవులు కూడ నశించుదురు (2 పేతురు 2:20-22; లూకా 8:6-7, 13-14).

2. లౌకిక తత్త్వము క్రైస్తవ్యము నుండి వేరుచేయును, దానివలన దేవుని ప్రజలలో కొందరు నాశనము పొలగుదురు (యాకోబు 4:4).

3. దేవుని బిడ్డయైన ప్రతివాడు మొదట దేవుని రాజ్యమును వెదకాలి (మత్తయి 6:33).

4. అందువలన క్రైస్తవులు లేఖనములను బట్టి తమ్మును తాము పరీక్షించుకోవాలి (I కొరింధీ 11:31).

# 46. ద్రాక్షతోటలో పనివారు

## ( The Parable of the Labourers in the Vineyard)

**మత్తయి 20 :1-16**

**పరిచయము :**

1. ఈ ఉపమానము నేరుగా అపోస్తలులకే చెప్పబడెను.

 a) మొదటిగా ధనవంతుడైన యువకుడు యేసుచెప్పిన మాటలను విని వ్యసనపడుచు అప్పుడే వెళ్ళిపోయాడు. ఆ తరువాత ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుటకన్నా ఒంటెసూది బెజ్జములో దూరుట సులభమని ఆయన చెప్పారు (మత్తయి 19:16-26; లూకా 18:18-27).

 b) తరువాత పేతురు తనను గూర్చియు మిగతా అపొస్తలులను గూర్చియు చెబుతు ఆ ధనవంతునితోగల వ్యత్యాసమును గూర్చి చెప్పాడు (మత్తయి 19:27-30).

2. ఈ ఉపమానము మత్తయి 19:30ని మరియు 20:16ను వివరించు చున్నది. మరియు సందర్భములు ఒకేలాగున్నను దేవుడు వాటిని బట్టి రక్షించరని బోధించుచున్నది (రోమా 2:11).

 a. మొదట్లో కూలికి పెట్టుకొనిన వారు ఎక్కువ సమయం పని చేసారు గనుక వారికి ప్రత్యేకంగా ఇచ్చేది యేమీలేదు.

 b. అదేరీతిగా యూదులు మొదటినుండే దేవుని బయల్పాటును పొందుచు యున్నందున వారికి లభించే ప్రత్యేకరాయితీ యేమీలేదు.

 c. అపొస్తలులు కూడ క్రీస్తుతో కూడయున్నందున వారికి కూడ ప్రత్యేకంగా లభించేది యేదీలేదు.

3. ఈ ఉపమానమునుండి అదనముగా మనము నేర్చుకోదగిన అనేక పాఠములున్నాయి.

 a. యింటి యజమాని యేసుకు గురుతుగా యున్నాడు.

 b. కూలికిపెట్టకొనే సంతవీధి లోకమునకు / ప్రజలకు గురుతు.

c. కూలికి పెట్టుకొనకముందున్న పనివారు నశించిన వారికి గురుతు.

d. ద్రాక్షతోట సంఘము.

e. పనివారికియ్యబడిన కూలి నిత్యరక్షణ

f. యిది రాజ్యమును గూర్చి చెప్పబడిన ఉపమానము.

I. **మత్తయి 20 :1–7 ను గమనించుము :**

A. యింటి యజమాని సంతలోనికి పోయి తానుకనుగొనిన వారినందరిని పనికి పెట్టుకొనెను.

1. నిరుద్యోగులు పనికొరకు వెదకేస్థలము సంతవీధియై యున్నది.
2. యూదులు ఒక దినమును 12 ముక్కలుగా చేసారు. అది ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకున్న వ్యవధి.
3. గనుక ఈ ఉపమానములో వివిధ గంటల కాలము చెప్పబడినది.

B. మొట్టమొదటి కూలికి పెట్టుకొనబడినవారు కొంత సొమ్ముకు పనిలోనికి పంపబడిరి. యజమానితో ఒప్పందము చేసికొని వారు ద్రాక్షతోటలో పనికిపోయిరి.

1. వారి ఒప్పందమును బట్టి యింటి యజమానుడు వారికి కూలి ఇయ్యకపోతే మోసగించినవాడగును.
2. అయితే దినమంతటిలోను వివిధసమయములలో పనికిపెట్టకొనబడిన వారు యజమానితో ప్రత్యేక సొమ్ముకు ఒప్పందము కుదుర్చుకొనలేదు. గాని యజమానుని వారు నమ్మి పనికిపోయిరి.

II. **మత్తయి 20 : 8–16 గమనించుము :**

A. పనివారందరికి సాయంకాలమున కూలి ఇయ్యబడెను.

1. పనివారికి ప్రతిసాయంకాలము వారికూలి ఇయ్యబడవలెనని యూదా మతము యొక్క నియమము (ద్వితీ 24:15; లేవీ

19:13).

2. మొదటపనిలో ప్రవేశించినవారు ఎంతకు ఒప్పుకొనిరో అంతే వారికి ఇయ్యబడెను.
3. మిగతా వారందరు యేది యోగ్యమో దానిని బట్టి యజమానుడు వారికి కూలి యిచ్చునని విశ్వసించిరి.
4. అయితే యజమానుడు మిగతావారి యెడల దయగలిగి యున్నందున మొదట వచ్చిన వారతనిపై సణగిరి.

B. యింటి యజమాని తానుచేసిన దానిని సమర్థించుకొన్నాడు.

1. తాను ఒప్పుకొనిన రీతిగా వారికిచ్చానని అతడు చెప్పాడు.
2. మరియు తనసొమ్మును తనకిష్టము వచ్చినట్టు చేసికొనుట న్యాయమేయని అతడు చెప్పాడు.
3. తానుపని చేసిన వ్యవధిని బట్టి కూలి ఇయ్యబడలేదని అతడు చెప్పాడు.

## III. ఈ ఉపమానము యొక్క సమానాంతరములను ఆలోచించుము :

A. మానవ సంతవీధిలో యున్న పనివారందరినీ యేసుక్రీస్తు తన ద్రాక్షతోటయైన సంఘములో పనిచేయుటకు ఆహ్వానించుచున్నారు.

1. యేసుక్రీస్తు మానవులందరినీ వ్యక్తిగతముగా ఆహ్వానించారు (మత్తయి 11:28-30; ప్రక 22:17).
2. యేసుక్రీస్తు సువార్త ద్వారా దేవుడు అందరినీ పిలుచుచున్నారు. (మత్తయి 28:19-20; మార్కు 16 : 15-16; లూకా 24: 46-47; రోమా 6:17; హెబ్రీ 5:8-9; 2 థెస్స 1:7-9).
3. సోమరులను, నిష్ప్రయోజకులను యేసుపనిలో పెట్టుకొనరు.

B. ఒక ప్రత్యేక ద్రాక్షతోటలో పనిచేయుమని యేసుకోరుచున్నారు.

1. తనదిగాక వేరొక ద్రాక్షతోటలో పనిచేసిన వారికి యింటి యజమాని కూలి యిచ్చే బాధ్యత గలవాడుకాడు.
2. అదేరీతిగా ఆయన సంఘములో గాక వేరొక చోటపని చేసిన

వారికి ఆయన జీతమియ్యరు.

C. ఈ ఉపమానములోని యజమానివలె ప్రభువు పనివారిని వివిధ సమయములలో పిలుచును.

1. సువార్త పిలుపు లిఖిత పూర్వక బైబిలు గ్రంథము ద్వారా వచ్చును.
2. యౌవనులు, వృద్ధులు తమ వయస్సులో వివిధ సమయములలో సువార్తకు లోబడుదురు.
3. పనివారిని పిలువగానే ద్రాక్షతోటలో వారెట్లుపని చేసారో అట్లే సువార్తకు లోబడిన వెంటనే ప్రతివాడు దేవుని పనిలో ప్రవేశించాలి.

D. యింటియజమాని సాయంకాలమున ఎవరి జీతము వారికి ఎట్లు ఇచ్చాడో అట్లే యేసుక్రీస్తుకూడ కాలాంతమున ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును (రోమా 6:23; ప్రసంగి 12:13-14; మత్తయి 16:27; 2 కొరింథీ 5:10; ప్రక 20:11-15).

ఒకానొక సమయము వచ్చును, అప్పుడు ఎవడును పనిచేయవీలుపడదు (హెబ్రీ 9:27; 2 కొరింథీ 6:2).

**ముగింపు :**

A. ప్రభువు యొక్క ద్రాక్షతోటయైన సంఘములోనికి నేడు ఆయన మనలను పిలుచుచున్నారు. గాని దానికిమనకు అర్హత అవుసరము.

1. అట్టివారు సువార్తను వినవలెను (రోమా 10:17)
2. యేసునందు విశ్వాసముంచవలెను (మార్కు 16:16; సంఖ్యా 20:7-12).
3. వారు మారుమనస్సు పొందవలెను (అపో.కా. 17:30; లూకా 13:3; 2 పేతురు 3:9).
4. యేసుదేవుని కుమారుడని ఒప్పుకొనవలెను (రోమా 10:9-10, అపో.కా. 8:37).
5. పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను (అపో.కా.

22:16; 2:38; I పేతురు 3:21; రోమా 6:3-5; కొలస్స 2:12).

B. సంఘములో ప్రవేశించిన తరువాత ఒకడు ప్రయోజనకరమైన దాసుడని నిరూపించుకొనవలెను (యోహాను 15:1-6).
అపొస్తలులకే ఇట్టి హెచ్చరికలవుసరమైతే, నేడు మనకు అంతకంటే ఎక్కువ అవుసరము!!

# 47. గురుగులను గూర్చిన ఉపమానము

## ( The Parable of the Tares)

### మత్తయి 13 : 24-30, 36-43

**పరిచయము :**

1. 'మనుష్యులు నిద్రించుచుండగా' యనుమాట రాజ్యమును గూర్చి చెప్పబడిన ఈ ఉపమానములో కనబడును.

a. సాతాను యొక్క క్రియల వలన సంఘము కలుషితమగును.

b. పనికిమాలిన గురుగులు రాజ్యములో విత్తబడును.

c. గురుగులు విత్తబడుచుండగా ఎవడును అపవాదిని ఎదిరించలేదు (యాకోబు 4:7).

2. క్రైస్తవులు మెలకువగాయుండి అపవాదిని ఎదిరించలేనందున చరిత్రలో క్రీస్తుసంఘము ఎక్కువ నష్టపోయినది.

I. **సంఘమును సంరక్షింపవలెనను బాధ్యత పెద్దలకు ఇయ్యబడినది :**

A. సువార్త పరిరక్షణలోను సంఘపరిరక్షణలోను పెద్దలు నాయకులుగా యుండవలెను.

1. ఎఫెసులోని క్రీస్తుసంఘం పెద్దలను అపో.పౌలు అట్లు హెచ్చరించాడు (అపో.కా. 20:28-31).

2. అది పెద్దల యొక్క అర్హతలలో ఒకటిగా యున్నట్లు తీతు 1:9-11 వలన గ్రహించుకొనగలము.

3. ఉపదేశకులు, బోధకులు సర్వసాధారణముగా సంఘములో నుండియే ఉత్పత్తియగుదురు.

C. సంఘములో దుష్టత్వము ప్రబలితే దానినెట్లు పరిష్కరించాలో క్రొత్త నిబంధన మనకు మార్గదర్శిగా యున్నది.

1. మొదటిగా నిజ సువార్త గుర్తింపబడవలెను. మరియు సత్యసువార్త

నుండి భిన్నమైన సువార్త తట్టుతిరుగు ప్రతి అంశమును తిరస్కరించవలెను (గలతీ 1:6–9).

2. అబద్ధ బోధకులను గుర్తించవలెను (రోమా 16:17–18).
3. మారుమనస్సు పొందని అక్రమ సహోదరులు, ఆత్మీయక్రమ శిక్షణలేనివారికి బోధించుటకు అనుమతి నిరాకరింపబడవలెను (తీతు 3:10; 2 థెస్స 3:6,14).

## II. అయినను సువార్తపరిరక్షణ క్రైస్తవులందరి బాధ్యతయై యున్నది :

1. క్రైస్తవులందరు సువార్త పరిరక్షణ విషయంలో సహాయపడాలి.
2. సువార్తను బోధించువారి చేతులుపైకెత్తబడాలి.
3. క్రైస్తవులు సంఘక్షేమాభివృద్ధినిమిత్తము, సువార్త సంరక్షణార్థము ఆర్థికంగా చేయూతనియ్యాలి (2 తిమో 2:15).

## III. చివరిగా సంఘములో గోధుమల మధ్య గురుగులు విత్తబడుటను గూర్చి ప్రభువు ఎవరిని లెక్క అడుగును?

A. సంఘము ఈ విషయములో తనకుతానే తగుజాగ్రత్తలు తీసికొనవలెనని ప్రభువు కోరుచున్నారు.

1. క్రైస్తవులు తమతోటి క్రైస్తవులు పాపములో కొనసాగకుండా చూచుకొనవలెను (I కొరింథీ 5:6).
2. మంచి చెడుగుల నెరిగిన క్రైస్తవులు తమకుతామే నియంత్రించుకొనవలెను (I కొరింథీ 5:12–13).

B. అయితే గోధుమలు గురుగుల ఉపమానములో వలె యితర క్రైస్తవులు చేయు పాపములకు మిగతావారు బాధ్యులుకారు.

1. సంఘముకు తెలియకుండా వ్యక్తులు చేయు పాపములకు సంఘము బాధ్యురాలుకాదు. అట్టివారిని సంఘము నియంత్రించుట కష్టము (I కొరింథీ 4:5).

2. రహస్య సంగతులను యేసుక్రీస్తు సువార్త ప్రకారము తీర్పుతీర్చును (రోమా 2:16; I కొరింథీ 3:13).

3. తీర్పునాడు దేవునికి తెలియనిది యేదీ వుండదు (లూకా 12:2; హెబ్రీ 4:13).

**ముగింపు :**

1. అపవాది ఎన్నిరకములైన దాడులు చేసినా, ప్రభువు సంఘము వాటిని జయించును. మనము అపవాదిని ఎదిరించాలి (యాకోబు 4:7).

2. క్రైస్తవులు దేవుని సర్వాంగ కవచమును ధరించుకోవాలి (ఎఫెసీ 6:10-17).

3. అపవాది తంత్రములను గూర్చి సంఘము మెలకువగా యుంటే వానిని జయించ గలదు (యెహెజ్కేలు 3:17).

# 48. విత్తువాని ఉపమానము

## ( The Parable of the Sower)

**మత్తయి 13 : 1-23; మార్కు 4:1-20; లూకా 8:4-15**

**పరిచయము :**

1. సువార్త వినువారి యొక్క స్పందనను, వారి యొక్క శాతమును ఈ ఉపమానము తెలియజేయుచున్నది.

   a. సువార్తను వినువారిలో నూటికి 25 మంది దానిని నిరాకరింతురు.

   b. సువార్తను విని అంగీకరించిన వారిలో 25 శాతము త్వరలో దాని నుండి తొలగిపోవుదురు.

   c. సువార్తను వినువారిలో 25 శాతము దాని వలన అభివృద్ధిజెందరు, నిష్ఫలులగుదురు.

   d. సువార్తను విన్నవారిలో 25 శాతము వాక్యమును విని విశ్వసించి, మారుమనస్సుపొంది, బాప్తిస్మము పొంది బహుగాఫలింతురు.

   e. సువార్తను వినినవారిలో నూటికి 75 మంది నాశనము పాలగుదురు.

   f. సువార్తవలన వినిన వారిలో నూటికి 30 మంది సంఘమును విడనాడుదురు.

   g నమ్మకముగాయున్నామని చెప్పుకొనేవారిలో సగముమంది నశింతురు.

   h సువార్తను వినిన వారిలో నాలుగోవంతుమాత్రమే రక్షణ పొందుదురు.

2. మనలో ప్రతివాడు ఈ నాలుగు రకములైన వాటిలో ఏదో ఒక నేలకు గురుతుగాయున్నాము.

   a త్రోవప్రక్కను పడినవాడు రానొల్లడుగాన వాడు రాలేదు.

   b. రాతినేల మీదపడినవాడిక్కడ ఉన్నాడుగాని ఎక్కువ కాలముండడు.

   c. ముండ్లపొదలనడుమ పడినవాడున్నాడుగాని, అతడు నిష్ఫలుడు, కోతయేమీరాదు.

d మంచినేలవాడు ఇక్కడ వున్నాడు. అతనిలోనుండి మంచి ఫలితములు కలుగును.

3. బహుకొద్దిమంది మాత్రమే రక్షింపబడినను, పరలోకములో అసంఖ్యాక ప్రజలుందురు (మత్తయి 7:13-14; ప్రక 7:9).

4. వివిధ నేలలపై ఒకేరకమైన విత్తనము విత్తబడి ఒకే విధమైన ఫలితమునిచ్చు శక్తిగలది (లూకా 8:11).

   a. అందువలన పెంతెకొస్తునాడు పేతురు ప్రసంగించగా మూడువేలమంది క్రైస్తవులయిరి, గాని 997000 మంది క్రైస్తవులు కాకుండా యుండిపోయిరి (అపొ.కా. 2:37-41).

   b. స్తెఫను ప్రసంగించగా సువార్త వినినవారు త్రోవప్రక్కను పోలిన నేలవంటి హృదయము గలవారు. గనుక వారతనిహత్యచేసారు (అపొ.కా. 7:54,58-60).

   c ఈ రెండు సందర్భములలోను ఒకే రకమైన విత్తనము, అనగా దేవుని వాక్యము విత్తబడినది, గాని నేల మాత్రము భిన్నమైనది.

5. ఈ ఉపమానమును గొప్పఉపదేశకుడు యేసుక్రీస్తు బోధించారు. విత్తనమైతే దేవుని వాక్యమే.

   a దేవుని బిడ్డయైన ప్రతివాడు విత్తువాడైయుండవలెను (హెబ్రీ 5:12-14; అపొ.కా 8:4).

   b ప్రతి విత్తనములోను జీవముండును. ప్రతివిత్తనము దాని జాతి ప్రకారము ఫలమిచ్చును (ఆదికా 1:11; గలతీ 6:7).

I. **త్రోవ ప్రక్కనున్న నేలను అనగా సాతాను కలిగియున్న నేలను ఆలోచించుము (లూకా 8:5,12).**

   A. ఈ సందర్భములో విత్తనము విత్తబడినను, దానిలోనుండి ఏవిధమైన మొలకరాలేదు.

   B. ఈ హృదయము దేవుని వాక్యమును విశ్వసించలేదు.

C. దేవుని వాక్యస్థానములో సాతానుడు అబద్ధమును విత్తును (ఆదికా 3:4–5; యోహాను 8:44).

D. సాతానుడు నేడుకూడ చెప్పుకొన్ని అబద్ధములు:

1. నీకిష్టమొచ్చిన సంఘముతో ఆరాధించుము; క్రీస్తుస్థాపించిన సంఘమే అక్కర్లేదు (మత్తయి 16:18; రోమా 16:16).
2. యేసు తన స్వరక్తమిచ్చిసంఘమును సంపాదించినను అన్ని సంఘములు మంచివే (అపొ.కా. 20:28).
3. క్రీస్తు సంఘములోనే గాక ఎక్కడవున్నా రక్షింపబడగలము (హెబ్రీ 10:25–31).

E. ఎక్కడ సువార్త కూటము జరిగినా, బైబిలుక్లాసు జరిగినా అపవాది తప్పకహాజరై, వాక్యము వినినవారి హృదయములో నుండి దానిని ఎత్తుకొని పోవును (I పేతురు 5:8).

## II. రాతినేలను పడిన విత్తనమును గూర్చి ఆలోచించుము. (లూకా 8:6,13)

A. ఈ నేలపై విత్తనము విత్తబడి, క్రమేపి మొలకెత్తుచువుండును. గాని వేరు లోతుగా లేనందున అది ఎండిపోవును.

B. ఇట్టి హృదయముగలవాడు విని, రక్షింపబడ్డాడు గాని శోధనలు రాగా తొలగిపోయాడు.

C. విశ్వాస భ్రష్టత్వములో సాతాను పాలిభాగస్థుడగును (I పేతురు 5:8).

D. నశించిపోవుట కంటె విశ్వాసమునుండి పడిపోవుట ఘోరమైనది (2 పేతురు 2:20–22).

E. విశ్వాసము కోల్పోవకుండా దేవుని బిడ్డయైన ప్రతివాడు ప్రతివిధమైన దుష్టత్వమునుండి తొలగిపోవాలి. తన్నుతాను సజీవయాగముగా సమర్పించుకోవాలి (I థెస్స 5:22; రోమా 12:1–2).

F. దేవుని బిడ్డ క్రైస్తవ విశ్వాసము నందు వేరు పారి స్థిరపడియుండాలి (కొలస్స 2:6–7).

G. సాతాను ఆదిమదంపతులను, ఇస్కరియోతుయూదాను ఆకర్షించాడు. యోబును గూర్చి తంటాలు పడ్డాడు. అతడు నిన్ను నన్ను వెదకుచున్నాడు.

H. సాతానుడు ఏ ఒక్క కూటమును విడిచిపెట్టడు.

I. ఎండిపోయిన ద్రాక్షతీగలు పోగుచేయబడి కాల్చివేయబడునని జ్ఞాపకముంచుకొనుము (యోహాను 15:6).

**III. ముండ్ల పొదలనుపోలిన హృదయము గలవాడు ఐహికవిచారముతోను ధనభోగముతోను అణచివేయబడినవాడు (లూకా 8:7,14).**

A. విత్తనము విత్తబడగా అదిమొలకెత్తెను.

B. ఈ రకమైన హృదయముగలవాడు నమ్ముతాడు, రక్షింపబడతాడు గాని నిష్ప్రయోజనకరమైన దాసుని హృదయముగలవాడు.

C. నిష్ప్రయోజనమైన దాసులు పడవేయబడుదురు (మత్త 25 :30).

D. నిష్ఫలమైన ద్రాక్షతీగలు కోసిపారవేయబడును (యోహాను 15:2).

E. అయితే దేవుని వాక్యము క్రైస్తవ్యమును పరిపూర్ణముచేయగలదు (2 తిమో 3:16-17; లూకా 8:11).

F. క్రైస్తవులు మొదట ఆత్మీయ సంగతులను వెదుకవలెను. (మత్తయి 6:33; యాకోబు 4:4).

G. ఆత్మీయ సంగతులకు బదులు ఆర్థిక సంగతులపై ఆసక్తి కనుబరుస్తే క్రైస్తవులలో ఆత్మీయ విలువలు కూలబడును (I తిమోతి 6:6-12; మత్తయి 6:24).

**IV. మంచినేలను పడిన విత్తనమును, విశ్వాసములో స్థిరముగాయున్న హృదయమును గమనించుము (లూకా 8:8,15).**

A. ఈ విత్తనము ఫలించి అభివృద్ధిజెందును.

B. ఈ హృదయము గలవాడు, విన్నాడు, విశ్వసించాడు, రక్షించబడ్డాడు,

అభివృద్ధిజెందుతాడు. ఆత్మీయ ఫలములను ఫలిస్తాడు.

C. ఇట్టి హృదయముగల కొద్ది మందే పరలోకమునకు వెళ్లుదురు (మత్తయి 7:21-23).

D. మొట్టమొదటి సువార్త ప్రసంగముచేయబడగా పదిలక్షల మందిలో మూడువేలు మంది మాత్రమే రక్షించబడ్డారు.

E. ఇట్టిది యోగ్యమైన మంచి హృదయమని యేసుచెప్పారు (లూకా 8:15).

**ముగింపు :**

1. ఈ ఉపమానములో నీవు, నేను కూడా యున్నాము.
2. సాతానుడు నలుగురిలో ముగ్గురను తన కొరకు జయిస్తాడు.
3. మంచిహృదయముగలవాడు రక్షణ నిమిత్తము అన్నిటిని సహించును.

# 49. తలాంతులను గూర్చిన ఉపమానము

## ( The Parable of the Talents)

### మత్తయి 25 : 14-30

**పరిచయము :**

1. తలాంతులను గూర్చిన ఉపమానము పరలోకమునకు సిద్ధపడుటను గూర్చి చెప్పబడినది.

   మొదటి శతాబ్ధములోని వ్యాపారస్థుడు తన వ్యాపారమును అతని దాసులకు అప్పగించుట అందులో చూడగలము.

2. ఈ ఉపమానము నిత్యపరలోక ప్రవేశమును గూర్చియున్నది.

   a దూరదేశమునకు పోయిన యజమాని యేసుక్రీస్తు (యోహాను 14:1-3).

   b. దాసులులేక గృహనిర్వాహకులు దేవుని బిడ్డలు

   c ఈ ఉపమానములో తలాంతులు వెండిగాని బంగారుగాని కావచ్చును. అవి క్రీస్తు ద్వారా క్రైస్తవులకు అనుగ్రహింపబడిన తరుణములు.

   d మొదటిశతాబ్ధములో ఒక్కొక్కతలాంతు కొన్ని లక్షల రూపాయల విలువ యుండెను.

I **యజమానుడు తన దాసులకు వివిధములుగా తలాంతులు యిచ్చెను.**

A. ప్రతి దాసుడు తన యజమాని నుండి కొంత పొందెను.

1. ఏ దాసుడు ఏదో కొంత బాధ్యత అప్పగింపబడకుండా లేదు.
2. యేమీ పొందని దాసుడెవడును లేదు.

B. ప్రతిదాసుడు తన సామర్థ్యము కొలది పొందెను.

1. దాసుని యొక్క సామర్థ్యము కంటే యజమానుడు ఎక్కువ కోరలేదు.
2. అయితే దాసుడు చేయగలిగినది చేయవలెనని యజమాని కాంక్షించాడు.

II. **దాసులు తలాంతులను వివిధములుగా ఉపయోగించారు :**

A. ఇద్దరు దాసులు తమకియ్యబడిన ధనముతో లాభము సంపాదించారు.

1. వీరిలో ప్రతి ఒక్కడు నూటికి నూరుపాళ్లు లాభము సంపాదించారు.

2. వారు ప్రవర్తింపవలసిన రీతిగా ప్రవర్తించారు.

B. ఒక దాసుడైతే తనయజమాని ధనముతో భూమిలో గొయ్యి తీసాడు.

1. అతడు దానిని వెచ్చించలేదు

2. అతడు తనయజమానికి యేమీ సంపాదించలేదు. నిష్ఫలుడైన దాసునిగా ఉండిపోయాడు.

III. **దాసుల యొక్క యజమాని తిరిగివచ్చి నమ్మకముగా పనిచేసిన దాసులను అభినందించాడు, పనికి ప్రతిఫలమిచ్చాడు.**

A. "భళా నమ్మకమైన మంచి దాసుడా" యనుమాటలు దాసులకు మంచివి. యజమానికి సంతోషకరమైనవి.

1. వారు నమ్మకస్థులని, మంచిదాసులని నిరూపించుకొన్నారు.

2. వారు గృహనిర్వాహకులుగా ప్రవర్తించారు.

B. సోమరియైన చెడ్డదాసుడు ఖండించబడ్డాడు.

1. దాసుడు తనకు నమ్మకముగా పనిచేయవలెనని యజమానుడు కోరును. అతని హక్కు అది.

2. చెడ్డదాసుడు తన పనిని నమ్మకముగా చేయలేదు.

3. అందుకే అతడు సోమరియైన చెడ్డదాసుడని పిలువబడ్డాడు.

4. అతడు దాసుని యొక్క కనీసమాత్రపు పనికూడా చేయలేదు.

IV. **తలాంతుల ఉపమానము మనకెట్లు వర్తించును?**

A. నిష్ఫలుడైన దాసుడెవడును పరలోకములో ప్రవేశింపడు (మత్తయి 25:29-30).

1. నిష్ఫలుడైన క్రైస్తవుడెవడు పరలోకములో ప్రవేశింపడు (యోహాను 15:1-6; మత్తయి 7:19).
2. నమ్మకమైన ఫలించుచున్న క్రైస్తవులు మాత్రమే పరలోకములో ప్రవేశింతురు.

B. ప్రతి క్రైస్తవుడు తలాంతులను, తరుణములను కలిగియున్నాడు.

1. ప్రతివాడు తనతలాంతును, సామర్థ్యమును వినియోగించుకొని వృద్ధిపొందాలని ప్రభువు కోరుచున్నారు.
2. అప్పుడు మాత్రమే "భళామంచిదాసుడా" యని ప్రభువు వానితో చెప్పును.
3. యేసుక్రీస్తు సేవచేయాలనుకొనే వాడెవడు దేవుని దృష్టిలో విఫలుడుకాడు (I కొరింథీ 3:6).

C. క్రైస్తవులు చురుకుగా పనిచేయనప్పుడు వారు ప్రభువుకు చేయవలసిన పరిచర్యను దొంగిలించువారగుదురు.

1. నిజక్రైస్తవ్యము పనిచేయని మతము కాదు.
2. పనిచేయని పనివారిని యజమానుడెట్లు తొలగించునో అట్లే యేసుక్రీస్తు కూడ ఆయన పనిచేయని క్రైస్తవులను నిత్యనరకాగ్నికి పంపును.
3. క్రైస్తవుని యొక్క విశ్వాసము చురుకుగా, లాభసాటిగా యుండాలి (యాకోబు 2:14-26).

D. యేసుక్రీస్తుదాసులుగా మనము వినియోగించవలసిన తలాంతులు యేమిటి?

1. మొదటిగా అందరు ఒకేలాగున పనిచేయలేరు, గాని అందరు ఏదో ఒకటి చేయగలరు.
2. ధనవంతులైన క్రైస్తవులు తమ ధనమును ప్రభువు యొక్క పరిచర్యకు వినియోగించవలెను.
3. ఆరోగ్యవంతులైన క్రైస్తవులు తమ శరీరములను క్రీస్తుసేవకు

వినియోగించవలెను.

4. సామర్థ్యము గలవారు సువార్త చెప్పుటకు తమ సమయాన్ని వినియోగించాలి.
5. ప్రతి క్రైస్తవుడు తనకు లభించిన తరుణములన్నిటిని క్రీస్తుకొరకు వినియోగించాలి.
6. ఏ ఒక్క తలాంతులేని క్రైస్తవుడెవడును లేడు!

**ముగింపు :**

1. ఈ ఉపమానము ముఖ్యముగా దేవుని బిడ్డలకు వర్తించును.
2. దాసులు తమ సామర్థ్యమును వినియోగించు నిష్పత్తిలో తలాంతులు పెరుగుటయో తరుగుటయో జరుగును.
3. ఉపమానములోని దాసులవలె ప్రతిక్రైస్తవుడు దేవునికి లెక్క ఒప్పగించవలెను (2 కొరింధీ 5:10; హెబ్రీ 9 :23).
4. కొందరికి బహుమతి లభించును (2 తిమోతి 4:8)
5. కొందరికి శిక్షవిధింపబడును (ప్రక 20:15).

# 50. పెండ్లి విందును గూర్చిన ఉపమానము

## ( The Parable of the Marriage Feast)

**మత్తయి 22 :1-4**

**పరిచయము :**

1. పెండ్లి విందును గూర్చిన ఉపమానము విశదముగానేయున్నది. దానిలోని ఆత్మీయ పాఠములను గ్రహించుట కష్టము కాదు.

   a. పెండ్లివిందు దేవుని రాజ్యమునకు గురుతు

   b. విందులో రాజు తండ్రియైన దేవుడు.

   c. పెండ్లివిందులో పెండ్లికుమారుడు యేసుక్రీస్తు; దేవుని కుమారుడు.

   d. మొదట్లో ఆహ్వానింపబడిన అతిధులు యూదులు. యూదా మతములో దేవుని ధర్మశాస్త్రము అప్పగింపబడిన వారుగా దేవునితో వారు సన్నిహిత సంబంధము కలిగియుండిరి.

   e. హింసింపబడి చంపబడినదాసులు శతాబ్ధములుగా దేవుడు పంపిన ప్రవక్తలు, వారిలో బాప్తిస్మమిచ్చు యోహాను కూడా యున్నాడు.

   f. రెండవ ఆహ్వానము గొప్ప ఆజ్ఞద్వారా యేసు యిచ్చిన సువార్త ఆహ్వానము. దానిలో మొదట్లో ఆహ్వానితులు కాని అన్యజనులున్నారు.

   g. తగురీతిగా సిద్ధపడనివాడు బయటికిత్రోసివేయుబడుట తీర్పునాడు సిద్ధపడని క్రైస్తవులను సూచించుచున్నది.

   h. మిగతా అతిధులందరు దేవుని గొర్రెపిల్ల వివాహ మహోత్సవమునకు పిలువబడిన క్రీస్తు వధువైన సంఘము.

2. పెండ్లివిందును గూర్చిన ఉపమానము, దేవుని రాజ్యభోజనమును గూర్చిన ఉపమానము ఒకే ఆత్మీయ పాఠమును బోధించుచున్నది. (లూకా 14:15-24).

   a. దేవుని రాజ్యభోజనమును గూర్చిన ఉపమానము కొన్నిసార్లు సాకులు చెప్పిన ఉపమానమని కూడ చెప్పబడును.

b. మొదటిసాకు, ఒకమనుష్యుడు పొలమును కొనియున్నాడు. దానిని చూచుటకు పోవుచున్నానని చెప్పెను. అయితే ఒకడుమొదట పొలమును చూచి తరువాత దానిని కొనును.

c. రెండవవాడు అయిదు జత ఎడ్లను కొని యున్నాడు. వాటిని పరీక్షింప వెళ్లుచున్నాని చెప్పెను. గాని ఎవడును పశువులను ముందు చూడకుండా కొనడు.

d. మూడవ వాడు ఒకదానిని పెండ్లి చేసికొని యున్నాను గనుక రాలేనని సాకు చెప్పును. గాని నేడుగాని నాడుగాని మనుష్యులు యేమి చేయాలనుకొంటారో దానినే చేస్తారు.

e. నిజమైన కారణమునకు కుంటిసాకుకు గొప్పభేదమున్నది.

f. జనులు సాధారణంగా సువార్తను నిర్లక్ష్యము చేయుదురని ఈ ఉపమానము వర్ణించుచున్నది.

g. ఈ రెండు ఉపమానములలోను రెండవ ఆహ్వానము అన్యజనులు కియ్యబడి నట్లు తేటతెల్లమగును.

3. పెండ్లి విందు సాధారణంగా యిది మధ్య ఆసియాప్రాంతపు ప్రజలకు తెలిసిన సంగతియే.

a. పెండ్లిరోజుకు చాలరోజులు ముందుగానే అతిథులు పిలువబడుదురు. పెండ్లి రోజున వారికా సంగతి జ్ఞాపకము చేయబడును.

b. యూదులు ఆత్మీయముగా ఆహ్వానించబడినను దేవుని ఆహ్వానమును వారు నిరాకరించిరి.

c. ఈ ఉపమానము ద్వారా యూదుల అపోహను, అనగా తమ జన్మద్వారా పరలోక రాజ్యపౌరుల మన్న అపోహను పారద్రోలడానికి చెప్పబడెను (మత్తయి 21:42-46; 3:7-10).

d. మరియు యూదులు సొలొమోను లాంటి భౌతిక రాజ్యమును కాంక్షించారు. గాని దేవుని రాజ్యము అదికాదు.

e. హృదయ కాఠిన్యము గల యూదులకు ఈ ఉపమానము యొక్క

ప్రయోజనము శూన్యముగాని అది అన్యజనులకును సహృదయులైన యూదులకును గొప్పభావము గలది.

I. **మత్తయి 22:1-23లో ఒకరాజు పెండ్లి విందునిచ్చుట చూడగలము.**

A. వివాహ విందు పరలోక రాజ్యమును సూచించును (2వ).

1. పరలోకరాజ్యము పాతనిబంధన ప్రవచనముల అంశము, మరియు బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క సందేశము (మత్తయి 3:1-3).
2. ముఖ్యముగా పెండ్లివిందు దేవుని కుమారుని యొక్కయు, గొర్రె పిల్లయొక్కయు, మరియు సంఘము యొక్కయు ఆత్మీయ వివాహమై యున్నది. ఆ వధువు కళంకములేని సంఘము.
3. సంఘము "పరలోక యెరూషలేము" (హెబ్రీ 12:22-23).

B. మొదట ఆహ్వానింపబడినవారు యూదులు (3వ).

1. ధర్మశాస్త్రము తాము కలిగియున్నందున యూదులు దేవుని ఆహ్వానమును మొదట అందుకొనిరి. క్రీస్తు సంఘ సభ్యులగుటకును నిత్యజీవములో ప్రవేశించుటకును మొదట వారికి ఆహ్వానమియ్యబడెను (రోమా 1 :16; అపొ.కా. 13:46).
2. పరిసయ్యులు, సద్దూకయ్యులు, యాజకులు ప్రత్యేకముగా సువార్త ఆహ్వానమును అంగీకరించలేకపోయిరి.
3. ఎక్కువ కాలము యూదులు పరలోక రాజ్యములో ప్రవేశించుటకు మొదటి శతాబ్దములో నిరాకరించిరి (రోమా 10:1-3).

II. **మత్తయి 22 :4-7లో ఆహ్వానము పంపబడిన వారు దానిని తిరస్కరించుటయే గాక, వర్తమానికులను హింసించి చంపిరి :**

A. దేవుని రాజ్యములోనికి యూదులు తరుచు ఆహ్వానించబడిరి (4వ).

1. పాతనిబంధన ప్రవక్తలు, బాప్తిస్మమిచ్చు యోహాను, 12 మంది అపొస్తలులు, 70 మంది శిష్యులు, యేసుక్రీస్తుకూడ పరలోక రాజ్యములోనికి యూదులను ఆహ్వానించిరి (మత్తయి 10:5-7;

లూకా 10 :1-9; మత్తయి 4:17).

2. తన సేవకుల ద్వారా దేవుడు పెండ్లివిందునకు సరిపడినంత ఏర్పాట్లు చేసారు. అన్నీ సిద్ధముచేసారు.
3. మానవుడు పరలోక రాజ్యములో ప్రవేశించుటకు దేవుడు తన వంతు సంపూర్తిచేసారు.
4. ఇప్పుడు అందులో ప్రవేశించుటకు మానవుడు తనవంతు తాను చేయాలి.

B. యూదులు అనాసక్తిని కనుబరచారు, దేవుని ఆహ్వానము యెడల బొత్తిగా ఆసక్తిని కలిగినవారు కాదు (5-6వ).

1. యూదులు దేవుని ఆహ్వానమును విననొల్లకపోయిరి.
2. దేవుని వర్తమానికులను గాయపరచి చంపుటవలన యూదులు తమ తిరస్కృతిని బాహుటముగా తెలియపర్చారు.

C. తన సేవకులను గాయపరచి చంపువారిని శిక్షించుటకు ఆయన నిస్సహాయపరుడు కాదని గ్రహించాలి. (7వ)

1. ప్రతివాని హృదయమును దేవుడెరుగును (రోమా 2:16; I కొరింథీ4:5).
2. నీతిమంతులను అనీతిమంతులను దేవుడు తీర్పునాడు వేరుచేయును. (ప్రసంగి 12:13-14; 2 కొరింథీ 5:10; ప్రక 20:12).
3. అనీతిమంతులందరు అపవాది యొక్క నరకములోనికి పోవుదురు (మత్తయి 25:46; ప్రక 20:15; 21:8).

III. **ఈ ఉపమానములోని రాజు తన ఆహ్వానమును విస్తృత పరచి అందరినీ ఆహ్వానించాడు (8-10 వచ):**

A. అతిధుల యొక్క రెండవ పట్టిక తయారుచేయబడి ఎవరైనను విందులో పాల్గొన వచ్చునని చెప్పబడెను..

1. యిది గొప్ప ఆజ్ఞయై యున్నది (మార్కు 16:15-16).

2. క్రీస్తు యొక్క అపొస్తలులు ముఖ్యముగా ఈ ఆహ్వానమును ప్రకటించారు (అపొ.కా. 1:8).

3. తాము పాత్రులము కాదని యూదులు నిరూపించుకొన్నందున ఆయాహ్వానము అన్యులకీయబడెను (అపొ.కా. 13:46; 2:39).

B. రెండవ ఆహ్వానమును విన్నవారు సంతోషముతో అంగీకరించారు.

1. మొత్తము మీద యూదుల కంటె అన్యులు సువార్తను సంతోషముతో అంగీకరించారు (అపొ.కా. 13:46-49).

2. తత్ఫలితముగా అన్యజనులు పరలోక రాజ్యములోనికి అంటుకట్టబడిన వారయ్యారు (రోమా 11:17-24).

3. ఇప్పుడు యూదులు, అన్యజనులు, మానవులంతా దేవుని ఆహ్వానము అందుకొనవచ్చును (రోమా 1:16).

4. ఎవరైనను సరే దేవుని రాజ్యములో ప్రవేశించవచ్చును. (ప్రక 22:17).

**IV. సంఘములో సిద్ధపడియుండనివాడు తీర్పునాడు బయటికి త్రోసి వేయబడును (మత్తయి 22:11-14).**

A. మానవుడు తగురీతిగా సిద్ధపడకుండా దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు (లూకా 1:17).

1. పరలోకము సిద్ధపడినవారికి సిద్ధపరచబడిన ప్రదేశము (యోహాను 14:1-3).

2. సువార్తకు లోబడనివారికి అగ్నిజ్వాలలు ఎదురగును (2 థెస్స 1:7-9).

3. అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయుఉండును (13వ). (మత్తయి 8:12; 24:51; 25:30; లూకా 13:28).

B. దేవుడు పాపులతో ఎల్లప్పుడు వాదించరు.

1. భవిష్యత్తులో ఒకానొక దినమందు దేవుని ఓరిమి అంతమగును (2 పేతురు 3:9-10).

2. జలప్రళయమునకు ముందు దేవుని ఓరిమి అంతమాయెను. (ఆదికా 6:3).

**ముగింపు :**

1. దేవుని కుమారుని నిరాకరించి, ఆయనను హత్యచేసిన యూదులకు రెట్టింపు శిక్షసంభవించెను. వారాయన మరణమునకు కారకులు (అపో.కా. 2:36-38).
2. దేవుడు యెరుషలేము పట్టణమును నాశనముగావించెను (మత్తయి 23:37-38; 24:1-35).
3. మానవులందరు సువార్తకు లోబడవలసినవారే. విధేయతద్వారా దాని ఆశీర్వాదములు పొందవచ్చును (హెబ్రీ 5:8-9).
4. సిద్ధపడని వారందరు నశింతురు.

# 51. ద్రాక్షవల్లి, దానితీగెలు

## ( The Parable of the Vine & the Branches)

### యోహాను 15 :1-8

**పరిచయము :**

1. పాలస్తీనాలో నివసించువారికి ద్రాక్షతోటలు బాగుగా తెలుసు. దానిని వారు సులభముగా గ్రహించుకొనగలరు.

2. యోహాను 15:1-8 వ్యక్తులను గూర్చి చెప్పబడినది, డినామినేషన్లను గూర్చికాదు.

II. **1-2 వచనములు ఈ ఆత్మీయ సూత్రముకు పరిచయము :**

A. యేసు నేను నిజమైన ద్రాక్షవల్లిని యని చెప్పారు (1 వచ).

1. ద్రాక్షతోటలో కనబడు ద్రాక్షవల్లితో యేసు తన్ను పోల్చుకొన్నారు. ఆ ద్రాక్షవల్లి మిగతా తీగెలన్నీ బ్రదికి యుండుటకు ఆధారము (యోహాను 14:6).
2. ఆయన నిజమైన ద్రాక్షవల్లినని చెప్పుకొన్నారు (I యోహాను 4:1).
3. నిజమైన ద్రాక్షవల్లి యన్నప్పుడు నిజముకాని ద్రాక్షవల్లులను గూర్చి కూడ అది చెప్పుచున్నది (మత్తయి 24:23-24).
4. ఎంతమంచివాడైనా అబద్ధ ద్రాక్షవల్లిని వెంబడిస్తే నిత్యజీవమును పొందలేడు (మత్తయి 7:21-23).
5. అబద్ధ ద్రాక్షవల్లులు అన్నియు పెల్లగింపబడును (మత్తయి 15:13).

B. నా తండ్రి వ్యవసాయకుడు అని యేసు ప్రభువు చెప్పారు.

1. తండ్రియైన దేవుడు ద్రాక్షతోటను కాయుచున్నట్లు యేసు చిత్రీకరించారు.
2. వ్యవసాయకుడు ద్రాక్షవల్లిని దానితీగలను జాగ్రత్తగా చూచుకొనును.

3. వ్యవసాయకుడు తన పొలమునుదున్ని, తోటను పరిశుభ్రము చేయు అధికారముకలవాడు

C. 3వ వచనములో ప్రతి తీగెను గూర్చి చెప్పబడినది.

1. 'నాలో' యనుమాట క్రీస్తులో యుండుట (రోమా 6:3; గలతీ 3:27).

2. తీగెలు డినామినేషన్లని మతశాఖల వారు తలంచుదురు. గాని లేఖనములయితే తీగెలు వ్యక్తిగత క్రైస్తవులని చెప్పుచున్నవి. (యోహాను 15:5–6).

D. ఫలింపని ప్రతితీగెను ఆయన తీసిపారవేయును (2వ)

1. క్రైస్తవ్యము క్రియాశీలకమైన మతము (యాకోబు 4:17; మత్తయి 7:21).

2. తలాంతులను గూర్చిన ఉపమానములో నిష్ప్రయోజకుడైన దాసుని యేసు 'సోమరియైన చెడ్డదాసుడని' వర్ణించారు (మత్తయి 25:26–30).

3. బాప్తిస్మమిచ్చు యోహాను పరిసయ్యులను, సద్దూకయ్యులను నిష్ఫలులని వర్ణించాడు (మత్తయి 3:7–8).

4. మంచి వ్యవసాయకుని తోటలో ఎండిపోయిన, నిష్ఫలమైన ద్రాక్ష తీగెలు కన్పించవు. నిష్ఫలులైన క్రైస్తవులు పరలోక రాజ్యములో కనబడరు.

E. "ఫలించు ప్రతితీగె మరిఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయు" (2వ)

1. ఫలించు ప్రతి తీగెను వ్యవసాయకుడు కోసిశుభ్రముచేయును.

2. అందువలన దేవుడు తమ జీవితములో ఆసక్తిని కనుబరచితే క్రైస్తవులు దానిని గూర్చి వ్యసనపడకూడదు.

3. దేవుని బిడ్డయైన వాడు ఫలిస్తూ యుండాలి.

4. ఒకడు ఫలింపకపోతే నిష్ఫలుడవుతాడు. క్రైస్తవుడు విశ్వాసములో నమ్మకముగా యుండాలి (ప్రక 2:10; । కొరింధీ 15:58;

తీతు 2:14).

II. **3వ వచనములో ఫలించుతీగె యొక్క ముఖ్యకారణము చెప్పబడినది :**

A. 'నాలో నిలిచియుండిడి' యని యేసుచెప్పారు (4వ)

1. తీగె(ద్రాక్షవల్లిలో కొనసాగాలంటే ఫలించుట అవుసరము.
2. ఫలింపని తీగెలు తీసివేయబడును, కాల్చివేయబడును.
3. దేవుని వాక్యమునకు మనము లోబడినప్పుడు ద్రాక్షవల్లియైన క్రీస్తుతో ఒక తీగెవలె చేర్చబడుదుము. మనమాయనకు విధేయత చూపుతూ యుంటే ఆయనలో కొనసాగుదుము.

B. 'మీయందునేను' అను మాటలు 4వ వచనములో యున్నవి.

1. ద్రాక్షవల్లి తీగెలు కూడ ఒండొరులతో సంబంధము కలిగియుండును.
2. క్రైస్తవులు దేవుని వాక్యము ద్వారా క్రీస్తుతో సన్నిహితసంబంధము కలిగియుందురు (యోహాను 17:21-23).

C. "తీగె ద్రాక్షవల్లిలో నిలిచి యుంటేనే కాని తనంతటతానే యేలాగు ఫలింపదో అలాగే నాయందు నిలిచియుంటేనేగాని మీరును ఫలింపరు" (4వ).

1. క్రైస్తవుడు క్రీస్తుకు నమ్మకముగా యున్నంతమట్టుకు అతడు క్రీస్తులో యుండును.
2. యిది దేవుని వాక్యము వలన సాధ్యమగును (యోహాను 15:3; I యోహాను 2:6).
3. క్రీస్తులో నిలిచియుండుట వెలుగులోనడుచుటయే (I యోహాను 1:7; ఎఫెసీ 5:8).
4. ఏమతమయితే క్రీస్తును నిజమైన ద్రాక్షవల్లిగా గుర్తించదో అది క్రైస్తవ్యము కాదు.

D. 'ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల" (6వ)

1. ఎవడైనను అన్నప్పుడు ఏవ్యక్తి అయినను అని అర్థము. గనుక

ద్రాక్షవల్లిలో తీగెలు క్రైస్తవులు, డినామినేషన్లుకాదు.

2. ఫలింపని క్రైస్తవులు కాల్చివేయబడుటకు తగిన చెత్తవంటివారు (మత్తయి 7:19).

IV. **ఫలించుటను గూర్చి, నమ్మకత్వమును గూర్చి 7-8 వచనములు వర్ణించుచున్నవి.**

A. నాయందు మీరును, మీయందు నామాటలను నిలిచియుండిన యెడల యని యేసు చెప్పారు.

B. యేసు యొక్క మాటల వలన తీగెలు (క్రైస్తవులు) శుద్ధిచేయబడ్డారు.

1. దేవుని వాక్యము క్రైస్తవుని నడిపిస్తాది (2 కొరింథీ 5:7).

2. దేవుని వాక్యముతో నింపబడితే ఆత్మీయ బహుమతికి అర్హుడవు.

C. “మీకేదియిష్టమో అడుగుడి, అదిమీకు అనుగ్రహింపబడును” (7వ)

1 ఈ మాటలు అపొస్తలులకు యేసు నేరుగా చెప్పారు. వారు విన్నారు. అవి వారికే వర్తించును.

2. అయినను నమ్మకమైన దేవుని బిడ్డల ప్రార్థనలను దేవుడు వింటారు, జవాబిస్తారు (I యోహాను 3:22; అపో.కా 21:14).

D. “మీరు బహుగా ఫలించుట వలన నాతండ్రి మహిమ పరచబడును” (8వ)

1. ఫలించాలి, విస్తారముగా ఫలించాలి!

2. క్రైస్తవులు తమఫలములవలన దేవుని మహిమపరచకపోతే, ఎవరు ఆయనను ఘనపరచరు.

E. “ఇందువలన మీరు నాశిష్యులగుదురు” (8వ)

1. ఫలించుట దేవుని బిడ్డయొక్క లక్షణము.

2. ప్రతి క్రైస్తవుడు, ప్రతిస్థానిక సంఘము ఫలించాలి.

**ముగింపు :**

1. యేసుక్రీస్తు క్రైస్తవ్యమునకు కేంద్రమును, జీవమునైయున్నారు.

2. దేవుని వాక్యములేకుండా ఆత్మలు శుద్ధిచేయబడవు.

3. మృతమైన, నిష్ఫలమైన వారందరు కాల్చివేయబడుదురు.
4. ఫలించు ప్రతివారు మరియెక్కువగా ఫలించునట్లు దేవుడు వారిని నడిపించును.

This book translated from English to Telugu
by **Joshua Gootam**
Feb 2016
Second printing: September 2020